ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
26-8-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 206 పేజీలు: 16 వెల: 6.50

గాజా ఆస్పత్రిపై ఇజ్రాయెల్ మళ్లీ భారీ దాడులు

అమెరికాలో లాబీయింగ్‌కు భారత్ ముమ్మర యత్నాలు

5లో


# సమర్థంగా నీటి నిర్వహణ

## 80శాతం పైగా నిండిన రిజర్వాయర్లు

## కృష్ణ, గోదావరి, పెన్న తదితర నదుల ద్వారా ఇప్పటికి 310 టిఎంసిల వినియోగం

## సీమ జిల్లాల ప్రాజెక్టులకు సమృద్ధిగా నీరు

## - సమీక్షలో సిఎం చంద్రబాబు



**విజయవాడ, ఆగస్టు 25, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న సమర్ధ నీటి నిర్వహణ సత్ఫలితాలను ఇస్తోందని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టంచేసారు. నీటి నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని సిఎం తెలిపారు. ఇరిగేషన్ స్కీమ్‌లు.నీటి నిర్వహణ తదితరంశాలపై జలవనరుల శాఖ అధికారులతో సిఎం చంద్రబాబు సోమవారం కీలకంగా సమీక్షించారు.ఇప్పటికే పలు సమీక్షల్లో ఇరిగేషన్ అధికారులకు ఇదే విషయంపై చంద్రబాబు దిశా నిర్దేశం చేస్తూనే ఉన్నారు. తాజా సమీక్షలో సిఎం చంద్రబాబు ప్రతీ వర్షపు చుక్కనూ ఒడిసి పట్టాలన్న లక్ష్యం మేరకు ఓవైపు రిజర్వాయర్లను నింపుతూనే మరోవైపు అన్ని నదీ బేసిన్ల ఆయకట్టుకు నీరిచ్చేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టామన్నారు..దానికి అనుగుణంగా ఈసారి కృష్ణా, గోదావరి, వంశధార, పెన్నా నదీ బేసిన్లలో అన్ని రిజర్వాయర్లలోనూ కలిపి ప్రస్తుతం 80 శాతంమేర నీటి నిల్వలు ఉన్నాయి.మన నిర్ణయాలు ఆచరణలో విజయవంతంగాముందుకు సాగుతున్నాయన్న చంద్రబాబు. కృష్ణా నదిపై ప్రధాన ప్రాజెక్టులైన శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల ప్రాజెక్టులు గత నెలలోనే నిండాయి. పైనుంచి నిరంతర వరద ప్రవాహాలు కొనసాగుతుండడంతో వచ్చిన నీటిని వచ్చినట్లు కిందికి పంపుతున్నారు. ఇదే సమయంలో ఆయా ప్రాజెక్టులనుంచి గరిష్ట మొత్తంలో నీటిని వివిధ లిఫ్టుల ద్వారా, కాలువల ద్వారా ఇతర రిజర్వాయర్లకు, చెరువులకు, పంటలకు మళ్లిస్తున్నారు. ఈ ఏడాది జులై నెలలోనే కృష్ణాకు భారీ వరద రావడంతో పెద్ద ఎత్తున నీటినికి సీమ ప్రాంతానికి తరలించి ప్రాజెక్టులు నింపుతున్నారు. ప్రస్తుతం కృష్ణా డెల్టాలోని ఆయకట్టుకు ఈ ఏడాది జూన్ 1 తేదీ నుంచి ఇప్పటి వరకూ 52 టీఎంసీల నీటిని రైతులు వినియోగించుకున్నారు. ప్రభుత్వం చేపట్టిన సమర్ధ నీటి నిర్వహణతో గతంతో పోలిస్తే ఈసారి అదనంగా 12 టీఎంసీల వినియోగం జరిగింది. గోదావరి బేసిన్‌లోని సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ ద్వారా ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలను యథాతథంగా దిగువకు సముద్రంలోకి వదులుతున్నారు. గోదావరి డెల్టాలోని పంటల సాగుకు సీజన్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకూ 70 టీఎంసీల మేర నీటిని ఆయకట్టుకు విడుదల చేశారు. పెన్నా బేసిన్లో వెలిగోడులో 15 టీఎంసీలు, సోమశిలలో 56 టిఎంసిలు, కండలేరులో 31 టిఎంసిల నీరునిల్వఉంది. వంశధార బేసిన్లోని గొట్టా బ్యారేజీనుంచి ఈ సీజన్లో 8టిఎంసిల నీటిని ఆయకట్టుకు అందించింది ప్రభుత్వం. మొత్తంగా చూస్తే ఆగస్టు 24 నాటికి ప్రధాన జలాశయాల్లో 650 టీఎంసీల మేర నీరు నిల్వ ఉంది.

**సమర్థ నీటి నిర్వహణ వినియోగం**

ఈ యేడాది ఇప్పటి వరకు కృష్ణా, గోదావరి, వంశధార బేసిన్లలో కలిపి 309 టిఎంసిల నీటిని ఆయకట్టుఅవసరాలకు వినియోగించారు. సర్ ఆర్థర్ కాటన్ ధవళేశ్వరం బ్యారేజీ నుంచి 70 టిఎంసిలు, ప్రకాశం బ్యారేజీ నుంచి >>2



# నర్సింగ్ కోర్సుల్లో సంస్కరణలు

## మొదటిసారి ప్రత్యేక పరీక్ష ద్వారా ప్రవేశాలు..

## మేనేజ్‌మెంట్ కోటా ప్రవేశాలను కూడా చేపట్టనున్న డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ

**విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతిభ కలిగిన విద్యార్థులకు పెద్దపీట వేయడంతో పాటు, నాలుగేళ్ల వ్యవధితో కూడిన బియస్సీ నర్సింగ్ కోర్సు ప్రవేశాల్లో అవకతవకలకు తావులేకుండా చూసేందుకు కూటమి ప్రభుత్వం సంస్కరణలు ప్రవేశపెట్టింది. 2025-26 విద్యా సంవత్సరంలో జరిగే ప్రవేశాలతో ఈ సంస్కరణలు అమల్లోకి రానున్నాయి. ఈమేరకు బియస్సీ (నర్సింగ్) కోర్సులో ప్రవేశాలకు సంబంధించి 1998లో జారీఅయిన జిఓనంబరు 145 మరియు 2023లో జారీ అయిన జిఓ నంబరు 41లో తగు మార్పులు చేయడానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు.

**నూతన సంస్కరణలు..**

ఇప్పటి వరకు నాలుగేళ్ల బియస్సీ(నర్సింగ్) కోర్సులో ఎంసెట్ ర్యాంకుల ఆధారంగాను, ఇంటర్మీడియేట్ మార్కుల ప్రాతిపదికన ప్రవేశాలు జరిగాయి. మొదటిసారిగా గత ఏడాది జులైలో బియస్సీ(నర్సింగ్)లో ప్రవేశాల కోసం ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ కామన్ ఎగ్జామినేషన్ టెస్ట్‌ను(ఎపిఎన్ సెట్) డాక్టర్ ఎన్టీఆర్ వైద్య విజ్ఞాన విశ్వవిద్యాలయం నిర్వహించింది. ఈ పరీక్షలో వచ్చిన ర్యాంకుల ఆధారంగా ఈ విద్యా సంవత్సరంలో ప్రవేశాలు జరుగుతాయి. ఇప్పటి వరకు ప్రైవేట్ కళాశాలల్లో కన్వీనర్ కోటాలో ప్రవేశాలను డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్‌యూనివర్సిటీ నిర్ణయిస్తూ ఉండగా... మేనేజ్‌మెంట్ కోటాలో ప్రవేశాలను ఆయా కళాశాలల యాజమాన్యాలు నిర్ణయించేవి. తద్వారా ప్రతిభ తక్కువ కలిగిన విద్యార్థులకు, ఇతర రాష్ట్రాల వారికి మేనేజ్‌మెంట్ కోటాలో ప్రవేశాలు లభించేవని ఆరోపణలొచ్చాయి. ఈ నేపథ్యంలో.. ప్రభుత్వ, ప్రైవేట్ నర్సింగ్ కళాశాలల్లో కన్వీనర్ కోటాలో ప్రవేశాలతో పాటు ప్రైవేట్ నర్సింగ్ కళాశాలల్లోని మేనేజ్‌మెంట్ సీట్లకు కూడా డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆన్‌లైన్ వెబ్ కౌన్సిలింగ్ ద్వారా ప్రవేశాలు చేపట్టనుంది. విశ్వవిద్యాలయం నియమించే సెలక్షన్ కమిటీ ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసిన విద్యార్థులనే మేనేజ్‌మెంట్ సీట్లలో చేర్చుకోవాల్సి ఉంటుంది. ఈసంస్కరణతో ప్రతిభ కలి >>2



సోమవారం గాంధీ బునకర్ మేళా ప్రారంభ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సుచిత్ర ఎల్ల

# మన చేనేతకు ప్రపంచ గుర్తింపు

## జాతీయ స్థాయిలో ఎపి చేనేతకు 10 అవార్డులు గర్వకారణం

## ప్రతి కుటుంబం చేనేతను ఆదరించాలి: సుచిత్ర ఎల్ల

**విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ చేనేత, హస్తకళలకు ప్రపంచ వ్యాప్తంగా మరింత గుర్తింపు తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని హ్యాండ్‌లూమ్,క్రాఫ్ట్‌ అభివృద్ధికి నిర్దేశించిన సలహాదారు సుచిత్ర ఎల్ల తెలిపారు. 'గాంధీ బునకర్ మేళా'(జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన - 2025)ను విజయవాడ శేష సాయి కళ్యాణ వేదికలో సోమవారం సుచిత్ర ఎల్ల, చేనేత. జౌళి శాఖ కమిషనర్ జి. రేఖా రాణి, 8వ డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణిలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసినసభలో జ్యోతి ప్రజ్వలనచేసారు..ఈ సందర్భంగా సుచిత్ర మాట్లాడుతూ చేనేత మరియు హస్తకళల ప్రొడక్ట్స్‌ను జాతీయ, అంతర్జాతీయంగా మార్కెట్ చేసేందుకు బాధ్యత తీసుకుని పనిచేస్తామన్నారు. మన వస్తువులకు బ్రాండింగ్ ఎలా చేయాలో వాటికి >>2



# ప్రధాని మోడీ డిగ్రీ వివాదం

## 'సిఐసి' ఆదేశాలను తోసిపుచ్చిన ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** ప్రధాని నరేంద్రమోడీ డిగ్రీ వివరాలను వెల్లడించాలంటూ ఢిల్లీ విశ్వవిద్యాలయానికి కేంద్ర సమాచార కమిషన్ గతంలో జారీ చేసిన ఆదేశాలను ఢిల్లీ హైకోర్టు పక్కన పెట్టింది. ఈ మేరకు ఫిబ్రవరి 27న రిజర్వ్ చేసిన తీర్పును జస్టిస్ సచిన్ దత్తా నేడు వెలువరించారు. నీరజ్ అనేవ్యక్తి ప్రధాని మోడీ డిగ్రీ వివరాల కోసం సమాచార హక్కు చట్టం కింద సిఐసికి దరఖాస్తు పెట్టారు. ప్రధాని 1978లో బిఎ పూర్తి చేశారు. దీంతో ఆ ఏడాది బిఎ పరీక్షలో ఉత్తీర్ణులైనవారి రికార్డుల తనిఖీకి 2016 డిసెంబర్‌లో ప్రధాన సమాచార కమిషనర్ అనుమతించారు.

దీన్ని డియు సవాల్ చేయగా 2017 జనవరిలో ఢిల్లీ హైకోర్టు స్టే ఇచ్చింది. తెలుసుకునే హక్కు కన్నా వ్యక్తిగత గోప్యతా >>2

# 'స్త్రీశక్తి' గ్రాండ్ సక్సెస్

## • ఉచిత బస్సులకు త్వరలో లైవ్ ట్రాకింగ్ • బస్సులకు రెండు వైపులా బోర్డులు • ఆర్టీసీ సమీక్షలో సిఎం చంద్రబాబు • 13 రోజుల్లో 100% ఆక్యుపెన్సీతో బస్సులు నడుస్తున్నాయన్న అధికారులు



సోమవారం ఆర్టీసి అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 25,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళల సహకారంతో స్త్రీ శక్తి పథకం గ్రాండ్ సక్సెస్ అయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఆర్టీసీపై సిఎం చంద్రబాబు సమీక్షించారు. స్త్రీ శక్తి పథకం అమలు ఎలా జరుగుతుందని ఆర్టీసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆక్యుపెన్సీ రేషియో ఎంత మేర పెరిగిందని ఆరా తీశారు. స్త్రీ శక్తి బస్సుల్లో సీట్ల కోసం పోటీ పడే క్రమంలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా..? అని ముఖ్యమంత్రి అడిగారు. స్త్రీ శక్తి పథకం అమలు చేసినప్పటి నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ రేషియో పెరిగిందని అధికారులు చెప్పారు. గతంలో ఆక్యుపెన్సీ రేషియో 68 నుంచి 70 శాతంగా ఉండేదని.. ఇప్పుడు 60 డిపోల పరిధిలో తిరిగే బస్సుల్లో 100 శాతం ఆక్యుపెన్సీ రేషియో వస్తోందని.. అలాగే 13 జిల్లాల్లో 100 శాతం ఆక్యుపెన్సీ రేషియోతో బస్సులు తిరుగుతున్నాయని అధికారులు వివరించారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సందర్భంగా సీట్ల కోసం ఇబ్బందులు.. గందరగోళం వంటి సంఘటనలు తలెత్తడం లేదని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. అంతే కాకుండా.. ఉచిత బస్సు వెసులుబాటును మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారని... అవసరమైనమేరకే ప్రయాణాలు చేస్తున్నారని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.."ఏపీ మహిళల్లో చైతన్యం ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వం ఎలాంటి పథకాలను తెచ్చినా.. వాటిని సద్వినియోగం చేస్తారు. ప్రభుత్వం అందించేపథకాలను అందిపుచ్చుకుని అభివృద్ధి చెందుతారు. అందుకే తాను ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పటి నుంచి మహిళలకు ప్రత్యేక పథకాలు ఇవ్వడానికి ఆసక్తిచూపిస్తా. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబనకల్పిస్తే.. ఇప్పుడు స్త్రీశక్తి ద్వారా ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించాం. ఒకప్పుడు బాలికా విద్యను ప్రోత్సహించేందుకు సైకిళ్లు ఇచ్చాం. ఇప్పుడు విద్యార్థినులు, మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం కానుకగా ఇచ్చాం. దీని వల్ల బస్ పాసుల కోసం క్యూ లైన్లల్లో నిల్చొనే శ్రమ తప్పింది. ఆర్టీసీ బస్సుల్లో వెళ్తే భద్రత కూడా ఉంటుంది." అని సిఎం >>2

# కుప్పంలో కృష్ణమ్మ పరుగులు

## • మూడు నెలల ముందే రైతులు, ప్రజల కల సాకారం

## • హంద్రీ-నీవా కాలువల వెంబడి జనం • జలహారతులతో స్వాగతం

**కుప్పం, ఆగస్టు 25 ప్రభాతవార్త:** సిఎం చంద్రబాబునాయుడు తలపెట్టిన సంకల్పం సిద్ధించింది. రాష్ట్రంలోనే చిట్టచివరి నియోజకవర్గమైన కుప్పానికి కృష్ణాజలాలు తెస్తానని చెప్పిన మాట నిలబెట్టుకున్నారు. సిఎం చంద్రబాబునాయుడు చొరవతో కుప్పం ప్రాంతంలో హంద్రీ-నీవా కాలువల్లో కృష్ణమ్మ పరుగులు పెడుతోంది. దీంతో పడమటి మండలాల రైతులు, ప్రజలు కృష్ణమ్మకు జలహారతులతో ఘనస్వాగతం పలుకుతూ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. శ్రీశైలం డ్యామ్ బ్యాక్ వాటర్‌నుంచి వస్తున్న కృష్ణాజలాలతో రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో రైతులకు సాగుకు, ప్రజలకు తాగేందుకు జలాలు అందుతున్నాయి. ఈ ఏడాది డిసెంబర్ కల్లా హంద్రీ-నీవా జలాలు కుప్పానికి వస్తాయని పేర్కొన్నా మూడు నెలల ముందే ముఖ్యమంత్రి చొరవతో కుప్పానికి నీళ్లు చేరాయి.

**రైతులు.. ప్రజల కల సాకారం :**

ఎటువంటి శాశ్వత జలవనరులులేని కుప్పం ప్రాంతంలో రైతులు వర్షాలపై ఆధారపడి పంటలు సాగు చేస్తారు. ఇలాంటి తరుణంలో కుప్పం రైతుల కష్టాలు తీర్చాలని సిఎం చంద్రబాబు 2015లోనే హంద్రీ-నీవా కుప్పం బ్రాంచ్‌కెనాల్‌పనులకు శ్రీకారం చుట్టారు. >>2



హంద్రీ-నీవా కాలువల ద్వారా కుప్పం వచ్చిన కృష్ణాజలాలు

# డిప్యూటీ స్పీకర్ రఘురామకు సుప్రీం కోర్టులో ఊరట

## కానిస్టేబుల్ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసిన ధర్మాసనం



**విజయవాడ,ఆగస్టు25.ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజుపై కానిస్టేబుల్ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో ఊరట లభించింది. ఫరూక్ బాషా అనే కానిస్టేబుల్ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను సోమవారం సుప్రీం ధర్మాసనం కొట్టివేస్తున్నట్లు తీర్పువెలువరించింది. రఘురామ, అతడి కార్యాలయ సిబ్బంది దాడి చేశారంటూ కొన్నేళ్ల కిందట కేసు వేసిన పిటిషనర్ ఫరూక్.. ఈ కేసును తాను కొనసాగించుకోదలచుకోవడం లేదంటూ అత్యున్నత న్యాయస్థానంలో అఫిడవిట్ దాఖలుచేశారు. ఈ అఫిడవిట్ పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ జెకె మహేశ్వరిధర్మాసనం ఈ కేసును కొట్టివేస్తు న్నట్లు తీర్పు ఇచ్చింది.హైదరాబాద్ గచ్చిబౌలి బౌల్డర్ >>2

# 'మెగాసిటీ'గా తిరుపతి!

## నెల్లూరు తరహాలో రోడ్ల పరిశుభ్రతకు స్వీపింగ్ యంత్రాలు

## ఎల్‌ఆర్‌ఎస్‌కు మంత్రివర్గం ఆమోదం: మంత్రి నారాయణ



సోమవారం తిరుపతిలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి నారాయణ

**తిరుపతి,ఆగస్టు 25ప్రభాతవార్తప్రతినిధి:** స్మార్ట్‌సిటీగా రూపుదిద్దుకున్న తిరుపతినగరం ప్రాధాన్యత దృష్ట్యా మెగాసిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. ఇందుకు అవసరమైన ప్రణాళికలు, నిధులు సమకూర్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. నెల్లూరు తరహాలో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్ల పరిశుభ్రతకు స్వీపింగ్ యంత్రాలను వినియోగించాలని మంత్రి నగర కమిషనర్ మౌర్యను ఆదేశించారు. వచ్చే జూన్ నెలాఖరుకు >>2

# 'మెప్మా'తో మహిళలకు స్వయం ఉపాధి

## వెయ్యి మందికి పైగా లబ్ధిదారులకు రుణ సౌకర్యం

## చేతిలోని స్మార్ట్‌ఫోన్‌తో సైతం మహిళలకు ఆదాయం: మంత్రి లోకేష్

**సచివాలయం,ఆగస్టు 25,ప్రభాతవార్త :** ఎపి మహిళలు సరికొత్త మార్గంలో పయనిస్తున్నారు.మెప్మా సహకారంతో స్వయం ఉపాధి పొందుతూ వారి కుటుంబాలకు ఆసరాగా ఉంటారని ఐటి,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు.చేతిలోని స్మార్ట్ ఫోన్ ఉపయోగిస్తూ,ఎలక్ట్రిక్ స్కూటర్ నడుపుతూ సొంతంగా సంపాదిస్తున్నారు.రాష్ట్రంలో విజయవాడ,విశాఖపట్నం,నెల్లూరు తదితర నగరాల్లో మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా సొంత కాళ్లపై నిలబడేందుకు ర్యాపిడో ద్వారా కుటుంబానికి అదనపు ఆదాయం సమకూర్చుకుంటున్నారు.

**ఒక కుటుంబం -- ఒక వ్యాపారవేత్త స్ఫూర్తి**

మహిళల స్వయం ఉపాధికి తొలి అడుగు ఈ ఏడాది మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పడింది. అదే రోజు సిఎం చంద్రబాబు ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించడంతో మొదలైంది. సిఎం మానస పుత్రికగా ప్రారంభించిన ఒకకుటుంబం - ఒక వ్యాపారవేత్త కింద మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పావర్టీ ఇన్ మున్సిపల్ ఏరి >>2



26-08pg2exHMNWJQE.qxd:26-08pg2exHMNWJQE.qxd 1/1/02 6:34 AM Page 1





ఫిజి ప్రధాని సిత్వెని రబుకా సోమవారం న్యూఢిల్లీలో రాజ్‌ఘాట్‌ను సందర్శించి గాంధీకి నివాళులర్పించిన దృశ్యం

# కోర్సుల్లో సంస్కరణలు

>> గిన విద్యార్థులకు నర్సింగ్ కోర్సులో ప్రవేశాలు లభిస్తాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

**ప్రవేశానికి అర్హతలు**

నాలుగేళ్ల బియస్సీ(నర్సింగ్) కోర్సులో ప్రవేశం పొందడానికి...సాధారణ తరగతులకు (అన్ రిజర్వ్‌డ్) చెందిన వారు ఎపిఎన్‌సెట్ పరీక్ష రాసిన వారిలో 50 పర్సంటైల్‌లో ఉండాలి(అనగా ఎపిఎన్‌సెట్ పరీక్ష రాసిన వారిలో 50 శాతం వారు పొందిన మార్కుల కంటే ఎక్కువ పొంది ఉండాలి). సాధారణ తరగతులకు చెందిన దివ్యాంగులు 45 పర్సంటైల్ లో ఉండాలి(45 శాతం వారు సాధించిన మార్కుల కంటే ఎక్కువ పొంది ఉండాలి).

ఎస్సీ,ఎస్టీ, ఓబీసీ తరగతులకు చెందిన వారు, ఈ తరగతులకు చెందిన దివ్యాంగులు 40 పర్సంటైల్‌లో ఉండాలి.రాష్ట్రంలో బియస్సీ(నర్సింగ్) విద్యను అందించే కళాశాలల్లో మొత్తంగా 13,726 సీట్లుండగా...2024-25 విద్యా సంవత్సరంలో కన్వీనర్ కోటాలో 6,441 మంది విద్యార్థులు ప్రవేశాలు తీసుకోగా, మేనేజ్‌మెంట్ కోటాలో 5,144 మంది ప్రవేశాలు పొందారు. 2,141 సీట్లు మిగిలిపోయాయి. కన్వీనర్ కోటా ప్రవేశాల్లో రిజర్వేషన్ నియమాలు వర్తిస్తాయి. మేనేజ్‌మెంట్ సీట్లలో రిజర్వేషన్లు ఉండవు.



సోమవారం న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద రైతుల 'సంయుక్త కిసాన్ మోర్చా' ఆందోళన దృశ్యం

# సమర్థంగా నీటి నిర్వహణ

>> 52 టిఎంసిలు, వంశధార నుంచి 8 టిఎంసిల మేర నీటిని కాలువలకు విడుదల చేశారు. పోతిరెడ్డిపాడు, హంద్రీ నీవా, నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా ఈ సీజన్లో ఇప్పటి వరకు 156 టిఎంసిల నీటి వినియోగం జరిగింది. ఈ ఏడాది హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా మల్యాల ఎత్తిపోతల నుంచి రాయలసీమ ఉమ్మడి జిల్లాల్లో ఉన్న లక్షల ఎకరాల ఆయకట్టుకూ సాగునీరు అందిస్తున్నారు. హంద్రీనీవా కాలువల వెడల్పు చేయడంతో 738 కి.మీ ప్రయాణించి కృష్ణా జలాలు చిత్తూరు జిల్లా చివరి ప్రాంతాలకు చేరుతున్నాయి. కృష్ణా జలాలు ఇప్పటికే కుప్పం బ్రాంచ్ కెనాల్‌కు చేరుకున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం చంద్రబాబు సూచనలతో ఏడాది కాలంగా చేపట్టిన సమర్థ నీటి నిర్వహణ, నిరంతర పర్యవేక్షణ ద్వారా పంటలకు అవసరమైన సాగునీరు సకాలంలో ఇవ్వడంతో పాటు... రానున్న కాలానికి అవసరమైన విధంగా రిజర్వాయర్లను నీటితో నింపుతున్నారు.

ఈ సీజన్ లోనే 1969 టిఎంసిలు సముద్రం పాలు.. ఇలా సాధ్యమైనంత ఎక్కువ మొత్తంలో వరద నీటిని సద్వినియోగం చేసుకుంటున్నా... వివిధ నదీ బేసిన్ల నుంచి పెద్ద ఎత్తున నీరు సముద్రంలోకి వెళ్లింది. ఎగువ రాష్ట్రాల నుంచి వస్తున్న వరద ప్రవాహాలతో మన ప్రాజెక్టులు నిండగా మిగిలిన నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. గోదావరి, కృష్ణా, వంశధార, పెన్నా బేసిన్ల నుంచి ఈ సీజన్లో జూన్ 1 తేదీ నుంచి ఇప్పటి వరకూ 1969 టిఎంసిలకు పైగా నీరు సముద్రంలో కలిసింది. ధవళేశ్వరం బ్యారేజీ నుంచి గోదావరి నీరు ఈ ఏడాది జూన్ నుంచి ఇప్పటి వరకూ 1483 టిఎంసిల మేర సముద్రంలోకి వెళ్లింది. ప్రకాశం బ్యారేజి నుంచి డెల్టా అవసరాల వినియోగం తర్వాత సముద్రంలోకి ఈ సీజన్లోనే 468 టిఎంసిల నీరు వెళ్లింది. అలాగే వంశధార బేసిన్లో ఈ వర్షాకాల సీజన్లో ఇప్పటికే 18 టిఎంసిలకు పైగా సముద్రంలోకి వదిలారు. ప్రస్తుతం శ్రీశైలం నుంచి 4.38 లక్షలు, సాగర్ నుంచి 3.38 లక్షలు, పులిచింతల నుంచి 2.72 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజ్ నుంచి పంట కాలువలకు 18 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పైనుంచి వరద వస్తుండడంతో 3.42 లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి వదులుతున్నారు. ఎగువ రాష్ట్రాలనుంచి వరద వచ్చిన సమయంలో మన రిజర్వాయర్లు నింపుకున్నా...పెద్ద మొత్తంలో నీరు సముద్రంలోకి పోతోంది. నదుల అనుసంధానం ద్వారా వరద నీటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ముందుగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసుకుని గరిష్ట నీటి వినియోగం సాధించడం, కొత్త ప్రాజెక్టులు చేపట్టడంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్న విషయం నిరంతరం గుర్తుంచుకోవాలన్నారు.

# డిగ్రీ వివాదం

>> పరిరక్షణ హక్కు మిన్న కాబట్టి సిఐసి ఉత్తర్వును కొట్టివేయాలని ఢిల్లీ విశ్వవిద్యాలయం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. ప్రధాని మోదీ డిగ్రీ వివరాలను కోర్టుకు అందించడానికి యూనివర్సిటీ సిద్ధంగానే ఉన్నా ఆర్టిఐ కింద ఈ వివరాలను అపరిచితులతో పంచుకునేందుకు సుముఖంగా లేదని తెలిపారు. విద్యార్థుల రికార్డులకు తాము సంరక్షణదారులమని ఇతరుల ఆసక్తిని తృప్తిపరిచేందుకు ఆ రికార్డులను ఆర్టిఐ కింద బయటపెట్టాల్సిన అవసరం లేదని డియు పేర్కొంది.

## సుప్రీం కోర్టులో ఊరట

>> హిల్స్‌లోని రఘురామకృష్ణరాజు నివాసం వద్ద ఎస్‌కే ఫరూక్ బాషా అనుమానాస్పదంగా తిరుగుతుండగా.. ఆయన భద్రతా సిబ్బంది పిలిచి విచారించారు. ఐడీ, ఆధార్ కార్డులు చూపించమని అడగ్గా ఫరూక్ అందుకు నిరాకరించాడు. దీంతో అనుమానం వచ్చి గచ్చిబౌలి పోలీసులకు అప్పగించి రఘురామ పిఎ ఫిర్యాదు చేశారు. పోలీసుల దర్యాప్తులో ఫరూక్ బాషా ఎపి ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ అని తేలింది. ఆ తర్వాత విధి నిర్వహణలో ఉన్న తనపై నలుగురు వ్యక్తులు దాడి చేశారంటూ.. ఎంపీ రఘురామ కృష్ణరాజుతోపాటు మరో నలుగురిపై ఫరూక్ బాషా కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం తనతో పాటు తన కుమారుడు, మరో ఇద్దరిపై నమోదైన కేసును క్వాష్ చేయాలని రఘురామ హైకోర్టును ఆశ్రయించగా చుక్కెదురైంది. ఈ తీర్పును సవాల్ చేస్తూ 12 జూలై 2022న సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ సమయంలో ఎంపీగా ఉన్నానని, అప్పటి సీఎం వైఎస్ జగన్‌తో ఘర్షణలు ఉన్న కారణంగా వై కేటగిరీ భద్రత ఉండేదని. అందుకే అనుమానాస్పదంగా తిరుగాడుతున్నవ్యక్తిని సందేహంతోప్రశ్నిస్తే ఇదంతా జరిగిందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అదీగాక, ఇటీవల ఫరూక్ సైతం ఎపికి, హైదరాబాద్‌కు 400 కిలోమీటర్ల దూరంఉన్న కారణంగా పిటిషన్ ఉపసంహరించు కోవాలని ముందుకొచ్చిన నేపథ్యంలో సుప్రీం ధర్మాసనం కేసును కొట్టివేసింది

# కుప్పంలో కృష్ణమ్మ పరుగులు

>> పెద్దపంజాణి మండలం అప్పినపల్లి నుంచి కుప్పం బ్రాంచ్‌కెనాల్ కాలువ 143కి.మీ.ల మేర ఉంది. అప్పట్లోనే దాదాపు 436కోట్లు నిధులు కేటాయించారు. అనంతరం 2019లో మరో వంద కోట్లు మంజూరు చేశారు. అయితే ఎన్నికల నాటికి 87శాతం పనులు పూర్తయ్యాయి. అనంతరం అధికారంలో వచ్చిన వైఎస్సార్సీ ప్రభుత్వం హంద్రీ-నీవా పనులు పూర్తి చేయక ఎన్నికల ఏడాది 2024లో స్టంట్ వేసింది. కాలువల్లో పూర్తిస్థాయి నీరు లేకున్నా నీటిని విడుదల చేసి అభాసుపాలైంది. మరలా అధికారంలో వచ్చాక సిఎం చంద్రబాబు హెచ్ఎన్ఎస్ఎస్ పనుల పూర్తికి చర్యలు చేపట్టారు. ఏడాది కాలంలోనే దాదాపు గతంలో ఎన్నడూ ఖర్చు చేయని రీతిలో 3890కోట్లు ఖర్చు చేసి చివరి ప్రాంతం అయిన కుప్పానికి నీరు అందిస్తున్నారు. దీంతో రైతులు, ప్రజల కల సాకారం అయింది. పడమటి ప్రాంతాలైన పుంగనూరు, పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లోకి హంద్రీ-నీవా కాలువల ద్వారా కృష్ణా జలాలు రావడంతో కాలువల వెంబడి జనం, రైతులు పెద్ద ఎత్తున చేరుకుంటున్నారు. తమ తమ గ్రామాల్లో కృష్ణమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, జలహారతులు పడుతున్నారు.

**ఎక్కడి శ్రీశైలం.. ఎక్కడి కుప్పం :**

ఎక్కడో కర్నూలు జిల్లాలో ఉన్న శ్రీశైలం డ్యామ్.. రాష్ట్రంలోనే చివరి నియోజకవర్గం కుప్పం. వీటి మధ్య దూరం దాదాపు 550కి.మీ.లకుపైనే. అక్కడి నుంచి కృష్ణానదీ జలాలు కర్నూలు, అనంతపురం, అన్నమయ్య జిల్లాల మీదుగా పుంగనూరు, పలమనేరు మీదుగా కుప్పం రావడం అంటే అది నిజంగా చరిత్రే. ఈ చరిత్రను సిఎం చంద్రబాబు సృష్టించి రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తున్న అపర భగీరథుడు అనడంలో సందేహం లేదు.

# 'స్త్రీశక్తి' గ్రాండ్ సక్సెస్

>> చెప్పారు.

**సహకరిస్తోన్న మహిళలకు ధన్యవాదాలు..**

స్త్రీ శక్తి పథకాన్ని మహిళలు చాలా చక్కగా ఉపయోగించుకుంటున్నారు. అవసరం ఉంటేనే బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. అనవసర ప్రయాణాలు పెట్టుకోవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా భారమైనా సరే.. మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి... వారికి చేయూత అందివ్వడానికే స్త్రీ శక్తి పథకం ప్రారంభిస్తున్నామని మహిళలకు చెప్పాను. ఆ మేరకు మహిళలు కూడా సహకరిస్తున్నారు. రాష్ట్ర పరిస్థితిని అర్థంచేసుకుని... దానికి అనుగుణంగా వ్యవహరిస్తున్న మహిళలకు ధన్యవాదాలు. ఇప్పటి వరకు సహకరించిన విధంగానే మహిళలు భవిష్యత్తులోనూ సహకరించాలని కోరుతున్నాను. ఆర్టీసీ సిబ్బందికి ప్రయాణికులు సహకరించాలి. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలకు.. అభివృద్ధి కార్యక్రమాలకు ఇదే విధమైన సహకారం లభిస్తే.. మరింత ఉత్సాహంగా పని చేస్తాం. మరింత మేలు ప్రజలకు, మహిళలకు చేకూర్చగలం." అని చంద్రబాబు వివరించారు.

**బోర్డులు పెట్టండి... లైవ్ ట్రాకింగ్ అమల్లోకి తీసుకురండి.**

స్త్రీ శక్తి పథకం కింద నడిపే బస్సులకు వెనుకా... ముందు భాగాన బోర్డులు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తంగా 8,458 స్త్రీ శక్తి బస్సులకు బోర్డులు పెట్టాలని చెప్పారు. సీట్లకోసం పోటీ పడితే.. ఆర్టీసీ సిబ్బంది సంయమనంతో వ్యవహరించాలని సీఎం సూచించారు. ఇప్పటి వరకు ప్రయాణికులతో ఆర్టీసీ సిబ్బందికి ఎలాంటి ఘర్షణ వాతావరణం తలెత్తలేదని ఆర్టీసీ ఎండీ తెలిపారు. మహిళా ప్రయాణికుల సంఖ్య ఎంత మేరకు పెరిగిందని ముఖ్యమంత్రి ఆరా తీశారు. పథకం ప్రారంభానికి ముందు 40 శాతం మహిళలు ప్రయాణిస్తే.. 60 శాతం మంది పురుషులు ప్రయాణించే వారని.. ఇప్పుడు 65 శాతం మేర మహిళలు ప్రయాణిస్తుంటే.. 35 శాతం మేర పురుషులు ప్రయాణిస్తున్నారని అధికారులు వివరించారు. అలాగే స్త్రీ బస్సుల లైవ్ ట్రాకింగ్ విధానం ఎప్పటి నుంచి అమల్లోకి తెస్తున్నారని ముఖ్యమంత్రి ఆరా తీశారు. రెండు, మూడు రోజుల్లో గుంటూరు డిపోలో స్త్రీ శక్తి బస్సుల లైవ్ ట్రాకింగ్ విధానాన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేపడతామని... ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ శక్తి బస్సులకు లైవ్ ట్రాకింగ్ విధానాన్ని ప్రవేశపెడతామని అధికారులు చెప్పారు. లైవ్ ట్రాకింగ్ విధానం అమల్లోకి వస్తే.. బస్సుల వేళలు తెలుసుకుని.. ఆ మేరకు తమ ప్రయాణ సమయాలను మహిళలు ఫిక్స్ చేసుకుంటారని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సమీక్ష సందర్భంగా ఆర్టిక్యులేటెడ్ ఈ బస్సులపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ తరహా బస్సులు ప్రస్తుతమున్న సాధారణ బస్సులకు... మెట్రో రైలుకు మధ్య మిడిల్ లెవెల్ ట్రాన్స్ పోర్టు వ్యవస్థగా ఉంటాయని అధికారులు వివరించారు.

## 'మెగాసిటీ'గా తిరుపతి!

>> తిరుపతిలో తుడ టవర్స్‌ను పూర్తిచేస్తామన్నారు. గతప్రభుత్వం క్రమపద్ధతి లేకుండా టౌన్‌ప్లానింగ్ చేసిందని ఆయన విమర్శించారు. భవన నిర్మాణాల అనుమతుల విషయంలో కూటమి ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోందని తెలిపారు. సోమవారం ఉదయం తిరుపతి తుడ కార్యాలయంలో పట్టణాభివద్ధిపై తుడ ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి, నగరపాలక కమిషనర్ మౌర్య, తుడ విసి శుభంబన్సల్, పచ్చదనం, సుందరీకరణ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ సుగుణమ్మతో కలసి మంత్రి నారాయణసమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎలాంటి ప్లానింగ్ లేకుండా భవనాలు నిర్మించారని, ల్యాండ్ రెగ్యులైజేషన్ పథకం(ఎల్ఆర్ఎస్) ఇప్పటికే మంత్రివర్గం ఆమోదించిందన్నారు. త్వరలోనే బిల్డింగ్ రెగ్యులైజేషన్ పథకం(బిఆర్ఎస్)పై చర్చించనున్నట్లు తెలిపారు.

ప్రతినెలా శాలిలైట్ చిత్రాల పరిశీలన, అధ్యయనంతో ప్లానింగ్‌కు విచలనంఉంటే సిఎం సూచనలతో చర్యలు తీసుకుంటామన్నారు. ఆమోదంలేకుండా భవనాలు నిర్మించుకుంటే ఇబ్బందులు పడతారని హెచ్చరించారు. తిరుపతి నగరం పరిధిలో టౌన్‌షిప్‌లను అభివృద్ధి చేసి తుడ ఆదాయాన్ని పెంచాలని సూచించారు. తుడ ప్రాజెక్ట్ నిర్మాణపనుల్లో వేగంపెంచాలని, కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు పన్నుల ద్వారా వస్తున్న ఆదాయాన్ని కమిషనర్ మౌర్య మంత్రికి వివరించారు. పక్కాప్రణాళికలతో ముందుకెళ్లి లక్ష్యాన్ని చేధించాలని మంత్రి నిర్దేశం చేశారు.ప్రభుత్వాన్ని తప్పుదారిపట్టించే నివేదికలు వద్దని, ఏ విషయంలనూ వాస్తవ పరిస్థితులు చెప్పాలని గట్టిగా తెలిపారు.

# రాష్ట్రంలో రైతులకు ఎరువుల కొరత ఉండదు: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ ఆగస్ట్ 25, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలోని రైతులకు ఎరువుల సరఫరా విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా, పంటలకు అవసరమైన ఎరువులు సమయానికి అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఖరీఫ్ 2025 సీజన్‌లో ఎరువుల అవసరం, సరఫరా, నిల్వలు, కేంద్రంరాష్ట్రం సమన్వయం, రైతులకు ఇచ్చిన హామీలపై మంత్రి అచ్చెన్నాయుడు విస్తృతంగా వివరణ ఇచ్చారు. ఖరీఫ్ సీజన్‌కు 31.15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల అవసరంగా అంచనా వేయబడి, ఇప్పటి వరకు 21.34 లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి చేరాయనితెలిపారు. అందులో యూరియా, డీఏపీ, ఎంఓపీ, ఎస్ఎస్‌పీ, కాంప్లెక్స్ ఎరువులు కలిపి 6.22 లక్షల మెట్రిక్ టన్నులు రైతులకు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

రైతులకు ఎరువుల కొరత రాకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుని 1.10 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ ఉంచిందని మంత్రి తెలిపారు. గోదావరి వరదల వల్ల కొన్ని ప్రాంతాల్లో రవాణా సమస్యలు తలెత్తినప్పటికీ, రైతులకు ఎరువులు సమయానికి అందేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఇంకా 79,633 మెట్రిక్ టన్నులు డిపోలలో నిల్వగా ఉండగా, అవసరమైన ప్రాంతాలకు తరలింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

ఎరువుల సరఫరాలో కేంద్రం-రాష్ట్రం సమన్వయంతో 50:50 నిష్పత్తిలో పంపిణీ జరుగుతోందని మంత్రి స్పష్టం చేశారు. కేంద్రం నుండి ఇప్పటి వరకు 3.50 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, అందులో 1.30 లక్షల మెట్రిక్ టన్నులు చేరాయని, 0.47 లక్షల మెట్రిక్ టన్నులు రాబోతున్నాయని తెలిపారు. ఆగస్టు నెలలో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, అందులో 0.75 లక్షల మెట్రిక్ టన్నులు ఇప్పటికే రాష్ట్రానికి చేరాయని, మిగిలిన 0.90 లక్షల మెట్రిక్ టన్నులు గంగవరం, కాకినాడ, విశాఖపట్నం, ఒరిస్సా పోర్టుల ద్వారా త్వరలో చేరనున్నాయని వివరించారు. రైతులకు ఎరువులు పారదర్శకంగా, సమయానికి అందించేందుకు ఇంటిగ్రేటెడ్ ఫెర్టిలైజర్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా పర్యవేక్షణ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. ఈ విధానం వల్ల ఎరువుల నిల్వలు, అవసరాలు, పంపిణీపై రియల్ టైమ్ సమాచారం అందుతుందని చెప్పారు. జిల్లా స్థాయి అధికారులు, సహకార సంఘాలు, వ్యవసాయ శాఖ సంయుక్తంగా సమన్వయం చేసుకుంటూ ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 6.48 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని మంత్రి స్పష్టం చేశారు. రైతులు సాగు కొనసాగించడానికి కావలసినంత ఎరువులు సకాలంలో అందుతాయని హామీ ఇచ్చారు. వర్షాల ప్రభావంతో కొన్నిచోట్ల రవాణా ఆలస్యం జరిగినా, రైతులకు ఇబ్బంది కలగకుండా తక్షణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వర్షాల వలన దెబ్బతిన్న ప్రాంతాల్లో పంటలకు ప్రత్యేక అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎరువులు అందిస్తున్నామని చెప్పారు.

## వారం - వర్జ్యం

26-08-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
తదియ మ.1.57
హస్త పూర్తి
వర్జ్యం : మ.1.01-2.46
దు.ఉ.8.24-9.14, 2) రా.11.27-12.17
శుభసమయం:ఉ.5.30-9.30, సా.4.30-5.15
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. కుటుంబసమస్యల నుండి బయటపడతారు.

**వృషభం:** ఉద్యోగంలో మార్పుల వెను వెంటనే ఫలితాలు ఇవ్వకపోయినా భవిష్యత్తులో కలిసివస్తుంది.

**మిథునం:** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. సోదరుల నుండి విలువైన సమాచారం.

**కర్కాటకం :** సంతాన విద్యా విషయంలో బాధ్యతాయుతంగా మసలుతారు. వస్తు లాభం.

**సింహం:** ఊహించని పరిణామాలు కుటుంబంలో కలతలు సృష్టిస్తాయి. వాహన సౌఖ్యం.

**కన్య :** సన్నిహితులతో స్వల్ప విభేదాలు తలెత్తుతాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు.

**తుల :** భాగస్వామ్య వ్యాపారాలు మినహా ఇతర వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి.

**వృశ్చికం:** ఉద్యోగపరంగా కొన్ని ఒడిదుడుకులు సంభవం. ఋణాలు తీరి కొంత ప్రశాంతత పొందుతారు.

**ధనుస్సు:** పెద్దల సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. చర్చాగోష్ఠులలో పాల్గొంటారు.

**మకరం:** జీవిత భాగస్వామి సహకారం మీకు మనోధైర్యాన్నిస్తుంది. వాహనయోగం.

**కుంభం:** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలను శ్రమించి సాధిస్తారు.

**మీనం :** అయిష్టంగా కొన్ని కార్యక్రమాలు చేయవలసి రావడం కొంత ఇబ్బందికి లోనుచేస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రతిభ చూపిన ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ విద్యార్థులు

## ఐఐటి, నిట్, నీట్‌లో రాష్ట్రం నుంచి 55 మంది ఎంపిక

## సిఎం చంద్రబాబును కలిసి సంతోషాన్ని పంచుకున్న విద్యార్థులు

## సీట్లు పొందిన ఒక్కో విద్యార్థికి ప్రోత్సాహకంగా రూ.లక్ష అందించిన సిఎం

**విజయవాడ, ఆగస్టు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతిభావంతులైన విద్యార్థుల ఎదుగుదలకు ఆర్థికంశాలు అవరోధం కాకూడదని సిఎం చంద్రబాబు అన్నారు. విద్యలో రాణించే పేద వర్గాలకు చెందిన విద్యార్థులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఐఐటీ, నిట్, నీట్ పరీక్షల్లో రాణించడానికి ప్రభుత్వం నగదు ప్రోత్సాహంతో పాటు,అన్ని వసతులు కల్పిస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో చదివి ఈ యేడాది ఐఐటి, నిట్, నీట్‌లో విజయం సాధించిన విద్యార్థులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. ఐఐటీ, నిట్, నీట్‌లో సీట్లు సాధించిన 55 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ సంతోషాన్ని ముఖ్యమంత్రితో పంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ముఖ్యమంత్రి... మరింతగా కష్టపడి ఉన్నత చదువుల్లోనూ ప్రతిభ చూపాలని సూచించారు. భవిష్యత్‌ను ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవడంతో పాటు... రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**ప్రోత్సహించండి,స్ఫూర్తినింపండి**

విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేలా సాంఘిక సంక్షేమ విద్యాసంస్థలు రూపుదిద్దుకోవాలి. రాష్ట్రంలోని విద్యార్థుల్లో ప్రతిభకు కొదవలేదు. వారికి సరైన వసతులు, ప్రోత్సాహం అందిస్తే ప్రపంచంలో అందరితో పోటీ పడే సత్తా ఉంది. ఇందుకు 55 మంది విద్యార్థులే నిదర్శనం. సాంఘిక సంక్షేమ విద్యాసంస్థల నుంచి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ఎంపికయ్యే విద్యార్థుల సంఖ్య వచ్చే ఏడాదికి నాలుగు రెట్లుపెరగాలి. ఇప్పుడు ర్యాంకులు సాధించిన విద్యార్థులు తాము చదువుకున్న పూర్వ విద్యాసంస్థకు వెళ్లి అక్కడ విద్యార్థుల్లో స్ఫూర్తి నింపాలి. అని ముఖ్యమంత్రి విద్యార్థులతో అన్నారు.

**356 మందికి శిక్షణ... 55 మంది ఎంపిక**

కర్నూలు జిల్లా చిన్నటేకూరు, ఎన్టీఆర్ జిల్లా కుంటముక్కల, గుంటూరు జిల్లా అడవి తక్కెళ్లపాడులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఐఐటీనీట్ సెంటర్లలో వీరంతా కోచింగ్ తీసుకుని ర్యాంకులు సాధించారు. ఈ సెంటర్లలో జేఈఈ మెయిన్ అండ్ అడ్వాన్స్‌లో 176 మంది శిక్షణ పొందగా 129 మంది క్వాలిఫై అయ్యారు. నీట్‌కు 180 మంది కోచింగ్ తీసుకోగా 143 మంది క్వాలిఫై అయ్యారు. చివరగా ఐఐటీలో 12 మంది, నిట్‌లో 30 మంది, నీట్ ఎంబీబీఎస్‌లో 13 మంది విద్యార్థులు సీట్లు సాధించారు. మొత్తం 55 మంది విద్యార్థుల్లో 20 మంది విద్యార్థినులు ఉండటం విశేషం. వీరు కాకుండా బీడీఎస్‌లో మరో 14 మందికి సీట్లు వచ్చే అవకాశం ఉంది. జీఎఫ్‌టీఐ, సెంట్రల్ యూనివర్సిటీల్లో 19 మందికి సీట్లు లభిస్తాయి.

**ఈ ఏడాది కొత్తగా 7 కోచింగ్ సెంటర్లు**

ఈ ఏడాది కొత్తగా మరో 7 ఐఐటీనీట్ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. కొత్తగా ఏర్పాటు చేసే సెంటర్లతో 1,411 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది. బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కోసం ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి అన్నారు. సమావేశం చివరిలో ఐఐటీ, నిట్, నీట్‌లో సీట్లు సాధించిన విద్యార్థులకు మెమొంటోలు, ఒక్కో విద్యార్థికి రూ.లక్ష చొప్పున చెక్ స్వయంగా అందించి వారితో విడివిడిగా ఫోటోలు దిగారు. మొత్తం 55 మంది విద్యార్థులకు రూ.55 లక్షలు ఇచ్చారు. విద్యార్థులు అంతా పేదరికం నుంచి వచ్చి ఉత్తమ ప్రతిభ చూపడంతో ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. భుజం తట్టి ఆల్ ది బెస్ట్ చెప్పారు. సమావేశం చివరిలో బోధనా సిబ్బంది, విద్యార్థులు ముఖ్యమంత్రితో గ్రూపు ఫోటో తీసుకున్నారు. ఈ సమావేశంలో మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి, అధికారులు పాల్గొన్నారు.

# మహిళలకు స్వయం ఉపాధి

>> యాస్ (మెప్మా) సంస్థ ర్యాపిడో ద్వారా మహిళలకు ఎలక్ట్రిక్ వాహనాలు అందించింది.అందులో భాగంగా తొలిదశలో 9పట్టణాల్లో 1000మంది లబ్ధిదారులకు రుణ సౌకర్యం కల్పించారు. వీటిలో విశాఖపట్నంలో 400వాహనాలు,విజయవాడలో 400, నెల్లూరు, గుంటూరులో 50చొప్పున, కర్నూలు, తిరుపతి, కాకినాడ, రాజమండ్రిలో 25వాహనాలు చొప్పున మహిళలకు అందజేశారు. వీటిలో ఎలక్ట్రిక్ టూ వీలర్లు కాగా,240ఎలక్ట్రిక్ త్రీ వీలర్లు ఉన్నాయి.

**మహిళల విజయగాథలు**

విజయవాడకు చెందిన వడ్లపూడి గ్లోరీ మంజు మార్చిలో ప్రభుత్వ సబ్సిడీతో స్కూటర్ కొనుగోలుచేసి ర్యాపిడో నడపడం ప్రారంభించారు.ప్రస్తుతం నెలకు రూ.10వేల వరకు సంపాదిస్తున్నారు.సొంత కాళ్లపై నిలబడటం ద్వారా వస్తున్న ఆదాయం కన్నా ఆర్థిక స్వాతంత్ర్యం లభించడంతో సంతోషంగా ఉందని మంజు చెబుతున్నారు.

విజయవాడలోని కండ్రిక ప్రాంతానికి చెందిన మాధవి తన భర్తకు పక్షవాతం రావడంతో కుటుంబ బాధ్యతలను తాను స్వీకరించారు.ఎస్సీ వర్గానికి చెందిన నేను బ్రహ్మానందరెడ్డిని ప్రేమ వివాహం చేసుకున్నాను.ఆయనకు పక్షవాతం వచ్చిన తర్వాత ప్రభుత్వం ఇచ్చే రూ.6000లు దివ్యాంగ పెన్షన్ మందులకు సరిపోతుంది.ఈ సమయంలో మెప్మా ద్వారా రుణం పొంది యాక్టివా టూ వీలర్ కొన్నారు.ర్యాపిడో నడుపుతూ నెలకు రూ.12వేలు సంపాదిస్తున్నాను ఈఎంఐ చెల్లించడంతోపాటు ఇంటిని నడపడానికి ఆ ఆదాయం తోడ్పడుతుందని సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

**ఇది ఆరంభం మాత్రమేనన్న మంత్రి లోకేష్**

మహిళలు సాధికారత సాధించాలనేది ప్రభుత్వ ఆలోచన అని విద్య,ఐటి శాఖమంత్రి లోకేష్అన్నారు. టిడిపి మహిళా రిజర్వేషన్లను ప్రవేశపెట్టడంతో పాటు అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు.ర్యాపిడోతో కలసి రాష్ట్రంలో 1000మందికి పైగా మహిళలు స్వీయ ఉపాధి సాధించినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఇది ఆరంభం మాత్రమేనని,రాబోయే రోజుల్లో మరింత చేస్తామని మంత్రి నారా లోకేష్ వివరించారు.

# మన చేనేతకు ప్రపంచ గుర్తింపు

>> ఇంకా ఆదరణ ఎలా చేయాలో అనే విషయాలపై దృష్టి కేంద్రీకరిస్తామన్నారు. మన కళలను, ఆర్టిజన్స్‌ను, హ్యాండీ క్రాఫ్ట్స్‌ను అభివృద్ధి చేయటం మనందరి బాధ్యత అని అన్నారు. మన కుటుంబాలు చేనేతను ఆదరించేలా చేయాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. హ్యాండ్ ల్యూమ్స్ ఒక జీవనోపాధి దీన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. వన్ డిస్ట్రిక్ వన్ ప్రొడక్ట్ క్రింద మన చేనేతకు 10 అవార్డ్స్ రావడం చేనేతకు గర్వకారణం అన్నారు. మొత్తం దేశంలో 30 అవార్డ్స్‌లో మనకు 10 అవార్డులు రావడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు. ఇందులో బాపట్ల జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డు, రాష్ట్రంలో 9 జిల్లా స్థాయి అవార్డులు వచ్చాయన్నారు. చేనేత మరియు జౌళి శాఖ కమిషనర్ జి. రేఖా రాణి మాట్లాడుతూ చేనేత ఉత్పత్తులను పెంచేందుకు ఇలాంటి ఎగ్జిబిషన్స్‌ను ఆగస్టు నెలలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నేతన్నలకు ఏడాది పొడవునా ఉపాధి కల్పించేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి జిఎస్టీ రీయింబర్స్‌మెంట్ కోసం ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. చేనేత కార్మికులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించి మరియు దేశములోని ప్రముఖ చేనేత ఉత్పత్తులను ఒకే వేదికపై తీసుకువచ్చి వినియోగదారులకు అందుబాటులో ఉంచే కార్యక్రమములో భాగంగా వీటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చేనేత. జౌళిశాఖ అడిషనల్ డైరెక్టర్ మురళీకృష్ణ, జాయింట్ డైరెక్టర్ రాజారావు, డిప్యూటీ డైరెక్టర్ బి. నాగేశ్వరరావు, ఏడీలు హరికృష్ణ, వనజ, తదితరులు పాల్గొన్నారు.

**'గాంధీ బునకర్ మేళా'ను (జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన 2025)**

జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన2025 అనంతరం చేనేత వస్త్ర ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ ప్రాంతాలకు చెందిన స్టాల్స్‌ను ఆసక్తిగా గమనించారు. అంతేకాకుండా ఒక్కో చీర తయారీకి ఎన్ని రోజులు పడుతుంది, ఎంత మంది చీర తయారీలో పాల్గొంటారు అని స్టాల్స్ నిర్వాకులను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రదర్శనలో దేశం మొత్తం మీద వివిధ రాష్ట్రాల నుంచి 100 స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రదర్శనలో బీహార్, చత్తీస్‌గఢ్, హర్యానా, జమ్మూ కాశ్మీర్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, వెస్ట్ బెంగాల్, ఝార్ఖండ్, గుజరాత్, ఢిల్లీ, హ్యాండిక్రాఫ్ట్స్ విభాగంలో 5, ఆంధ్ర రాష్ట్రం నుండి 45 చేనేత సంఘాలు పాల్గొననున్నాయి. ఈ వస్త్ర ప్రదర్శనలో అన్నిరకాల చేనేత ఉత్పత్తులు ఉత్పత్తి ధరలకే అందుబాటులో ఉంచబడును. కాటన్/సిల్క్ చీరలు, డ్రస్ మెటీరియల్స్, బెడ్‌షీట్లు, కలంకారి, జంథాని, కార్పెట్స్ వంటి విస్తృత శ్రేణి ఉత్పత్తులు ఈ మేళాలో ప్రదర్శన.అమ్మకానికి అందుబాటులో ఉంటాయి. కావున, మన విజయవాడ మరియు పరిసర ప్రాంత ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి, చేనేత కార్మికులను ప్రోత్సహించవలసిన అవసరం ఉంది.

26-08Pg3exHMNWJQETC.qxd:26-08Pg3exHMNWJQETC.qxd 1/1/02 6:08 AM Page 1



# శ్రీవాణి ఆఫ్‌లైన్ జారీ కొనసాగింపునకు తర్జనభర్జనలు!

## - ఆన్‌లైన్ టిక్కెట్‌లతోనూ సమస్యలున్నట్లు భక్తుల ఫిర్యాదు




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని ఆలయంలో మరీ దగ్గరగా కులశేఖరపడి (మొదటి గడప) వద్దనుండి దర్శనం చేసుకునే అవకాశం ఉన్న శ్రీవాణిబ్రేక్ దర్శనాల టిక్కెట్లు ఆఫ్‌లైన్‌లో జారీ కొనసాగింపు విషయంలో టిటిడి ఎటూ తేల్చుకోలేకపోతోంది. భక్తుల నుండి డిమాండ్ విపరీతంగా ఉండటంతో ఈ టిక్కెట్లు తిరుమలలోని అన్నమయ్యభవనం సమీపంలో శ్రీవాణి ప్రత్యేక కౌంటర్‌ల వద్ద సమయం, సందర్భం లేకుండా జారీచేయడమే ప్రధానంగా భక్తుల నుండి నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. నిర్ణీతసమయం ప్రకారం ప్రతి రోజూ ఉదయం 10గంటలకు ఈ ప్రత్యేక కౌంటర్‌ల వద్ద టిక్కెట్లు జారీచేయాల్సి ఉంది. ఇందుకు భక్తులు వేకువజామున 3,4గంటల నుండే అక్కడ క్యూలైన్లో బారులుతీరి నిలబడుతున్నారు. రోజువారీగా తిరుమలలోని కౌంటర్లలో 800 శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెట్లు ,రేణిగుంట విమానాశ్రయంలో 200 టిక్కెట్లు పొందిన భక్తులకు ఏరోజుకారోజు దర్శనం కావడంతో సాయంత్రం 4.30గంటలకు ఆలయంలోనికి వైకుంఠమ్ 1 క్యూలైన్‌ల నుండి అనుమతినిస్తున్నారు. దీనివల్ల డబ్బున్న ధనవంతులేగాక సామాన్యభక్తులు కూడా దర్శనం త్వరగా చేసుకునేందుకు వీలుకల్పించారు. ఈ నేపథ్యంలో సాధారణరోజుల్లోనూ మధ్యాహ్నం 12గంటలలోపే శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెట్లు పూర్తిగా జారీఅవుతున్నాయి. ఇంకా వారాంతం,రద్దీ విపరీతంగా ఉండే రోజుల్లో మరీ అర్ధరాత్రి వేళ టిక్కెట్లు జారీచేస్తుండటంతో ఉదయం 6గంటలకల్లా ఆరోజు దర్శన టిక్కెట్లు పూర్తిగా కోటా లేకపోతోంది. టిక్కెట్లు జారీచేసే విషయంపై గత వారం తిరుమలలో భక్తులు రచ్చచేయడం, నిరసనలకు దిగడం జరిగింది. దీంతో శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్ చేయాలని భావిస్తున్నారు. అయితే ఇప్పటికే ఆన్‌లైన్‌లో రోజువారీగా 500 టిక్కెట్లు మూడునెలలముందే విడుదల చేస్తుండటం, ఈ టిక్కెట్లు అందుకున్న భక్తులు కొన్ని అనివార్యకారణాలతో దర్శనాలకు రాలేకపోతున్నారనేది టిటిడి సమాచారం. అలాంటి సమయంలో ఆ టిక్కెట్లు వృథాగానే పోతున్నాయి. దీనివల్ల ఆఫ్‌లైన్‌లోనే జారీచేయడం వల్ల కొండకు చేరుకున్న భక్తులు తమతమ స్థాయిని బట్టి ముందువచ్చిన వారికి ముందు అనే విధంగా ఏరోజుకారోజు టిక్కెట్లు అందుకోవడానికి సౌలభ్యంగా ఉంటుంది. అంతేగాక ఆఫ్‌లైన్‌లో టిక్కెట్లు పొందిన భక్తులు తిరుమలలోనే స్థానిక ఆలయాలు, తీర్థాలు, పుణ్యక్షేత్రాలను సందర్శించే వీలుకూడా ఉంది. గదులకోసం తంటాలు తప్పుతాయి. మరీ ఎవరైనా భక్తులు సెంటిమెంట్‌గా భావిస్తే యాత్రికుల వసతి సముదాయాల్లో విశ్రాంతి తీసుకోవడం చేయవచ్చు. ఇవన్నీ పరిగణనలోనికి తీసుకుంటున్న టిటిడి అధికారులు ఆఫ్‌లైన్‌లోనే శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెట్లు కొనసాగించడం మంచిదని అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ టిక్కెట్లు జారీ కౌంటర్ల వద్ద పూర్తి పారదర్శకంగా డిజిటల్ డిస్‌ప్లే చేస్తూ ఎన్ని టిక్కెట్లు లభ్యత వున్నాయనే సమాచారం తెలియజేస్తున్నారు. సోమవారం భక్తుల రద్దీ ఓ మాదిరిగా కొనసాగడంతో మధ్యాహ్నం 1గంటకు 80వరకు శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు ఉన్నాయి. గంటసమయంలో ఆ టిక్కెట్లను భక్తులు బుక్‌చేసుకుని సాయంత్రం దర్శనానికి వెళ్ళడం విశేషం. ప్రతిరోజూ 1,500 టిక్కెట్లు జారీఅవుతున్న శ్రీవాణి మరో 500వరకు పెంచాలని భక్తుల నుండి వస్తున్న విజ్ఞప్తి. మరీ దీనిపై టిటిడి అధికారులు సమగ్రంగా సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నారు. మరీ టిక్కెట్లు 300వరకు పెంచాలనే యోచనతో కార్యాచరణ రూపొందిస్తున్నారనేది సమాచారం. అయితే 10,500 రూపాయలు చెల్లించి దర్శన టిక్కెట్ పొందుతున్న భక్తులకు వసతి సదుపాయం విషయంలో కూడా కుదరదనే అంశంపై భక్తులకు అవగాహన కల్పించాలని ఆలోచన చేస్తున్నారు. మరీ వారంరోజుల్లో ఈ అంశాలపై టిటిడి అధికారులు ఒకస్పష్టతకు రానున్నారు.

## రేపు జగన్ తిరుమల పర్యటన లేదన్న వైఎస్సార్సీ



**తిరుమల,ఆగస్టు 25ప్రభాత వార్త ప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం(రేపు) తిరుమలకు వస్తున్నారని సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టడంతో ఆయన పర్యటనపై టిటిడి వర్గాల్లో చర్చ మొదలైంది. ఆయన ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి రేపు వస్తున్నట్లు, ఆయన అన్యమతస్థుడు కావడంతో హిందూమతంపై విశ్వాసం ఉన్నట్లు డిక్లరేషన్ ఇవ్వాలని, అలా సంతకం చేయకుంటే దర్శనానికి అనుమతిస్తారా?అనే పుకార్లు షికారుచేశాయి. గతంలో ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్ళు శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలోతిరుమలకు వచ్చి పట్టువస్త్రాలు సమర్పించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం వైఎస్ జగన్ వైసిపి నేతగా,పులివెందుల ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన తిరుమల పర్యటన ఉందనే సామాజిక మాధ్యం వార్తతో టిటిడిలో గుబులురేగింది. ఈ సున్నిత మైన విషయంపై ఎలా వ్యవహరించాలనే అంశం పెద్ద దుమారం రేపింది. అయితే చివరకు సోమవారం సాయంత్రం వైసిపి ఉమ్మడి చిత్తూరుజిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి తిరుమలకు జగన్ పర్యటన లేదని స్పష్టత నివ్వడంతో నెలకొన్న సందిగ్ధత వీడిపోయింది. 27న తిరుమలకు జగన్ రావడం లేదని, అసలు ఆయన పర్యటన లేదని చెప్పారు. అంతేగాక సిఎంగా జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో కూడా హిందు ధర్మపరిరక్షణ జరిగిందని, శ్రీనివాస దివ్యఅనుగ్రహ హోమం ప్రారంభించామని కరుణాకర్‌రెడ్డి తెలిపారు.

## రేపటి నుండి కాణిపాకం బ్రహ్మోత్సవాలు



**కాణిపాకం, ఆగస్టు 25 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానంలో రేపటి నుండి స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ప్రతి ఏటా ఆలయంలో 21 రోజుల పాటు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతుంటాయి. ఇందులో భాగంగా ఈనెల 27న వినాయకచవితి, 28న ధ్వజారోహణం, హంసవాహనసేవతో ప్రారంభమయ్యే నవరాత్రి ఉత్సవాలు సెప్టెంబర్ 5న జరిగే ధ్వజావరోహణం కార్యక్రమంతో ముగుస్తాయి. అలాగే 6న అధికార నంది వాహనంతో ప్రారంభమయ్యే ప్రత్యేక ఉత్సవాలు 16న జరిగే తెప్పోత్సవంతో ముగియనుంది. ఈమేరకు ఆగస్టు 27న వినాయక చవితి, 28న ధ్వజారోహణం,హంసవాహనసేవ, 29న బంగారు నెమలివాహన సేవ, 30న మూషికవాహన సేవ,

31న బంగారు చిన్నశేషవాహనం, బంగారు పెద్ద శేషవాహనసేవ, సెప్టెంబర్ 1న చిలుక వాహనం (పగలు), వృషభవాహనసేవ (రాత్రి), 2న గజవాహన(ఏనుగు)సేవ, 3న రథోత్సవం, 4న భిక్షాండి, తిరుకళ్యాణం, అశ్వవాహన సేవ, 5న ధ్వజావరోహణం, వడాయత్తుఉత్సవం,
ఏకాంతసేవ జరుగనుంది. అదేవిధంగా ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా 6న అధికార నందివాహనసేవ, 7న రావణ బ్రహ్మ వాహనసేవ, 8న యాళివాహనసేవ, 9న సూర్యప్రభ వాహనసేవ, 10న చంద్రప్రభ వాహనసేవ, 11న కల్పవృక్ష వాహనసేవ, 12న విమానోత్సవం, 13న పుష్పపల్లకిసేవ, 14న కామధేనువాహనం,15న పూలంగిసేవ, 16న తెప్పోత్సవం జరుగనుంది.

# ఒక్క క్లిక్.. వేయి భావాల లాజిక్

## - పాత్రికేయరంగంలో ఫొటో జర్నలిస్టుల పాత్ర కీలకం

### - ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**.విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి:** ఫొటోగ్రాఫర్ ఒక్క క్లిక్‌తో కెమెరాలో బంధించే ఛాయాచిత్రం వేయి భావాల లాజిక్ అని.. ఫొటోలు ఎన్నో మధురానుభూతులకు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తాయని, ఫొటో లేని వార్తా పత్రిక వెలుగు లేని దివిటీ లాంటిదని, ఛాయాచిత్రం చూడటంతోనే సగం వార్తా సారాంశం పాఠకులకు అర్థమయిపోతుందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విశ్రాంత ఐఏఎస్ అధికారి డి. చక్రపాణి అన్నారు.

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రదానోత్సవాన్ని సోమవారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విశ్రాంత ఐఏఎస్ అధికారి డి.చక్రపాణి.. డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహంతో కలిసి తొలుత కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం ఔత్సాహిక ఫొటోగ్రాఫర్ పి.ప్రసాద్ సేకరించిన పురాతన అరుదైన కెమెరాలను ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ మధురానుభూతులను ఫొటోల రూపంలో భావితరాలకు అందించేందుకు వీలుంటుందని.. ఫొటోలు అనేవి తరతరాలకు విజ్ఞాన వారధులని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఏది చేసినా వినూత్నంగా చేయాలని ప్రోత్సహిస్తుంటారని, విలువైన వనరుల సృష్టి జరగాలని ఆకాంక్షిస్తారని.. ఫొటోగ్రఫీ పోటీల నిర్వహణ ద్వారా ఫొటోగ్రాఫర్లను ప్రోత్సహించి.. కొత్త ఉత్తేజంతో వారు ముందడుగు వేసేలా దోహదపడతాయన్నారు. ఎన్టీఆర్ జిల్లా ఆర్థిక రంగానికి దాదాపు 67 శాతం సేవా రంగం ద్వారా లభిస్తోందని.. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడం ద్వారా సేవా రంగం మరింత పురోగతి సాధించేందుకు వీలుంటుందన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి సమష్టి కృషి అవసరమని.. ఛాయాచిత్రాల విజ్ఞాన సారథులు అయిన ఫొటోగ్రాఫర్లు కూడా ఇందులో భాగస్వాములు కావాలన్నారు. ఈ పోటీలు ఆరంభం మాత్రమేనని.. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ అన్నారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి డి.చక్రపాణి మాట్లాడుతూ.... ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు, ఫొటోగ్రాఫర్లను ప్రోత్సహించేందుకు వివిధ రకాల ఇతివృత్తాలతో ఫొటోగ్రఫీ పోటీలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని.. విజేతలకు హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నో సవాళ్లు ఉన్నా వాటిని ఎదుర్కొంటూ ఫొటోగ్రాఫర్లు విజయవంతంగా ముందుకెళ్తున్నారని..

వృత్తి జీవితానికి వన్నె తెస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విశ్రాంత ఐఏఎస్ అధికారి చక్రపాణిలు ఫొటోగ్రఫీ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేసి సత్కరించారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు, స్వచ్ఛాంధ్ర/స్వచ్ఛ ఎన్టీఆర్, యోగాంధ్ర, తల్లికి వందనం/విద్య, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, దీపం 2, న్యూస్ ఫొటోలకు సంబంధించి మూడు విభాగాల్లో ఫొటోగ్రఫీ పోటీలు నిర్వహించగా విజేతలకు ప్రతి విభాగంలో ప్రథమ (రూ. 10 వేలు), ద్వితీయ (రూ. 7,000), తృతీయ (రూ. 4 వేలు) బహుమతులతో పాటు రూ. 2 వేలు చొప్పున ఆరుగురికి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. మెమెంటోలు, శాలువాలతో సత్కరించారు.

## ఏడాదిన్నర బాలుడిపై పైశాచికంగా దాడి!

### తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలైన బాలుడు



బాలుడి తల్లిదండ్రులు

**పలమనేరు టౌన్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** అభం శుభం తెలియని ఏడాదిన్నర బాలుడిపై పైశాచికంగా దాడి జరిగింది. ఈ దాడి ఎవరు చేశారన్న విషయం తెలియడం లేదు. శరీరంపై కాల్చిన గాయాలు, మర్మావయంపై కొరికిన గాట్లు ఉన్నాయి. ఈ నెల 24న సాయంత్రం జరిగిన ఈ సంఘటన హృదయ విదారకంగా వుంది. అపస్మారక స్థితిలో బాలుడు పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇది తల్లిదండ్రుల పనేనా లేక ఇతరులు ఎవరైనా ఈ దారుణానికి పాల్పడ్డారా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చిత్తూరు జిల్లా గంగవరం మండలం పత్తికొండ వద్ద ఓ కోళ్ళఫామ్‌లో చత్తీస్‌ఘడ్‌కు చెందిన ఓ జంట పనిచేస్తున్నారు. వీరికి ఏడాదిన్నర బాలుడు ఉన్నాడు. ఈ నేపథ్యంలో బాలుడు ఈ నెల 24న హటాత్తుగా భోరున ఏడుస్తూ అరవడంతో తల్లిదండ్రులు వెంటనే పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వచ్చారు. ఆసుపత్రిలో వైద్యులు విషయం గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. బాలుడు అపస్మారక స్థితిలో కోమాలో వుండడంతో ఐసియులో వుంచి చికిత్స చేస్తున్నారు. డా.మరియమ్మ మాట్లాడుతూ ఇది సాధారణంగా వచ్చిన వ్యాధి కాదని బాబును ఎవరో విచక్షణా రహితంగా కొట్టారని, దీంతో బాలుడు తీవ్ర గాయాల పాలయ్యాడని తెలిపారు. తల్లిదండ్రులను విచారిస్తే తాము పనుల్లోకి వెళ్ళడానికి తెలిసిన వ్యక్తి దగ్గర వదిలి వెళ్ళామని చెపుతున్నారని వివరించారు. రక్త పరీక్షలు చేశామని రక్తం తక్కువగా వుందని తెలిపారు. విషయం తెలుసుకున్న హ్యూమన్‌రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ మాదేశ్ బృందం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తల్లిదండ్రులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

## అలిపిరి వద్ద భూమిపై భూమన ఆరోపణలు దారుణం: టిటిడి

**తిరుమల,ఆగస్టు 25ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల పవిత్రతను కాపాడాలనే ఉద్దేశ్యంతో 2021 నవంబర్‌లో అలిపిరి సమీపంలోని దేవుని పాదాలచెంత 20 ఎకరాల స్థలాన్ని ఒబెరాయ్ హోటల్‌కు కేటాయింపులు చేసిన దాన్ని తిరిగి వెనక్కుతీసుకోవడం జరిగిందని టిటిడి పేర్కొంది. ఆ భూమికి బదులు దక్షిణంవైపు పర్యాటకశాఖకు స్థలాన్ని టిటిడి కేటాయిస్తూ మేనెలలో జరిగిన టిటిడి బోర్డు సమావేశంలో తీర్మానించింది. అయితే దీనిపై వైసిపి నేత, టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన ఆరోపణలు సబబుకాదని, భక్తుల మనోభావాలతో ముడిపడిన అంశం కావున ఆయన వ్యాఖ్యలను టిటిడి ఖండించింది. అలిపిరి-చెర్లోపల్లిరోడ్డులో దక్షిణంవైపు ఇప్పటికే పలు నిర్మాణాలు జరిగిన విషయం విదితమే.దక్షిణంవైపు భూమిని పర్యాటకశాఖకు కేటాయించి తిరుమల కొండను ఆనుకుని ఉత్తరంవైపుగా ఉన్న పవిత్రమైన భూమిని టిటిడి తీసుకోవడం జరిగిందన్నారు.

## సెప్టెంబర్ 15కల్లా దసరా ఉత్సవాల ఏర్పాట్లు పూర్తి



దాతలకు దుర్గమ్మ వారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 25, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో జరుగుతున్న దసరా ఉత్సవాల ఏర్పాట్లు సెప్టెంబర్ 15కల్లా పూర్తి చేయాలని ఇఓ వికె శీనా నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించి పనుల వివరాల పురోగతిని తెలుసుకున్నారు. కమీషనర్ ఆదేశాల మేరకు నూతన లడ్డూపోటులో లడ్డూ తయారీ చేయాలన్నారు. నూతన అన్నదాన భవనంలో అన్నదానం జరగాలన్నారు. దసరా ప్రత్యేక పూజలు కుంకుమార్చన, దేవిఖడ్గమాల, శ్రీచక్రనవణార్చన లు మహామండపం 6వ అంతస్థులో జరుగుతాయన్నారు. చండీహోమం యాగశాలలో జరుగుతాయన్నారు. అన్ని పూజల టికెట్లు ఆన్‌లైన్లో కొనుగోలు చేయాలన్నారు. టికెట్లు అందుబాటులో వుంచే వివరాలు త్వరలో తెలుపుతామన్నారు. భక్తులకు ఉదయం 6 నుండి 10.30 వరకు పులిహోర, కట్టుపొంగలి, కదంబం, దద్దోజనం అందిస్తామని, ఉదయం 10.30 నుండి సాయంత్రం 4 వరకు భోజనం, సాయంత్రం 4. నుండి రాత్రి 9.30 వరకు పులిహోర, కదంబం కొండ దిగువన అందించాలని, మూలానక్షత్రం రోజున విజయదశమి రోజున చిన్న లడ్డూ ఉచితంగా అందిస్తామన్నారు. సమీక్ష సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ రంగారావు, ఇఇ లు కోటేశ్వరరావు, రాంబాబు, ఏఇఓ చంద్రశేఖర్, సుధారాణి, గంగాధర్, రమేష్‌బాబు, శ్రీనివాస్, తిరుమలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. దుర్గమ్మ వారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన యు లక్ష్మిపార్వతి రు.1,00,101ల విరాళాన్ని సోమవారం తమ భర్త వెంకటేశ్వరరావు పేరిట నిత్యాన్నదాన పథకానికి అందించారు. విజయవాడకు చెందిన ఎస్ కృష్ణ, అనంతలక్ష్మి దంపతులు రు.1లక్ష విరాళాన్ని కనకదుర్గ డెవలెప్‌మెంట్ ట్రస్టుకు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు అనంతరం వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. శ్రీ కనకదుర్గానగర్ నుండి మహామండపం వరకు బిటి రోడ్ పనులు సోమవారం ప్రారంభమైన సందర్భంగా వాహనాలకు ప్రవేశం లేదని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. వాహనదారులు ఘాట్‌రోడ్డు మార్గంలో కొండపైకి చేరుకోవాలన్నారు. దుర్గమ్మ వారిని దర్శించుకునే భక్తులు ఫోన్లను మొబైల్ కౌంటర్లలో భద్రపరుచుకోవాలన్నారు.

# తిరుమల సమాచారం

## వరాహస్వామికి ఏకాంత అభిషేకం




**తిరుమల,ఆగస్టు 25ప్రభాతవార్తప్రతినిధి:** ఆదివరాహక్షేత్రం కలియుగవైకుంఠం తిరుమలలో సోమవారం ఉదయం భూవరాహస్వామికి ఏకాంత అభిషేకం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. వరాహస్వామి జయంతి సందర్భంగా ఉదయం ఆలయ అర్చకులు కలశస్థాపన, కలశపూజ, పుణ్యాహవచనం చేపట్టారు. అనంతరం వేదోక్తంగా పాలు,పెరుగు,తేనె,చందనం, పసుపు, కొబ్బరిజలం వివిధ రకాల పండ్లతో తయారుచేసిన పంచామృతంతో మూలవర్లకు ఏకాంత అభిషేకం నిర్వహించారు. కాగా తిరుమలలో ఆగమశాస్త్రం ప్రకారం వరాహస్వామికి తొలిపైజ, తొలినైవేద్యం , తొలి దర్శనం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం, ఆలయ అర్చకులు, ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నాం: మంత్రి నారాయణ



**తిరుమల,ఆగస్టు 25ప్రభాతవార్తప్రతినిధి:** గత ఐదేళ్ళ ప్రభుత్వంలో రాష్ట్రం అస్తవ్యస్తంగా తయారైందని, ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం మెల్లగా అన్నీ సరిదిద్దుకుంటే రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నామని రాష్ట్రమంత్రి డాక్టర్ పి.నారాయణ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదప్రజలు ఆర్థికంగా ముందుకు వెళ్ళేలా పి4 పథకం అమలుచేయడం అన్ని వర్గాల నుండి ఆనందం వ్యక్తమవుతోందన్నారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతున్నామని, మరిన్ని సంక్షేమ పథకాలు అమలుచేసే శక్తిని చంద్రబాబునాయుడుకు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ప్రసాదించాలని వేడుకున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి విజన్ దూరదృష్టితో కూడుకుందన్నారు. ఆయన దిశానిర్దేశం రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా అభివృద్ధిచెందేందుకు దోహదపడుతుందన్నారు. సోమవారం ఉదయం కుటుంబం,అనుచరులతో కలసి తిరుమలకు వచ్చిన మంత్రి నారాయణ విఐపి బ్రేక్ ప్రారంభసమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు,ఓఎస్‌డి సత్రానాయక్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేశారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కిన మంత్రి ఆనందనిలయంలోని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆశీస్సులందుకున్నారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అందరిపై శ్రీవారి ఆశీస్సులుండాలి: ప్రముఖులు



**తిరుమల,ఆగస్టు 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అంతా మంచి జరగాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. సోమవారం ఉదయం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరిహరనాధశర్మ, ఎంపిలు రఘునందన్‌రావు,మాగుంట శ్రీనివాస్ వేర్వేరుగా శ్రీవారి ఆలయంలోపలకు చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి గోవిందుడి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సైనికశక్తి, దేశభద్రత మరింత శక్తిమంతంగా ఉండాలి:కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**తిరుమల,ఆగస్టు 25ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశ సైనికులు దేశభద్రతలో పట్టుదలతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి తెలిపారు. సైనికశక్తి, దేశభద్రత మరింత శక్తివంతంగా ఉండాలని భగవంతుడ్ని ప్రార్థించినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా మంచి వర్షాలు కురిశాయని, రైతులు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం వేకువజామున కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కుటుంబంతో కలసి శ్రీవారి సుప్రభాతసేవలో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దేవదేవుడి దర్శనం చేయించి ఆశీస్సులందజేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ర్యాపిడోతో మహిళలు డ్రైవర్లుగా ఉపాధి పొందడం సంతోషం : మంత్రి లోకేష్



**విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ రవాణా సేవల సంస్థ ర్యాపిడోతో కుదిరిన భాగస్వామ్యం ద్వారా వెయ్యిమందికి పైగా మహిళలు డ్రైవర్లుగా ఉండి ఉపాధి పొందడం పట్ల ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి లోకేష్ సంతోషం వ్యక్తం చేశారు. మహిళలు ర్యాపిడో వాహనాలు నడుపుతున్న వీడియోను సోమవారం తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. మహిళలు ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ) కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా రాయితీలు కల్పిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రవాణా ప్రణాళిక అంటే కేవలం ఓ చోటు నుంచి మరో చోటుకు ప్రయాణించడం మాత్రమే కాదని, అది మహిళలకు లభించే అవకాశం, గౌరవం అని లోకేష్ అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా తమది కచ్చితంగా మంచి ప్రభుత్వమని రుజువు చేసుకుంటున్నామని వివరించారు. రాష్ట్రంలో స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు అందిస్తున్న ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం గొప్ప విజయం సాధించిందని, అదే స్ఫూర్తితో మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. మహిళలకు రవాణా సౌకర్యాలు మెరుగుపరచడంతోపాటు, ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

## నేడు సీమ మీదుగా బెంగళూరు-బీదర్ మధ్య ప్రత్యేక రైలు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 25,ప్రభాతవార్త** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రాయలసీమ జిల్లాల మీదుగా బెంగళూరు-బీదర్-బెంగళూరుల మధ్య ఈ నెల 26,27వ తేదీల్లో మంగళ,బుధవారాల్లో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

బెంగళూరు నుంచి బీదర్ వెళ్లే నెంబర్ 06549ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు బెంగళూరు నుండి మంగళవారం రాత్రి 9.15గంటలకు బయలుదేరి, బుధవారం ఉదయం 11.30గంటలకు బీదర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బీదర్ నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 06550 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు బుధవారం మధ్యాహ్నం 14.30గంటలకు బీదరు నుంచి బయలుదేరి గురువారం తెల్లవారుజామున 4గంటలకు బెంగళూరు చేరుకుంటుంది.

ఈరైళ్లు మార్గమధ్యలో యలహంక, హిందూపురం, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, ఆదోని,

మంత్రాలయం, రాయచూర్ క్రిష్ణా, యాద్గీర్, వాడి, షాహాబాద్, గుల్బర్గా, హొమ్నాబాద్ స్టేషన్లలో నిలుస్తాయి.

# మాస్టర్‌ప్లాన్ అమలుకు మరో శివరాత్రి రావాలేమో!

## మంత్రి, కలెక్టర్ ప్రకటనలు ఉత్తుత్తివేనా? ఎమ్మెల్యే హామీల మాటేమిటి?



సన్నిధి వీధిలో మాస్టర్ ప్లాన్‌కు అడ్డంగా ఉన్న భవనం

**శ్రీకాళహస్తి,ఆగస్టు 25 ప్రభాతవార్త** :శ్రీకాళహస్తీశ్వరాలయం మాస్టర్ ప్లాన్ అమలుకు మరో శివరాత్రి రావాలా? మహాశివరాత్రి ఏర్పాట్లు సమీక్ష సందర్భంగా సాక్షాత్తు దేవాదాయశాఖ మంత్రి ఆనం నారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ మహాశివరాత్రి లోపల మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని అడ్డం ఉన్న ఒకే ఒకణ్ణి ఒప్పించి, నష్టపరిహారం చెల్లించి అమలుకు మార్గం సుగమం చేయాలని ఆదేశించారు. నిధులు ఇవ్వటానికి కూడా మంత్రి సిద్ధం అంటూ ప్రకటించారు. శివరాత్రి జరిగి ఆరునెలలు అయినా అతీ గతీ లేదు. దాంతో జనం ఇక కొత్త ఆలయ పరిసరాలను చూడవచ్చునని కలలు కన్నారు. కానీ నెలలు గడుస్తున్నా ఆ ఒక్కణ్ణి తొలగించటానికి ఎందుకో మీన మేషాలు లెక్కించుకుంటున్నారు. దేవాదాయశాఖ అధికారులు ఏమో మేము ప్రతి పాదనలు పంపామంటూచేతులు దులుపుకుంటుండగా ఫైలు కలెక్టర్ కార్యాలయం నుంచి ప్రభుత్వానికి ఎందుకు ముందడగు వేయటం లేదో ఎవరికి అంతుపట్టడం లేదు. శ్రీకాళహస్తీశ్వరాలయం మాస్టర్ ప్లాన్‌ను గతంలో దివంగత నేత గోపాలకృష్ణారెడ్డి అప్పటి ముఖ్యమంత్రి(ప్రస్తుత) నారాచంద్రబాబునాయుడు సూచనలతో మాస్టర్ ప్లాన్‌ను ఆమలు చేసారు. సుమారు రూ.వంద కోట్లు భక్తులు సమర్పించిన విరాళాలతో భూసేకరణ చేసారు. ఆలయం చుట్టు నిర్మించిన నిర్మాణాలే కాకుండా మరో 3.5 ఎకరాల భూములను సేకరించారు. వంద కోట్లు వెచ్చించి సేకరించిన స్థలాలను నేడు పార్కింగ్‌గా వినియోగించుకుంటున్నారు. మాస్టర్ ప్లాన్ కోసం వంద ఇళ్ళు లాడ్జిలు,వ్యాపార సంస్థలను సేవకరించారు. నష్టపరిహారాలు చెల్లించారు.అయితే సన్నిధివీధిలో అందరి కంటే ముందుగా తమ ఆస్తిని అప్పగిస్తామని ఓ లాడ్జి యజమాని దేవస్థానంకు ప్రతిపాదించారు. అయితే ఆయన తప్ప మిగిలినఅ ఒదరి ఆస్తులను సేకరించారు. ఆయన వృత్తి రీత్యా న్యాయవాది కావటంతో పరిహారం విషయంలో పేచీ పడింది. ఇలా ఐదేళ్ళు గడిచిన తరువాత కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి స్థానిక శాసనసభ్యుడు ఆయన వెంట పడ్డారు.పలుమార్లు సమావేశం జరిపారు. చివరకు ఫిబ్రవరి 25లో దేవాదాయశాఖ,రెవెన్యూశాఖ మంత్రి కలెక్టర్‌లు పది రోజుల్లో ఈ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.కానీ జరగలేదు. శివరాత్రి తరువాత జిల్లా కలెక్టర్ స్థాయిలో కమిటి సమావేశం జరిపారు. బాధితునికి ఒప్పించారు. ఆతను రాతమూలకంగా ఇచ్చి మూడు నెలలు దాటుతున్నా ఇప్పటి వరకు పరిష్కారం లేదు. మాస్టర్ ప్లాన్‌కుఅ అడ్డంకిగా ఉన్న ఒకే ఒకవ్యక్తితో కలెక్టర్ కార్యాలయం చర్చలు జరిపింది. చివరకు బాధితుడు ఎంత కాలం పోరాటం చేస్తామన్నారు.

# వైద్యరంగంలో వినూత్న ఆవిష్కరణలు



అంతర్జాతీయ బయోడిజైన్ నిపుణులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశ దృశ్యం

## భారత్ బయోడిజైన్ రిసెర్చి ఇన్నోవేషన్ కార్యక్రమం రతన్‌టాటా ఇన్నోవేషన్‌తో కలిసి పనిచేయనున్న బయోడిజైన్ రిసెర్చి : సిఎంచంద్రబాబు

విజయవాడ, ఆగస్టు 25,ప్రభాతవార్తప్రతినిధి: వైద్యారోగ్య రంగంలో వినూత్న ఆవిష్కరణల కోసం భారత్ బయోడిజైన్ రీసెర్చ్ ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అమరావతిలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో అంతర్భాగంగా ఈ రీసెర్చి ఇన్నోవేషన్ కార్యకలాపాలు ఉంటాయని ఆయన అన్నారు. ఏఐ, మెడ్ టెక్ అలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆసియాపసిఫిక్ బయోడిజైన్ అలయన్స్, అమెరికాలోని ప్రతిష్టాత్మక స్టాన్ ఫోర్డ్ బయోడిజైన్ సంయుక్త భాగస్వామ్యంలో దీనిని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆరోగ్య రంగంలో పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహించేలా భారత్ బయో డిజైన్ రీసెర్చ్ ఇన్నోవేషన్ దృష్టి సారించనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెడికల్ టెక్నాలజీ రంగాల్లో, నూతన ఆవిష్కరణలకు మార్గం సుగమం చేయడమే లక్ష్యంగా పని చేయనుంది. అంతర్జాతీయ, స్థానిక నైపుణ్యాలను సమన్వయం చేయటం ద్వారా ప్రజారోగ్య రంగంలో బ్రెయిన్ కార్యక్రమం గణనీయమైన మార్పులను తీసుకువచ్చే అవకాశం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఆసియా పసిఫిక్ బయోడిజైన్ అలయన్స్ కు చెందిన వేర్వేరు దేశాల వైద్య నిపుణులతో సీఎం సమావేశం అయ్యారు. ఈ ప్రాజెక్టు ద్వారా మెడికల్ టెక్నాలజీ రంగంలో కొత్త స్టార్టప్ లతో పాటు పరిశోధనలు, నిపుణులకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు. తద్వారా ఏపీ నాలెడ్జి ఎకానమీ, ఆవిష్కరణల కేంద్రంగా ఎదుగుతుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. ఆస్ట్రేలియా, అమెరికా, ఇజ్రాయెల్, జపాన్, సింగపూర్, తైవాన్, ఐర్లాండ్ తదితర దేశాలకు చెందిన వైద్య నిపుణులు ఆయా దేశాల్లో బయోడిజైన్ కార్యకలాపాలపై ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఏఐ,మెడ్ టెక్ అలయన్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ రాకేష్ కలపాల, స్టాన్‌ఫర్డ్ సెంటర్ ఫర్ బయోడిజైన్ ప్రొఫెసర్ అనురాగ్ మైరల్, ఆసియా పసిఫిక్ బయోడిజైన్ సహాధ్యక్షుడు డాక్టర్ యోనా వైస్‌బచ్, బయోడిజైన్ ఆస్ట్రేలియా ఛైర్ ప్రొఫెసర్ కెవిన్ ఫ్లెగర్, టోక్యో బయోడిజైన్ ప్రతినిధి యూరియోన్ కొబయాషి, తైవాన్ బయోడిజైన్ నుంచి జేమ్స్ చియెన్‌హియా ట్సెంగ్, సింగపూర్ నేషనల్ యూనివర్శిటీ అసోసియేట్ ప్రొఫెసర్ మార్క్ చాంగ్, మిరాయ్ మెడికల్ సహ వ్యవస్థాపకుడు కొలిన్ ఫోర్డే తదితరులు ముఖ్యమంత్రికి తమ దేశాల్లో అనుసరిస్తున్న విధానాలను వివరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌ను వైద్యారోగ్య రంగంలో ఆవిష్కరణలకు, మెడ్‌టెక్ పరిశోధనలకు కేంద్రంగా అభివృద్ధి చేయాలనే రోడ్‌మ్యాప్ పై ముఖ్యమంత్రి చర్చించారు. వైద్యారోగ్య రంగంలో పరిశోధన, శిక్షణ, సాంకేతిక బదిలీ స్టార్టప్, ఇంక్యుబేషన్ తదితర రంగాల్లో సహాకారం అందించే అంశంపై గ్లోబల్ నిపుణులు ఏపీ ప్రభుత్వం మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. ప్రత్యేకించి యూనివర్సిటీ ఆఫ్ వెస్ట్రన్ ఆస్ట్రేలియా ఎయిమ్ ఫౌండేషన్ మధ్య ఒప్పందం కుదిరింది. ఒప్పందంతో భారత్ బయోడిజైన్ బయోడిజైన్ ఆస్ట్రేలియాలు ఉమ్మడిగా పనిచేయనున్నాయి. వైద్యారోగ్య రంగంలో సాంకేతిక పరిజ్ఞానం బదిలీ, విద్యార్థులకు ప్రత్యేక కోర్సులను నిర్వహించేలా ఈ ఒప్పందం సహాకరించనుంది. ఆంధ్రప్రదేశ్ ను గ్లోబల్ హెల్త్ టెక్నాలజీ, డిజిల్ హెల్త్ ఇన్నోవేషన్ హబ్ గా తీర్చిదిద్దే అంశంపై భారత్ బయోడిజైన్ రీసెర్చ్ ఇన్నోవేషన్ కార్యక్రమం ప్రధానంగా పనిచేయనుంది. ముందస్తు విశ్లేషణల ద్వారా వ్యాధుల సంక్రమణను నియంత్రించటం, ముందస్తుగా ఆరోగ్య భద్రతా కార్యక్రమాలు, తక్కువ వ్యయంతో ఆరోగ్య సేవల్ని ప్రజలకు అందించే అంశాలపై దృష్టి సారించనుంది. ఆదే సమయంలో అంతర్జాతీయ బయో డిజైన్ ఎకో సిస్టంలను భారత్‌లో ఉన్న భాగస్వాములను అనుసంధా నించటం పైనా ఈ ఒప్పందం సహాకరించనుంది. ప్రపంచ వ్యాప్తంగా అనుసరిస్తున్న ఉత్తమ విధానాల్ని ఏపీలో అమలు చేయ టం, బయోడిజైన్‌లో శిక్షణ, పరిశోధనా రంగాల్లో అంతర్జాతీయ సహాకారం, ప్రజారోగ్య రంగంలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం

## కార్డులు పంపిణీ చేస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే బోడే ప్రసాద్



**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్త ప్రతినిధి:** కూటమి ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ 9 జిల్లాల్లో ప్రారంభమైంది. ఉచితంగా 1.45 కోట్ల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సోమవారం ఉదయం మొదలైంది.చౌకబియ్యం పక్కదారి పట్టకుండా నివారించడమే లక్ష్యంగారాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన స్మార్ట్ రైస్ కార్డులను నేటి నుంచి పంపిణీ చేస్తోంది. లబ్దిదారులకు సాంకేతిక హంగులతో స్మార్ట్ కార్డులు అందిస్తున్నారు. క్యూఆర్ కోడ్‌వంటి ప్రత్యేకతలు రూపొందించారు. దీనివల్ల రాష్ట్రంలో ఎక్కడి వారైనా, ఎక్కడి నుంచైనా రేషను తీసుకునే సదుపాయం కల్పించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ పంపిణీ ప్రక్రియ వచ్చే నెల 15 తేదీ వరకు 4 విడతల్లో జరగనుంది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, కృష్ణా, ఎన్టీఆర్ , తిరుపతి, నెల్లూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విజయవాడలో వరలక్ష్మీ నగర్ లోను,కృష్ణాజిల్లా పెనమలూరులోను స్మార్ట్ రైస్ కార్డులను పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. ఆయా జిల్లాల్లో మంత్రులు, ఏ కార్డులను ప్రారంభించారు. అనంతరం సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి స్మార్ట్ రేషన్ కార్డులు అందజేస్తున్నారు. 15 రోజుల్లో 1.45 కోట్ల కుటుంబాలకు స్మార్ట్ కార్డులను లబ్ధిదారులకు ఉచితంగా ఇంటింటికీ వెళ్లి అందించనున్నట్లు ప్రభుత్వం తెలియజేసింది. ఇక రాష్ట్రంలో నేటి నుంచి మొదటి విడత ప్రక్రియ కొన్ని జిల్లాల్లో ప్రారంభించారు. అదే విధంగా రెండో విడతను ఈనెల 30వ తేదీ నుంచి పంపిణీ చేయనున్నారు. స్మార్ట్ రైస్ కార్డులను ఏటీఎం కార్డు తరహాలో జేబులో ఇమిడి పోయే విధంగా తయారు చేశారు. ఈ స్మార్ట్ కార్డులపై ఒకవైపు రాజముద్రతో పాటు లబ్ధిదారు ఫొటో ఉండే విధంగా రూపొందించారు. మరోవైపు క్యూఆర్ కోడ్ ఉండేలా ముద్రించారు. కార్డుపై ఎటువంటి రాజకీయ నాయకుల ఫొటోలు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కొత్తగా రైస్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి కూడా త్వరలోనే కార్డులు రానున్నాయని అధికారులు పేర్కొన్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 6.70 లక్షల కార్డుదారులతో పాటు అడ్రస్ మార్పు చేసుకున్న వారికీ స్మార్ట్ కార్డులు జారీ చేస్తున్నారు. క్యూఆర్ కోడ్ సహా పలు సాంకేతిక అంశాలతో స్మార్ట్ కార్డులు తయారు చేశారు. రేషన్ డీలర్ల వద్ద ఉండే ఈ పోస్ యంత్రాలనూ ప్రభుత్వం ఆధునీకరించింది. స్మార్ట్ రైస్ కార్డుతో స్కాన్ చేసి బయోమెట్రిక్, ఐరిష్ గుర్తింపుతో సరకులు పంపిణీ చేసే ఏర్పాట్లు చేశారు. సరకుల పంపిణీ సమాచారం ఎప్పటికప్పుడు కేంద్ర సర్వర్ కు చేరవేసేలా రూపొందించారు. రేషన్, సరకుల పంపిణీలో అక్రమాలు వివరించడమే లక్ష్యం.

# స్మార్ట్ కార్డులతో రేషన్ సరుకుల పంపిణీలో పారదర్శకత

## సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహాన్ రెడ్డి



**ముత్తుకూరు (నెల్లూరు), ఆగస్టు 25, ప్రభాతవార్త :** ముత్తుకూరు తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించారన్నారు. సరుకులు పొందిన, పొందని వారి వివరాలు ఎప్పటికప్పుడు అప్ డేటెడ్‌గా కనిపించేలా క్యూఆర్ కోడ్ స్మార్ట్ రేషన్ కార్డులు అందుబాటులోకి వచ్చాయన్నారు. రేషన్ పంపిణీ వ్యవస్థలో చోటుచేసుకుంటున్న లోపాలను సరిదిద్దేందుకు ఈ స్మార్ట్ కార్డులు దోహదం చేస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు సౌకర్యవంతంగా అనేక మార్పులు తీసుకొస్తోందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఇంటి వద్దకే సరుకులు అంటూ కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి వాహనాలను తెచ్చారు. ఆ వాహనాలు వచ్చిన సమయంలోనే రేషన్ సరుకులు తీసుకోవాలని, అవి కూడా ఇంటి వద్దకు రావు వీధిలో ఎక్కడో ఒక చోట నిలుపుతారన్నారు. వాహనాలు వచ్చిన గంటలో రేషన్ సరుకులు తీసుకోకపోతే ఇక ఆ నెలలో కట్, ఇప్పుడు కూటమి ప్రభుత్వం రేషన్ వ్యవస్థలో పాత విధానాన్ని అమలులోకి తెచ్చిందన్నారు. 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు లబ్ధిదారులు ఏ రోజైనా రేషన్ షాపుకి వెళ్లి సరుకులు పొందవచ్చు65 ఏళ్ల పైబడిన వారు, దివ్యాంగులకు నేరుగా ఇళ్ల వద్దకే సరుకులే ఇచ్చే ఏర్పాటు చేసింది. ఒకటో తేదీకి ఐదు రోజుల ముందే వారికి సరుకులు అందజేస్తున్నారు. మొదట రేషన్ కార్డు వ్యవస్థను అందుబాటులోకి తెచ్చిందే తెలుగుదేశం పార్టీ అని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేదల ప్రయోజనాల కన్నా పాలకుల ఫొటోలకే ప్రాధాన్యమిచ్చారు. ఇప్పుడు మా ప్రభుత్వం కేవలం లబ్ధిదారుల ఫొటోలతోనే స్మార్ట్ రేషన్ కార్డులు అందజేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, కృష్ణపట్నం సొసైటీ అధ్యక్షులు పల్లారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్ రెడ్డి, రామ్మోహాన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఈదురు రామ్ ప్రదీప్ కలిసేటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మిక్ కళాశాల అధ్యాపకుడు జి వి పి చంద్ర శేఖర్ యాదవ్‌కి డాక్టరేట్

**విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి:** మిక్ కాలేజీ అఫ్ టెక్నాలజీ, కంచికచర్ల లో పని చేయుచున్న జి వీ పి చంద్ర శేఖర్ యాదవ్ కి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం లో కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ నుంచి డాక్టరేట్ అందుకున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. వంశీ కిరణ్ గారు తెలిపారు. "క్వాడ్రాటిక్ ఫ్రీక్వెన్సీ మోడులాటెడ్ థర్మల్ వేవ్ ఇమేజింగ్ ఫర్ కేరెక్టరైజషన్ అఫ్ సాలిడ్స్" అను అంశం పై జి వీ పి చంద్ర శేఖర్ యాదవ్ చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా డా. జి వీ పి చంద్ర శేఖర్ యాదవ్ ను కళాశాల సి. ఈ. ఓ. డి. పాండురంగ రావు, మేనేజ్మెంట్ మెంబెర్ ఎమ్. సుహాస్ గారు, ప్రిన్సిపాల్ డాక్టర్. టి. వంశీ కిరణ్. ఇతర అధ్యాపకులు అభినందిచారు.

# పూజల పేరిట పురోహితుడికి టోపీ

## రూ.6 లక్షలు స్వాహా చేసిన సైబర్ నేరగాళ్లు

**హైదరబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల ఆగడాలు శృతి మించు తున్నాయి. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని, రోజుకో కొత్తరకం పద్ధతుల్లో అమాయకపు ప్రజలను బురిడి కొట్టిస్తున్నారు. తాజాగా పూజల పేరుతో నగరానికి చెందిన ఓ పురోహితుడికి కుచ్చు టోపీపెట్టి అతడి ఖాతా లో ఉన్న రూ. 6 లక్షలు స్వాహా చేశారు. సైబర్ నేరాల కట్టడికి పోలీసులు విశ్వప్రయత్నం చేస్తున్నా నిత్యం ఎక్కడో ఒకచోట మోసాలు జరుగుతుం డటం కలకలం రేపు తోంది. వివరాల్లోకి వెళ్తే.. పాతబస్తీ పురానాపూల్‌కి చెందిన పురోహితుడు(52)కి సైబర్ నేరగాళ్లు ఫోన్ చేశారు. తాను సికిందరాబాద్ మిలిటరీ కార్యాలయం నుంచి క్యాప్టెన్ అమన్‌కుమార్ మాట్లాడుతున్నానని పరిచయం చేసుకొని, కల్నల్ సార్ ఆరోగ్యం బాగోలేదని ఇందుకోసం 11 రోజుల పూజ జరిపించడానికి 21 మంది పురోహితులు కావాలని తెలిపాడు. నిజమేనని నమ్మిన పురోహితుడు 11 రోజుల పూజకయ్యే ఖర్చుతో పాటు పురోహితుల సంభావన తదితర వివరాలను తెలపగా, అడ్వాన్స్ కింద రూ. 3 లక్షలు చెల్లిస్తామని చెప్పిన నేరగాళ్లు నమ్మకం కలిగించేందుకు ముందు గా ఆయన యుపిఐకి రూ. 10 వేలు పంపించారు. అనంతరం వేరే నంబర్ నుంచి విడియో కాల్‌చేసి మిగతా డబ్బు పంపుతా మని పురోహితుడిని నమ్మించి ఆయన బ్యాంకుఖాతా, ఎటిఎమ్ కార్డు, పిన్ నంబర్ వివరాలు తీసుకు న్నారు. ఇంకేముంది విడతల వారీగా పురోహితుడి బ్యాంక్ ఖాతా నుంచి రూ. 5.99 లక్షలు కాజేశారు. దీంతో మోసపోయానని గ్రహించిన బాధి తుడు సోమవారం సైబర్‌క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ డయల్ 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేశాడు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న సైబర్ క్రైమ్ పోలీ సులు దర్యాప్తు చేపట్టారు. అపరిచిత వ్యక్తులకు బ్యాంకు ఖాతా, ఎటిఎమ్ కార్డు, పిన్‌నంబర్, ఒటిపి తదితర వివరాలు చెప్పవద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# కోవూరులో వేడుకగా స్త్రీశక్తి విజయోత్సవ సభ

## - భారీగా తరలివచ్చిన మహిళా గణం- ఆస్తిలో సమాన వాక్కు కల్పించిన చరిత్ర మనది- తాత ఎన్టీఆర్ భావజాలాలను ముందుకు తీసుకెళ్తున్న లోకేష్: ఎమ్మెల్యే



**కోవూరు (నెల్లూరు), ఆగస్టు 25, ప్రభాతవార్త :** సూపర్ సిక్స్. సూపర్ హిట్ అన్న నినాదాలు హోరెత్తాయి. తరలివచ్చిన మహిళాగణంతో కోవూరు వీధులు కిక్కిరిశాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం మహిళా సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలపై ఆనందహేళి వెల్లివిరిసింది. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో దాదాపు 5వేల మంది మహిళామణుల సమక్షంలో సోమవారం జరిగిన స్త్రీ శక్తి విజయోత్సవ సభ ఆద్యంతం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దంపతులు హాజరుకాగా మహిళలు వారికి అడుగడుగునా బ్రహ్మారథం పట్టారు. అనంతరం వేదిక వద్దకు చేరుకున్న వేమిరెడ్డి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సీఎం చంద్రబాబు పాలనలో జరిగిన లబ్ధిని వివరిస్తూ మహిళలు ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పలువురు మహిళలతో ముచ్చటించి ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా తీశారు. మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు మహిళా సాధికారత ఎలక్షంగా మహిళా సంక్షేమానికి కృషి చేస్తున్నారని చెప్పారు. మహిళా శక్తికి నిదర్శనమే ప్రశాంతిరెడ్డికి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వడమని ఉద్ఘాటించారు. చంద్రబాబు అవకాశం ఇవ్వడం వల్లే ప్రశాంతి రెడ్డి ఎమ్మెల్యేగా తాను ఎంపీగా ఇక్కడ ఉన్నామని గుర్తు చేశారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నిత్యం కోవూరు ప్రజల అభివృద్ధి గురించి ఆలోచిస్తుంటారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే మహిళలకు సంబంధించి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 10 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉపయోగించుకున్నారని, దీని ద్వారా రూ. 3.7 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. ఏడాదికి 3 ఉచిత సిలిండర్ల పథకాన్ని అమలు చేస్తున్నారని, మహిళల రక్షణ కోసం శక్తి యాప్‌ను కూడా తీసుకువచ్చారన్నారు. డ్వాక్రా మహిళలకు() వడ్డీ లేని రుణాలు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచిందని గుర్తు చేశారు. ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం కార్యక్రమం కింద అకౌంట్లో 15000 జమ చేశారని, ప్రతి నెల ఒకటవ తేదీన ఇంటింటికి పెన్షన్ అందజేస్తూ ఆదుకుం టు న్నారన్నారు. ఎంఎస్ఎం ఈ కింద పరిశ్రమల ఏర్పాటుకు సహకరిస్తా జిల్లాలో మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా ఎంపీగా తనవంతు మద్దతు ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ఎవరైనా మహిళలు మంచి ఆలోచనలతో ముందుకు వస్తే ఎంఎస్ఎంఈ కింద పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేలా తగిన సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు.

# నక్సలిజాన్ని సమర్ధించినట్టు 'సుప్రీం' తీర్పులో ఎక్కడా పేర్కొనలేదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 25:** సల్వాజుడుం రద్దు కేసులో సుప్రీం కోర్టు తీర్పును వక్రీకరించి మాట్లాడటం సరికాదని, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సుప్రీం తీర్పును తప్పుగా అర్థం చేసుకుంటున్నారని సుప్రీంకోర్టు, హైకోర్టు లకు చెందిన ప్రముఖ విశ్రాంత న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ బెనర్జీ, జస్టిస్ అంజనా ప్రకాష్, జస్టిస్ అభయ్ ఒకా, జస్టిస్ కైలాష్ గంభీర్, జస్టిస్ మదన్, జస్టిస్ జేసీ, జస్టిస్ కురియన్, జస్టిస్ విక్రమ్, జస్టిస్ ఏకే పట్నాయక్, జస్టిస్ గోపాల్ గౌడ, జస్టిస్ మురళీ ధర్, జస్టిస్ గోవింద్ మథుర్, జస్టిస్ చంద్రు, జస్టిస్ గోపాల్ రెడ్డి, జస్టిస్ కన్నన్, జస్టిస్ చంద్రకుమార్, జస్టిస్ మోహన్ గోపాల్, జస్టిస్ సీహెచ్ ప్రవీణ్ కుమార్, జస్టిస్ రఘురామ్ ఓ ప్రకటనలో అమిత్ షా వ్యాఖ్యలను ఖండించారు. సల్వాజుడుం తీర్పు కేసులో నక్సలిజాన్ని గానీ, దాని భావజాలాన్ని గానీ ఎక్కడా సమర్ధించినట్లు పేర్కొనలేదని స్పష్టం చేశారు. ఎన్డీఏ కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి తరపున ప్రచారం కోసం అమిత్ షా అటువంటి వ్యాఖ్యలు చేయడం సహేతుకం కాదని తప్పుబట్టారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలు గౌరవ ప్రదంగా, భావజాల కేంద్రీకృతంగా జరగాల్సిన ఎన్నికలని తెలిపారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలు వ్యక్తుల మధ్య జరగవని, అయినప్పటికీ అత్యున్నత పదవిలో ఉన్న హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలు దేశ న్యాయవ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొన్నారు. ఇది సుప్రీంకోర్టు న్యాయమూర్తులపైనా ప్రభావం పడనుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా ఉపరాష్ట్రపతి ఎన్నికను గౌరవప్రదంగా భావించాలని, వ్యక్తిగత దూషణలు, పేరుపెట్టి అవమానించడం వంటి సరికాదని పేర్కొన్నారు.

# సిఎం రేవంత్‌ను కలిసిన బాలాపూర్, ఖైరతాబాద్ గణేశ ఉత్సవ సమితి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 25:** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిని బాలాపూర్ గణేశ ఉత్సవ సమితి కలిసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బాలాపూర్ గణేశ నవరాత్రి వేడుకలకు గణేశ ఉత్సవ సమితి ఆహ్వా నించింది. కార్యక్రమంలో బడంగ్‌పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ పారిజాత నర సింహారెడ్డి, బాలాపూర్ గణేశ ఉత్సవ సమితి చైర్మన్ నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఖైరతాబాద్ గణేశ అడ్‌హాక్ కమిటీ కలిసింది. ఎమ్మెల్యే దానం నాగేందర్ నేతృత్వంలో అడ్‌హాక్ కమిటీ శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి-2025 నవరాత్రి ఉత్సవాలకు సిఎంను ఆహ్వానించింది.

# రాష్ట్రంలో యూరియా కొరత లేదు

## కాంగ్రెస్ చేస్తున్నది తప్పడు ప్రచారం

## బిసి రిజర్వేషన్లు బిసిలకు ఇవ్వాలి

## నిజామాబాద్ జిల్లా పర్యటన సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు



**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిసిలకు చెందాల్సిన రిజర్వేషన్లు బిసిలకే దక్కాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. సోమ వారం నిజామాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా ఇందూర్‌లో బూత్ స్థాయి సభ్యుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు యూరియా కొరత అంటూ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, బిజెపి ఎక్కడా కూడా యూరియా పంపిణీని ఆపలేదు. తెలంగాణకు అవసరమైనంత మేరకు యూరియా సరఫరా చేసిందన్నారు. తెలంగాణలో నడుస్తోంది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిన కృత్రిమ యూరియా కొరత మాత్రమే అన్నారు. తాను పలు జిల్లాల్లో పర్యటించి కలెక్టర్లతో మాట్లాడడనని, ఎక్కడా కూడా యూరియా కొరత లేదని వారు చెప్పారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటగా రైతులకు బేడీలు వేసిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని, రైతుల ఆత్మ హత్యలు ఎక్కువగా జరిగినది కూడా బిఆర్ఎస్ పాలనలోనే. అందుకే రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్‌కు లేదన్నారు. ఈ సందర్భంగా ఎంపి ధర్మ పురి అర్వింద్ జన్మదినం సందర్భంగా హృదయపూర్వక శుభా కాంక్ష లు తెలిపిన ఆయన రూ.25 లక్షల వరకు ధర్మపురి అర్వింద్ ట్రస్ట్ ద్వారా కార్యకర్తల సంక్షేమం కోసం వితరణ చేశారు. కార్యకర్తల పట్ల అర్వింద్‌కి ఉన్న ప్రేమ గొప్పది అన్నారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డు రావడం ప్రధాని నరేంద్ర మోడీ గొప్పతనం, అర్వింద్ అలుపెరుగని ప్రయత్నం అన్నారు. ప్రధాని మోడీ తెలంగాణలో 32 లక్షల మంది రైతులకు ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద మూడు విడతల్లో రూ.2 వేల చొప్పున మొత్తం రూ.6 వేలు రైతుల ఖాతాల్లో జమ చేశారన్నారు. తెలం గాణలో రైతుబంధు బంద్ అయిందని, తెలంగా ణలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీల పేరుతో, గ్యారంటీల పేరుతో అనేక వాగ్ధానాలు చేసి మాట తప్పిందన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వలేదని, రైతు భరోసా సరిగ్గా ఇవ్వలేద న్నారు. 19 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3,500 ఇండ్ల చొప్పున పేదలకు ఇళ్లు కడతామని చెప్పారు, కానీ అమలు చేయలేదన్నారు. అన్నీ అబద్ధాలతోనే కాంగ్రెస్ కాలయాపన చేస్తుంద న్నారు. ఓటు చోరీతోనే గెలుస్తోందని టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ ఆరోపించారు.

# ఇండియన్ వెయిట్‌లిఫ్టింగ్ సభ్యురాలుగా శ్రుతి

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ (ఐడబ్ల్యూ ఎఫ్) ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎం. శ్రుతి ఎంపిక య్యారు. అహ్మదాబాద్ వేదికగా సోమవారం జరిగిన జాతీయ సమ్మేళనంలో వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్‌కు ఎన్నికలు జరిగాయి. ఇందులో శ్రుతి జాతీయ కార్యవర్గ సభ్యురాలుగా ఎన్నికైనట్లు ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు సహదేవ్ యాదవ్ ప్రకటించారు.

వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్‌కు విశేషంగా సేవలు అందించిన శ్రుతి ప్రస్తుతం ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్, రాష్ట్ర శాఖకు అధ్యక్షుడుగా పనిచేస్తున్నారు.

26-8Pg5.qxd:26-8Pg5.qxd 1/1/02 5:52 AM Page 1



# 30 రోజుల్లో బెయిలు లేదా రాజీనామా


## అరెస్టయితే ప్రధానికైనా, ముఖ్యమంత్రికైనా అదే నియమం

### జైలునుంచి పాలన న్యాయం కాదుకదా!: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** ముఖ్యమంత్రి అయినా, ప్రధానమంత్రి అయినా జైలు నుంచే పరిపాలన చేయడం మంచి విషయమేనా? అని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రశ్నించారు. మన ప్రజా స్వామ్యానికి అదిమర్యాదపూర్వకంగాఉంటుందా? అంటూ విపక్షాలపై మండిపడ్డారు. మాజీ ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్ రాజీనామా అంశంపైనా స్పందించారు. విపక్షాలు ఇప్పటికీ కూడా జైలుకు వెళ్తే సులభంగా ప్రభుత్వాలు ఏర్పాటు చేయగల మని అనుకుంటున్నారు. వారు జైలునే సిఎం, పిఎం అధికారిక నివాసాలుగా మార్చేస్తారు. అప్పుడు డిజిపి, చీఫ్‌సెక్రటరీ, కేబినెట్ సెక్రటరీ వంటి ఉన్నతాధికారులు జైలు నుంచే ఆదేశాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇలాంటి సిద్ధాంతాలను నేను, మాపార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. జైలు నుంచే ప్రభుత్వాలను నడిపే పరిస్థితి మన దేశంలో రాకూడదు అని అమిత్ షా అన్నారు. ప్రధానిగానీ, ముఖ్యమంత్రి గానీ లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్న ఏ నేత అయినా సరే ఏదైనా కేసులో అరెస్టయితే 30 రోజుల్లో బెయిల్ పొందాలి. లేదంటే తమతమ పదవులకు రాజీనామా చేయాలి. అలా చేయకపోతే చట్టమే వారిని తప్పించేలా 130వ రాజ్యాంగ సవరణను తీసుకొస్తున్నాం.

చట్టమేదైనా ప్రభుత్వం, ప్రతిపక్షానికి ఒకేలా అమలవుతుంది. ఈ నిబంధన ప్రధాని పదవికి కూడా వర్తించేలా స్వయంగా నరేంద్రమోడీనే దీన్ని సవరణలో చేర్చారు. ఆయనకు కూడా ఇది వర్తిస్తుంది. ప్రధాని జైలుకెళితే ఆయనైనా రాజీనామా చేయాల్సిందే. ఎన్నికైన ప్రభుత్వం రాజ్యాంగ సవరణను తీసుకొస్తే దానిపై అభ్యంతరాలు లేవనెత్తే హక్కు అందరికీ ఉంటుంది. అంతేగానీ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కూడా అవకాశం లేకుండా ఆందోళనలు చేస్తే ఎలా? అని ప్రతిపక్షాలపై హోంమంత్రి మండిపడ్డారు. ఈ బిల్లు ఖచ్చితంగా పార్లమెంట్‌లో ఆమోదం పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 130వ రాజ్యాంగ సవరణ బిల్లుపై విపక్షాల ఆరోపణలను అమిత్ షా తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా 2013నాటి ఉదంతాన్ని ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీపై ధ్వజమెత్తారు. రాజ్యాంగ సవరణ బిల్లులో నైతికత లేదని విపక్షాలు అంటున్నాయి. నాడు లాలూ యాదవ్‌ను కాపాడేందుకు అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ పత్రాలను రాహుల్‌గాంధీ చింపేశారు. ఆ రోజే ఆయన నైతికతతో వ్యవహరిస్తే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేదికాదు. ఈ రాజ్యాంగ సవరణపై కాంగ్రెస్ ద్వంద్వవైఖరి ప్రదర్శిస్తోంది. వరుస వైఫల్యాలతో ఆ పార్టీ ఆలోచనావిధానం మందగించి ఉంటుంది. అని కేంద్రమంత్రి ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా అంశాన్ని ఆయన ప్రస్తావించారు. ధన్‌ఖడ్‌జీ రాజ్యాంగ పదవిలో కొనసాగారు. ఆయన పదవీకాలంలోఎన్నో మంచి పనులు చేశారు. వ్యక్తిగత అనారోగ్య సమస్యల కారణంగా ఇప్పుడు రాజీనామా చేశారు. ఈ విషయాన్ని మరీ ఎక్కువగా లాగొద్దు. కేవలం ప్రతి పక్షాల ఆరోపణల ఆధారంగా దీనిపై ఓ అంచనాకు రావడం సరికాదుఅని అమిత్ షా స్పష్టంచేశారు. త్వరలో జరగబోయే ఉపరాష్ట్ర పతి ఎన్నిక గురించి ప్రస్తావిస్తూ రాష్ట్రపతిని తూర్పు భారతం నుంచి ఎన్నుకున్నాం. ఇప్పుడు ఉపరాష్ట్రపతి దక్షిణాది నుంచి ఉండాలని అనుకున్నాం. దీనికి, తమిళనాడు ఎన్నికలకు ఎలాంటి సంబంధం లేదు అని తెలిపారు.



ఫిజి ప్రధాని సిత్వెని రబుకా సోమవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముతో భేటీ దృశ్యం



## రాజస్థాన్‌లో భారీ వరదలు

### రెండు కిలోమీటర్ల మేర గొయ్యి!

**జైపూర్, ఆగస్టు 25:** గతకొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు రాజస్థాన్‌లో భారీ వరదలు పోటెత్తాయి. వర్షాల వల్ల సుర్వాల్ జలాశయం పొంగి పొర్లటంతో రాజస్థాన్‌లోని సవాయ్ మాధోపూర్ గ్రామంలో 2కిలోమీటర్ల మేర గొయ్యి ఏర్పడి జలపాతాన్ని తలపిస్తోంది. పొలాల మీదుగా నిరు ఉధృతంగా ప్రవహించి జదవత గ్రామాన్ని ముంచెత్తడంతో విధ్వంసం జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. సవాయ్ మాధోపుర్‌లో 2 కిలోమీటర్ల పొడవు, 100 అడుగుల వెడల్పు, 55 అడుగుల లోతున బిలం ఏర్పడడంతో గ్రామా నికి రాకపోకలు నిలిచిపోయాయన్నారు. వర్షం ఇలాగే కొనసాగితే పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందన్నారు. నీటి ఉధృతికి రెండు ఇళ్లు, పలుదుకాణాలు, రెండు దేవాలయాలుకూలినట్లు అధికారులు తెలిపారు. పోలీసులు, భద్రతా బలగాలు సహాయక చర్యలు చేపడుతున్నారు. సమీపంలోని ఇళ్లను ఖాళీ చేయించి గ్రామస్తులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కరోడి లాల్ మీనా పేర్కొన్నారు. బిలంలోకి చేరుకున్న నీటిని యంత్రాల సహాయంతో మళ్లించాలని అధికారులను ఆదేశించారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో నేల కొతను ఆపడం అసాధ్యమన్నారు. ఇదే విధంగా రాష్ట్రంలోని పలు గ్రామాలు వరద నీటిలో మునిపోయినట్లు అధికారులు పేర్కొన్నారు. నిమోడా అనే గ్రామంలో దాదాపు 400 ఇళ్లు కూలిపోవడంతో అక్కడి ప్రజలు నిరాశ్రయులయ్యారని వారిని సహాయక శిబిరాలకు తరలించామని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సైన్యం, జాతీయ రాష్ట్ర విపత్తు సహాయ దళాలు సహాయక చర్యలు అందిస్తున్నాయన్నారు.

## రష్యాలో భారత్ కార్మికులకు డిమాండ్

**మాస్కో, ఆగస్టు 25:** రష్యాలో భారత కార్మిక శక్తికి డిమాండ్ పెరుగుతున్నట్లు తెలుస్తోంది. రష్యన్ కంపెనీలు.. ముఖ్యంగా యంత్రాలు, ఎలక్ట్రానిక్స్ రంగాల్లోని సంస్థలు భారతీయులను నియమించుకునేందుకు ఆసక్తి చూపుతున్నట్లు అక్కడి భారత రాయబారి వినయ్‌కుమార్ తెలిపారు. రష్యాలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు భారతీయుల సంఖ్య పెరుగుతుండటంతో కాన్సులర్‌సేవలను మరింత విస్తరిస్తున్నట్లు చెప్పారు. అమెరికా, బ్రిటన్ తదితర పాశ్చాత్య దేశాలు వలసలపై ఆంక్షలు విధిస్తున్న వేళ.. ఈ పరిణామాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. 'రష్యాలో మానవ వనరుల అవసరం ఉంది. భారత్ వద్ద నైపుణ్యం కలిగిన కార్మిక శక్తి ఉంది. ఈ క్రమంలోనే స్థానిక చట్టాలను అనుసరించి కంపెనీలు భారతీయులను నియమించుకుంటున్నాయి. ఇక్కడికి వచ్చిన వారిలో ఎక్కువ మంది నిర్మాణ, వస్త్రరంగాల్లో ఉపాధి పొందుతున్నారు. యంత్రాలు, ఎలక్ట్రానిక్స్ విభాగాల్లో భారతీయులకు డిమాండ్ పెరుగుతోంది' అని ఓ వార్తాసంస్థ ఇంటర్వ్యూలో వినయ్‌కుమార్ వెల్లడించారు.

స్థానికంగా భారతీయ కార్మికుల సంఖ్య పెరుగుతుండటంతో.. పాస్‌పోర్ట్ పొడి గింపు వంటి కాన్సులర్ సేవలను విస్తరిస్తున్నట్లు తెలిపారు. ఉక్రెయిన్ యుద్ధానికితోడు యువ రష్యన్లు ఫ్యాక్టరీల్లో పనిచేసేందుకు విముఖత చూపుతుండటం వంటి కారణాలతో.. 2030 కల్లా రష్యాలో 31 లక్షల మంది కార్మికులకు కొరత ఏర్పడనున్నట్లు అంచానా.

ఈ నేపథ్యంలో ఇక్కడి పారిశ్రామిక ప్రాంతాల్లో కార్మిక కొరతను తీర్చడానికి ఈ యేడాది చివరికల్లా నిపుణులైన 10 లక్షల మంది భారతీయ కార్మికులను తీసుకోవాలని మాస్కో వ్యాహకర్తలు భావిస్తున్నట్లు ఇటీవల కథనాలు వెలువడ్డాయి.

## అమెరికాలో లాబీయింగ్‌కు భారత్ ముమ్మర యత్నాలు!



**వాషింగ్టన్, ఆగస్టు 25:** అమెరికా విధించిన అదనపు సుంకాలు అమల్లోకి రావడానికి కొన్ని రోజులముందే భారత్ లాబీయింగ్ యత్నాలను ముమ్మరం చేసింది. ఈ క్రమంలో అక్కడి ప్రభుత్వంతో వ్యూహాత్మక అంశాల్లో కమ్యూనికేషన్లు నిర్వహించడం, సోషల్ మీడియా, మీడియా రిలేషన్స్, డిజిటల్ ఆడిట్ వంటివాటిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక సంస్థను నియమించుకొంది. ఫారెన్ ఏజెంట్ రిజిస్ట్రేషన్ ఫైలింగ్ ప్రకారం.. భారత దౌత్య కారాలయం నెలకు 75,000 డాలర్లు చెల్లించేలా మూడు నెలలకు మెర్క్యూరీ పబ్లిక్ ఆఫైర్స్ సంస్థతో ఒప్పందం చేసుకొంది. ఇది ఈ నెల 15 నుంచి అమలులోకి వచ్చింది. మెర్క్యూరీ సంస్థ మాజీ రిపబ్లికన్ సెనెటర్ డేవిడ్ విట్టర్, 2020 ట్రంప్ ట్రాన్సిషన్ బృందం కమ్యూనికేషన్స్ డైరెక్టర్‌గా చేసిన బ్రయాన్‌తో కలిసి భారత్ కోసం పనిచేస్తుంది. న్యూయార్క్ రాష్ట్రానికి సెనెటర్‌గా ఎన్నికైన తొలి ఇండో-అమెరికన్ కెవిన్ థామస్ సాయం చేయనున్నారు. ప్రస్తుతం ట్రంప్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ సూసీ విలిస్ మెర్క్యూరీ సంస్థతో సంబంధాలున్నాయి. 2024వరకు ఆమె ఈ సంస్థకోసం రిజిస్టర్డ్ లాబీయిస్ట్‌గా పనిచేశారు. ఆ తర్వాత శ్వేతసౌధంలో బాధ్యతలు చేపట్టారు. బ్రయాన్ గతంలో ట్రంప్ ప్రచార బృందంలో, జెడివాన్స్ సెనెట్‌కు పోటీ చేసినప్పుడు పనిచేశారు. విమర్శలు వచ్చాక.. ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత పాకిస్థాన్ చాలా వేగంగా ఆయనతో సంబంధాలను బలోపేతం చేసుకొంది. భారత్ మాత్రం కొంత వెనకబడిందనే విమర్శలు వచ్చాయి. ఇక పాక్ నాయకత్వం ట్రంప్ మాజీ బాడీగార్డ్ కీత్ షల్లర్ నిర్వహిస్తున్న లాబీయింగ్ సంస్థను నియమించుకొంది. మరోవైపు భారత్ ఇప్పటికే ట్రంప్ మాజీ సహాయకుడు జేసన్ మిల్లర్‌కు చెందిన ఎస్‌హెచ్‌డబ్ల్యు పార్టనర్స్ ఎల్‌ఎల్‌సిని నియమించుకొని నెలకు 1.50 లక్షల డాలర్లు చెల్లిస్తున్నాం. అమెరికాలో కీలకమైన ఒప్పందాలు, ఇతర పనులను పూర్తి చేసుకోవడానికి లాబీయింగ్ సంస్థలను నియమించుకోవడం కొత్తేమీ కాదు. చాలా దేశాలు వీటితో కలిసి పనిచేస్తుంటాయి.

**రష్యాను అదుపు చేయడానికే భారత్‌పై చర్యలు..**

రష్యా దూకుడును అదుపు చేయడానికి ట్రంప్ సర్కారు చాలా చర్యలు తీసుకొందని ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ వెల్లడించారు. దీనిలో భాగంగానే భారత్‌పై సెకండరీ టారిఫ్‌లు విధించినట్లు పేర్కొన్నారు. ఆయన ఎన్‌బిసికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు.

## ఎక్కడ తక్కువకు వస్తే అక్కడే చమురు కొంటాం

### రష్యాలో భారత్ దౌత్యవేత్త వినయ్‌కుమార్ స్పష్టీకరణ



**మాస్కో, ఆగస్టు 25:** రష్యా నుంచి భారత్ క్రూడ్ ఆయిల్ దిగుమతి చేసుకోవటంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. రష్యాతో ఆయిల్ ఒప్పందాలు రద్దు చేసుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని కొన్ని నెలల క్రితమే ట్రంప్ హెచ్చరించారు. భారత్, రష్యానుంచి క్రూడ్ ఆయిల్ కొనటం అంటే.. ఇక్రెయిన్‌పై యుద్ధం చేయడానికి రష్యాకు నిధులు సమకూరుస్తున్నట్లే అని ఆయన అన్నారు. ట్రంప్ హెచ్చరికల్ని భారత్ ఏమాత్రం లెక్కచేయలేదు. రష్యా నుంచి క్రూడ్ ఆయిల్‌ను దిగుమతి చేసుకుంటూ ఉంది. దీంతో ట్రంప్ ఆగ్రహానికి గురయ్యారు. ఏకంగా 50 శాతం టారీఫ్ విధించారు. అయినా కూడా భారత్ వెనక్కు తగ్గలేదు. ఈ విషయంపై భారత ప్రధాని నరేంద్ర మోడీ వారం రోజుల క్రితం మాట్లాడారు. తాము ఎవరి బెదిరింపులకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. తమకు భారత ప్రజల ప్రయోజనాలే ముఖ్యం అని అన్నారు. ఈనేపథ్యంలోనే రష్యాతన మిత్ర దేశం భారత్‌కు బంపర్ ఆఫర్ ఇచ్చింది. క్రూడ్ ఆయిల్‌పై5శాతం డిస్కౌంట్ ప్రకటించింది.

**ఎక్కడ తక్కువకు దొరికితే అక్కడే కొంటాం..**

రష్యానుంచి భారత్ క్రూడ్ ఆయిల్ దిగుమతి చేసుకోవటంపై రష్యాలోని భారత అంబాసిడర్ వినయ్‌కుమార్ స్పందించారు.

తాజాగా, రష్యా ప్రభుత్వ మీడియా టాస్ ఏజెన్సీకి ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'దేశంలోని ఆయిల్ కంపెనీలు ఆయిల్ ఎక్కడ తక్కువకు దొరికితే అక్కడే కొంటాయి.

భారత ప్రభుత్వానికి దేశప్రజల ప్రయోజనాలే ముఖ్యం.

ప్రజలకు సరిపడా ఆయిల్ అందించ డానికి తగిన చర్యలు తీసుకుంటుంది. రష్యాతో పాటు పలుదేశాలకు భారత్ పర స్పరసహకారం అందించటంవల్ల జాతీయ ఆయిల్ మార్కెట్‌తో పాటు అంతర్జాతీయ ఆయిల్ మార్కెట్ నిలకడగా ఉంది. అంతెందుకు.. రష్యాతో అమెరికాకూడా వ్యాపారాలు చేస్తోంది కదా..' అని అన్నారు.

## వివాదాస్పదంగా గోర్ నియామకం

### భారత్-అమెరికా మధ్య ట్రంప్ పెట్టిన మరో చిచ్చు



**వాషింగ్టన్, ఆగస్టు 25:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు భారత్-అమెరికా సంబంధాలను తీవ్రస్థాయిలో దెబ్బతీస్తున్నాయి. తాజాగా అత్యంత వివాదాస్పదమైన వ్యక్తుల్లో ఒకరైన సెర్గియో గోర్‌ను భారత్‌లో అమెరికా రాయబారిగా, దక్షిణ, మధ్య ఆసియాలో పర్యవేక్షకుడిగా నియమించడం దౌత్య వర్గాలను షాక్‌కు గురిచేసింది. ఒకప్పుడు భారత్ తీవ్రంగా వ్యతిరేకించిన పనినే ట్రంప్ బలవంతంగా చేశారు. 38 యేళ్ల గోర్‌పై ట్రంప్‌నకు విపరీత మైన నమ్మకం ఉంది. ఇతడు చెప్పిన మీదటే నాసా చీఫ్ నియామకాన్ని చివరి నిమిషంలో మార్చేశారు.

**భారత్ ప్రాధాన్యం తగ్గించినట్లా?**

గోర్ నియామకంపై భారత్‌లో మిశ్రమ స్పందన వస్తోంది. విదేశీ వ్యవహారాల నిపుణుడు, మాజీ దౌత్యవేత్త కన్వల్ సిబల్ స్పందిస్తూ భారత్‌లో నియమించిన దౌత్యవేత్తను దక్షిణ, మధ్య ఆసియాకు ప్రత్యేక దూతగా నియమించడం ఇదే తొలిసారి అని అన్నారు. పాకిస్థాన్‌సహా పొరుగు దేశాలతో భారత్‌కు ఉన్న సంబంధాలను అతడు గమనిస్తాడన్నది వాస్తవమని పేర్కొన్నారు. అయితే.. ఈచర్య భారత్, పాకిస్థాన్‌ను ఒకే గాటన కట్టినట్లవుతుందని.. ఇలాంటి అమెరికా వైఖరిని న్యూఢిల్లీ గతంలో తీవ్రంగా వ్యతిరేకించిందన్నారు. అంతేకాదు.. ఇక భారత్-అమెరికా సంబంధాల్లో ఇండో-పసిఫిక్ ప్రాధాన్యం కనుమరుగవుతుందని చెప్పారు. ఇకపోతే.. మరో మాజీ దౌత్యవేత్త నిరుపమారావ్ కూడా ట్రంప్ ఉద్దేశాలను ప్రశ్నించారు. ఈ నియమాకం భారత్-అమెరికా సంబంధాలను దెబ్బతీస్తుందన్నారు. గోర్ దౌత్యవేత్త కాకపోవడం, భారత్, దక్షిణాసియాలో అతడికి అనుభవం లేకపోవడం ఇబ్బందికరమన్నారు. కేవలం వీరవిధేయతే ఏకైక అర్హతన్నారు. అధ్యక్షడి అజెండాను ముందుకు తీసుకెళ్లడానికే అతడిని నియమించారన్నారు. అది భారత్‌తో సంబంధాలను కూడా కలపడం ఇబ్బందికరమే అనితెలిపారు. వ్యక్తిగతంగా తనకు అత్యంత సన్నిహితుడైన వ్యక్తిని భారత్‌లో నియమించి ట్రంప్ నుంచి మోడీ ప్రభుత్వానికి బలమైన సంకేతాలు వెళ్లాయని పొలిటికో పత్రిక పేర్కొంది. అధ్యక్షుడి నుంచి వచ్చే అభ్యంతరాలు, ఇతరసందేశాలపై భారత్ కూడా తీవ్రంగా పరిగణించి.. చర్చలు జరపాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది.

**నాడు ఒబామా ప్రయత్నాన్ని వ్యతిరేకించిన భారత్..**

2009లో బరాక్ ఒబామా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కూడా భారత్-పాక్-అఫ్ఘానిస్థాన్‌ను ఒకే పాలసీ కిందకు తెచ్చేందుకు యత్నించారు. నాడు రిచర్డ్ హోల్‌బ్రూక్‌ను ఈ ప్రాంతం మొత్తానికి ప్రత్యేక రాయబారిగా నియమించారు. అయితే.. నాటి భారత విదేశాంగ మంత్రి ప్రణబ్ ముఖర్జీ దీనిపై అమెరికా రాయబారి డేవిడ్ మల్‌ఫోర్డుకు తమ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ చర్య భారత్‌కు ఆమోదయోగ్యం కాదన్నారు. దీంతో నాడు బ్రూక్‌ను పాక్-అఫ్ఘానిస్థాన్‌కు మాత్రమే పరిమితం చేసినట్లు వికీలీక్స్ లో బహిర్గమైన పత్రాల్లో తేలింది. ఇప్పుడు ట్రంప్ భారత్‌కు నచ్చని అటువంటి చర్యే తీసుకొన్నారు.

**ట్రంప్-మస్క్ వివాదాన్ని ఎగదోసి..**

శ్వేతసౌధంలో ట్రంప్ వ్యక్తిగత కార్యదర్శి హోదాలో అమెరికా ప్రభుత్వంలో ఏకంగా 4,000 నియామకాలు చేశారంటే.. గోర్ పరపతిని అర్థం చేసుకోవచ్చు. మస్క్ దోస్త్ జరేడ్ ఇస్సాక్‌మన్ సానా చీఫ్‌గా తొలుత ప్రకటించారు. ఆయన నామినేషన్ ఆమోదం కోసం సెనెట్‌కు పంపే సమయంలో మస్క్-ట్రంప్ విభేదాలు తీవ్రస్థాయిలోఉన్నాయి. అదేసమయంలో ఇస్సాక్‌మన్ డెమోక్రాట్లకు ఎన్నికల్లో నిధులు సమకూర్చినట్లు గోర్ నుంచి అధ్యక్షుడికి సమాచారం వెళ్లింది. దీంతో డోజ్ అధిపతిగా ఉన్న మస్క్ చివరిరోజున.. నాసా చీఫ్‌పదవి నుంచి ఇస్సాక్‌మన్ పేరును ట్రంప్ తొలగించారు. ఈ నేపథ్యంలో గోర్‌ను 'పాము'గా అభివర్ణిస్తూ మస్క్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇక సెనెట్‌లో ఆమోదముద్ర పడితే గోర్ భారత్‌కు రావడం ఖాయమవుతుంది. ఇది కూడా అంత ఈజీ ఏమీకాదు. బైడెన్ ప్రభుత్వం నియమించిన ఎరిక్ గార్సెట్టీకి సెనెట్ ఆమోదముద్ర వేయడంలో తీవ్ర జాప్యం చేసింది. దీంతో ఆన చివరి రెండేళ్లు మాత్రమే భారత్‌లో పనిచేశారు.

## గాజా ఆస్పత్రిపై ఇజ్రాయెల్ మళ్లీ భీకర దాడులు..

### ముగ్గురు జర్నలిస్టులు సహా 15 మంది మృతి



**టెల్‌అవీవ్, ఆగస్టు 25:** హమాస్ అంతమే లక్ష్యంగా గత 22 నెలలుగా గాజా నగరంపై ఇజ్రాయెల్ భీకర దాడులు చేస్తోంది. తాజాగా గాజా నగరంలోని పలు ప్రాంతాలపై ఐడిఎఫ్ దాడులకు తెగబడింది. నాజర్ ఆస్పత్రిపై సోమవారం జరిపిన దాడుల్లో ముగ్గురు జర్నలిస్టులు సహా కనీసం 15 మంది ప్రాణాలు కోల్పోయినట్లు పాలస్తీనా ఆరోగ్య అధికారులు తెలిపారు. ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టుల్లో ఒక రాయిటర్స్‌కు చెందిన హాతేమ్ ఖలీద్, ఓ ఫొటోగ్రాఫర్ అని స్థానిక వార్తాసంస్థ తెలిపింది. 2023 అక్టోబరు 7న మొదలైన ఈ యుద్ధంలో ఇప్పటివరకూ గాజాలో ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన పాలస్తీనియన్ల సంఖ్య 62 వేలు దాటింది. లక్షలాది మంది గాయపడ్డారు. ఇక ఈ యుద్ధంలో సుమారు 200 మందికిపైగా మీడియా వర్కర్స్ మరణించారు.

**గాజా సిటీపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం.. 64 మంది మృతి**

గాజా సిటీపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపిస్తోంది. వైమానిక దాడులతోపాటు.. ట్యాంకులతోనూ విరుచుకుపడుతోంది. గత 24 గంటల వ్యవధిలో 64 మంది మృతి చెందారని, 300 మందికి గాయాలయ్యాయని హమాస్‌కు చెందిన ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదివారం తెలిపింది. గాజాసిటీ లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్‌కు ఇజ్రాయెల్ 60 వేల మందితో రిజర్వు దళాలను రంగంలోకి దింపింది. మొత్తం గాజాస్ట్రిప్‌ను ఆక్రమించే ఉద్దేశం ఉందని బందీల విడుదలపై హమాస్‌తో పరోక్ష చర్చలు విఫలమైన తర్వాత ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు పేర్కొన్న సంగతి తెలిసిందే. యెమెన్ రాజధాని సనాపై ఇజ్రాయెల్ ఆదివారం దాడులు చేసింది. ఓ విద్యుత్‌కేంద్రం, గ్యాస్ సేషన్‌పాటు రాజధాని వ్యాప్తంగా వివిధ ప్రాంతాలపై బాంబుల కురిపించింది.

## సంక్షిప్తంగా..

### ఇడి దాడులతో గోడదూకబోయిన ఎమ్మెల్యే



**కోల్‌కతా, ఆగస్టు 25:** పశ్చిమబెంగాల్ రాజకీయాలను కుదిపేసిన ఉపాధ్యాయ నియామక కుంభకోణం వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పలువురు నేతల ఇళ్లపై దాడులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అరుదైన ఘటన చోటుచేసుకుంది. ఇడి అధికారులు ముర్షిదాబాద్ జిల్లాలోని తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే జిబన్ కృష్ణ సాహా నివాసం సహా ఆయనకు సంబంధించిన పలు ప్రదేశాలపై దాడులు నిర్వహించారు. అయితే సోదాల గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే తమ ఇంటి మొదటి అంతస్తు నుంచి కిందకు దూకి గోడ దూకి పారిపోయేందుకు యత్నించారు. ఇంటి బయట కాపలా అధికారులు కృష్ణ సాహాను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. పారిపోయే క్రమంలో ఎమ్మెల్యే తన వద్ద ఉన్న సాక్ష్యాలను ధ్వంసం చేసేందుకు తన మొబైల్ ఫోన్‌ను ఇంటికి సమీపంలోని చెరువులోకి విసిరేసినట్లు అధికారులు తెలిపారు. మరో రెండు ఫోన్‌లను స్వాధీనం చేసుకుని ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపామన్నారు. ఇంటి నుంచి పారిపోవడానికి ఎందుకు ప్రయత్నించారనే విషయంపై కృష్ణ సాహాను విచారిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఉపాధ్యాయ నియామక కుంభకోణం కేసులో 2023 ఏప్రిల్‌లో సిబిఐ అధికారులు కృష్ణ సాహాను అరెస్టు చేశారని, 2025 మేలో ఆయనకు బెయిల్ మంజూరయిందని తెలిపారు. ప్రభుత్వ ప్రాయోజిత, ఎయిడెడ్ పాఠశాలల్లో 9 నుంచి 12 తరగతులకు ఉపాధ్యాయులతో పాటు గ్రూప్ సి, గ్రూప్ డి స్టాఫ్ సిబ్బంది నియామకాల కోసం 2016లో బెంగాల్ సర్కార్ రాష్ట్ర స్థాయి సెలక్షన్ పరీక్ష నిర్వహించింది. 24,650 ఖాళీల భర్తీ కోసం చేపట్టిన ఈ రిక్రూట్‌మెంట్ పరీక్షను 23 లక్షల మందికి పైగా హాజరయ్యారు.

### నటి ఆరోపణలు.. ఎమ్మెల్యేను సస్పెండ్ చేసిన కాంగ్రెస్



**తిరువనంతపురం, ఆగస్టు 25:** కేరళ కాంగ్రెస్‌లో ఓ నటి చేసిన ఆరోపణలు కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పార్టీ అతనిపై చర్యలు చేపట్టింది. ఎమ్మెల్యే రాహుల్ మామకుటత్తిల్‌ను ప్రాథమిక సభ్యత్వం నుంచి సస్పెండ్ చేసింది. ఆయన పాలక్కాడ్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఓ ప్రముఖ పార్టీకి చెందిన యువనేత తనతో అనుచితంగా వ్యవహరిస్తు న్నాడని, మూడేళ్లుగా వేధిస్తున్నారంటూ రీని జార్జ్ అనే నటి ఓ ఇంటర్వ్యూలో ఆరోపించారు. ఈ విషయాన్ని పలుమార్లు ఆ పార్టీ సీనియర్ల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయిందని వాపోయారు. రాహుల్ పేరును ఆమెనేరుగా ప్రస్తావించనప్పటికీ బిజెపి, సిపిఎం శ్రేణులు ఆయన ప్రమేయం ఉందని ఆరోపించాయి. రాజీనామా చేయాలని నిరసనలు చేపట్టాయి. ఈ నేపథ్యంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాహుల్ రాజీనామా ప్రకటించారు. నాపై వచ్చిన ఆరోపణల విషయంలో పార్టీ పెద్దలతో మాట్లాడాను. వారెవరూ నన్ను రాజీనామా చేయాలని డిమాండ్ చేయలేదు. ఆ నటి నా స్నేహితురాలు. ఆమె ఆరోపణలు చేసిన వ్యక్తి నేనేకాదని నమ్ముతున్నాను. నేను ఎటువంటి చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడలేదుఅని రాజీనామా అనంతరం పేర్కొన్న సంగతి తెలిసిందే. అయినా విమర్శలు ఆగకపోవడంతో ఇప్పుడు పార్టీ చర్యలు తీసుకుంది.

### యుపిలో ట్రాక్టర్, కంటైనర్ ఢీ: 8 మంది మృతి

**లక్నో, ఆగస్టు 25:** ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్ జిల్లా ఘటల్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదివారం రాత్రి 2.15 గంటల సమయంలో 34వ జాతీయ రహదారిపై బులంద్‌షహర్, అలీగఢ్ సరిహద్దుల్లోని ఘటల్ వద్ద వేగంగా దూసుకొచ్చిన ఓ కంటైనర్ అదుపుతప్పి గోగాజీ భక్తులతో వెళ్తున్న ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. దీంతో 8 మంది మృతి చెందారు. మరో 43 మంది గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఓ చిన్నారి ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. బాధితులు యూపీలోని కాస్గంజ్ నుంచి రాజస్థాన్‌లోని గోగామేడికి వెళ్తుండగా ప్రమాదం జరిగిందని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం 43మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని, వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. క్రేన్ సహాయంతో ప్రమాదానికి గురైన ట్రాక్టర్‌ను ఘటనా స్థలం నుంచి తొలగించామన్నారు. ట్రక్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నామని వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

Main tab page 8_Main tab page 8.qxd 8/25/2025 11:27 PM Page 1



## అనకాపల్లిలో భారీ వినాయక విగ్రహం ఏర్పాటు అభినందనీయం: ఎంపీ సీఎం రమేష్

**అనకాపల్లి, ఆగస్ట్ 25, ప్రభాతవార్త**



స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో వినాయక చవితి సందర్భంగా శ్రీ సంపత్ వినాయక ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో 126 అడుగుల భారీ లక్ష్మీ గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ తో కలిసి స్టేడియం ను సందర్శించారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ మాట్లాడుతూ అనకాపల్లి పట్టణంలో తెలుగు రాష్ట్రాల్లోనే అతి భారీ వినాయకుడిని ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.. ఎన్టీఆర్ స్టేడియంలో ఆగస్టు 15వ తారీకు స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు అధికార యంత్రాంగం కారణంగా వచ్చిన ఇబ్బందులను దాడి రత్నాకర్ చెప్పడం చేత తాను జిల్లా యంత్రాంగంతో మాట్లాడి సరి చేయడం జరిగిందని నేడు ఈ ఏర్పాట్లను చూసి ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. శ్రీ వినాయక చవితిని ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఇంత భారీ కార్యక్రమానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న దాడి రత్నాకర్ ని, కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. 23 రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాల్స్ వంటి వాటిని ప్రజలందరూ సందర్శించి ఆనందంగా గడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ స్టేట్ సెక్రటరీ సురేంద్రమోహన్, నిర్వహకులు బుద్ధ భూలోకనాయుడు, సెల్ఫీ కామధేను ప్రసాద్, బుద్ధ భాను ప్రకాష్, ఆడారి మూర్తి, ఆళ్ల రాము, ద్వారపూడి పరమేశ్వరం, బి. చిన్న రాజారావు, వేగి దొరబాబు, రేబాక మధుబాబు, పి ఎస్ కే నాయుడు, కోటిపల్లి శ్రీను, ఆళ్ల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బాక్సింగ్ టోర్నమెంట్‌కు ఇద్దరు మహిళా బాక్సర్లు

**నర్సీపట్నం, ఆగస్టు 25, ప్రభాతవార్త**



ఈ నెల 26న తిరుపతిలో జరిగే అమరావతి అండర్ 22 కేటగిరి అమరావతి చాంపియన్ షిప్ కప్ 2025 రాష్ట్ర స్థాయి బాక్సింగ్ టోర్నమెంట్ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీల్లో భాగంగా నర్సీపట్నంకు చెందిన ఇద్దరు మహిళా బాక్సర్లు యర్రా తేజస్విని(81 కేజీలు), భంతు మోనిక(75 కేజీల) విభాగంలో విశాఖ జోనల్ 1 స్థాయిలో బంగారు పతకం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరికి కోచ్ గా వేపాడ ప్రియాంక వెళ్లారు. ఫైనల్స్ లో గెలుపొంది నర్సీపట్నంకు మంచి పేరు తీసుకురావాలని నింజాస్ అకాడమీ డైరెక్టర్లు, తల్లిదండ్రులు, బాక్సర్లు కోరుతున్నారు. జిల్లా స్పార్ట్ అథారిటీ నుండి సెలెక్ట్ అయి శాప్ వారు నిర్వహించు స్టేట్ పోటీలలో వీరు పాల్గొననున్నారని శాప్ కోచ్ అబ్బు తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులకు మట్టి ప్రతిమలు పంపిణీ చేసిన జోనల్ కమిషనర్ చక్రవర్తి

**అనకాపల్లి, ఆగస్ట్ 25, ప్రభాతవార్త**



పారిశుద్ధ్య కార్మికులకు వినాయక మట్టి ప్రతిమలను జోనల్ కమిషనర్ చక్రవర్తి పంపిణీ చేశారు. సోమవారం వినాయక ఉత్సవ నిమజ్జనోత్సవ కమిటీ చైర్మన్ ఆడారి కుమారస్వామి ఆధ్వర్యంలో సర్వకామదాంబ పార్కులో పారిశుద్ధ్య కార్మికులకు మొదటి విడతగా అందరికీ మట్టి గణపతులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ విఘ్నాలు తొలగించే నాయకుడు వినాయకుడిని ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పూజించాలని, శుద్ధమైన మట్టితో తయారు చేసిన వినాయకులనే పూజించాలని కోరారు. చైర్మన్ ఆడారి కుమారస్వామి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరముల నుంచి కార్మికులకు మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. సమాజాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచే బాధ్యత పారిశుధ్య కార్మికులు దేనిని ఇలాంటి వారికే ముందుగా ఈ కార్యక్రమం లో భాగస్వామ్యం కల్పించడం చాలా సంతోషదగ్గ విషయమని అన్నారు.

## అయ్యన్న ఆదేశాలతో వాక రోడ్డును పరిశీలించిన ఆర్డీవోలు


**మాకవరపాలెం ఆగస్టు 25 ప్రభాతవార్త**



మాకవరపాలెం మండలం ఎలమంచిలి మండలాన్ని కలుపుతూ నిర్మించ తలపెట్టిన వాక రోడ్డును అనకాపల్లి ఆర్డీవో షేక్ ఆయేషా, నర్సీపట్నం ఆర్డీవో వివి రమణ పరిశీలించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం ఎలమంచిలి మండలం పెద్దపల్లి మీదుగా వాకపల్లి రోడ్డును అధికారులు పరిశీలించారు. అదే విధంగా మాకవరపాలెం మండలం ఎరకన్నపాలెం నుంచి పెద్దపల్లి వెళ్లే వాక రోడ్డును నర్సీపట్నం ఆర్డీవో అనకాపల్లి ఆర్డీవో కలిసి పరిశీలించారు. మాకవరపాలెం ఎలమంచిలి దూరాన్ని తగ్గించే వాక రోడ్డు నిర్మాణం చేయాలని గౌరవ స్పీకర్ చింతకాయలపాత్రుడు తలపెట్టినడు విషయం తెలిసినదే. దీనిలో భాగంగా 737 సర్వేనెంబర్ నుంచి యరకన్నపాలెంపెద్దపల్లి గ్రామాలను కలుపుతూ వాక రోడ్డు నిర్మించి దూరాన్ని తగ్గించాలని స్థానికులు కోరుతున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఫారెస్ట్, రెవిన్యూ అధికారులు, గతంలో సరిహద్దులు నిర్ణయించారు. వాక రోడ్డు నిర్మాణంలో మూడు కిలోమీటర్ల మేర ఫారెస్ట్ భూమిలో ఆరడుగుల బాట ఉందని, దీన్ని మరో పది అడుగులు వెడల్పు పెంచితే ఎంత ఫారెస్ట్ భూమి అవసరం అవుతుందో ఇరువురు అధికారులు పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలో భాగంగానే అనకాపల్లి ఆర్డీవో షేక్ ఆయేషా తో కలిసి నిర్మించబోయే రోడ్డు పరిశీలించినట్లు తెలిపారు. రెండు డివిజన్లకు చెందిన అధికారులు వాక రోడ్డు నిర్మించే స్థలాన్ని పరిశీలించారు. మాకవరపాలెం మండలం ఎరకన్నపాలెం మీదుగా ఎలమంచిలి మండలం పెద్దపల్లి వరకు రోడ్డు నిర్మాణం జరుగుతుందన్న స్థానికుల ఆశకు అధికారుల పర్యటన బలం చేకూరినట్లుంది. ఏది ఏమైనా ఎరకన్నపాలెం పెద్దపల్లి గ్రామాలను కలుపుతూ రోడ్డు నిర్మాణంతో మాకవరపాలెం నుంచి ఎలమంచిలి హైవేకు, రైల్వే స్టేషన్ కు చేరుకునేందుకు సుమారు 12 కిలోమీటర్లు దూరం తగ్గుతుందని స్థానికులు ఆనందం వ్యక్తపరుస్తున్నారు.

## మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

**అనకాపల్లి, ఆగస్ట్ 25, ప్రభాతవార్త**



అల్లవరపు ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం వినాయక ప్రతిమల పంపిణీ జరిగింది. ట్రస్టు అధ్యక్షురాలు విధ్యాదరి మాట్లాడుతూ హిందూ సంప్రదాయం ప్రకారం ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని ఏర్పాటు చేసుకుని పూజలు జరుపుకోవాలని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వలన పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని అన్నారు. తమ ట్రస్ట్ ద్వారా ప్రతి ఏటా వందలాది మట్టి వినాయక ప్రతిమలను పంపిణి చేస్తున్నట్లు చెప్పారు.

## సమాజ సేవలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకం

### - అరకు ఎంపీ గుమ్మా తనుజా రాణి, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

**ముంచంగిపుట్టు, ఆగస్టు 25, ప్రభాతవార్త**




సమాజ సేవలో, ప్రజల సంక్షేమానికి జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని అరకు ఎంపీ గుమ్మా తనుజా రాణి, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్రలు అన్నారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ మండల యూనియన్ ఆధ్వర్యంలో ముంచంగిపుట్టులో నిర్వహించిన అల్లూరి జిల్లా పాడేరు ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అరకు ఎంపీ తనుజా రాణి, జెడ్పి చైర్ పర్సన్ సుభద్ర లు మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను సైతం ఎదుర్కొంటూనే ఒక సామాజిక బాధ్యతతో జర్నలిస్టులు పని చేస్తున్నారని కొనియాడారు. ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్ విలువలతో పనిచేయడం వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా ఉందన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమన్నారు. సత్యానికి దూరం ఉండకుండా నిజాలను మాత్రమే ప్రజలకు తెలియజేయాలన్నారు. సమాజాన్ని చైతన్యపర్చడంలో మీడియా జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని సందర్భంగా వారు చెప్పారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజే




రాష్ట్ర కార్యదర్శి సిహెచ్బి ఎల్ స్వామి మాట్లాడుతూ 1957వ సంవత్సరంలో ఏర్పడిన ఏపీయూడబ్ల్యూజే యూనియన్ నిరంతరం జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడుతుంద న్నారు. ప్రతి ఒక్క జర్న లిస్టు సామాజిక స్పృహ ఉండటంతో పాటు సమా జం పట్ల బాధ్యత ఉండా లని చెప్పారు. ఆకలి కేకలతో ఉన్న జనం కోసం నిలబడేది ఒక్క జర్నలిస్టు మాత్రమేనని, అందుకు వార్త సేకరణ పట్ల బాధ్యతగా మెలగాలన్నారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.నాగరాజు జర్నలిస్టుల కోసం నిరంతరం పాటుపడేది ఏపీయూడబ్ల్యూజే అని, సంఘంలో ప్రతి ఒక్కరు ఐక్యతగా మెలగాలని, అందరి సమన్వయంతో ఏపీయూడబ్ల్యూజే యూనియన్ ను భవిష్యత్తులో మరింత బలోపేతం చేసేందుకు అందరు కృషి చేయాలని, యూనియన్ నియమ నిబంధనలను పాటిం చాలని ఆయన అన్నారు. ఎపియుడబ్ల్యూజె సభ్యులు అరకు ఎంపీ, జెడ్పి ఛైర్పర్సన్ లకు దుస్సాల వలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపియుడబ్ల్యూజె రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ బిల్ స్వామీ, ప్రింట్, ఎలక్ట్రానిక్స్ మీడియా రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ కిషోర్ కుమార్, ఎపియుడబ్ల్యూజె రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. నాగరాజు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్, పాడేరు సీనియర్ పాత్రికేయులు కె. ప్రభుదాస్, పి. సత్యనారాయణలతో పాటు హుకుంపేట, పాడేరు, జీ.మాడుగుల, పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల ఎపియుడబ్ల్యూజె సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఉత్తమ వాలంటీర్గా ఎస్ వెంకటలక్ష్మీ ఎంపిక

**చోడవరం, ఆగస్టు 25, ప్రభాతవార్త**




చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ఉత్తమ ఎన్ఎస్ఎస్ వాలంటీరుగా ఎస్ వెంకటలక్ష్మీ బీఎస్సీ జువాలజీ ఎంపిక చేసినట్టు ఆంధ్ర యూనివర్సిటీ వారు ఉత్తర్వులు జారీ చేశారు " ఉత్తమ వాలంటీర్ గా ఎంపికైన వెంకటలక్ష్మిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ ఐ వివి సత్యవతి, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రత్న భారతి బి పిచ్చమ్మ, డిమాల్యాద్రి సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి ,డాక్టర్ మల్లిబాబు,వి అప్పలనాయుడు, డాక్టర్ లక్ష్మీ మంగమ్మ తదితరులు అభినందనలు తెలిపారు. అలాగే ఇటీవల ఆంధ్ర యూనివర్సిటీ వారు ఫోర్త్ సెమిస్టర్ పరీక్షల్లో నిర్వహించిన ఫలితాలలో డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ సీజీపీ పొందినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ సోమవరం తెలియజేశారు.ఎస్, ఎస్ వెంకటలక్ష్మి,వై మాధవి పి హర్షవర్ధని ,ఆర్ హాని ,ఎస్ గాయత్రి అత్యుత్తమ సిజిపి ప్రతిభ చూపెట్టినట్టు ప్రిన్సిపాల్ తెలిపారు.

## దాతల సహకారంతో మెట్లు నిర్మాణం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి మండలంలో ప్రసిద్ధి చెందిన ఒడ్డి మెట్ట వినాయక ఆలయం లో దేవవరం పంచాయతీ కి చెందిన దాతల సాయంతో మెట్లు రాంప్ నిర్మించారు. వీటిని సోమవారం వైఎస్ ఆర్ సీపీ నేత కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ ప్రారంభించారు. ఆలయానికి వెనుక నుంచి కొండ పైకి వచ్చేందుకు గతంలో ప్రభుత్వం నిధులు స్థానిక ప్రముఖులా సహకారం తో సి సి రోడ్డు ఇరవై లక్షలు తో నిర్మించారు. సిసి రోడ్డు మీదుగా కొండ పైకి వచ్చిన భక్తులు ఆలయం లోకి రాక పోకలు సాగించేందుకు గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ వైఎస్ ఆర్ సీపీ నాయకులు వేగేస్న చంటి రాజు, వేగేసిన రామకృష్ణ రాజు ఒడ్డి మెట్టకు చెందిన పైల నూకన్న నాయుడు చిన రామ భద్ర పురానికి చెందిన సఖీరెడ్డి వెంకట రమణ లు సుమారు లక్ష యాభై వేలతో మెట్లు వృద్ధుల దివ్యంగుల కోసం ప్రత్యేకంగా రాంపు నిర్మించారు. వీటిని సోమవారం వీసం ప్రారంభించారు. భక్తులు కోసం దాతలు చేసిన అభివృద్ధి పనులను అయన అభినందించారు. గతంలో స్థానిక ప్రముఖులు తోట నాగేష్ గెడ్డం బుజ్జి ల సహకారం తో పలు అభి వృద్ధి పనులు చేయడం జరిగిందని రానున్న రోజుల్లో ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు తమ సహకారం అందిస్తామ్మన్నారు.

## పరిపాలనాధికారిగా అప్పల స్వామి బాధ్యతలు స్వీకర ణ

**పాడేరు, ఆగస్టు 25, ప్రభాతవార్త**



సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలనాధికారిగా కొమ్ము అప్పల స్వామి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పౌరసరఫరాల శాఖలో డిప్యూటీ తాహశీల్దారుగా విధులు నిర్వస్తున్న అప్పల స్వామి పరిపాలనాధికారిగా పదోన్నతి పొందారు. ఆయనకు సబ్ కలెక్టర్ కార్యాలయం సిబ్బంది, పలువురు తాహశీల్దారులు పుష్పగుచ్ఛాలను అందజేసి అభినందనలు

## పి.యం.జన్‌మన్ గృహాల అదనపు ప్రోత్సాహ బిల్లులు ఇప్పించండి.. ఎంపిపి వెంకటలక్ష్మీ

**రాజవొమ్మంగి, ఆగస్టు 25, ప్రభాతవార్త**



పి. వి. టి. జి. లకు పి. యం. జన్ మన్ పథకంలో ముంజూరై నిర్మించుకొంటున్న గృహాలకు ఎస్టీ సబ్ ప్లాన్ నుండి అదనపు ప్రోత్సాహం రూ. లక్షలను సకాలంలో అందించాలని రాజవొమ్మంగి ఎంపిపి గోము వెంకటలక్ష్మి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను కోరారు. సోమవారం పాడేరులో జరిగిన సమావేశంలో ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన రూ. లక్ష నాలుగు విడతల్లో ఇవ్వాల్సి ఉండగా ఇప్పటి వరకూ నిధులు విడుదల చేయలేదన్నారు, మైదాన ప్రాంతంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు గృహాలు నిర్మాణానికి రూ. 80 వేలు రెండు దపాలుగా ఇచ్చారని ఎంపిపి కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇప్పటికైనా గృహ నిర్మాణ లబ్ధిదారులకు న్యాయం చేయాలని కలెక్టర్ ను కోరారు.

## 18 ప్రాంతాల్లో వినాయకుడు మండపాలకు అర్జీలు

**రాజవొమ్మంగి, ఆగస్టు 25, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో గల రెండు పోలీస్ స్టేషన్ ల పరిధిలో వినాయక చవితి సందర్భంగా నవరాత్రులుల్లో భాగంగా 18 ప్రాంతాల్లో వినాయక విగ్రహ మండపాలను ఏర్పాటుపై ఆన్ లైన్ లో అర్జీలు చేసుకోవడం జరిగిందని ఎస్.ఐ లు నరసింహమూర్తి, చిన్నబాబు తెలిపారు. రాజవొమ్మంగి పరిధిలో 10 అని ఎస్. ఐ నరసింహామూర్తి అన్నారు. జడ్డంగి పరిధిలో జడ్డంగి, గొబ్బిలమడుగు, వెలగలపాలెం, కరుదేవపాలెం, చైతన్య నగర్ ప్రాంతాలని జడ్డంగి ఎస్. ఐ చిన్నబాబు వివరించారు. వినాయక మండపాలు వద్ద ప్రత్యేకంగా ఒకరు రాత్రి వేళల్లో ఉండాలని ఉత్సవ కమిటీలకు ఎస్. ఐ. లు సూచిస్తున్నారు

## హక్కులు చట్టాల పరిరక్షణకు పేసా కమిటీ పాత్ర కీలకం

### - కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సాగిన కృష్ణ పడాల్

**చింతపల్లి ఆగస్టు 25 ప్రభాతవార్త**



గిరిజనుల హక్కులు చట్టాల పరిరక్షణకు పేస కమిటీ పాత్ర కీలకమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాగిన కృష్ణ పడాల్అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గిరిజనులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. పేసా ఉపాధ్యక్షుడు కార్యదర్శులుగా సమర్థవంతమైన నాయకులను ఎన్నుకోవాలి అన్నారు. ఎన్నికైన నాయకులు గిరిజనుల సంక్షేమం అభివృద్ధికి కట్టుబడి ఉండాలన్నారు. గిరిజన ప్రాంతంలో కమిటీలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారాలు కల్పించడం జరిగింద న్నారు. గ్రామంలో ప్రభుత్వ ప్రైవేటు పరిశ్రమలు ప్రాజెక్టుల ఏర్పాటు చేయాల్సివస్తే ఖచ్చితంగా గ్రామసభ తీర్మానం ఉండాలన్నారు. పేసా కమిటీలు సమర్థవంతంగా పనిచేస్తే గిరిజన సంపదను సంరక్షించుకోవచ్చునున్నారు. పేసా కమిటీ అనుకూల తీర్మానం ఇవ్వకపోతే లెటర్ రైట్ గ్రానైట్ బాక్సైట్ గనుల తవ్వకాలు జరగవున్నారు. ఆదివాసీలు పేసా గ్రామ సభలకు అధిక సంఖ్యలో హాజరై మంచి నాయకులను ఎన్నుకోవాలి అన్నారు. ప్రతి ఆదివాసి ఎన్నికల్లో పాల్గొనడం బాధ్యతగా భావించాల న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి లకే వెంకటరమణ, మండల అధ్యక్షుడు గేమేల రామచంద్రరావు, బయలకించంగి పైసా ఉపాధ్యక్షులు గెమ్మెలి భీమన్న, కార్యదర్శి మామిడి రామారావు, పార్టీ నాయకులు సన్యాసి దొర, వంతల బాబురావు, గోవర్ధన్ చిరంజీవి పాల్గొన్నారు

## మట్టి వినాయకుని విగ్రహాలు పంపిణీ

**పాడేరు, ఆగస్టు 25, ప్రభాతవార్త**



లోటస్ వెల్ఫేర్ అసోసియేషన్ అనకాపల్లి చేతుల మీదుగా వినాయక చవితి సందర్భముగా పాడేరు మండలంలో సేరిబయలు గ్రామమునందు మరియు పాడేరు సాయిబాబా గుడి వద్ద మట్టితో తయారుచేసిన 150 వినాయక విగ్రహాలను ప్రజలకు ఉచితముగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమమునందు లోటస్ వెల్ఫేర్ ఫౌండర్ రాజేష్, అమృత వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ మురళి పాల్గొన్నారు.

## నేడు రెండు గ్రామాల్లో సంచార వైద్య శిభిరాలు


**రాజవొమ్మంగి, ఆగస్టు 25, ప్రభాతవార్త**

మంగళవారం చికిలింత, కరుదేవపాలెం గ్రామాల్లో 104 సంచార వైద్య శిభిరాలను నిర్వహించడం జరుగుతుందని 104 డి. ఇ. ఓ. శ్రీనివాస్ తెలిపారు.

## 14 గ్రామ సభల్లో పెస ఎన్నికల నిర్వహణ

### - ఎంపీడీవో సీతామహాలక్ష్మీ

**చింతపల్లి ఆగస్టు 25 ప్రభాతవార్త**



చింతపల్లి మండలంలోని 14 గ్రామసభల్లో పెస ఎన్నికలు నిర్వహించామని స్థానిక ఎంపీడీవో సిహెచ్ సీతామహాలక్ష్మి తెలిపారు. సోమవారం 16 గ్రామ సభలకు ఎన్నికలు నిర్వహించగా కోరం లేక తాజంగి, ఎర్రవరం గ్రామాల్లో వాయిదా పడ్డాయి అన్నారు. గొందిపాకలు గ్రామంలో ఉపాధ్యక్షుడిగా వనము రామరాజు, కార్యదర్శి గా జోగిరాజు, చౌడుపల్లి లో ఉపాధ్యక్షుడిగ కో ర కృష్ణ, కార్యదర్శిగా గేమిలి అప్పలస్వామి, లోతు గడ్డ ఉపాధ్యక్షుడిగా సాగిని శ్రీరాములు కార్యదర్శిగా కళ్యాణం ప్రసాద్ బాబు, బయలు కించంగి ఉపాధ్యక్షులు గెమ్మెలి భీమన్న, ఎర్ర బొమ్మలు ఉపాధ్యక్షుడు బేరా హరిబాబు కార్యదర్శి వెలుసూరి సింహాచలం రోలంగి ఉపాధ్యక్షుడు తాంబేలు కామరాజు కార్యదర్శి కుమ్మరి భవాని బాబు, రాజేంద్రపురం ఉపాధ్యక్షులు కుర్ర గోపాలరావు కార్యదర్శి జెర్రా పోతురాజు, బౌడ ఉపాధ్యక్షులు గడుతూరి రాంబాబు కార్యదర్శి కొర్ల సన్యాసిరావు, కొమ్మంగి ఉపాధ్యక్షుడు తాంబేరి దేవయ్య కార్యదర్శి వనము వేమన్న పడాల్, పెదబరుల ఉపాధ్యక్షులు కటుకూరి ధారబాబు కార్యదర్శి దొంగబంటి వెంకటగిరి బాబు, చిన్న గడ్డ ఉపాధ్యక్షుడు కుర్ర మోహన్ రావు కార్యదర్శి వంతల బాలకృష్ణ, ఏ శనివారం ఉపాధ్యక్షుడు లకే చిన్న స్వామి కార్యదర్శి వి రామేశ్వరరావు నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ ఎన్నికలలో సర్పంచ్ దుర్యా పుష్పలత, లలిత మాజీ ఎంపీటీసీ సభ్యుడు వీరబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సాగిన కృష్ణ పడాలి జిల్లా కార్యదర్శి లకే వెంకటరమణ మండలాధ్యక్షుడు రామచంద్ర ప్రిసైడింగ్ అధికారులు పాల్గొన్నారు.




# ముగిసిన స్పీకర్ల సదస్సు

**విశాఖపట్నం, ఆగస్టు 25 ప్రభాతవార్త**

రాజధాని ఢిల్లీలో ఆగస్టు 24, 25 తేదీలలో జరిగిన అఖిల భారత స్పీకర్స్ కాన్ఫరెన్స్‌లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల శాసనసభ స్పీకర్లు, ఉపస్పీకర్లు, శాసనసభ కార్యదర్శులు పాల్గొన్నారు. మొదటి ఎన్నికైన భారతీయ స్పీకర్ వీర్ విఠలభాయి పటేల్ స్మారకోత్సవంగా నిర్వహించిన ఈ కాన్ఫరెన్స్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పార్లమెంటరీ వ్యవహారాల కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ సక్సేనా, స్పీకర్ విజయేందర్ గుప్తా, ఉపస్పీకర్ మోహన్ సింగ్ బిష్ట్, మేయర్ రేఖా గుప్తా 8వ పేజీలో



# సాంకేతిక పరిజ్ఞానంతో సమర్థవంతమైన సేవలు




## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో గంటా

# దక్షిణ కోస్తా రైల్వే జోన్ జిఎంతో ఎంపీ శ్రీ భరత్ భేటీ



**విశాఖపట్నం, ఆగస్టు 25 ప్రభాతవార్త**

దక్షిణ కోస్తా రైల్వే జోన్ జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ విశాఖ ఎంపీ శ్రీ భరత్ సోమవారం రైల్వే గెస్ట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ విశాఖపట్నం రైల్వే అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యాలు, ఆధునిక సదుపాయాల విస్తరణతో పాటు ప్రాంతీయ కనెక్టివిటీపై పూర్తి వివరంగా చర్చించారు. ఈ సందర్భంగా ఏం మాట్లాడుతూ, సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌ను మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాలి అని విశాఖకు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు వచ్చేలా రైల్వే ప్రాజెక్టులు వేగవంతం చేయాలని, రానున్న రోజుల్లో కొత్త రైల్వే సేవలు, ఆధునిక సాంకేతికత, రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం మరింత కృషి జరగాలని కోరారు. అనంతరం జీఎం సందీప్ మాథుర్ కూడా ఈ సందర్భంగా ఎంపీ భరత్‌కి పూర్తి 8వ పేజీలో

# పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించుకుందాం

**మట్టి వినాయక ప్రతిమలను పంచిపెట్టిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ -కార్యక్రమంలో భాగస్వామ్యమైన పీసీబీ మెంబర్ పంచకర్ల సందీప్, జేసీ కె.మయూర్ అశోక్**




# 33వ వార్డు పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన




# దౌర్జన్యాలకి దిగుతున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది




## అవంతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌కు 10 ఏళ్ల

# స్వయంప్రతిపత్తి హోదా




# రక్త దానం చేయండి - ప్రాణ దాతలు అవ్వండి : మాజీ మంత్రి అవంతి




**విశాఖపట్నం, ఆగస్టు 25, ప్రభాతవార్త**

అవంతి విద్యా సంస్థల ఎన్ఎస్ఎస్ టీమ్, విశాఖ బ్రహ్మ కుమారీస్ సంయుక్త ఆధ్వర్యంలో ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ వారిచే సోమవారం తగరపువలస అవంతి ఇంజినీరింగ్ కళాశాల లో మోగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఎన్టిఆర్ బ్లడ్ బ్యాంక్ ఇప్పటి వరకు 1,800 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి 4 లక్షల మందికి రక్తం అందించడంతో పాటు కరోనా సమయంలో ఎనలెనన్ని సేవలు అందించే ఘనత యన్టిఆర్ బ్లడ్ బ్యాంక్ వారికే దక్కిందని 8వ పేజీలో




**నేటి సంచికతోపాటు ఆదివారం అనుబంధం సంచికకి బదులు వినాయక వ్రత కల్పం అందుకోగలరు ...**

# సంపత్ వినాయగర్ హుండీ లెక్కింపు



**విశాఖపట్నం, ఆగస్టు 25 ప్రభాతవార్త**

శ్రీ సంపత్ వినాయగర్ దేవాలయం హుండీ లెక్కింపు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సహాయ కమీషనర్ కార్యనిర్వహణాధికారి డి.వి.వి. ప్రసాదరావు మాట్లాడుతూ గత గత 18 రోజులకు గాను 11లక్షల 22 వేల 776రూపాయలు, బంగారం- 17-220 గ్రాములు వెండి-44.200 గ్రాములు వచ్చాయని తెలిపారు. ఈ తూకంను జిఆర్‌టి జూయలర్స్, వేశారని యు.ఎస్.ఎ డాలర్స్-116, సౌదీ రీయల్స్ -10, యునైటెడ్ అరబ్ ఏమరేట్స్- 30 దిరమ్స్ వచ్చినట్లు తెలియజేశారు. ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ చోళన్ య ఎం.శ్రీధర్, ఇన్స్పెక్టర్ దేవాదాయ ధర్మదాయ శాఖ, పర్యవేక్షించారు.

# గీతంలో పికిల్ బాల్ కోర్టు ప్రారంభం




# సిలిండర్ పేలుడు ఘటనలో మృతి చెందిన ఎల్లాజీ కుటుంబ సభ్యులకు చెక్కును అందజేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్




## పోలీసులు సూచించిన మార్గాల్లోనే

# వినాయక ప్రతిమలను నిమజ్జనం చేయాలి

**విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి**




# రేపటి నుంచి ఒడ్డిమెట్ట వినాయకుని ఉత్సవాలు!

పెద్ద ఎత్తున ఏర్పాట్లు.. భారీ బందోబస్తు! 8లో

# ముగిసిన స్పీకర్ల సదస్సు

7వ తరువాయి ..

తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల శాసనసభ స్పీకర్లు శాసనసభల కార్యకలాపాలపై, పార్లమెంటరీ వ్యవహారాలపై చర్చలు జరిపారు. ఆంధ్రప్రదేశ్ నుండి శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఉప స్పీకర్ కే.రఘురామ కృష్ణంరాజు శాసనమండలి చైర్మన్ కోయ మోషన్ రాజు, ఈ సమావేశంలో పాల్గొని ఇతర రాష్ట్రాల స్పీకర్లతో సమావేశమయ్యారు. సదస్సు చివర రోజు, పాల్గొన్న అన్ని రాష్ట్రాల శాసనసభ స్పీకర్లు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు కలిసి ఒకే వేదికపై సమూహ ఫోటో దిగారు.

# 33వ వార్డు పరిధిలో..

విశాఖపట్నం, ఆగస్టు 25 ప్రభాతవార్త

దక్షిణనియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 33వార్డు పరిధిలో 1కోటి 44లక్షల జీవీఎంసీ నిధులతో అస్సాం గార్డెన్స్, నీలమ్మ వేపచెట్టు వద్ద పలు అభివృద్ధి పనులకుశంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మేయర్ పీలా శ్రీనివాస్ స్థానిక జివిఎంసి ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ వసంత లక్ష్మి శంకుస్థాపన చేసిన పనుల వివరాలు ప్రారంభించారు. 33వార్డ్ పరిధిలో లీలామహల్ జంక్షన్ నుండి నీలమ్మవేపచెట్టు ఇందిరగాంధీ జంక్షన్ వరకు 46.66లక్షలతో బిటి రోడ్డు పనులు అల్లిపురం జంక్షన్ నుండి కెప్టెన్ రామారావు జంక్షన్ వరకు 48.3 లక్షలతో సిసి డ్రైయిన్ పనులు లీలామహల్ జంక్షన్ నుండి సౌత్ జైలు రోడ్డు వరకు 49.5 లక్షలతో ఎస్‌డబ్ల్యు డ్రెయిన్ నిర్మాణం పనులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గం లో దాదాపుగా రోడ్లు, డ్రైనేజీకి సంబంధించిన పనులు పూర్తి చేసామని, ఇంకా ఏమైనా పనులు మిగిలి ఉంటే మరికొద్ది రోజులలో పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజాపాలనకు అనుగుణంగా నడుచుకుంటుందని, ప్రజా సమస్యలకు అనుగుణంగా పనిచేస్తున్నామని తెలిపారు. నిరంతరం నియోజవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమ పాలనకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మేయర్ పీలా శ్రీనివాసరావు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ భీశెట్టి వసంతలక్ష్మి, జోన్ 4 కమిషనర్ ఎం.మల్లయ్యనాయుడు, నాయకులు డాక్టర్ గోపికృష్ణ, డాక్టర్ విళ్లూరి చక్రవర్తి, సత్యనారాయణ, ఈఈ, డిఈ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో సమర్ధవంతమైన సేవలు

భీమిలి, ఆగస్టు 25 ప్రభాతవార్త

సాంకేతక పరిజ్ఞానం ద్వారా సమర్ధమైన సేవలు ప్రజలకు అందుతాయని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 4వ వార్డు పరిధిలోని జేవీ అగ్రహారంలో సోమవారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికను ప్రజాపంపిణీ వ్యవస్థతో అనుసంధానం చేయడం వల్ల మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సహేతుకంగా వాడుకుంటే అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందని పేర్కొన్నారు. స్మార్ట్ కార్డుతో క్యూ.ఆర్. కోడ్ స్కాన్ చేస్తే మొత్తం రేషన్ లావాదేవీల వివరాలు అన్నీ తెలుస్తాయన్నారు. స్మార్ట్ కార్డుల ప్రయోజనాన్ని లబ్ధిదారులు వాడుకోవాలన్నారు. ఇంటికి రేషన్ పేరుతో వైసీపీ ప్రభుత్వం కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిందని ధ్వజమెత్తారు. జగన్మోహన్ రెడ్డి ప్రచారం పిచ్చితో రేషన్ కార్డులు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, సర్వే రాళ్లపై తన ఫోటోలు ముద్రించారని విమర్శించారు. జేవీ అగ్రహారంలో కిడ్నీ బాధితుల సంఖ్య పెరగడానికి గల కారణాలను విశ్లేషించి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గంటా ఆదేశించారు. గ్రామంలో కిడ్నీ సమస్యలకు తాగునీరు కారణం కాదని పరీక్షల్లో తేలిందని వైద్యులు చెప్పారు. ప్రస్తుతం ఏడుగురు కిడ్నీ బాధితులకు డయాలసిస్ జరుగుతుందని, జీవన విధానాన్ని మార్చుకోవడం ద్వారా ఈ వ్యాధి తగ్గుతుందని గ్రామస్తుల్లో చైతన్యం తీసుకువస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ కె. సంగీత్ మాధుర్, జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు పంచకర్ల సందీప్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, మొల్లి హేమలత, పి.వి. నరసింహం, జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, పాసి త్రినాథరావు, కూటమి నాయకులు గాడు అప్పలనాయుడు, అక్కరమాని వెంకట్రావు, పాసి నరసింగరావు, కురుమిన లీలావతి, పిల్లా వెంకట్రావు, బోయి రమాదేవి, డి.ఎ.ఎన్. రాజు, గొలగాని నరేంద్ర, గంటా నూకరాజు, సరగడ అప్పారావు పాల్గొన్నారు.

# రక్త దానం చేయండి - ప్రాణ దాతలు అవ్వండి : మాజీ మంత్రి అవంతి

7వ తరువాయి ..

అవంతి కొనియాడారు. అవంతి విద్యా సంస్థల అధినేత మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు బ్రహ్మ కుమారీ సేవా పీఠం సోదరి శివ లీల జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు రక్తదాన శిబిరంలో 300 మందికి పైగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసే దాతలకు అవంతి విద్యా సంస్థల యాజమాన్యం జాగ్రత్తలు తీసుకొని అవసరమైన సదుపాయాలు కల్పించారు. కార్యక్రమం ను ఉద్దేశించి మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ అవంతి కళాశాల అంటే కేవలం విద్య అభ్యాసన, క్రీడలు,ఉద్యోగ ఉపాది మాత్రమే కాదు సామాజిక సేవా కార్యక్రమాలు లో ముందుంటుంది అని,అవంతి కళాశాల లో ఇప్పటి వరకూ 16 మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది అని, అనుకోకుండా ప్రమాదాలు సంభవించినప్పుడు లేదా హాస్పిటల్ ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైనప్పుడు సకాలంలో రక్తం లభించక ఎంతో మంది తమ ప్రాణాలు కోల్పోవడం జరగడం మనం చాలా సార్లు చూసాం.అలా అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం పడే వారికి మనం చెసే రక్త దానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని,మన జీవితంతో ప్రాణం పోతే తిరిగి రాదని,రక్తదానం చేయడం వలన ఒక నిండు ప్రాణాన్ని కాపాడే వాళ్ళు గా మనం మిగులుతామని,రక్తదానం చెయడం వలన మన దేహంలోకి పాత రక్తం స్థానంలో నూతన రక్తం ఉత్పత్తి అయి ఆరోగ్యకరంగా ఉండటం జరుగుతుంది అని, సాధారణం గా యువకులు ఆట పాటలకు ముందుంటారు అలాంటిది ఈరోజు మా అవంతి కళాశాల విద్యార్థులు రక్తదాన శిబిరం లో పాల్గొని రక్తదానం చేయడం చాలా హర్షించ దగిన విషయం అని,ఈరోజు 300 మందికి పైగా రక్తదాన శిబిరం లో పాల్గొని రక్తదానం చేయడం జరిగింది అని,నిండు ప్రాణాన్ని కాపాడే ఇలాంటి శిబిరాలు భవిష్యత్తు లో మరిన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది అని చెప్పారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ మురళీ కృష్ణ,డైరక్టర్ చంద్ర శేఖర్,పార్మశీ కళాశాల డా.పూర్ణ నాగ శ్రీ, ఎన్ఎస్ఎస్ టీమ్ ప్రోపెసర్ డా.షరీఫ్, హెచ్ ఓ డి కోలా చంద్ర శేఖర్, ఏవో సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ కోస్తా రైల్వే జోన్ ..

7వ తరువాయి ..

సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. విశాఖ రైల్వే అభివృద్ధి ప్రజల అవసరాలకు అనుగుణంగా, భవిష్యత్ తరాలకు మేలుచేసే విధంగా కొనసాగుతుందని ఎంపీ శ్రీభరత్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు రైల్వే యూనియన్ విశ్రాంత నాయకులు చలసాని గాంధీ పాల్గొన్నారు.

# దౌర్జన్యాలకి దిగుతున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది

అనకాపల్లి, ఆగస్ట్ 25, ప్రభాతవార్త

అనకాపల్లిలో పాత బడిన ఇళ్లను రిపేర్ చేసుకుందామని పేద మధ్యతరగతి కుటుంబీకులు ప్రయత్నిస్తే అనకాపల్లి జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది గెద్దలవలే వాలిపోయి లంచాలకు డిమాండ్ చేస్తూ దౌర్జన్యాలకు దిగుతున్నారని సిపిఐ నాయకులు కోరిబిల్లి శంకర్రావు, వై ఎన్ భద్రం, తాకాసి వెంకటేశ్వరరావు, మత్తుర్తి సూరిబాబు, కొణతాల శ్రీనివాసరావు లు ఆరోపించారు. ఇంటి ముందు ఇసక, కంకర గాని ఉంటే ఆ ఇంటి యజమాని ని ముప్పు తిప్పలు పెట్టి, కూలీల చేతుల్లో గుణపం, పార వంటి పని సామాగ్రిని దౌర్జన్యంగా పట్టుకుపోయి జీవీఎంసీ ఆఫీస్ కి రమ్మని బెదిరిస్తున్నారని, అక్కడికి వెళ్ళాక వేలకు వేల రూపాయలు లంచం డిమాండ్ చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. టౌన్ ప్లానింగ్ సెక్షన్లో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులు సైతం జీతాలతో పని లేకుండా లక్షాధికారులుగా విలాసవంతమైన జీవితం గడుపుతున్నారని వీరిపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల చే ఎంక్వయిరీ చేస్తే నిజానిజాలు బయటపడతాయని వారు జీవీఎంసీ ముఖ్య కమిషనర్ ను కోరారు. లేకుంటే పేద, మధ్యతరగతి ప్రజల తరఫున సిపిఐ ఆందోళనకు దిగుతుందని హెచ్చరించారు.

# అవంతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ..

విశాఖపట్నం, ఆగస్టు 25, ప్రభాతవార్త

గత 34 సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో 20కి పైగా విద్యాసంస్థలతో విజయవంతంగా ముందుకు సాగుతున్న అవంతి విద్యాసంస్థల పరివారంలో భాగంగా, విద్యారంగంలో విశిష్టతను సాధిస్తున్న అవంతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ నకు విశ్వవిద్యాలయ మంజూరి సంఘం నుండి 10 సంవత్సరాల పాటు ( 2025-2035 విద్యా సంవత్సరాల వరకు) స్వయంప్రతిపత్తి హోదా లభించింది. ఈ నిర్ణయం ఆగస్టు 5న అధికారికంగా ప్రకటించబడింది. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2005 లో స్థాపించిన కళాశాలకు ఐఎస్ఓ 9001 2015: సర్టిఫికెట్, పి.సి.ఐ అప్రూవల్ ఉన్నాయి అని అన్నారు. ఈ కళాశాలలో ఫార్మా. డి,బి.ఫార్మసీ, ఎం. ఫార్మసీ, ఫార్మా. డి(పీ. బీ) కోర్సులను విజయవంతముగా అందిస్తున్నామని తెలిపారు. ఎన్ఏఏసిఏం ( 3.28/4) తో గుర్తింపు పొందిన మన కళాశాల యుజిసి2(ఎఫ్) కింద నమోదైంది అని జేఎన్టీయూజీవి ద్వారా ఆమోదించబడిన రీసెర్చ్ సెంటర్ అని కూడా తెలిపారు. అత్యుత్తమ అర్హత కలిగిన అధ్యాపకులు, పీహెచ్డీ కలిగిన ప్రొఫెసర్ లు , అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు కలిగి ఉన్నారు అని తెలిపారు. విద్యార్థులను వివిధ రంగాల్లో ప్రావీణ్యం పెంపొందించేందుకు యోగా, స్వీయరక్షణ శిక్షణ, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ , క్రీడా రంగం, స్కిల్ మరియు పర్సనాలిటీ డెవలప్మెంట్ కోర్సులతో పాటు క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ తరగతులు, హాస్పిటల్ విజిట్స్, ఇండస్ట్రియల్ విజిట్స్ ద్వారా ప్రాక్టికల్ అనుభవాన్ని కూడా విద్యార్థులకు అందిస్తున్నారు. డా.రెడ్డీస్, హెట్రో, ఓమ్ని హాస్పిటల్, అనిట్స్ హాస్పిటల్ గీతం జీ. టెక్ సెంటర్ వంటి 34 సంస్థలతో ఎంఓయు కుదుర్చుకొని పరిశ్రమ ఆస్పత్రి అనుబంధాన్ని బలోపేతం చేసుకున్నారు అని పేర్కొన్నారు. క్రీడలు, జిమ్, వైఫై సదుపాయాలు కలవని ప్రపంచ వ్యాప్తంగా 2000 కు పైగా అవంతి పూర్వ విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన ఉద్యోగాలలో స్థిరపడ్డారు ఈ స్వయంప్రతిపత్తి హోదా, సృజనాత్మకంగా, సిలబస్ రూపొందించే స్వేచ్ఛ,అవసరాలకు అనుగుణంగా కొత్త కోర్సులు ప్రవేశపెట్టే అవకాశం, పరిశ్రమ విద్యాసంస్థల భాగస్వామి అని బలోపేతం చేసే శక్తిని ఇస్తుంది అని ఆనందం వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ డా.పూర్ణ నాగశ్రీ, వైస్ ప్రిన్సిపల్, డా.వి.ఉమా శంకర్, హెచ్.ఓ .డి లు డా.పావని, డా.మనోజ్ కుమార్ మరియు ఫార్మసీ అధ్యాపకులు పాల్గొన్నారు.

# గీతంలో పికిల్ బాల్ కోర్టు ప్రారంభం

విశాఖపట్నం, ఆగస్టు 25 ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో అత్యాధునిక క్రీడలను విద్యార్థులకు అందుబాటులోకి తేవడంలో భాగంగా నూతనంగా ఏర్పాటుచేసిన పికిల్ బాల్ కోర్టు సముదాయాన్ని గీతం అధ్యక్షుడు, విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్.శ్రీభరత్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని తద్వారా వత్తిడులను దూరం చేసుకోవచ్చునని సూచించారు. క్రీడాకారులను ప్రోత్సహించడానికి గీతం విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ కోటా క్రింద ప్రత్యేక ప్రవేశాలు కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గీతం విద్యార్థి విభాగం అసిస్టెంట్ డీన్ కె.అరుణ్‌కార్తిక్ మరియు స్పోర్ట్స్ విభాగం అధికారులు, విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సిలిండర్ పేలుడు ఘటనలో మృతి చెందిన

విశాఖపట్నం, ఆగస్టు 25 ప్రభాతవార్త

సిలిండర్ పేలుడు ఘటనలో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మృతి చెందిన 35 వార్డ్ కల్లుపాకలకు చెందిన ఇప్పిలి ఎల్లాజీ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ద్వారా 10 లక్షల రూపాయలు చెక్కును ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అందజేశారు. పేలుడు ఘటన దురదృష్టకరమని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. కార్యక్రమంలో సౌత్ టిడిపి ఇన్చార్జ్ సుధాకర్, స్థానిక కార్పొరేటర్ భాస్కరరావు, స్థానిక కూటమి అధ్యక్షులు లంక త్రినాధ్, శ్రీ రామ్ రెడ్డి, చిన్న కూటమి పార్టీల వార్డ్ ఇంచార్జ్ శ్రీనివాస రావు, ఎమ్మార్వో ఇతర నాయకులు పాల్గొన్నారు. మున్సిపల్ స్టేడియంలో 30న జరగనున్న సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లపై జనసేన పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. సేనతో సేనాని కార్యక్రమం ఏర్పాట్లు సంబంధించిన పలు అంశాలను చర్చించారు కార్యక్రమంలో జనసేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలను..

విశాఖపట్టణం, ఆగస్టు 25 ప్రభాతవార్త

పర్యావరణానికి హాని చేయని విధంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించుకుందామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సౌజన్యంతో ఏర్పాటు చేసిన మట్టి వినాయక ప్రతిమలను సోమవారం సాయంత్రం కలెక్టరేట్ ఉద్యోగులకు, సిబ్బందికి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ పంచకర్ల సందీప్, జేసీ కె. మయూర్ అశోక్ లతో కలిసి కలెక్టర్ అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పొల్యూషన్ బోర్డులు జారీ చేసిన నిబంధనలను అందరూ పాటించాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ హితంగా వేడుకలను నిర్వహించుకుందామన్నారు. విగ్రహాల తయారీ, అలంకరణలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడొద్దని సూచించారు. పీవోపీ విధానంలో అలంకరణ, ఇతర ప్రక్రియలను నిర్వహించవద్దన్నారు. చెరువులు, కాలువలు కలుషితం కాకుండా విగ్రహం పెట్టిన చోటే నిమజ్జనం చేసే విధానానికి ప్రాధాన్యత ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. వాయు, శబ్ద, జల కాలుష్యం లేకుండా వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకొందామని పీసీబీ మెంబర్, జిల్లా కలెక్టర్, జేసీ పిలుపునిచ్చారు. ఇన్చార్జి డీఆర్వో సత్తిబాబు, పీసీబీ ఈఈ ముకుందరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి ఒడ్డిమెట్ట వినాయకుని ఉత్సవాలు!

(నక్కపల్లి, ప్రభాతవార్త)



ఉమ్మడి విశాఖ జిల్లాతో పాటు కోనసీమ జిల్లాలతో సైతం ప్రసిద్ధిగాంచిన ఒడ్డిమెట్ట లక్ష్మీ గణపతి నవరాత్రులు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించిన ఏర్పాట్లులను దేవాదాయశాఖతోపాటు స్థానికులు కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పూర్తి చేశారు. ప్రత్యేక వినాయక చవితి



నుంచి తొమ్మిది రోజులు పాటు గణపతి నవరాత్రులు అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. నక్కపల్లి మండలం ఒడ్డిమెట్ట కైలాసగిరి పై లక్ష్మీ గణపతి ఆలయం ఉంది ఇక్కడ చెట్టు త్వరలో వినాయకుడు వెలిశాడని పూర్వీకుల కథనం నామవరం గ్రామానికి చెందిన భక్తుడి కలలో కనిపించి తాను ఒడ్డిమెట్ట కొండపై వెలిశానని చెప్పడంతో స్థానికులు అక్కడ తవ్వకాలు జరపగా వినాయక విగ్రహం బయటపడింది. అప్పటినుంచి చిన్నపాటి పాక వేసి గణపతిని పూజించడం ప్రారంభించారు. అనంతరం దాతలు భక్తులు సహకారంతో ఆలయాన్ని నిర్మించారు. ప్రతియటా వినాయక చవితినాడు తొమ్మిది రోజులు పాటు ఇక్కడ ప్రత్యేక పూజలు ఉత్సవాలు జరుగుతాయి. ఈనెల 27వ తేదీ బుధవారం నాడు వినాయక చవితి సందర్భంగా పెద్ద తిరునాళ్ళు జరుగుతుంది ఉదయం నుంచి భక్తులకు దర్శనాలు కల్పిస్తారు. ప్రత్యేకంగా బార్కెట్లు క్యూ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేస్తున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాదాయ శాఖ వారు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. వినాయక చవితి సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు వేలాదిమంది తల్లి రావడంతో ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. సిఐ కుమార స్వామి,



ఎస్సై సన్నీ బాబుల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు చేశారు. వాహనాలను మెట్ల వరకు కాకుండా జాతీయ రహదారిపై ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పార్కింగ్ వద్ద నిలిపివేసి కాలినడకన ఉచిత దర్శనంతో పోటు 20 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం కూడా ఏర్పాటు చేస్తున్నట్లు దేవదాయ శాఖ వర్గాలు తెలిపాయి. భక్తులను అనుమతిస్తారు. ఉదయం స్వామివారికి విశేష పూజలు జరుగుతాయని సాయంత్రం స్వామివారి కల్యాణం నిర్వహిస్తామని ఆలయ అర్చకులు గోపాలకృష్ణ తెలిపారు. ఒడ్డమెట్ట గ్రామస్తులు లక్ష్మీ గణపతిని తమ ఇలవేల్పుగా కొలుస్తారు ప్రతి ఇంట్లో గణపతి పేరుతో ఉన్నవాళ్లు ఉంటారు. వినాయక చవితిని పురస్కరించుకుని బంధువులు స్నేహితులు రాకతో ఒడిమెట్ట గ్రామం అంతా సందడిగా కనిపిస్తుంది. భారీ విద్యుత్ అలంకరణలతో ఆలయం అలంకరించబడింది.

# పోలీసులు సూచించిన మార్గాల్లోనే...

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

వినాయక చవితి మహోత్సవాల సందర్భంగా విశాఖ సిటీలో ఏర్పాటు చేయబోయే వినాయక ప్రతిమలను పోలీసులు సూచించిన మార్గాలలోనే నిమజ్జనం చేయాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి సోమవారం ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. వినాయక విగ్రహం ఊరేగింపు మార్గంలో కరెంటు తీగలు తగిలేల ఉన్నట్లయితే స్థానిక విద్యుత్ శాఖ అధికారులకు ముందుగా సమాచారం ఇవ్వాలన్నారు. మండపాల్లో కనీసం ముగ్గురు వాలంటీర్లు 24/7 అందుబాటులో ఉండాలన్నారు.వారి కాంటాక్ట్ నంబర్లు కూడా స్థానిక పోలీస్ స్టేషన్కు ఇవ్వాలనీ తెలిపారు.మండపం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలగకూడదన్నారు.డీజే సిస్టమ్లు మండపాల్లో, ఊరేగింపుల్లో అనుమతించబడవు అన్నారు. మండపాల్లో సీసీటీవీలు ఏర్పాటు చేసి, 24.7 ఫుటేజ్ రికార్డ్ చేసి మానిటర్ చేయాలన్నారు. గణేష్ నిమజ్జనం ఊరేగింపులో పాల్గొన్న వారు మద్యం సేవించి న్యూసెన్స్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకో బడును అన్నారు. బలవంతంగా డొనేషన్లు వసూలు చేయకూడదు.

లక్కీ డిప్స్, లాటరీలు వంటివి నిర్వహించకూడదన్నారునిర్వాహకులు గణేశ్ మండపాల అనుమతుల విషయంలో చివరి నిమిషములో దరఖాస్తు చేసుకోకుండా సింగిల్ విండో వ్యవస్థ ద్వార వెంటనే అనుమతుల మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ సంవత్సరం పెదజాలరిపేట బీచ్ నందు వినాయక నిమజ్జనాలు అనుమతించబడవు అన్నారు. ఒకటవ, రెండవ, మూడవ, నాలుగవ, ఐదవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గల మూడు అడుగులు ఎత్తుకంటే తక్కువ ఉన్న విగ్రహాలు అన్నింటిని గోకుల్ పార్కు బీచ్ లో నిమజ్జనం చేయవలెను అన్నారు. మూడు నుండి ఐదు అడుగులు ఎత్తుగల విగ్రహాలు అన్నింటిని నేవెల్ కోస్టల్ బ్యాటరీ జంక్షన్ వద్ద గల బీచ్‌లో నిమజ్జనం చేయవలెను అన్నారు. ఐదు అడుగులు అంతకన్నా ఎక్కువ ఎత్తుగల విగ్రహాల అన్నింటిని జోడుగుళ్ళపాలెం జంక్షన్ వద్ద లేదా సాగర్ నగర్ బీచ్ లో నిమజ్జనం చేయవలెను అని తెలిపారు. ఎంవిపి, ద్వారక ఆరిలోవ, పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని విగ్రహాలను జోడుగుళ్ళపాలెం జంక్షన్ వద్ద లేదా సాగర్ నగర్ జంక్షన్ వద్ద గల బీచ్ లో నిమజ్జనం చేయవలెను అన్నారు.పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని వినాయక విగ్రహాలను ఐటి సేజ్ జంక్షన్ లో గల బీచ్ నందు నిమజ్జనం చేయవలెను అన్నారు.భీమిలి, ఆనందపురం, పద్మనాభం పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని విగ్రహాలను , విజయనగరం జిల్లా నుండి వచ్చు విగ్రహాలను వారికి అందుబాటులో గల భీమిలి బీచ్ నందు గాని, మంగమారి పేట బీచ్ నందు గాని, అన్నవరం బీచ్ నందు గాని, గోస్తని నది నందు గాని నిమజ్జనం చేయవలెను అని తెలిపారు.

ఎయిర్పోర్ట్ , న్యూపోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని వినాయక విగ్రహాలను వారికి అందుబాటులో గల యారాడ బీచ్ నందు గాని, అప్పికొండ బీచ్ నందు గాని, నిమజ్జనం చేయవలెను అన్నారు.మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని వినాయక విగ్రహాలను వారికి అందుబాటులో గల యారాడ బీచ్ నందుగాని, అప్పికొండ బీచ్ నందు గాని లేదా ఏటికొప్పాక నదిలో గాని నిమజ్జనం చేయవలెను అన్నారు.దువ్వాడ, స్టీల్ ప్లాంట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని వినాయక విగ్రహాలను అప్పికొండ బీచ్ నందు నిమజ్జనం చేయవలెను అని తెలిపారు.గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని వినాయక విగ్రహాలను వారికి అందుబాటులో గల అప్పికొండ బీచ్ నందు గాని లేదా ఏటికొప్పాక (అనకాపల్లి జిల్లా) నదిలో గాని నిమజ్జనం చేయవలెను అన్నారు.పెందుర్తి, గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని వినాయక విగ్రహాలను వారికి అందుబాటులో గల పెందుర్తి ఏరియాలో ఉన్నటువంటి పినగాడి చెరువులో గాని, శివాలయం చెరువు లో(సరిపల్లి) గాని, పెందుర్తి చెరువులో గాని నిమజ్జనం చేయవలెను అని తెలిపారు. క్యూ ఆర్ కోడ్ కేటాయించబడిన వినాయక విగ్రహాలను తీసుకువచ్చే వాహనాలకు మాత్రమే రహదారి పై ప్రయాణించి నిమజ్జనం చేయుటకు అనుమతించబడును అన్నారు. క్యూఆర్ కోడ్ లేని వాహనాలు నిమజ్జన ప్రదేశాల్లో అనుమతించబడవు అన్నారు. వినాయక విగ్రహాల ఊరేగింపులలో ఫైర్ క్రాకర్స్ అనుమతించబడవు అని తెలిపారు.రహదారిలో ఊరేగింపు చేసినప్పుడు రహదారిపై వెళ్తున్న ఇతర వాహనదారులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆటంకం కలిగించరాదన్నారు.నిమజ్జనం చేయుటకు వచ్చు వినాయక విగ్రహాలన్నీ రాత్రి 12 గంటల లోపు తప్పనిసరిగా నిమజ్జన ప్రదేశానికి చేరి నిమజ్జన కార్యక్రమాలను ముగించవలెను అన్నారు.. రాత్రి 12 గంటల తర్వాత ఏ విగ్రహాలు కూడా నిమజ్జనం ప్రదేశాలకు అనుమతించబడవు అన్నారు. వినాయక విగ్రహాలను ఊరేగింపు చేసే వాహనాన్ని ముందస్తుగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చే ఫిట్నెస్ సర్టిఫికెట్ను పొందవలెను అన్నారు.ద్విచక్ర వాహనాల పై నిమజ్జనం చేయుటకు వచ్చు భక్తులు హెల్మెట్స్ తప్పనిసరిగా ధరించవలెను అన్నారు. త్రాగి వాహనాలు నడుపరాదు, వారికి కేటాయించిన రూట్లలో మాత్రమే ప్రయాణించవలెను అన్నారు.సోషల్ మీడియా, వాట్సాప్ ద్వారా వచ్చే పుకార్లను నమ్మకూడదు, ఫార్వర్డ్ చేయకూడదు అన్నారు. పుకార్లు వచ్చినచోట వెంటనే పోలీసులకు తెలియజేయాలి వాట్సాప్: 7995095799, లేదా 100 / 112 కు కాల్ చేయాలి అని తెలిపారు పోలీసులు సూచించిన నిబంధనలన్ని పాటించి, వినాయక ఊరేగింపు , నిమజ్జన కార్యక్రమాల్ని సక్రమంగా నిర్వహించుకొని, సహకరించవలసిందిగా కోరారు.

# చందరం సూరి అప్పారావు ఆధ్వర్యంలో గణపతుల పంపిణీ

విశాఖపట్నం, ఆగస్టు 25, ప్రభాతవార్త



వినాయక చవితిని పురస్కరించుకొని యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం గవర్ల అనకాపల్లి గ్రామంలో బీజేపీ నాయకులు చందరం సూరి అప్పా రావు ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతికి మేలు చేసే మట్టి గణపతులను వినియెగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలి పండుగలలో ఆధ్యాత్మికతతో పాటు సామాజిక బాధ్యత కూడా మనందరిలో పెరగాలి అని తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కూటమి నాయకులు గ్రామ టీడీపీ అధ్యక్షులు దాడి గంగాజీ, మండల పార్టీ సీనియర్ నాయకులు ఎం వీర్ నాయుడు, మాజీ ఎంపిటిసి దాడి శ్రీను, మాజీ సర్పంచ్ పి నాగేశ్వరరావు గ్రామ జనసేన అధ్య క్షులు ఆళ్ల వెంకటేశ్ జనసేన నాయకులు పి సుధాకర్ పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూటమి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జివిఎంసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో 114 వినతులు

## జివిఎంసి అదనపు కమీషనరు ఎస్.ఎస్.వర్మ



విశాఖపట్నం ఆగస్టు 25 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కు 114 వినతులు వచ్చాయని జివిఎంసి అదనపు కమీషనరు ఎస్.ఎస్.వర్మ పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో సిటీ ప్లానర్ మీనా కుమారి తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమీషనరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 114 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 20, 3వ జోన్ కు 19, 4వ జోన్ కు 20, 5వ జోన్ కు 18, 6వ జోనుకు 11, 8వ జోన్ కు 10, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 15 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ అకౌంట్సు విభాగమునకు 04, రెవెన్యూ విభాగమునకు 19, ప్రజారోగ్య విభాగమునకు 08, పట్టణ ప్రణాళిక విభాగమునకు 55, ఇంజినీరింగు విభాగమునకు 19, మొక్కల విభాగమునకు 03, యుసిడి విభాగమునకు 06 కలిపి మొత్తంగా 114 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను ప్రతి రోజు పరిశీలిస్తూ, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను అదనపు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, ఫైనాన్సర్ అడ్వైజర్ మల్లికాంబ, డీసీఆర్ ఎస్. శ్రీనివాసరావు, పర్యవేక్షక ఇంజనీర్లు కె.శ్రీనివాసరావు, సంపత్ కుమార్, క్రిష్ణారావు, డిడిహెచ్ ఎం. దామోదర రావు, డిపిఓ విజయశంకర్, శాంతి కుమారి, మేరీ గోల్డ్ ,డీసీపీలు మధుసూదనరావు, రామమోహనరావు, వెంకటేశ్వరరావు, ఏసీపీలు రామలింగేశ్వర రెడ్డి, ఝాన్సీ, తిరుపతిరావు, వెంకట్రావు, రామకృష్ణ, శాస్త్రి, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, బయాలజిస్ట్ సాంబమూర్తి, టి.పి.ఆర్.ఓ రజినికుమారి, తదితరులు పాల్గొన్నారు.

# తన ఎదుగుదల ఓర్వలేకే దుష్ప్రచారం

## మంత్రి గుమ్మడి సంధ్యారాణి



విశాఖపట్నం, ఆగస్టు 25 ప్రభాతవార్త

తాను ఒక మంత్రిని తన శాఖలో ఎంతోమంది పనిచేస్తారని వారిలో అవినీతికి పాల్పడి ఏసీబీకి దొరికితే తనకు ఏమి సంబంధం అని గిరిజన శాఖ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఎన్టీఆర్ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రెండు రోజుల క్రితం మీడియాలో ఎటువంటి ఆధారాలు లేకుండా తనపై దుష్ప్రచారం చేశారని అని తెలిపారు. తాను జన్మించినప్పటికీ తన తండ్రి ఒక ఎమ్మెల్యే అని తర్వాత ఆయన రాజకీయాలనుండి విరమించి సాధారణ జీవితాన్ని గడిపారని చెప్పారు. ఆమె రాజకీయాలపై ఆసక్తితోనే రాజకీయాల్లోకి వచ్చానని డబ్బు సంపాదించవలసిన అవసరం తనకు లేదని అన్నారు. సాలూరులో గత నాలుగుసార్లుగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాలేదని తాను చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో సాలూరులో విజయం సాధించానని చెప్పారు. జీర్ణించుకోలేక కొంతమంది తనపై దుష్ప్రచారం చేస్తున్నారని 24 గంటల్లో వారు తన చానల్లో నిజాన్ని బయటపెట్టాలని లేదంటే తాను న్యాయపరమైన చర్యలు తీసుకోవడానికి సిద్ధమవుతున్నట్టు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాలూరు టిడిపి నాయకులు పాల్గొన్నారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SVLN SVP జూనియర్ కాలేజ్ బ్రాంచ్, విశాఖపట్నం.

**బంగారు నగల వేలం ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారుడు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినసూ, తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది. 02.09.2025 మంగళవారం మ. 3.00 గం॥లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SVLN SVP జూనియర్ కాలేజ్ బ్రాంచ్ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోనియెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును.ఈ దిగువ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది. ఖాతాదారునికి ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|
| 112416630002123 | గూడల గున్నారావు, 20-34-26/1, చంద్రానగర్, గోపాలపట్నం, విశాఖపట్నం-530027. | 49.70 గ్రాములు |
| 112416630002122 | | 62.25 గ్రాములు |

షరతులు: (1) వేలంలో పాల్గొనువారు 02.09.2025 తేదీన మధ్యాహ్నం 1.00 గంటలోపు ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు ఒక ఫోటో ఇచ్చి రూ.10,000/- ధరావత్తు సొమ్మును "SVLN SVP జూనియర్ కాలేజ్ బ్రాంచ్" పేరున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డి.డి. తీయవలెను. (2) వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి వెంటనే ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. (3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని, బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది: 26.08.2025 సం/- బ్రాంచ్ మేనేజర్, ఫోన్: 93219 11241

## మట్టి గణపతిని పూజిద్దాం...పర్యావరణాన్ని కాపాడుదాం



మాధవధార, ఆగస్టు 25 ప్రభాతవార్త

మట్టి గణపతిని పూజించి, పర్యావరణాన్ని కాపాడుదామని మురళి నగర్ కు చెందిన రమణ గురు స్వామి పిలుపునిచ్చారు. వినాయక చవితి పురస్కరించు కొని ఆది వారం అయ్యప్ప సేవ సంఘ ఆధ్వర్యంలో మురళి నగర్‌లో 1000 వినాయక ప్రతిమలు, వ్రత కల్ప పుస్తకాలు పంపిణి చేశారు.ప్రతి ఇంట్లో మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. మట్టి విగ్రహాలను వాడటం వల్ల, అవి పర్యావరణానికి హాని చేయకుండా, నీటిలో సులువుగా కరిగిపోతాయన్నారు.మన భవిష్యత్ తరాల శ్రేయస్సు కోసం ప్లాస్టిక్ వాడకాన్ని విడనాడాలని సూచించారు.కార్యక్రమంలో జోగారావు, సంతోష్, శ్రీను, ఆకాశ, చంటి, బ్యాటరీ రమణ, జై కృష్ణ, రమణ, తమ్మినేని వెంకటేష్ పాల్గొన్నారు.

## కృష్ణాపురం రైతుల భూ సమస్య పరిష్కారానికి ముందుకొచ్చిన అధికారులు

పద్మనాభం, ఆగస్టు 25, ప్రభాతవార్త



మండలంలో కృష్ణాపురం గ్రామ రైతుల భూ సమస్య పరిష్కారానికి ఎట్టకేలకు రెవిన్యూ అధికారులు ముందు కొచ్చారు. గ్రామంలో సూది కొండ వద్ద ఉన్న సుమారు వందెకరాల భూమిని ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకి అధికారులు చేసిన ప్రయత్నా లను రైతులు అడ్డగించారు. అంతేకాకుండా తమకు న్యాయం జరిగే వరకు రైతులు సిపిఎం నాయకులతో వంటవార్పుతో పోరాటం అక్కడే చేసారు. దీంతో తహాశీల్దారు కె.ఆనం దరావు చొరవ తీసుకొని రైతులు, గ్రామ పెద్దలతో ఇటీవల సుదీర్ఘంగా చర్చిలు జరిపి రైతులకి ఎట్టిపరి స్థుతులలోనైనా న్యాయం చేస్తామని హామీ ఇవ్వడమే కాకుండా సర్వేకి సహకరించాలని కోరారు. దీంతో సోమవారం రెవిన్యూ సోమవారం భూములను సర్వే జరిపి భూములను సాగుచేస్తున్న రైతులను నమోదు చేశారు.

## మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ

విశాఖపట్నం, ఆగస్టు 25, ప్రభాతవార్త



వినాయక చవితి సందర్భంగా వనగరంలోని సదరన్ ఇంటర్నేషనల్ హొటల్ మేనేజ్‌మెంట్ అకాడమీ వ్యవ స్థాపకులు సతీష్ ఆధ్వర్యంలో పర్యావరణ రహిత మట్టి గణపతి 2000 విగ్రహలను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే లు వంశీకృష్ణ శ్రీనివాస్, వెలగపూడి రామకృష్ణ బాబు, అకాడమీ ఫౌండర్ సదరన్ ఇంటర్నేషనల్ హొటల్ మేనేజ్‌మెంట్ అకాడమీ సతీష్‌లు మీడియాతో మాట్లాడుతూ మట్టిగణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగానే విద్యార్థులతో కలసి దాండియా ఏర్పాటు చేశారు, విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో చేసిన నృత్యాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. గడిచిన ఏడేళ్లుగా నగర ప్రజలకు మా సంస్థ ద్వారా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నామన్నారు.

## వినాయక మండపాలు, అనుపోత్సవాలలో డీ.జె.సౌండ్ సిస్టమ్ నిషేధం

పద్మనాభం, ఆగస్టు 25, ప్రభాతవార్త



మండలంలో ప్రారంభం కానున్న వినాయక చవితి ఉత్సవాలలో డి.జె.సౌండ్ సిస్టమ్ నిషేదమని పద్మనాభం సిఐసిహెచ్ శ్రీధర్ చెప్పారు. అయితే నేటి వరకు మండలంలో వివిధ గ్రామాల నుండి వినాయక మండపాల ఏర్పాటుకి 84 మంది ధరఖాస్తులు చేసుకున్నారని చెప్పారు. అలాగే విశాఖ పట్నం పోలీసు కమిషనర్ ఆదేశాలను అతిక్రమించి వినాయక మండపాల వద్దగాని, అనుపోత్సవాలలో గాని డీ.జె.సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.

## కిడ్నీ రోగికి ఆర్థిక సహాయం

గాజువాక,ఆగస్టు 25,ప్రభాతవార్త



జీవీఎంసీ 86వ వార్డు పరిధిలో గల పైలా జస్వంత్ విద్యార్థి కిడ్నీ సమస్యతో బాధపడు తున్న విషయం 86 వార్డు టీడీపీ అధ్యక్షులు నల్లూరి సూర్యనారాయణ రమేష్ జగదీష్‌లు ఈ విషయాన్ని లయన్స్ ఇంటర్నేషనల్ గాజువాక వారికి తెలియపరచగా తక్షణ సహాయం కొరకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చేతులు మీదుగా పేషెంట్ తల్లి పైలా మహాలక్ష్మికి ఇరవై వేల రూపాయలు చెక్కు ను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ డిస్ట్రిక్ట్ సెకండ్ గవర్నర్ లయన్ నున్నా శ్రీనువాసరావు ఎం ఎల్ కె ఎన్ అచ్యుతరావు, లయన్ బండారు సత్యారావు, లయన్ గోవిందరాజు, లయన్ జె.జయప్రకాష్, లయన్ బలివాడ సత్యారావు, లయన్ బాసంగి తిరుపతిరావు, లయన్ తెంటు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి, తునివలస గ్రామాలలో రైస్ స్మార్ట్ కార్డులు పంపిణీ

పద్మనాభం, ఆగస్టు 25, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలో రెడ్డిపల్లి, తునివలస, అయినాడ, లింగన్నపేట, కొవ్వాడ, మద్ది గ్రామాలలో అధికారులు, నాయకులు రైస్ స్మార్ట్ కార్డులను సోమవారం లబ్దిదారులకి పంపిణీ చేసారు. మండలంలో ఉన్న ఇరవై రెండు గ్రామ పంచాయతీలలో ఉన్న లబ్దిదారులకి 16569 కార్డులు వచ్చాయని డిప్యూటీ తహాశీల్దారు చంద్రశేఖర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు కోరాడ రమణ, మాజీ జెడ్పీటీసీ కె.దామోదరరావు, ఎఎంసి వైస్ ఛైర్మెన పిన్నింటి జగన్నాదం, ఆర్ ఐ.స్యామల, వి.అర్.ఒ.లు పాల్గొన్నారు.



## గణపతి ఆలయంలో మట్టి గణపతుల ప్రతిమలు పంపిణీ

గాజువాక,ఆగస్టు 25,ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణలో భాగంగా జీవీఎంసీ 76వ వార్డు పరిధి నడుపూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ సంకట మోచన గణపతి ఆలయంలో ఆ వార్డు వైసిపి అధ్యక్షులు, ఆలయ కమిటీ సభ్యులు ముఖ్యఅతిథిగా మంత్రి శంకర్ నారాయణ, కులుకూరి మంగరాజులు పాల్గొని కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి గణపతి బొమ్మల ప్రతిమలను సోమవారం ఆయన చేతుల మీదుగా స్థానిక ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరూ బాధ్యత అన్నారు. పర్యావరణానికి హాని కలిగించే రసాయనాలతో తయారుచేసిన గణపతి ప్రతిమలను కాకుండా మట్టి గణపతిని పూజించడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడంలో మనందరం భాగస్వాములు కావాలనే లక్ష్యంతో ఈ మట్టి ప్రతిములను ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ప్రజలకు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. మంత్రి నర్సింహామూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిఎన్ మూర్తి, మంత్రి గోపి నారాయణ, కే సుధాకర్, మంత్రి రాజా, ఎండా కృష్ణ హరినాథ్, పంతం అప్పలరాజు, దేముడు బాబు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

గాజువాక,ఆగస్టు 25,ప్రభాతవార్త



జీవీఎంసీ 69వ వార్డు నాతయ్యపాలెం గ్రామ సచివాల యంలో సోమవారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్ర మం జరిగింది. ఈ కార్యక్ర మంలో వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి కార్డు హొల్డర్స్ కు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జనసేన వార్డు అధ్యక్షుడు సంద్రాన భాస్కర్, వీర మహిళ సలాపు సాయి ప్రమీల , గ్రామ పెద్దలు సంద్రాణ వరహాల రాజు, సియ్యాద్రి రాము, సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పర్యావరణ హితమైన కార్యక్రమాలు చేయండి

మాధవధార,ఆగస్టు 25,ప్రభాతవార్త



ప్రజలు స్వచ్ఛందంగా పర్యావరణహితమైన కార్యక్రమా లు చేపట్టి మానవ మనుగడకు సహకరించాలని కేంద్ర పౌర విమానాయన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొ న్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనకు విచ్చేసిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును సోమవారం విశాఖ విమానాశ్రయంలో హై వే వెంచర్స్ సంస్థ డైరెక్టర్లు సురేష్ చౌదరి, గణేష్ కుమార్, చిన్న బాబు సనపల మర్యాదపూర్వకంగా కలుసుకొని దుశాల్వాతో ఘనంగా సత్కరించి వినాయక చవితి దినోత్సవం సందర్భంగా ప్రముఖ రియల్ వ్యాపార సంస్థ హైవే వెంచర్స్ మరియు హై జోయ్ గ్రూప్స్ అధినేత డాక్టర్ చింతాడ హేమరావు ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక ప్రతిమను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు అందజేశారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు హైవే గ్రూప్స్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయలని సూచించారు. హైవే గ్రూప్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

## విశాఖలో రక్త మోడిన రహదారులు

### త్రీ టౌన్, పిఎంపాలెం పీఎస్ పరిధిలలో ఘటనలు -ఒకరు మృతి ,ముగ్గురికి గాయాలు

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త



విశాఖ నగరంలో వేర్వేరు రోడ్డు ప్రమాదాలు సంభవించాయి.. ఈ ప్రమాదాల్లో ఒకరు మృతి చెందగా ,ముగ్గురు గాయపడ్డారు.. పిఎంపాలెం పోలీస్ స్టేషన్ అప్రిదీలో రెండు ,మూడవ పట్టాన పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు ప్రమాదాలు జరిగాయి..

#### త్రీ టౌన్ పరిధిలో ..

మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వరస ఘోర రోడ్డు ప్రమాదలు జరుగుతున్నాయి . తాజాగా ఆదివారం అర్ధరాత్రి వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు గాయపడ్డారు. అప్పర్‌బీఆరాజు అనే వ్యక్తి స్విగ్గిలో పనిచేస్తున్నాడు.. ఈ మేరకు ఆదివారం రాత్రి 12 గంటలకు ఒక ఆర్డర్ రావడంతో డెలివరీ చేందుకు బైకు మీద ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ రోడ్ మీదుగా ప్రయాణిస్తున్నాడు. ఆ సమయంలో ఎదురుగా మరో బైకిస్ట్ వచ్చి అతనిని ఢీకొట్టాడు.. ఈ ఘటనలో అప్పలరాజుకు గాయాలైయ్యాయి.. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. అలాగే శ్రీకాకుళం కి చెందిన ఎస్ బాలరాజు అనే వ్యక్తి ఆదివారం ఒంటిగంట 45 గంటల సమయంలో కాంప్లెక్స్ నుండి మేఘాలయ మీదుగా బైకు మీద ప్రయాణిస్తున్నాడు. ఆ సమయంలో ప్రమాదవశాత్తు వాహనం అదుపుతప్పడంతో తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కెజిహెచ్ కు తరలించారు. బాలరాజు అపస్మారక స్థితిలో ఉన్నాడు..పోలీసులు బందువులకు సమాచారం అందించారు.

#### పిఎంపాలెం పీఎస్ పరిధిలో ..

రోడ్డు దాటుతున్న వ్యక్తిని లారీ ఢీ కొనడంతో ఒకరు మృతి చెందారు. గుర్తు తెలియని వ్యక్తి సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో మధురవాడ చంద్రంపాలెం హైస్కూల్ ఎదురుగా ఉన్న జాతీయ రహదారిని దాటుతున్నాడు. ఆ సమయంలో లారీ అతని ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో అతను మృతి చెందాడు. మృతదేహాన్ని కేజుహెచ్ మార్చురీలో భద్రపరిచారు. మృతిని వివరాలు ఎవరికైనా తెలిస్తే పీఎంపాలెం పోలీసులకు తెలియజేయాలని సిఐ బాలకృష్ణ కోరారు. అలాగే పిఎంపాలెం లాస్ట్ బస్టాప్ వద్ద కారు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒకరు గాయపడ్డారు. అతి వేగంతో ప్రయాణిస్తున్న సమయంలో కారు అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టి బోల్తా పడింది. అదృష్టవశాత్తు డ్రైవర్ స్వల్ప గాయాలతో మృతువు నుండి బాటపడ్డాడు.



## ఎమ్మార్ పేట పీఎస్ సిఐ బదిలీ

( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

మహారాణిపేట శాంతిభద్రతల సీఐ బాసిన భాస్కరరావును సిటీ వీర్-1కు బదిలీ చేస్తూ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆ స్థానంలో పోర్టు కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ వింగ్ నుంచి జి.దివాకర్ వాయినందన యాదవ్ను నియమిస్తూ ఉత్తర్వుల జేశారు.

## వినాయక చవితి ఉత్సవాలు అందరూ ఆనందంగా జరుపుకోవాలి : పెందుర్తి సిఐ సతీష్ కుమార్

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త



పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని సోమవారం చిన్నముషిడి వాడ రాజ్యలక్ష్మి కళ్యాణమండపం వద్ద ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ పాల్గొని, వినాయక చవితి ఉత్సవాలను నిర్వహిస్తున్న నిర్వాహకులు, వాలంటీర్లతో మాట్లాడారు. విగ్రహాలను మండపా ల్లో ఏర్పాటు చేసే సమయంలో భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని,విద్యుత్ వైర్లు, లైట్లు, అలంకరణల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంటలు వెలిగించే సందర్భంలో అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. డీజేలు వాడకూడదని, శబ్ద కాలుష్యం కలిగించకూడదని,వాహనాల పార్కింగ్ సక్రమంగా ఉండేలా చూసుకోవాలని, ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా పోలీసులు ఇచ్చే సూచనలను పాటించాలని తెలిపారు. అలాగే, విగ్రహాలను అనపటానికి గుర్తించిన చెరువుల వద్ద ఎలాంటి గందరగోళం లేకుండా, క్రమబద్ధంగా, శాంతి భద్రతకు హాని కలగకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను కోరారు. ప్రజల భద్రత కోసం పోలీసులు అవసరమైన సహాయం అందిస్తారని కూడా హామీ ఇచ్చారు. "వినాయక చవితి ఉత్సవాలు అందరూ ఆనందంగా జరుపుకోవాలన్నారు. ఎటువంటి ప్రమాదాలు, ఇబ్బందులు లేకుండా సురక్షితంగా జరగడానికి నిర్వాహకులు, వాలంటీర్లు, ప్రజలు కలిసి పోలీసులు ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటించాలి" అని తెలిపారు.

## మెగా డీఎస్సీ ఎంతో పారదర్శకంగా నిర్వహించాం

### జిల్లా టిడిపి అధ్యక్షులు గండి బాబ్జి

విశాఖపట్నం, ఆగస్టు 25 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం ఆధ్వర్యం లో చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో జరిగిన విలేఖరుల సమావేశంలో బాబ్జి మాట్లా డారు. 16,500 మంది నూతనంగా ఉద్యోగాలు పొందారు. వైసిపి ప్రభుత్వం ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి మాట తప్పింది అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం దిగి పోయే ముందు డీఎస్సీ ప్రకటించి మోసం చేసిందని తెలిపారు. డీఎస్సీ లు నిర్వహించి చంద్రబాబు రికార్డు స్థాయిలో ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించారు అని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి విద్యావ్యవస్థను నాశనం చేస్తే లోకేష్ విద్యా శాఖ మంత్రిగా చేపట్టినప్పటి నుండి అన్ని లోపాలను సరిదిద్దుతున్నారు అని చెప్పారు. ఈ డీఎస్సీ నియామకాల మీద వైసిపి కేసులు వేసి అడ్డుపడాలని చూస్తుంది అని చెప్పారు. ఉపాధ్యాయులను బ్రాందీ షాపులు వద్ద నిలబెట్టిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిది అని వ్యంగ్యంగా అన్నారు. నాడు నేడు అని చెప్పుతూ వైసిపి స్కూళ్లను చిందరవందర చేస్తే వాటిని గాడిలో పెడుతున్నాం అని అన్నారు. ఒక సంవత్సరం లోనే 2లక్షల ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వంగా మీ ముందుకు త్వరలో రాబోతున్నాం అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం హయంలో అక్రమ అరెస్ట్ అనేవే లేవు, తప్పు చేసిన వారికి చట్టం తన పని చేసుకుపోతుందని తెలిపారు. నాడు నేడు కార్యక్రమం మీద ఫిర్యాదు వస్తె తప్పకుండా చర్యలు తీసుకుంటాం. మధ్యాహ్న భోజన పథకంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు అన్ని కూడా ఇచ్చేసాం. తల్లికి వందనం పెండింగ్ బిల్లులను 325కోట్లు పెండింగ్ నిధులు రిలీజ్ చేశాం అని తెలిపారు.

## జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం



విశాఖపట్నం, ఆగస్టు 25 ప్రభాతవార్త

జాతీయ అంధత్వ నివారణ కార్య క్రమంలో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ మీనాక్షి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న మొదటి తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు విశాఖపట్నం జిల్లాలో జూలై 21 నుండి కొనసాగుతున్నాయి దానిలో భాగంగా అక్కయ్యపాలెం ఎన్‌జీవోస్ కాలనీలో ఉన్న మున్సిపల్ ఉన్నత పాఠశాలలో నిన్న, సోమవారం సుమారు 430 మంది విద్యార్థులకు పారా మెడికల్ ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఆర్.సురేష్ కంటి పరీక్షలు నిర్వహిం చారు. ఈ పరీక్షల్లో 64 మందికి దృష్టి దోషం ఉన్నట్లు నిర్ధారించారు ఇందులో కళ్లద్దాలు అవసరమైన వారు 58 మంది అని వీరికి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేస్తుందని తెలిపారు అదే విధంగా జిల్లాలో ఉన్న మొత్తం 595 స్కూల్‌లో కూడా క్షేత్ర స్థాయిలో పని చేయుచున్న ఆప్తాల్మిక్ ఆఫీసర్‌లచే ఉచిత పరీక్షలు నిర్వహించి వారిలో దృష్టి దోషం ఉన్న వారికి ప్రభుత్వం కళ్లద్దాలు ఉచితంగా పంపిణీ చేస్తుంది అని ఈ కార్యక్రమం అక్టోబర్ నెలాఖరు వరకు కొనసాగుతుందని జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ ప్రకటన లో తెలిపారు ఇంకా హెడ్ మాస్టర్ రాధాకుమారి, రిసోర్స్ టీచర్లు జగదాంబ, శారద పాల్గొన్నారు.

## విశాఖ సీపీ పీజిఆర్ఎస్‌కు 115 ఫిర్యాదులు




(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 115 ఫిర్యాదులు అందాయి. పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయంగా మాట్లాడారు. సంబంధిత అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబం ధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిం చవలసినదిగా ఆదేశాలు ఇచ్చారు. పీవీఆర్ఎస్ లో వచ్చిన ఫిర్యాదుల్లో కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.



## జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెంలో గణేశ్ విగ్రహాల పంపిణీ

గాజువాక,ఆగస్టు 25,ప్రభాతవార్త

జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెంలో గణేశ్ విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని గొంతెన శ్రీనివాస్ గొంతెన సత్య ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు గణేశ్ విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు నూకరాజు, నెలపాటి సత్య, పుడి శాంతి స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శామ్యూల్ అకాల మరణం పార్టీకి తీరని లోటు

గాజువాక,ఆగస్టు 25,ప్రభాతవార్త



పాస్టర్ పెద్దాడ శామ్యూల్ అకాల మరణం గాజువాక వైకాపా కు తీరని లోటని మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. సీనియర్ వైసిపి క్రిస్టియన్ సెల్ నాయ కుడుగా, గాజువాక పాస్టర్ అసోసియేషన్ సభ్యులుగా శామ్యూల్ పార్టీకి ప్రజలకు ఎనలేని సేవలు అందించి తన గెలుపు కోసం కృషి చేసారని, అలాగే దళిత సామాజిక వర్గాలకు సువార్తలు, ప్రసంగాలతో చెడు మార్గంలో లేకుండా శాంతి మార్గంలోకి అనేక మందికి దారి చూపారని అన్నారు. ముందుగా పెదగంట్యాడ లోనిశామ్యూల్ పార్థివశరీరానికి పూలమాలలువేసి ఘనంగానివాళులు అర్పించివారికుటుంబానికి ప్రగాడసంతాపం తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో గాజువాక వైసిపి ఇంచార్జి తిప్పల దేవన్ రెడ్డి,74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి,మార్థుపూడి పరదేశి, నక్క వెంకటరమణ,సంపంగి ఈశ్వర్ రావు,పిట్టా రెడ్డి, గంట్యాడ గురుమూర్తి కేతా అప్పారావు,,వివిధ చేర్చిలకు చెందిన పాస్టర్‌లు ఏ హరిబాబు,కే రవిబాబు,ఐజాక్ బాబు,కే ఎల్ రాజారావు,కే రాజు,కణితి శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 8/25/2025 11:26 PM Page 1






## రోడ్డు ప్రమాదంలో క్లీనర్ మృతి.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని ఒడ్డిమెట్ట గొడిచర్ల జాతీయ రహదారిపై సోమవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ క్లీనర్ మృతి చెందగా మరో లారీ డ్రైవర్ కి తీవ్ర గాయాలైన సంఘటన.! వివరాలు ఇలా ఉన్నాయి.. తుని నుంచి విశాఖపట్నం వైపు వస్తున్న కూరగాయల లోడుతో ఉన్న లారీ టైర్ పంచర్ కావడంతో రోడ్డు పక్కనే నిలుపుదల చేసి డ్రైవరు, క్లీనర్ కలిసి టైర్ మారుస్తుండగా అదే రహదారి వెనుక నుంచి వస్తున్న సిమెంట్ లోడుతో ఉన్న ట్యాంకర్ డ్రైవర్ అదుపుతప్పి లారీ పైకి దూసుకుపోయాడు. ఆ సమయంలో టైర్ మారుస్తున్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రం ,కాజా మండలం, పరగాన్నాక్ ప్రాంతానికి చెందిన పర్డోస్ పరమానిక్ (56) అక్కడికక్కడే మృతి చెందాడు. ట్యాంకర్ డ్రైవర్ తీవ్ర గాయాలతో బయటపడ్డాడు. విషయం తెలిసిన వెంటనే సిఐ కె. కుమారస్వామి, ఎస్ఐ సన్నీ బాబు, శిక్షణలో ఉన్న ఎస్ఐ సాహిబా అంజుమ్ లు చేరుకొని గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. శిక్షణలో ఉన్న ఎస్ఐ సాహిబా అంజుమ్, సీఐ కుమార్ స్వామి ఆధ్వర్యంలో కేసు నమోద చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## పాఠశాలకు 60 వేల కంప్యూటర్ వితరణ

**కశింకోట, ఆగస్టు 25, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కశింకోట జడ్పీ గర్ల్స్ హైస్కూల్ కు 60 వేల రూపాయలు విలువైన కంప్యూటర్, ఆల్ ఇన్ వన్ ప్రింటర్ ను సాగర్ సిమెంట్ యాజమాన్యం వారు జీఎం ఎన్ వి ప్రసాద్, పాండురంగారావు సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు



## మీడియా సమన్వయ కమిటీలో "తోట"కు చోటు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

విశాఖపట్నం బొడ్డు మీద ఈనెల 30వ తేదీన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో "సేన తో సేనాని" అని పిలుపుతో జరిగే విస్తృతస్థాయి రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశానికి సంబంధించి ఏర్పాట్లు లో భాగంగా మీడియా సమన్వయ కమిటీ ని ఏర్పాటు చేశారు. ఆ కమిటీలో జనసేన నాయకులు, జిల్లా మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్ తోట నగేష్ కు చోటు లభించింది. ఏర్పాట్లను పర్యవేక్షించడానికి వచ్చిన రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ విషయాన్ని ప్రకటించారు. కమిటీలో బాధ్యతలు అప్పజెప్పిన తోట నగేష్‌ను కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విశాఖ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే ఏర్పాట్లను ఆయనతోపాటు పర్యవేక్షించారు. నాదెండ్ల మనోహర్ ఈ సమావేశానికి సంబంధించిన 12 కమిటీలు చర్చించారు. 200 మంది వాలంటీర్లను బోడపాటి నాయకత్వంలో సిద్ధం చేశారు. ఈ సభను జయప్రదం చేయాలని తోట నగేష్ బోడపాటి శివ దత్ కలసి పిలుపునిచ్చారు. ఈ కమిటీలు బాధ్యతలు చెప్పిన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ లకు తోట నగేష్ కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధానమంత్రి క్షయ నివారణ ముక్తభారత్"పై అవగాహన

**చోడవరం, ఆగస్టు 25, ప్రభాతవార్త**

చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం, ప్రభుత్వ టీవీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో " ప్రధానమంత్రి క్షయ నివారణ ముక్తభారత్ " కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ క్షయ నివారణ సంస్థ, మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ వెల్ఫేర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం పై విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మన పూర్వీకులు వైద్య సౌకర్యాలు లేక ఈ క్షయ వ్యాధులకు గురై ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని, కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో 2025 నాటికి క్షయ నివారణ పూర్తిగా నిర్మూలించాలని, దీని కొరకు విద్యార్థుల్లో అవగాహన కలిగించిన యెడల మరింత నివారణ చేయవచ్చన్నారు. వైస్ ప్రిన్సిపాల్ ఐ వి వి సత్యవతి మాట్లాడుతూ కళాశాలలో నిర్వహించే అవగాహన కార్యక్రమాల గురించి విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. పిహెచ్సి టి బి కోఆర్డినేటర్ శ్రీనివాస రావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వ్యాధుల గురించి ఉచితంగా పరీక్షలు మందులు పంపిణీ చేయబడుతున్నాయని, వ్యాధుల బారిన పడిన వారికి నెలకు రూ..1000 అందజేయబడినని చెప్పారు. ఇందుకు స్థానిక ఆసుపత్రిలో సంప్రదించాలన్నారు. టీ బి లక్షణాలు గురించి సూపర్వైజర్ సత్తిబాబు మాట్లాడుతూ దగ్గు తో కూడిన రక్తపు జిరలు, ఆయాసం, జ్వరం, బరువు తగ్గుట, మొదలగు లక్షణాలు కనపడిన యెడల విద్యార్థులుగా మీరు స్పందించి హాస్పటల్ పరీక్షల కొరకు పంపాలని తెలియజేశారు.



## రాష్ట్ర స్థాయి క్రీడలకు వెదురుపర్తి హైస్కూల్ విద్యార్థులు ఎంపిక

**కకసింకోట, ఆగస్టు 25, ప్రభాతవార్త**

ఇటీవల లంకెలపాలెంలో జూనియర్ టెన్నికాయిట్ ఎంపికలు జరిగాయని పాఠశాల పీడీ ఏ .నూకరాజు సోమవారం తెలిపారు. ఈ ఎంపికలో మండలంలోని వెదురుపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జూనియర్ విభాగంలో ఎన్. సుజిత, సబ్ జూనియర్ విభాగంలో ఏ హాసిని, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. వీరు వచ్చే నెలలో ప్రకాశం జిల్లాలో జరుగు పోటీలలో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



## ప్రభుత్వ పాఠశాల పేట బయ్యవరంలో స్టడీ మెటీరియల్ పంపిణీ..

**ఎలమంచిలి ఆగస్టు 25, ప్రభాతవార్త**

మండలంలోని పేట బయ్యవరం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల లోనే సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు సత్యనారాయణ ఆధ్వర్యంలో 6,7,8, తరగతుల విద్యార్థులకు సాంఘిక శాస్త్ర స్టడీ మెటీరియల్ సోమవారం పంపిణీ చేశారు. ఈ స్టడీ మెటీరియల్ ను ఎలమంచిలికి చెందిన మూర్తి, బయ్యవరం కు చెందిన చిట్టిబాబు ఇద్దరు సహకారంతో స్టడీ మెటీరియల్ మ్యాప్ బుక్స్ ను పంపిణీ చేశారు. బయ్యవరం సర్పంచ్ ఎం సత్యనారాయణ చేతులమీదుగా పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విరాళ దాతలను గ్రామ పెద్దలు ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మీ, ఉపాధ్యాయులు నీరజ, కే భద్రరావు, శోభారాణి, కన్యాకుమారి, పాల్గొన్నారు.



# క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీలు పరిష్కరించాలి

*- పిజిఆర్.ఎస్.కు 344 అర్జీలుకలెక్టర్ విజయ క్రిష్ణన్*

**అనకాపల్లి, ఆగష్టు 25, ప్రభాతవార్త**

ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.అర్.ఎస్.) లో వచ్చిన అర్జీలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యన్నారాయణరావులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి సత్వరమె చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పరిష్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని ఆమె తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా, తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. పి జి ఆర్ ఎస్ అర్జీలు జిల్లా అధికారి లాగిన్ లో ఉంటే జిల్లా అధికారి మండల అధికారి లాగిన్ లో ఉంటే మండల అధికారి నేరుగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లి, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, సమర్పించిన అర్జీల సమాచారం కోసం అర్జీదారులు తమ అర్జీల సమాచారం కోసం 1100 కాల్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ అర్జీదారులకు సూచించారు. ఈ రోజు పి.జి.అర్.ఎస్.లో 344 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కెఆర్ఆర్సి, పిజిఆర్ఎస్, భూపరిపాలన, ఏ పిఐఐసి ప్రత్యేక ఉప కలెక్టర్లు ఎస్ సుబ్బలక్ష్మి, రామ మని, ఎస్ డి అనిత, జిల్లా విద్యా శాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు, జిల్లా గృహనిర్మాణ, డ్వామా పథక సంచాలకులు శ్రీనివాస్, పూర్ణిమ దేవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. హైమావతి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుదీర, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## స్నేహమేరా జీవితం..

**అనకాపల్లి, ఆగస్ట్ 25, ప్రభాతవార్త**

అనుకోని ప్రమాదంలో రెండు కాళ్ల దెబ్బ తిని ఆర్థిక ఇబ్బందులు పడుతున్న స్నేహితున్ని తోటి స్నేహితులు ఆదుకున్న వైనమిది. మునగపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 19992000 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు అందరూ కలిసి కస్పా అప్పలనాయుడు కుటుంబాన్ని 25000 రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. కస్పా అప్పలనాయుడు దువ్వాడ వి ఈ పి జెడ్ కంపెనీలో పని చేస్తున్నాడు. పని ముగిసిన వెంటనే ఇంటికి వచ్చేందుకు మార్గమధ్యంలో కూర్మన్నపాలెం ఆర్టీసీ బస్సులో ఎక్కి కూర్చుని ఉన్నాడు. అనకాపల్లి దగ్గరలో ఆర్టీసీ బస్సు ఫ్రంట్ వీల్ టైరు పేలిపోయి అప్పలనాయుడు కు రెండు కాళ్ల ఐదు చోట్ల విరిగిపోవడం జరిగింది . అతను ఆరోగ్య నిమిత్తం రెండు కాళ్ల ఆపరేషన్ చేసి ఐదు చోట్ల కాళ్ల అతకడం జరిగింది. ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఆ కుటుంబాన్ని పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో పిల్లా జగదీష్, టెక్కలి అప్పలనాయుడు, ఉల్లారి రాము, దాడి అరుణ్ కుమార్, బొడ్డేటి చంద్రశేఖర్, కస్పా శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుడిగా ఎన్నికైన లోవరాజుకి సత్కారం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని ఉద్దండ పురం గ్రామానికి చెందిన పేద ఇంటి యువకుడు డీఎస్సీలో 244 ర్యాంక్ సాధించి ఉపాధ్యాయ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. డీఎస్సీలో ర్యాంకు సాధించిన దొంగల లోవరాజును ఆ గ్రామానికి చెందిన ఎంపీటీసీ బచ్చల రాజు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. గ్రామానికి పేరు తెచ్చారని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనతోపాటు సూరిబాబు, రాఘవ, ధోని గోపి ఉన్నారు.



## ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అందరికీ ఇప్పించండి: ఆర్డీవోకి వినతి

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని వేంపాడు రెవెన్యూ అమలాపురం పంచాయతీ పరిధిలో ఉన్న వైయస్సార్ హౌసింగ్ స్కీం లబ్ధిదారులు 65 మంది కి వేంపాడు రెవిన్యూ సర్వే నంబర్ 377/2లో ఇచ్చిన ఇళ్ల స్థలాలకు ఏపీఐసీసీ పరిధిలో మూలపర్ర గ్రామం అనుకుని ఉన్నాయని ఆ ఇళ్ల స్థలాలు ఏపీఐఐసీ ఏర్పాటు చేస్తున్న పునరావాస పరిధి లో ఉన్న నేపథ్యంలో వారందరికీ ఆర్ అండ్ఆర్ ప్యాకేజీ వర్తింప చేయాల్సిందిగా కోరుతూ ఇప్పించవలసిందిగా ఆర్డీవో వివి రమణకు నిర్వా సితులు మాజీ సర్పంచ్ సర్పంచ్ సూరకాసుల గోవిందు, పెదకాపు తాతారావు, వంకా కృష్ణ, సత్తిబాబు, మల్లే కనక, దేవి, సుజాత, రావి పద్మ, కళావతి, బాబురావు, ఈశ్వర్ రావు, బాదంపల శ్రీను, అప్పల కొండ, చిట్టిమేని రాంబాబు, కోసేట్టి శ్రీను, తిర్రి శ్రీను తదితరులతో కలిసి వినతి పత్రం అందజేశారు.



## ఘనంగా శిర్డిసాయినాధుని ఆలయ 12వ వార్షికోత్సవం

*- సాయినాధుని దర్శించుకున్న ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యేలు గంటా, కొణతాల, మాజీ ఎమ్మెల్యే పీలా*

**కసింకోట, ఆగస్టు 25, ప్రభాతవార్త**

కశింకోట మండలంలో వల్లపు సోమవారం గ్రామంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్రీ శిరిడి సాయినాధుని ఆలయ 12వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా సోమవారం నిర్వహించారు. ఉదయం నుండి శ్రీ షిరిడి సాయినాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంకా శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం జరిపారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, కొణతాల రామకృష్ణ, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్లా రమాకుమారి, ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపు రెడ్డి పరమేశ్వరరావు, అనకాపల్లి నియోజవర్గ జనసేన ఇన్చార్జ్ భీమరశెట్టి రామకృష్ణ తదితరులు శ్రీ సాయినాధుని దర్శించుకున్నారు. వీరిని గొంతిన శ్రీనివాసరావు సాలువాలు కప్పి జ్ఞాపకాలు అందజేసి సత్కరించారు. మధ్యాహ్నం భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారిని గ్రామపుర వీధులలో ఊరేగింపు జరిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొంతిన నాగరత్నం, గొంతిన నాయుడు, నారిపల్లి ప్రసాద్, సర్పంచులు ఎంపీటీసీలు, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.





## చురుగ్గా ఏపిటిఎఫ్ సభ్యత్వ నమోదు

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలో ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం సంఘ నాయకులు చురుగ్గా చేపట్టారు ఉపాధ్యాయులు కలిసి యూనియన్ కార్యకలాపాలు వివరించి సభ్యులుగా చేర్పించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర కార్యదర్శి వేంకటపతి రాజు ప్రారంభించారు. ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్ లలో సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఉపాధ్యాయ సమస్యలపై ఫెడరేషన్ నిరంతరం పోరాడుతుందని, ప్రభుత్వ బడుల బలోపేతం కోసం ఫెడరేషన్ కృషి చేస్తుందని, ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ అప్పలరాజు, గౌరవ అధ్యక్షులు ఫాల్గుణ రావు ,రాష్ట్ర కౌన్సిలర్ కొండలరావు ,శ్రీను, చిన్నారావు, రంగబాబు, వెంకట రావు, సురేష్, రవి, గణేష్, చంద్ర రావు, సత్తి బాబు తదితర పాల్గొన్నారు.



## ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్ ఏర్పాటు చేయండి.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

నిత్యం రద్దీగా ఉన్న నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రధాన కూడలి వద్ద ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఎస్పీ తుహిన్ సిన్హా కు టీం ఫర్ ఆర్టిఐ జిల్లా కన్వీనర్ పి. వీరబాబు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఉదయం సాయంత్రం రద్దీగా ఈ ప్రాంతం కొనసాగుతుందని వాహనాలు అధికంగా రావడం వలన సరైన రీతిలో ట్రాఫిక్ సిగ్నల్ లేకపోవడంతో ప్రమాదాలు నిత్యం జరుగుతున్నాయని, ప్రజలు, విద్యార్థులు రాకపోకలు గమనించి ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు.



## టీచర్ కావాలన్నా కోరిక నెరవేరింది.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని జీ. జగన్నాధపురం గ్రామానికి చెందిన పిట్ల స్వామి నరేంద్రకు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చినా, ఉ పాధ్యాయుడి కావాలన్న కలను నిరంతర శ్రమతో సాధించుకున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన నరేంద్రకు గతంలో ఇండియన్ నేవీలో ఉద్యోగం వచ్చినప్పటికీ టీచర్ ఉద్యోగంపై ఇష్టంతో ఆ అవకాశాన్ని వదిలేసుకున్నారు. ఇటీవల పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్మెంట్లో కూడా ఏపీఎస్ పీ విభాగంలో కానిస్టేబుల్ ఉద్యోగం లభించింది. ఇదే సమయంలో డీఎస్సీ రాయడంతో ఎజీటీ విభాగంలో 84.65 మార్కులు సాధించి ఉపాధ్యాయ కొలువు పట్టాడు. ఒకేసారి కానిస్టేబుల్, టీచర్ ఉద్యోగాలు నరేంద్రకు రావడంతో తల్లిదండ్రులు నాగేశ్వర రావు, కుమారి హర్షం వెలిబు చ్చారు. టీచర్ గా పనిచేస్తూ సబ్జక్టుపై పట్టువదలకుండా భవిష్యత్లో గ్రూప్ 1 లేదా గ్రూప్ 2 ఉద్యోగాలు సాధిం చాలని లక్ష్యంతో పనిచేస్తానని నరేంద్ర చెప్పారు.



## కిరణ్‌ను సత్కరించిన డైరీ సిబ్బంది

**నక్కపల్లి, ప్రభాతవార్త**

విశాఖ డెయిరి, తుని యూనిట్, మండలంలోని చినదొడ్డిగల్లు బిసిసి సూపర్వైజర్ గా పనిచేసిన నక్కా కిరణ్ ఆత్రేయపురం బదిలీ అయిన సందర్భంగా సాటి డైరీ ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. మండలంలో రేబాక గ్రామంలో ఆదివారం వేతన కార్యదర్శుల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో విశాఖ డెయిరి బోర్డు డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ చేతుల మీదుగా సొసైటీల అధ్యక్షులు, వేతన కార్యదర్శులతో కలిసి బదిలీపై వెళ్లిన కిరణ్ దంపతులను ఘనంగా సత్కరించారు. కిరణ్ సేవలను కొనియాడారు. సూపర్వైజర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శంకర్ ను కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తుని యూనిట్ మేనేజర్ ఎం శ్రీను, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి, గొట్టుముక్కల శ్రీహరి రాజు, ఉపమాక సొసైటీ అధ్యక్షులు కొప్పిశెట్టి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ ఉత్సవ ఏర్పాట్లకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి: సీఐ "కుమార స్వామి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**

ఈనెల 27వ తేదీ నుండి మండలంలోని వివిధ చోట్ల ప్రారంభంకానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు బహిరంగ స్థలాలలో మండపాల నిర్వహణకు సిద్ధపడే కమిటీ సభ్యులు ఆన్లైన్ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. కుమార్ స్వామి సోమవారం తెలిపారు. ఈ మేరకు జిల్లా పోలీస్ అధికారి కార్యాలయం నుంచి జారీ అయి నపలు షరతులతో కూడిన నియమావళి అనుసరించి ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలని అన్నారు. శ్రీ గణేష్ ఉత్సవాల నిర్వహణలో భాగంగా బహిరంగ స్థలాల్లో ఏర్పాటు చేయతలపెట్టిన ఉత్సవ మండపాలకు ఉత్సవ కమిటీ నిర్వాహకులు విధిగా గణేష్ ఉత్సవ్. నెట్ (జిఏఎన్ఈఎస్ హెచ్.ఎన్ఈటి) వెబ్సైట్ ద్వారా అనుమతులకు దరఖాస్తు చేసుకోవాలని సిఐ సూచించారు. మండల వ్యాప్తంగా బహిరంగ స్థలాలలో మండపాల ఏర్పాటు కోసం ఆన్లైన్ దరఖాస్తులకు ఎటువంటి రుసుం లేకుండా అనుమతులు మంజూరు చేస్తారని ఆయన తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా నిర్వాహకులు మండపాల వద్ద నిర్వహించే స్టేజ్, మైక్ లైటింగ్ అనుమతుల కోసం పోలీస్ శాఖ జారీచేసిన నిబంధనలకు లోబడి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్నట్లయితే అప్పటికప్పుడే ఉచితంగా అనుమతులు మంజూరు చేస్తారని ఆయన తెలిపారు. ఈ విషయమై మండల వ్యాప్తంగా గల గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు సహా ప్రతినిధులు, మండల వాసులు, పోలీస్ విభాగానికి సహకరించాలని పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే అన్ని గ్రామాల్లో మైకుల ద్వారా ప్రచారం చేయడం జరుగుతుందని చెప్పారు. నిమజ్జనం సమయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని లోతైన ప్రదేశాలను ఎంచుకోవద్దని అన్నారు. ఆయనతోపాటు ఎస్సై సన్నీ బాబు, శిక్షణ ఎస్ఐ సాహిబా అంజుమ్ ఉన్నారు.



## ప్రజా ఫిర్యాదుల వేదికలో 46 ఫిర్యాదులు స్వీకరణ

**అనకాపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా ఫిర్యాదుల వేదిక" కార్యక్రమంలో 46 ఫిర్యాదులను స్వీకరించినట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. అందులో భూ తగాదాలు 20, కుటుంబ కలహాలు 3, మోసాలకు సంబంధించిన ఫిర్యాదులు 4 ఇతర విభాగాలకు చెందినవి 19 గా గుర్తించబడ్డాయి. "ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి, వాస్తవంగా నిర్ధారించిన వెంటనే చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలి" అని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 7 రోజులలోపుగా తగిన విచారణ పూర్తి చేసి, తక్షణ పరిష్కారం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే చేపట్టిన చర్యల నివేదికను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలని స్పష్టం చేశారు. ప్రజలతో నేరుగా ముఖాముఖీగా చర్చిస్తూ, వారి సమస్యలను శ్రద్ధగా విన్న జిల్లా ఎస్పీ, "ప్రజలకు వేగంగా న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యత" అని చెప్పారు. జిల్లా పోలీసులు ప్రజా సమస్యలపై శ్రద్ధ చూపిస్తూ, న్యాయపరంగా పరిష్కరించేందుకు పూర్తి కట్టుబాటుతో పనిచేస్తున్నారని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, ఎస్సై వెంకన్న, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## మట్టి వినాయకులను పూజిద్దాం గ్రామంలో ర్యాలీ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

వినాయక చవితి పురస్కరించుకొని, ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమల్లెనే పూజించాలని స్థానిక రవీంద్రనాథ్ ఠాగూర్ వ్యవస్థాపకుడు ,ఆంగ్ల ఉపాధ్యాయుడు వై. వెంకటరమణ పిలుపునిచ్చారు . సోమవారము నక్కపల్లి మండలం చిన దొడ్డిగల్లు గ్రామపరవీధులలో హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు వి .బాలాజీ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో గ్రామపరవీధుల్లో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో విద్యార్థులు బ్యానర్లతో పర్యావరణాన్ని కాపాడుకుందాం రంగులు వద్దు పచ్చదనం వద్దు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వద్దే వద్దు ఖ మట్టి గణపతి మనకు ముద్దు అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా విద్యార్థులకు రవీంద్రనాథ్ ఠాగూర్ వ్యవస్థాపకుడు, ఆంగ్ల ఉపాధ్యాయుడు వైవి రమణ విద్యార్థులందరికీ మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. పూజా ద్రవ్యాలలో ప్లాస్టిక్ వస్తువులను ప్లాస్టిక్ అలంకరణను నిరోధించాలన్నారు విద్యార్థులతో చేపట్టిన భారీ ర్యాలీ గ్రామంలోని పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , ఎన్ సాంబశివరావు, ఎం ఎన్ బీవీ ప్రసాద్, సునీత, పద్మ తదితరులు పాల్గొన్నారు.



Main tab page 62_Main tab page 62.qxd 8/25/2025 11:27 PM Page 1






## ఈ పాస్ పరికరాలు పంపిణీ చేసిన జెసి

**పాడేరు, ఆగస్టు 25, ప్రభాతవార్త**



డి ఆర్ డిపో డీలర్లకు ఈ పాస్ యంత్ర పరికరాలను జాయింట్ కలెక్టర్ డా. ఎం జె అభిషేక్ గౌడ సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేసారు. పాడేరు మండలంలో ఉన్న 45 డి ఆర్ డిపోలలో 65 ఏళ్లు నిండిన లబ్దిదారులకు పైలట్ ప్రాజెక్టు కింద ముందుగా ఇంటింటికి రేషన్ పంపిణీ చేయాలని డీలర్లను ఆదేశించారు. రేషన్ పంపిణీని పారదర్శకంగా పంపిణీ చేయాలని డీలర్లను ఆదేశించారు. అంచెలంచెలగా జిల్లా వ్యాప్తంగా ఉన్న డి ఆర్ డిపో డీలర్లకు ఈ పాస్ యంత్రాలను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, సివిల్ సప్లైస్ డి. ఎం. వి.మోహనరావు, డిప్యూటీ తాహశీల్దార్ ఓ. ప్రశాంత్ ఈపాస్ టెక్నిషియన్ సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళలో 51 మంది ఎంపిక: ప్రిన్సిపాల్ హరిబాబు

**పాడేరు, ఆగస్టు 25, ప్రభాతవార్త**




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ,జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం నిర్వహించిన జాబ్ మేళాకు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 141 మంది అభ్యర్థులు హాజరుకాగ అందులో 51మంది ఎంపిక అయినట్లు పాలిటెక్ని కళాశాల ప్రిన్సిపాల్ హరిబాబు తెలిపారు. ఈ సందర్బంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించటమే ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలను అభివృద్ధి మెరుగుపరచుకోవాలని తెలిపారు. సోమవారం నిర్వహించిన జాబ్ మేళ కి 144 మంది అభ్యర్థులు హాజరు కాగా అందులో 51 మందికి పలు కంపెనీలకు ఉద్యోగాల కుఎంపికయ్యారన్నారు. ఈ జాబ్ మేళా లో పలు కంపెనీలు పాల్గొన్నాయి అన్నారు. ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం 10,000/ నుండి 20,000 వరకు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ జాబ్ మేళాలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్, రూప, మెకానికల్ హెడ్ డా జిల్లా నైపుణ్యభివృద్ధి అధికారి డా పి.రోహణి, ,సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదికర్మ యోగిలో ఎంపికైన 14 గ్రామాల్లో ప్రజల అవసరాలను గుర్తించండి: ఎంపిడిఓ ఎల్. యాదగిరేశ్వరరావు

**రాజవొమ్మంగి, ఆగస్టు 25, ప్రభాతవార్త**



ఆదికర్మయోగిలో ఎంపికైన 14 గ్రామాల్లో ప్రజల అవసరాలను గుర్తించి యాక్షన్ ఇవ్వాలని మాస్టర్ ట్రైనర్స్ ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, డి. ఇ గౌతమి, ఏ. ఇ సీతారాంనాయక్, సిడిపిఓ సుజాత సచివాలయం ఉద్యోగులకు సూచించారు. ఆదికర్మయోగిపై సచివాలయ ఉద్యోగులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగింది. మండలంలో శరభవరం, కింద్ర, లాగరాయి, కొండపల్లి, బడద నాంపల్లి, సింగంపల్లి, దొనేలపాలెం, వాతంగి, కరుదేవపాలెం, చెరుకుంపాలెం, బోర్నగూడెం, ఊర్లకులపాడు, బలిజిపాడు గ్రామాల్లో రహదారులు, త్రాగునీరు, విద్య, వైద్యం, గృహాలు ఇలా ప్రజలకు కావాల్సిన అవసరాలపై ప్లాన్ ఇవ్వాలని ఎంపిడిఓ అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, డి. ఇ. గౌతమి, సీతారాంనాయక్, సిడిపిఓ సుజాత, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్స్, వెల్ఫేర్ అసిస్టెంట్స్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, ఏ. ఎన్. యం లు, ఐ. సి. డి ఎస్. సూపర్ వైజర్స్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు మాదకద్రవ్యాలు మత్తు పానీయాలు వల్ల కలిగే అనార్థాల అవగాహన

**పాడేరు,ఆగస్టు25, ప్రభాతవార్త**




పాడేరుప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈగల్ క్లబ్ స్టేట్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదకద్రవ్యాలు మత్తు పానీయాలు వల్ల కలిగే అనార్థాల గురించి అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. పాదకద్రవ్యాలు పానీయాలకు దూరంగా ఉండి యువత ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ దేశ నిర్మాణంలో పాలుపంచుకోవాలని, చక్కగా చదువుకొని ఉద్యోగ అవకాశాల గురించి ప్రయత్నం చేయాలని ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ కళ్యాణి కోరారు. అల్లూరి జిల్లా గంజాయి రహిత, జిల్లాగా నిలిపేందుకు జిల్లా వాసులందరూ ముఖ్యంగా యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ ఈగల్ క్లబ్ రాష్ట్ర సభ్యులుధనుంజయ నాయుడు, శివ శంకర్ నాయక్ పాల్గొన్నారు. మరియు కళాశాల ఏజీఎంఓ రసాయన శాస్త్ర అధ్యాపకురాలు చీపురు రమాదేవి, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెదబయలు పిఎసిఎస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నరంజి ప్రసాద్

**పాడేరు, ఆగస్టు 25, ప్రభాతవార్త**



పెదబయలు మండలం కేంద్రంలో ఈరోజు మండల పిఎసిఎస్ చైర్మన్ నరేంద్ర ప్రసాద్ బాధ్యతల స్వీకరణ సందర్భంగా ముఖ్య అతిథిగా పాడేరు డివిజన్ టిడిపి నాయకులు దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి పాల్గొని దుస్సాల్వ కప్పి కండువ వేసి పూలదండతో ఘన సన్మానం చేశారు అనంతరం కాని పాండురంగ స్వామి మాట్లాడుతూ నరంజి ప్రసాద్ కు పిఎసిఎస్ పెదబయలు మండల చైర్మన్ ఇవ్వడం పిఎసిఎస్ సభ్యులుగా కోటి, లక్ష్మణులను పదవులు ఇవ్వడం ఎంతో సంతోషదాయకమని పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన వ్యక్తికి నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ గుర్తించి పిఎసిఎస్ చైర్మన్ గా ఇవ్వడం మంచి పరిణామంగా భావిస్తూ ఈ పదవికి వన్నె తెచ్చే విధంగా ప్రజలకు మేలు చేకూర్చే విధంగా అధికంగా సభ్యులుగా చేర్చుకొని రైతులకు వ్యవసాయ రుణాలు తోడ్పాటును కల్పిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి అన్ని విధాల సహకారాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటూ ప్రజాసేవలో మంచి గుర్తింపు తెచ్చుకొని ఏమని పిఎసిఎస్ సంఘ అభ్యున్నతికి కృషి చేయాలని ఆధ్వర్యంలో సంస్థ అభివృద్ధికి కృషి చేసి ఇలాంటి పదవులు మరెన్నో అధిరోహించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పెదబయలు మండల అధ్యక్షులు వేచంగి కొండయ్య, మాజీ అధ్యక్షురాలు సికారి సుకుమారి, వైస్ ఎంపిపి సోనే, టిడిపి నాయకులు దన్ను, రాజారావు, అచ్చిబాబు, సుబ్బారావు, చంద్రుపడాల్, తిరుపతి, లైకోన్, పృధ్వీరాజ్, మురళి పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు సమర్దవంతంగా అమలు చేయండి

### - దిశ కమిటి అధ్యక్షురాలు ఎం.పి. గుమ్మా తనూజా రాణి

**పాడేరు, ఆగస్టు 25, ప్రభాతవార్త**




గిరిజనాభివృద్దే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు సమర్ధవంతంగా అమలు చేయాలని దిశ కమిటి అధ్యక్షురాలు అరకు పార్లమెంటు సభ్యురాలు గుమ్మా తనూజా రాణి అన్నారు. గిరిజన ప్రాంతంల పని చేయడం అధికారులు అదృష్టంగా భావించాలన్నారు. అంకితభావంతో పనిచేయాలని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై గిరిజనులకు అవగాహన కల్పించాలని చెప్పారు. సోమ వారం ఐటిడిఏ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటి (దిశ) సమావేశం నిర్వహించారు. గత మూడు నెలలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వ్యవసాయం, పశు సంవర్ధకశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖలో పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుపై సమీక్షించారు. పథకాలు అమలు పై ప్రజా ఎంపిపిలు, జిల్లా అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. పథకాలు అమలులో ప్రజా ప్రతినిధులు నుండి ఫిర్యాదులు వస్తున్నాయ న్నారు. కాఫీ రైతులకు అందిస్తున్న ఉపకరణాలపై ఆరా తీసారు. డ్రోన్ల గురించి ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించాలని సూచిం చారు. రూ.10 లక్షల విలువైన డ్రోన్లను రూ.8 లక్షల రాయితీ పై ప్రభుత్వం అందిస్తోందని డ్రోన్లపై రైతులను చైతన్యం చేయాలని పేర్కొన్నారు. ఏజెన్సీకి దగ్గరలో కాఫీ పల్పింగ్ యూనిట్లు చేర్పాటు చేయాలని సూచించారు. సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. జాతీయ రహదారి విస్తరణలో ధ్వంసమైన చెక్ డ్యాంలు, తాగునీటి పైపులైన్లు మరమ్మతులు ఎప్పటి లోగా పూర్తి చేస్తారని నేషనల్ హైవే అధికారులను అడిగి తెలుసు కున్నారు. అన్ని రంగాలలో జిల్లాను అభివృద్ధి చేయడానికి కృషి జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాను ప్రణాళికాబద్ధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేసి జిల్లాను అన్ని రంగాలలో అభివృధివృద్ధి చేయడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. పాఠశాల భవనాలు లేని 373 పాఠశాలలకు రూ.45 కోట్లను రాష్ట్ర ప్రభుత్వ మంజూరు చేసిందన్నారు. చింతపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి రూ.7 కోట్ల మంజూరయ్యాయని తెలియజేసారు. వ్యవసాయ ఉపకరణాలు లబ్దిదారులకు పంపిణీ చేసేటప్పుడు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో చర్చించి అవస రమై ఉపకరణాలు పంపిణీ చేయాలని సూచించారు. అవసరమైన స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలని జాతీయ రహదారుల అధికారులకు సూచించారు. జాతీయ రహదారిపై పశులు సంచరించడవలన ప్రమాదాలు జరుగుతున్నాయని నివారణ చర్యలు చేపట్టాలని పశువుల యజమానులకు జరిమానా విధించాలని పంచాయతీ శాఖ అధికారులకు సూచించారు. గిరిజన రైతులకు ఉపయోగా పడే వ్యవసాయ ఉప కరణాలు పంపిణీ చేయాలని సూచించారు జిల్లా అభివృ ద్ధికి కేంద్ర ప్రభుత్వ 60 శాతం నిధులు, రాష్ట్ర ప్రభుత్వ 40 శాతం నిధులు మంజూరు చేస్తున్నాయని అన్నారు. నిధులును సక్రమంగా ఖర్చు చేసి అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. మహిళా సంఘాలతో రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. రైతు ఉత్పత్తిదారు సంఘాలకు బ్యాంకు లింకేజీ అందించి వ్యవసాయాభివృద్ధిక కృషి చేయాలని స్పష్టం చేసారు. మండల స్థాయి అధికారులు మండల సర్వసభ్య సమావేశాలకు హాజరు కావడంలేదని పలువురు ఎపిపిలు కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. మండల సర్వసభ్య సమావేశాలకు హాజరు కాని మండల స్థాయి అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా పరిషత్ అధ్యక్షురాలు జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు చేయాలని చెప్పారు. పవర్ టిల్లర్లు, పవర్ వీడర్ల వంటి వ్యవసాయ ఉపకరణాలను రైతులకు వ్యక్తిగతంగా అందించాలని సూచించారు. ఎకలవ్య మోడల్ రెసిడెన్సియల్ పాఠశాలలకు మోలిక సదుపాయాలు, సమకూర్చాలని చెప్పారు. తాగునీటి వసతుల.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, సబ్కలెక్టర్ శౌర్యమన్ పటేల్, అరకు శాసన సభ్యులు రేగం మత్స్యలింగం, పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు జిల్లా పరిషత్ సి. ఇ. ఓ .పి.నారాయణ మూర్తి, డి ఆర్ డిఏపిడి వి. మురళి, డ్వమా పిడి డా. విద్యాసాగర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి. విశ్వేశ్వర నాయుడు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్, సిపి ఓ పి. ప్రసాద్ 5, విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీ రావు, సర్వ శిక్ష ఎపిసి స్వామినాయుడు, చింతపల్లి ఎంపిపి కె. అనూషా, హుకుంపేట ఎంపిపి రాజబాబు, రంపచోడవరం, రాజవొమ్మంగి ఎపిపిలు శ్రీదేవి, వెంకట లక్ష్మీతదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలు తొలగించడానికి ప్రత్యేక చర్యలు

**రంపచోడవరం, ఆగస్టు 25, ప్రభాతవార్త**



ఏజెన్సీలో 1/70 అమలు చేసే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌తో, రోడ్డు భవనాల శాఖ ఇంజనీర్లతో, పంచాయతీరాజ్ ఇంజనీర్లతో, తహసిల్దార్ తో 1/70 అమలు చేసే విధంగా రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, ఏపీవో జనరల్ డిఎన్వి రమణ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలో 1/70 చట్టం నిబంధన ప్రకారం అమలుపరిచే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ నెల 26వ తారీకు నుండి సెప్టెంబర్ నెల రెండో తారీకు వరకు అక్రమ కట్టడాలు నివారించే విధంగా కార్యాలయాల పని రోజులలో ఉదయం 9: 30 గంటల నుండి 11:30 గంటల వరకు వారం రోజులపాటు గిరిజన సంఘాలు, గిరిజన ప్రతినిధులు పాత్రికేయ మిత్రులు తదితరుల నుంచి అక్రమ కట్టడాల నివారణకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి తదుపరి చర్యలు నిబంధన ప్రకారం చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏజెన్సీ ఏడు మండలాల్లోని గిరిజన ప్రాంతంలో అక్రమ కట్టడాలు నిర్మూలించే విధంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది 1/70 చట్టానికి అనుగుణంగా పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి. అంబేద్కర్, తహసిల్దార్ బాలాజీ, డిఇ పి.వెంకటరమణ, ఏఈ ప్రదీప్ పాల్గొన్నారు.

## 35 పాఠశాలల నుండి 50 మంది విద్యార్థులు ఎంపిక

**రంపచోడవరం, ఆగస్టు 25, ప్రభాతవార్త**



ఏజెన్సీలో గిరిజన పాఠశాలలలో చదువుతున్న 50 మంది బాల బాలికలను ఎంపిక చేసి సూపర్ 50 ప్రోగ్రాం ద్వారా ప్రత్యేక క్లాసులు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం స్థానిక గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో సూపర్ 50 ప్రోగ్రాం ద్వారా ఎంపిక చేసే విద్యార్థులకు రిటర్న్ టెస్ట్ కార్యక్రమాన్ని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా.సింహాచలం మాట్లాడుతూ సూపర్ 50 ప్రోగ్రాం ద్వారా ఎంపిక చేసే విధంగా 35 పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఈ ప్రోగ్రాం ద్వారా ఎంపిక చేయుటకు 255 మంది బాల బాలికలకు రిటర్న్ టెస్ట్ నిర్వహించడం జరిగిందని ఈ రిటర్న్ టెస్ట్ లో మంచి మార్కులతో పాసైన 50 మంది బాల బాలికలను ఎంపిక చేసి బాలికలకు రంపచోడవరం మండలం కే ఎర్రంపాలెం గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో అదేవిధంగా బాలురకు దేవరపల్లి గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేకమైన విద్యను బోధించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. సూపర్ ఫిఫ్టీ ప్రోగ్రాం ద్వారా బాగా చదువు తున్న బాల బాలికలకు ఇంటర్మీడియట్‌లో నచ్చిన సబ్జెక్టులలో చదువుకునే విధంగా ఈ ప్రోగ్రాం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారులు కృష్ణమోహన్. నాగజ్యోతి,మండల విద్యాశాఖ అధికారి రమేష్, డిప్యూటీ డైరెక్టర్ వారి కార్యాలయ సూపరెంట్ బి. కిషోర్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాడేరుప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవాపథకం

**పాడేరు, ప్రభాతవార్త**

క్లైమేట్ యాక్షన్ టీం యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు, సంయుక్తంగా ప్లాస్టిక్ నివారణ పై అవగాహన ర్యాలీని సోమవారం నిర్వహించారు. ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయి జెండా ఊపి ప్రారంభించారు. దీనిలో భాగంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తగ్గించండి రోజువారి జీవితంలో ప్లాస్టిక్ వాడకాన్ని, పరిమితం చేయండి లేదా తగ్గించండి అని సూచించారు. అలాగే వాలంటీర్లు అందరూ దత్తత గ్రామాలలో పర్యావరణం పై అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్, జి గౌరీ శంకర్రావు, క్లైమేట్ యాక్షన్ టీం కోఆర్డినేటర్, జి దామోదర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ ఉత్పత్తులను ఇతర ఉపయోగపడే, ఉత్పత్తులలో రీసైకిల్ చేయాలి. ఇది వివిధ ప్లాస్టిక్ ఉత్పత్తుల ను తయారు చేయడానికి అవసరమైన ముడి ప్లాస్టిక్ తయారీకి డిమాండును తగ్గిస్తుంది. నీటి కాలుష్యం, గాలి కాలుష్యం, సింగల్ యూస్ ప్లాస్టిక్, వ్యర్థాల తొలగింపు పై అంశాలపై ప్రజలలో అవగాహన కల్పించాలని తెలియజేశారు. మట్టి వినాయకుని పూజించండి, పర్యావరణాన్ని రక్షించండి అని. కళాశాల నుండి పాడేరు మెయిన్ రోడ్డు మీదగా ప్లకార్డ్స్ తో అవగాహన ర్యాలీని నిర్వహించారు. పాత బస్టాండ్, జంక్షన్ దగ్గర విద్యార్థిని విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు విరివిగా పాల్గొన్నారు.




## చొంపి రహదారిలో పాడైపోయిన పాలు ప్యాకెట్లు తొలగింపు

### - బ్లీచింగ్ జల్లి వ్యాధుల ప్రబలకుండా చర్యలు

**అరకులోయ, ఆగస్టు 25, ప్రభాతవార్త**



అరకులోయ మండలంలోని చొంపి రహదారి లో పారబోసిన పాడైపోయిన అంగన్వాడి పాలు ప్యాకెట్లను ఐసిడిఎస్ అధికారులు తొలగించారు. చొంపి రహదారిలో పాడైపోయిన అంగన్వాడి పాలు ప్యాకెట్లు అన్న శీర్షికన ప్రభాతవార్త లో ఇటీవల ప్రచురితమైన సంగతి విధితమే. దీనికి స్పందించిన ఐసీడీఎస్ పిఓ సోమవారం పాడైపోయిన పాలు ప్యాకెట్లను తొలగింపు దిశగా చర్యలు చేపట్టారు. అలాగే ఆ ప్రాంతమంతా బ్లీచింగ్ జల్లి వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. కాగా ఐసిడిఎస్ పిఓ సకాలంలో స్పందించి చొంపి రహదారి లో పారబోసిన పాలు ప్యాకెట్లను తొలగించి, వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు . ఇదిలా ఉండగా భవిష్యత్తులో ఇటువంటి సంఘటన పునరావృతం కాకుండా ఐసిడిఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు పేర్కొంటున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన గుత్తేదారుడు, అతనికి సిబ్బందిపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## రైతులకు అటవీ జాతి మొక్కలు పంపిణీ...

**ఎటపాక: ఆగస్టు 25, ప్రభాతవార్త**



ఐటీసీ బంగారు భవిష్యత్తు వారి సహకారంతో సొసైటీ ఫర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ వారి అధ్వర్యంలో ఎటపాక మండలం బుట్టయిగూడెం గ్రామంలో రైతులకు పండ్ల మొక్కలు, అడవి జాతి మొక్కలను రైతులకు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీడీఓ ఎం శ్రీనివాస్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సతీష్ బుచ్చి రాజు ఐటీసీ బంగారు భవిష్యత్తు మేనేజర్ సాగర్ సొసైటీ ఫర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణ కిశోర్ సంస్థ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ దుర్గాప్రసాద్

**ఏటపాక, ఆగస్టు 25, ప్రభాతవార్త**



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నెల్లి పాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్ సోమవారం పత్రిక ప్రకటన లో తెలిపారు.వర్షాకాలం కారణంగా అంటు వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున గ్రామీణ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని అలాగే వ్యతులు పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు.వేడి పదార్థాలు మాత్రమే తీసుకోవాలి అని కాచి చల్లార్చిన నీరు త్రాగాలి అని లేకపోతే టైఫాయిడ్ మలేరియా వంటి జ్వరాల తో పాటు వాంతులు విరేచనాలు వంటి వ్యాధులు వస్తాయి అని అన్నారు.ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అలాగే మురికి నీరు నిల్వ లేకుండా చూడాలి అని అన్నారు.ఖాళీ టైరులు ,వస్తువుల్లో మురికి గుంటల్లో నీరు నిల్వ లేకుండా చూడాలి అని లేనియెడల దోమ లార్వలు వృద్ధి చెంది క్రమేపీ దోమలు పెరుగుతాయి అని పేర్కొన్నారు. అందు వల్లన వాటి లో నీరు నిల్వ లేకుండా చూడాలి అని అన్నారు.మురికి నీరు నిల్వ ఉన్న చోట వేస్ట్ ఆయిల్ పోయాలి అని అన్నారు. అలాగే క్లోరిన్ ట్యాబ్లెట్ పంపిణీ చేయడం జరిగింది అని పేర్కొన్నారు. ముఖ్యంగా దోమ తెరలు అందరు తప్పక వాడాలి అని వ్యక్తి గత పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలి సూచించారు.

## నేత్రదానం చేసిన జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**పాడేరు, ఆగస్టు 25, ప్రభాతవార్త**



పలువురికి ఆదర్శంగా నిలుస్తూ జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ నేత్రదానం చేసారు. జిల్లా కలెక్టర్తో పాటు అరకు పార్లమెంటు సభ్యురాలు గుమ్మా తనూజా రాణి, జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, జిల్లా వైద్యా ఆరోగ్య శాఖాధికారి డా. టి. విశ్వేశ్వర నాయుడు నేత్రదాన పత్రాలపై సంతకాలు చేసి జిల్లా వైద్యారోగ్య శాఖాధికారికి అందజేసారు. 40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవ గోడ పత్రికను ఆవిష్కరించారు. టిబి వ్యాదిగ్రస్తులకు వైద్య సేవలకు టోల్ ఫ్రీ నంబరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25 నుండి సెప్టెంబరు 8 తేదీ వరకు జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు జరుగుతున్నాయన్నారు. మరణించిన అనంతరం మీకిష్టమైన వ్యక్తికి కళ్లదానం చేయాలని కోరారు. ప్రతీ ఒక్కరూ నేత్రదానం చేసి మరొకరి కంటి చూపును అందించాలన్నారు. టిబి వ్యైద్య సేవలకు 08935294080 నంబరు కు ఫోన్ చేసి వైద్య సేవలు పొందాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, సబ్కలెక్టర్ శౌర్యమన్ పటేల్, అరకు శాసన సభ్యులు రేగం మత్స్యలింగం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. టి. విశ్వేశ్వర నాయుడు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## నిబంధనలు అతిక్రమిస్తే నిర్వాహకులపై చర్యలు తప్పవు.. ఎస్ఐ ఎల్ దామోదర్ రావు



చీపురుపల్లి ఆగస్టు 25 ప్రభాతవార్త

వినాయక చవితి సందర్భంగా వీధులు వారిగా ఏర్పాటు చేస్తున్న వినాయక మండపాల నిర్వహణలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ నిబంధనలను నిర్వాహకులు కచ్చితంగా పాటించాలని చీపురుపల్లి ఎస్సై దామోదర్ రావు అన్నారు. సోమవారం నాడు ఆయన చీపురుపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ నిబంధనలో అతిక్రమిస్తే నిర్వాహకుల పైన చర్యలు తప్పు అని ముందస్తుగా కమిటీ సభ్యులు పోలీసులు వద్ద బైండోవర్ కావాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సింగల్ విండో విధానంతో కమిటీ నిర్వాహకులు లాగిన్ అయిన తరువాత అన్ని రకాల అనుమతులు తీసుకోవాలన్నారు.

## చురుకుగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



గరివిడి ఆగస్టు,25 ప్రభాత వార్త

మండలంలో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం చురుకుగా సాగుతోంది. మండలానికి 20 వేల,855 కార్డులు మంజూరు కావాల్సి ఉండగా, 22 వేల 62 స్మార్ట్ కార్డులు మంజూరు అయ్యాయి. తదుపరి జాబితాలో మిగతా రేషన్ కార్డులు మంజూరు కానున్నాయని సిఎస్‌డిటి డివి రవి శంకర్ తెలిపారు. కాగా కొత్త స్మార్ట్ కార్డులను నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సచివాలయం, రెవెన్యూ సిబ్బంది పంపిణీ చేపట్టారు.

## ఇందుమూలంగా పోలీస్ శాఖ హెచ్చరికలు : టౌన్ సీఐ



సాలూరు, ఆగస్ట్ 25, ప్రభాతవార్త

ఈనెల 27 తేదీన జరగబోవు వినాయకచవితి సందర్భంగా పలు వీధుల్లో ఏర్పాటు చేస్తున్న మండపాలకు కమిటీవారు తప్పనిసరిగా టౌన్ పోలీస్ స్టేషన్ కు వచ్చి అనుమతి తీసుకోవాలని పట్టణంలో ఆటో ఎనౌన్స్మెంట్ ద్వారా సిఐ అప్పలనాయుడు తెలియజేశారు. గణేష్ విగ్రహం ప్రతిష్టించే మండపం ప్రదేశం ఇంకా కమిటీ సభ్యులు పేర్లు అలాగే అనుపు నిమజ్జనం చేసిన తేదీ తప్పనిసరిగా కమిటీవారు ముందుస్తుగా పూర్తి సమాచారం ఇవ్వాలన్నారు. .

## క్యూఆర్ కోడ్ ఆధారిత రేషన్ కార్డ్ పంపిణీ



బొబ్బిలి ఆగస్టు 25 ప్రభాతవార్త

మోసాలకు తావు లేకుండా క్యూఆర్ కోడ్ ఆధారిత రేషన్ కార్డులు పంపిణీ జరుగుతుందని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే రంగారావు అన్నారు. సోమవారం స్థానిక కళాభారతి ఆడిటోరియంలో నాలుగు మండలాలకు చెందిన తాసిల్దార్లు జీఎస్టీతో పాటు రేషన్ కార్డు దారులతో సమావేశం ఏర్పాటు చేశారు. క్యూఆర్ కోడ్ తో అనుసంధానం చేసి ఉన్న కార్డును వినియోగదారులకు పంపిణీ చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీను సి ఎస్ డి టి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 20లీటర్ల నాటుసారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



కురుపాం, ఆగస్ట్25 ప్రభాతవార్త

నాటుసారా తరలిస్తున్న వ్యక్తిని పట్టుకొని అరెస్ట్ చేసినట్లు నిలకంఠాపురం ఎస్ ఐ నీలకంఠరావు చెప్పారు. సోమవారం కురుపాం మండలం మొండెంఖల్లు గ్రామ శివారులో ఎస్సై నీలకంఠరావు ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. జి చంద్రశేఖర్ 20 లీటర్ల నాటు సారాతో పట్టు పడ్డాడు అని అన్నారు.అతని వద్దనున్న సారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని ఎస్ఐ తెలిపారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## మట్టి వినాయక ప్రతిమలతోనే పర్యావరణ పరిరక్షణ

**విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, బంగార్రాజు**

నెల్లిమర్ల, ఆగస్టు 25, ప్రభాతవార్త



మట్టి వినాయక ప్రతిమల వినియోగంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని విజయనగరం పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. రామతీర్థం సేవా సంఘం అధ్యక్షుడు, విజయనగరం జైత్ర కన్స్ట్రక్షన్స్ అధినేత ఆల్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నెల్లిమర్ల రామతీర్థం జంక్షన్లో సోమవారం నిర్వహించిన మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి ఎంపీ అప్పలనాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మరో అతిథి, ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు తో కలిసి అప్పలనాయుడు తమ చేతుల మీదుగా స్థానికులకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. మాజీ ఎమ్ ఎల్ సి పాకలపాటి రఘువర్మ, టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడు సువ్వాడ రవి శేఖర్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లంక అప్పలనాయుడు, పార్టీ నాయకుడు బైరెడ్డి నాగేశ్వరరావు, కళ్యాణ్ చక్రవర్తి, మండల తెలుగు యువత అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, పార్టీ గంట్యాడ మండల కమిటీ అధ్యక్షుడు కొండపల్లి భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవికి తెలుగు భాష సేవా పురస్కారం...



చీపురుపల్లి ఆగస్టు 25 ప్రభాతవార్త..

విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం పెదనపల్లి క్లస్టర్ పరిధిలోని గొల్లల మూలగం పాఠశాలలోని ఉపాధ్యాయునీగా పని చేస్తున్న గంపా శ్రీదేవికి తెలుగు భాషా సేవా పురస్కారం లభించడం పట్ల పలు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయిని శ్రీదేవికి తెలుగు తేజం దక్కడం పట్ల మండలం లోని ఉపాధ్యాయులతో పాటు విద్యాశాఖ అధికారులు అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ మేరకు ఈనెల 31వ తేదీన శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరిగే అవార్డు ప్రధాన ఉత్సవంలో శ్రీదేవి పాల్గొని తెలుగుతేజం పురస్కారాన్ని అందుకోనున్నారు.

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు



గజపతినగరం, ఆగస్టు 25 (ప్రభాతవార్త)

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని తాసిల్దార్ బి.రత్నకుమార్ హెచ్చరించారు. సోమవారం శ్రీ సత్య ట్రేడర్స్, రైతు సేవ కేంద్రంలో యూరియా నిల్వలు , పంపిణీ విధానాన్ని తాసిల్దార్ ఆధ్వర్యంలో అధికారుల బృందం ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. ముఖ్యంగా అమ్మకం జరుగు విధానం, నిల్వలు, ధర వివరములు, బిల్లులు రాస్తున్నది.. లేనిది.. తనిఖీ చేసారు. యూరియా అమ్మకాలకు ఇతర ఉత్పత్తులను రైతులకు అంటకట్టవద్దని ఆదేశించారు. ఎమ్మార్పీ ధరను మించి అమ్మితే యూరియా నిల్వలు మొత్తం వ్యవసాయ స్వాధీనం చేసుకుని వారే రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్ శోభ, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కే., కిరణ్ కుమార్ నాయుడు వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వరుస దొంగతనాల దొంగ దొరికాడు



గజపతినగరం, ఆగస్టు 25 (ప్రభాతవార్త)

గజపతినగరం సిమెంట్ రోడ్ లో గల పలు కిరాణా దుకాణాల్లో వరుస దొంగతనాలకు పాల్పడిన దొంగ దొరికాడు. అయితే, ఆ దొంగ గజపతినగరంలోని మేదరవీధికి చెందిన వాడు కావడం విశేషం. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.ఏ.వి రమణ విలేకరులకు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 20, 21 తేదీల్లో సిమెంట్ రోడ్ లో గల పూసర్ల మల్లేష్, పూసర్ల బాలాజీ, పొంగుల సాంబమూర్తి కిరాణా దుకాణాల్లో చోరీ జరిగింది. ఈ వరుస దొంగతనాల్లో 14,500 నగదు, కొంత కిరణా సామాగ్రి చోరీకి గురైంది. అయితే ఈ కేసును దర్యాప్తు చేపట్టిన ఎస్సై కే. కిరణ్ కుమార్ నాయుడు అత్యంత వేగంగా కేసును ఛేదించారు. పట్టుబడిన దొంగ గ్రంధి హరిశంకర్ వద్ద నుంచి 14,100 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నారు. రిమాండ్ నిమిత్తం కోర్టుకి తరలించారు. ఈ సమావేశంలో ఎస్.ఐ కిరణ్ కుమార్ నాయుడు కూడా పాల్గొన్నారు.

## మట్టి వినాయక ప్రతిమల పంపిణీ



లక్కవరపుకోట, ఆగస్టు 25 (ప్రభాతవార్త)

మండలం లోని ఎల్ కోట తలారీ గ్రామ కేంద్రం గా పని చేస్తున్న చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మట్టి వియక ప్రతిమలను తలారి కొట్యాడ గ్రామాలలో కార్య దర్శి కొట్యాడ జడ్పీ హై స్కూల్ ఇంగ్లీష్ టీచర్ గుమ్మడి శ్రీనివాస రావు గుమ్మడి సత్యన్నారాయణ( సింగ పూర్) ఇతర సభ్యులు చేయూత లైబ్రరీ వద్ద ఉచితం గా పంపిణీ చేసారు.

## ఉమ్మడి విజయనగరం జిల్లాలో ప్రథమ స్థానం

**ఒకేసారి రెండు ఉద్యోగాలు -ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాలలో సత్తా చాటిన అనురాధ**



మక్కువ ఆగస్టు 25 ప్రభాతవార్త:

కంచేడు వలస గ్రామానికి చెందిన గవర అనూరాధ ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాలలో హిందీ విభాగంలో విజయనగరం ఉమ్మడి జిల్లాలో జిల్లా ప్రధమ స్థానంలో నిలిచి తన సత్తా చాటారు. అంతే కాకుండా పిజిటిలో 12వ ర్యాంకుతో ఒకే సారి రెండు ఉద్యోగాలు సాధించారు. తండ్రి గవర సత్యన్నారాయణ, తల్లి సావిత్రి సాధారణ రైతు కుటుంబం వీరి ప్రోత్సాహం, వెంకట భైరిపురం గ్రామానికి చెందిన హిందీ ఉపాధ్యాయులు మరడ శ్రీనివాసరావు శిష్యరికంలో శిక్షణ పొంది ఈమె అంచెలంచెలుగా ఎదిగారు. తన భర్త కొల్లి.సోమేశ్వరరావు కూడా హిందీ స్కూలు అసిస్టెంట్ కావడం వలన ప్రక్కనే వుండి హిందీ సబ్జెక్టు కు సంబంధించిన అనేక విషయాలును సులువుగా నేర్చుకునే అవకాశం లభించింది అని, అందరి ప్రోత్సహించడం వలన ఈ రేంకులు సాధించగలిగాని ఆమె తెలిపారు. ఫలితం సాధించిన ఆమెకు గురువు మరడ శ్రీనివాసరావు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి



నెల్లిమర్ల, ఆగస్టు 25, ప్రభాతవార్త

విద్యార్థులు మత్తు పదార్థాలకు, మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని నెల్లిమర్ల ఎస్సై బి గణేష్ సూచించారు. సంకల్పం కార్యక్రమంలో భాగంగా మాదిగ ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేక పోరాటం పై మండలంలోని సతివాడ జే టి ఎన్ ఎం కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు నెల్లిమర్ల పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఎస్ఐ బి. గణేష్ మాట్లాడారు. విద్యార్థులు పై వారి తల్లిదండ్రులు ఎన్నో కలలు ఆశలు పెట్టుకొని వారు గొప్పవారు కావాలని ఉద్దేశంతో చదువుకోవడానికి కాలేజీలకు పంపిస్తున్నారని, కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థి కూడా తమ తల్లిదండ్రులు ఆశయాలకు అనుగుణంగా చదువు మీద దృష్టి పెట్టి మంచి వ్యక్తులుగా మెలగాలని అన్నారు. ఎస్సై గణేష్ తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందివ్వాలి.. డిపిఎంఓ



కురుపాం, ఆగస్ట్25 ప్రభాతవార్త

కురుపాం మండలం మొండెంఖల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంన్ని జిల్లా ప్రోగ్రామ్ మోనిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ పి.ఎల్.రఘుకుమార్ సోమవారం సందర్శించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో ఉండాలి ఆయన అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి హాస్పిటల్లో ప్రజలకు అందుతున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. రికార్డులను తనిఖీ చేశారు. ఎంపిహెచ్ ఈఓ నాగేశ్వరరావు,హెల్త్ సూపర్వైజర్ సుగుణ,హెల్త్ అసిస్టెంట్ జె తిరుపతిరావు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో సర్పంచ్‌కి ప్రాధాన్యత ఇవ్వరా...



గరివిడి ఆగస్టు,25 ప్రభాతవార్త

ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కి ప్రాధాన్యత లభించక పోవడం పట్ల మండల లోని కోనూరు సర్పంచ్ బూడి శ్రీరాములు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు.రెవెన్యూ, సచివాలయ ఉద్యోగుల పంపిణీ చేసే సందర్భంలో సర్పంచ్ కి నామ మాత్రపు సమాచారం ఇవ్వక పోవడం పై ఆయన మండిపడ్డారు. స్మార్ట్ రేషన్ కార్డులు టీడీపీ నాయకులు ఇంటి వద్ద ఏవిధంగా పంపిణీ చేస్తారని ఆయన అధికారులని ప్రశ్నించారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో పైడిరాజుకు స్వర్ణ, కాంస్య పతకాలు

నెల్లిమర్ల, ఆగస్టు 25, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ స్టేట్ యోగా కాంపిటేషన్ -2025లో మండలంలోని కొండగుంపాం గ్రామానికి చెందిన యోగా సాధకుడు ఎన్. పైడిరాజు అద్భుత ప్రతిభ కనబరిచారు. 40-50 సంవత్సరాల వయస్సు విభాగంలో సీనియర్ సి హ్యాండ్ బ్యాలెన్స్, ట్విస్ట్ బాడీ ఇండివిడ్యువల్ విభాగాల్లో ఫస్ట్, థర్డ్ ప్లేసుల్లో నిలిచి స్వర్ణ, కాంస్య పతకాలు సాధించారు. ఆగస్టు 21 నుండి 24 వరకు తాడేపల్లిగూడెం ప్రత్తిపాడులో జరిగిన ఈ పోటీల్లో ఆయన విజయం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా, గ్రామ ప్రజలు పైడిరాజు ను అభినందించారు.

## బాల సాహిత్యంలో విద్యార్థినికి ప్రశంసా పత్రం



రామభద్రపురం, ఆగస్టు 25, ప్రభాతవార్త

రామభద్రపురం మండలం పరిషత్ ఉన్నత పాఠశాల రామభద్రపురానికి చెందినచెందిన 10వ తరగతి విద్యార్థిని "మామిడి వాసవి" వ్రాసిన కథకు గాను మాచిరాజు బాల సాహిత్యంట్రస్ట్-హైదరాబాద్ నుండి ప్రశంసా పత్రం లభించింది. ఈ విద్యార్థిని వ్రాసిన "దొరికిన దొంగ" చక్కని కథగా సంస్థగుర్తించింది. "చిరంజీవి వాసవి కవి, రచయిత, సోషల్ టీచర్ కె.దాలినాయుడు మాస్టర్ శిక్షణలోని మరిన్ని మంచి కలలు వ్రాయాలని ప్రధానోపాధ్యాయులు వి. గోపాలనాయుడు తెలిపారు. ఉపాధ్యాయులు ఆర్ ప్రభాకర్ రావు, శర్మ విద్యార్థినిని అభినందించారు.

## రేషన్ పంపిణీలో నూతన వ్యవస్థకు శ్రీకారం-ఎమ్మెల్యే కోళ్ల



శృంగవరపుకోట,ఆగస్టు25,ప్రభాతవార్త

రేషన్ సరుకుల పంపిణీలో నూతన వ్యవస్థకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు.సోమవారం ఎస్.కోటలోని గౌరీ శంకర్ కాలనీలో రేషన్ డిపో వద్ద స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ల ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈసందర్భంగా కోళ్ల మాట్లాడుతూ రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలు అరికట్టేందుకు స్మార్ట్ కార్డులు ప్రవేశ పెట్టి నూతన వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు.ఇక స్మార్ట్ రేషన్ కార్డు ఎన్టీఆర్ వైద్య సేవా,స్త్రీ శక్తి పథకాలకు కూడా ఉపయోగ పడతాయన్నారు. మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు జీఎస్. నాయుడు, రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్,తహశీల్దార్ శ్రీనువాసరావు, ఎంపీపీ ఎస్.సోమేశ్వం˝రావు, వైస్ ఎంపీపీ ఐ.సుధారాణి,సర్పంచ్ జి.సంతోషి కూమారి,పట్టణ అధ్యక్షుడు మల్లేశ్వరరావు,ఐటీడీపీ కార్యదర్శి సీహెచ్ కిరణ్ పలువురు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## గోవులు అక్రమంగా తలిస్తున్నవారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలి



కురుపాం, ఆగస్ట్25 ప్రభాతవార్త

హిందువులు పవిత్రంగా పూజించే గోమాతలను అక్రమంగా తలస్తున్నారని వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని బీజేపీ సీనియర్ నాయకుడు బోటు అనిల్ అన్నారు.సోమవారం ఆయన మాట్లాడుతూ అత్యంత కర్కసంగా గోవులను తరలించి చంపుతూ వాటి మాంసంతో వ్యాపారం చేస్తున్నారున్నారు. కురుపాం ,గుమ్మ లక్ష్మీపురం మండలల పరిసర ప్రాంతాల నుండి ప్రతిరోజు రాత్రి,పగలు తేడా లేకుండా తరలిస్తు పార్వతీపురం తీసుకువెళ్లి అమ్మేస్తున్నారన్నారు.

## మహిళల స్వీయ రక్షణపై అవగాహన



గరివిడి ఆగస్టు,25 ప్రభాతవార్త

మహిళలు, విద్యార్థినులు స్వీయ రక్షణపై గరివిడి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గరివిడి పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు పొలుబోతు రామారావు,దుర్గాసి అప్పన్న, గరివిడి ఎస్.ఐ. బి.లోకేశ్వర రావులు పాల్గొని స్వీయ రక్షణ పై పలు అంశాలు వివరించారు. మండలంలోని అన్ని పాఠశాలలకు చెందిన టీచర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మహిళలు, విద్యార్థినులు మార్షల్ ఆర్ట్స్‌లో తర్ఫీదు పొంది స్వీయ రక్షణ పొందాలని అధికారులు సూచించారు. గరివిడి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.నిర్మల,ఏ సత్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణం చోరీ కేసు నమోదు: ఎస్ ఐ



మక్కువ ఆగస్టు 25 ప్రభాతవార్త:

మండల కేంద్రం నాయుడు వైన్స్ లో శనివారం జరిగిన చోరీ జరిగిన సంఘటన స్థలాన్ని స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఎం వెంకటరమణ జిల్లా క్లూస్ టీమ్ తో కలిపి పరిశీలించారు. చోరీ జరిగిన ప్రదేశం వద్ద పరిశీలించి క్లూస్ ను సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## మట్టి వినాయక ప్రతిమల పంపిణీ



గజపతినగరంఔ ఆగస్టు 25 ప్రభాతవార్త

మట్టి వినాయక విగ్రహాలను పూజించి,పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కె.కిరణ్ కుమార్ నాయుడు అన్నారు.సోమవారం స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500 మట్టి వినాయక ప్రతిమలను ఎస్సై కే. కిరణ్ కుమార్ నాయుడు, ఆర్థోపెడిక్ వైద్యులు బి. సతీష్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సాయి కుమార్ ,రేవంత్, ప్రముఖ వైద్యులు బెజవాడ సతీష్,సభ్యులు కార్తీక్,నాయుడు,రామునాయుడు, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## దుకాణాల ఏర్పాటును నిలువరించండి



శృంగవరపుకోట,ఆగస్టు25, ప్రభాతవార్త

ఎస్.కోటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి కళాశాల గ్రౌండ్ వరకు ప్రహరీ గోడ ఆనుకుని ఎటువంటి దుకాణాలు ఏర్పాటు చేయవద్దని తగు చర్యలు తీసుకోవాలని పలు స్వచ్ఛంద సంస్థలు సామాజిక కార్యకర్తలు సోమవారం తహశీల్దార్ శ్రీనువాసరావుకు ఒక వినతిపత్రం అందజేశారు.పాఠశాల చైర్మన్ జె.నాగేశ్వరరావు,ప్రధాన ఉపాధ్యాయులు జగదీశ్వరావు ఓటరు అక్షరాస్యత వేదిక వ్యవస్థాపకుడు దొడ్డి సూర్యారావు పలువురు రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్ల,చింతలపేట గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

గుర్ల, ఆగస్టు 25ప్రభాత వార్త:



స్మార్ట్ రేషన్ కార్డులు సద్వినియోగం చేసుకో వాలని తాసిల్దార్ ఆదిలక్ష్మి తెలిపారు.సోమవారం గుర్ల గ్రామంలో తహసీల్దార్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. అలాగే చింతలపేట గ్రామంలో గూడెం పిఎసిఎస్ అధ్యక్షులు పిల్లా అప్పలనాయుడు కూడా చింతలపేట గ్రామంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. తాసిల్దార్ ఆదిలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ కార్డులు కొత్త విధానాన్ని అమలు చేయడం జరుగుతుందని ఈ నేపథ్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. గ్రామ సర్పంచ్ ప్రసాద్, ఎంపీటీసీ సీతారాం, మాజీ ఎంపీటీసీ కిలారి సూర్యనారాయణ, మాజీ సర్పంచ్సం పి అప్పల నాయుడు, కోరాడ చంద్రరావు, చింతపల్లి సత్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ పరీక్షల్లో రెండు కొలువులకు అర్హత సాధించిన శాంతిప్రియ

**డిఎస్సిలో ఎస్ సౌందర్యకు స్టేట్ రెండవ ర్యాంకు ఎస్ఆటిలో కలిశెట్టి నారాయణ రావుకు 40వ ర్యాంకు ఎస్ఆటిలో 92 మార్కులు సాధించిన ఏగిరెడ్డి శివప్రసాద్**



గరుగుబిల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త

ఉపాధ్యాయ అర్హత పరీక్షా ఫలితాలలో మండల కేంద్రం బిసి కాలనీకి చెందిన పిన్నింటి శాంతి ప్రియ రెండు కొలువులకు అర్హత సాధించారు. ఇదే కాలనీకి చెందిన కలిశెట్టి నారాయణరావు(కార్తీక్) ఎనిటిలో 89.03 మార్కులతో జిల్లాలో 41 ర్యాంకు సాధించారు. రెండు కొలువులు సాధించిన శాంతిప్రియ స్కూల్ అసిస్టెంట్ జీవశాస్త్రం విభాగంలో 80.92 మార్కు లతో ఉమ్మడి విజయనగరం జిల్లాలో 9వ ర్యాంకు సాధించారు. అదే విధంగా టిజీటి (జీవశాస్త్రం) జోన్లో 73.67 మార్కులతో 30వ ర్యాంకు సాధించ దం జరిగింది. ఈసందర్భంగా ఉపా ధ్యాయ అర్హత పరీక్షలో ఒకేసారి రెండు కొలువులకు అర్హత సాధించిన పిన్నింటి శాంతిప్రియ మాట్లాడుతూ భర్త ప్రైవేటు ఉద్యోగి అని ఆయనే కుటుంబ బాధ్యతలు చూసుకోవడంతో తాను కష్టపడి చదవడం జరిగింద న్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే వినాయక కమిటీ నిర్వాహకులపై చర్యలు తప్పవు.. ఎస్ఐ కె. సింహాచలం

బలిజిపేట ఆగస్టు 25 ప్రభాతవార్త..



వినాయక చతుర్థి సందర్భంగా పుర వీధులు వారిగా ఏర్పాటు చేస్తున్న వినాయక మండపాల నిర్వహణలో పార్వతిపురం మన్యం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ నిబంధనలను నిర్వాహకులు కచ్చితంగా పాటించాలని స్థానిక బలిజిపేట ఎస్సై సింహాచలం విలేకరుల సమావేశంలో తెలిపారు. అతిక్రమిస్తే నిర్వాహకుల పైన చట్టపరమైన చర్యలు తప్పు అని ముందస్తుగా కమిటీ సభ్యులు పోలీసులు వద్ద బైండోవర్ కావాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సింగల్ విండో విధానంతో కమిటీ నిర్వాహకులు లాగిన్ అయిన తరువాత అన్ని రకాల అనుమతులు తీసుకోవాలన్నారు. ఉత్సవాల నిర్వహణలో ప్రతి ఒక్కరూ మత సామ్రాస్యని పాటించి మండపాల వద్ద ఎటువంటి అలలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు, సాంస్కృతిక కార్యక్రమాల పేరుతో అశ్లీల ప్రదర్శనలు రికార్డింగ్ డాన్స్ వంటి వి ప్రదర్శిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మండపాల వద్ద ఏర్పాటు చేస్తున్న విద్యుత్ కాంతులకు సంబంధించి ఏటువంటి ప్రమాదాలు జరగకుండా అనుమతులు తీసుకొని ఏర్పాటు చేయాలన్నారు. డీజేలు బాణా సంచల వంటివి ఉత్సవాల్లో ఉపయోగించకూడదన్నారు నిమజ్జన సమయంలో విగ్రహాలను ఎక్కడ నిమజ్జనం చేస్తున్నది ముందస్తుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలి అన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులతో అక్రమాలకు అడ్డుకట్ట : ఏ.ఎం.సి చైర్మన్ గోపాలరాజు



గజపతినగరం, ఆగస్టు 25,ప్రభాతవార్త

ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన స్మార్ట్ రేషన్ కార్డుల విధానంతో రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని ఏఎంసి చైర్మన్ పి.వి.వి.గోపాలరాజు అన్నారు. సోమవారం మండలంలోని ఎం. వెంకటాపురం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా సరుకులు పొందే అవకాశం స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పొందవచ్చన్నారు. అనంతరం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి. రత్నకుమార్, విఆర్ఓ, డీలర్లు పాల్గొన్నారు.

## కౌన్సిల్ ఆమోదంతో షాపులకు మరమ్మతులు : మునిసిపల్ కమిషనర్ జి.శ్రీనివాసరాజు

పార్వతీపురం,ఆగస్టు 25, ప్రభాత్ వార్త



పురపాలక సంఘ షాపింగ్ కాంప్లెక్స్ లో పాడైన షాపులకు కౌన్సిల్ ఆమోదంతో మరమ్మతులు చేపడతామని మునిసిపల్ కమిషనర్ జి.శ్రీనివాసరాజు ఒక ప్రకటనలో తెలిపారు. పురపాలక సంఘ షాపింగ్ కాంప్లెక్స్ నందు నిర్మించిన 50 దుకాణాలలో లోపల భాగంలో కొన్ని షాపులు పాడైనట్లు గుర్తించామని,. వాటికి మరమ్మత్తులు చేయటానికి అంచనాలను తయారు చేసి కౌన్సిల్ ఆమోదం పొందినట్లు తెలిపారు. ఇ - ప్రొక్యూర్మెంట్ ద్వారా షాపుల మరమ్మతులకు టెండర్లు పిలిచి, కౌన్సిల్ ఆమోదంతో టెండరు ఖారురు చేసి పనులు చేపట్టడం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం : మెజిస్ట్రేట్ విజయ్ రాజ్‌కుమార్



గజపతినగరం, ఆగస్టు 25 (ప్రభాతవార్త)

బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని స్థానిక ఫస్ట్ క్లాస్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ ఏ .విజయ్ రాజ్ కుమార్ అన్నారు. సోమవారం మరుపల్లి వద్ద గల ఓలం కంపెనీలో ఉద్యోగులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని అర్హులైన లబ్ధిదారులు కోర్టును ఆశ్రయించి న్యాయం పొందవచ్చన్నారు. స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కె. కిరణ్ కుమార్ నాయుడు, న్యాయవాది పాల్గొన్నారు.

## విద్యార్థులు సామాజిక సేవ అలవర్చుకోవాలి



గుర్ల, ఆగస్టు 25ప్రభాతవార్త

విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవ అలవర్చుకోవాలని చింతలపేట, హెచ్ఎం గౌరీదేవి తెలిపారు. చింతలపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం లెప్రసి బాధితులకు బాధితుల కు రూ.5738 గుర్ల పాఠశాల విద్యార్థులు 5299 విరాళం అందించారు. ఈ మొత్తాన్ని లెప్రా సొసైటీ ఫండ్రైసింగ్ ఎక్సక్యూటివ్ లెంక రమణకు అందజేశారు. కుష్ఠువ్యాధి బాధితులకు ఉచితంగా ప్రత్యేక పాదరక్షలు, సెల్ఫ్ కేర్ కిట్లు, ఫిజియో థెరపీ సేవలు అందించనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా దాతలు నుండి విరాళాలు సేకరిస్తున్నట్లు చెప్పారు. గుర్ల హెచ్ ఎం ఉమా మహేష్ తదితర పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు ఉన్నారు.

## అరుకు పార్లమెంట్ను రెండు జిల్లాలుగా విభజించండి



కొమరాడ,ఆగస్టు 25 ప్రభాతవార్త

భౌగోళికంగా అరుకు పార్లమెంట్ విస్తరణం ఎక్కువగా ఉన్న కారణంగా పార్వతీపురం మన్యం జిల్లా కు ఒక అధ్యక్ష పదవి అల్లూరి సీతారామరాజు జిల్లాకు ఒక అధ్యక్షత పదవిని ఏర్పాటు చేయాలని కొమరాల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ ఉదయ శేఖర్ పాత్రుడు కోరారు ఈ మేరకు విశాఖపట్నంలో సోమవారం జరిగిన జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎన్నిక కు హాజరైన పార్టీ పరిశీలకులు విజయనగరం జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాసరావుకు వినతి పత్రాన్ని అందజేశారు

## సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లపై రోజు రోజుకీ భారం పెరుగుతుంది



లక్కవరపు కోటఆగస్టు 25 ప్రభాతవార్త

రాష్ట్రములోప్రభుత్వ సచివాలయాలలో వెల్ఫేర్ అసిస్టెంట్లు గా పని చేస్తున్న వారికి రోజు రోజు కీ పని భారం పెరిగి పోతుంది అని ఎ పథకం ప్రభుత్వం ప్రవేశ పెట్టినా దాని పర్యవేక్షణ భారం ప్రజలకు చేరవేసే బాధ్యత పూర్తి గా వెల్ఫేర్ ల పై ప్రభుత్వం జిల్లా అధికారులు అప్పగిస్తూ అన్నిటికి తామే బాధ్యులము అన్నట్టు మా పరిస్థితి ఉందని పెన్షన్ పంచె బాధ్యత పథకాల సర్వే బాధ్యత లే కాకుండా కొన్ని చోట్ల భి ఎల్ వో ల బాధ్యత ఇలా చెప్పు కుంటూ పోతే సచివాలయంలో ఇంకెవరు లేరు తామొక్కరమే వున్నాము అనేలా అన్ని పనులు తమకే అప్పగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## రైతులకు యూరియా పంపిణీ

దత్తిరాజేరు ఆగస్టు 25 ప్రభాతవార్త



మండలంలోని వి కృష్ణాపురం రైతు సేవా కేంద్రంలో సోమవారం రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి విమలా రాణి తాసిల్దార్ విజయభాస్కర్ పాల్గొని పరిశీలించారు రైతులకు సకాలంలో ఎరువులు అందించడం జరుగుతుందన్నారు రైతు సేవ కేంద్రానికి రెండో విడత యూరియా వచ్చిందన్నారు రైతులు ఎరువులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు పంపిణీ చేసిన రికార్డులు పరిశీలించారు వ్యవసాయ అధికారి అనురాధ వి ఏ ఏ పాల్గొన్నారు


ఉపముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కతో సమావేశమైన ఎంపి అసదుద్దీన్ ఒవైసి

# హైదరాబాద్‌లో ఇంటర్నెట్ సేవలు పునరుద్ధరించాలి : ఎంపి అసదుద్దీన్‌ఒవైసి

**హైదరాబాద్ (యాకుత్‌పుర), ఆగస్టు 25, ప్రభాతవార్త :** ఉపముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కను సోమవారం ఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఒవైసి కలిశారు. కొద్ది రోజులుగా హైదరాబాద్ నగరంలో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోవటంతో ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారని ఎంపి ఒవైసి.. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులు దృష్ట్యా నిలిచిపోయిన ఇంటర్నెట్ సేవలు వెంటనే పునరుద్ధరించాలని కోరారు. ఈ సమావేశంలో మలక్‌పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్‌బిన్ అబ్దుల్లా బలాలతోపాటు పలువురు పాల్గొన్నారు.

# కూరగాయలకు ఇతర రాష్ట్రాలే దిక్కు

## యేటా 19 లక్షల టన్నుల కొరత

## రాష్ట్ర అవసరాల్లో బయట నుండి 60 శాతం

## మహారాష్ట్ర క్యాలీఫ్లవర్, యుపి మిర్చి, జైపూర్ టమోట

## కొరత ఉన్న వాటిపై దృష్టి సారించని ఉద్యాన శాఖ

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వినియోగించే కూరగాయలకు సంబంధించి ఉద్యాన శాఖ వైఫల్యంతో ఇతర రాష్ట్రాలపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడింది. జనాభా అవసరాలకు తగినట్లుగా రాష్ట్రంలో కూరగాయల సాగు జరగడం లేదు. రాష్ట్రంలో కొరత ఉన్న కూరగాయలను ప్రోత్సహించి, వాటిని సాగు చేయించడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారు. ఫలితంగా రాష్ట్ర అవసరాల్లో 60 శాతం ఇతర రాష్ట్రాల నుండే దిగుమతి చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో కూరగాయల సాగు చేసేందుకు ప్రోత్సాహం లేక, తగిన సమాచారం, సలహాలు ఇచ్చేవారు లేక వాటి సాగు పట్ల రైతాంగం పెద్దగా ఆసక్తి చూపడం లేదు. చివరకు పచ్చిమిర్చికి కూడా ఇతర రాష్ట్రాలపై ఆధారపడాల్సిన అగత్యం ఏర్పడింది. రాష్ట్ర వ్యాప్తంగా 3.10 లక్షల ఎకరాల్లో కూరగాయల సాగు అవుతున్నట్లు ఉద్యాన శాఖ లెక్కలు వెల్లడిస్తున్నాయి. రాష్ట్రంలో ఏడాదికి 42 లక్షల టన్నుల కూరగాయలు అవసరం కాగా 23 లక్షల టన్నులు మాత్రమే సాగవుతోంది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 19 లక్షల టన్నుల కూరగాయల కొరత ఏర్పడుతోంది. ఫలితంగా పంటలు అధికంగా పండే తెలంగాణలో ప్రస్తుతం కాయగూరలు ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. వేసవిలో అన్ సీజన్‌లో 60 శాతం నుండి 70 శాతం కూరగాయలు ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి అవుతున్నాయి. సాగు ఎక్కువగా జరిగే అక్టోబరు నుండి మార్చి వరకూ మాత్రమే 50 శాతం కూరగాయలు దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలోనే మహారాష్ట్ర నుండి క్యాలీఫ్లవర్, రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ నుండి టమోటాలు, ఉత్తరప్రదేశ్ నుండి పచ్చిమిర్చి తెలంగాణ రాష్ట్రంలోకి వస్తోంది. శ్రీలంకలో సంక్షోభం కారణంగా ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి ఆ దేశానికి టమోటాలు, ఇతర కూరగాయలు సరఫరా అవుతుండడంతో తెలంగాణలో కూరగాయల ధరలు భారీగా పెరిగినట్లు మార్కెటింగ్ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇందులో భాగంగా జైపూర్ నుండి టమోటాలు, ఉత్తరప్రదేశ్‌లోని సంబాల్ మార్కెట్ నుండి పచ్చిమిర్చి, మహారాష్ట్ర నుండి క్యాలీఫ్లవర్ హైదరాదాబాద్‌తో సహా తెలంగాణలోని పలు పట్టణాలకు వచ్చినట్లు మార్కెటింగ్ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కూరగాయల ధరలు గత నెలతో పోలిస్తే చెప్పకోదగ్గ స్థాయిలో పెరిగాయి. నెల క్రితం కిలో 10 రూపాయలకు అమ్మిన టమోటా ప్రస్తుతం హైదరాబాద్‌లో క్వాలిటీని బట్టి 150 రూపాయలు పలుకుతోంది. బోడ కాకరకాయలు అయితే కిలో 400 రూపాయలు, మిర్చి 130 రూపాయలు, ఇక బీరకాయ, బెండకాయలు తదితర కూరగాయలు అన్నీ కిలోకు 60 రూపాయల పైబడి ధరలు పలుకుతున్నాయి. ఇక క్యాబేజీ విషయానికి వస్తే అన్ని రాష్ట్రాల నుండి హైదరాబాద్‌కు 1,650 క్వింటాళ్లు వస్తోంది. అయితే ఇటువంటి కూరగాయలను తెలంగాణలోనే పండించే అవకాశం ఉన్నా ఉద్యాన శాఖ నిర్లక్ష్యం కారణంగా ఇతర రాష్ట్రాలే దిక్కవుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డికే మద్దతు

## డిసెంబర్‌లో పార్టీ శతజయంతి వేడుకలు

## సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) కీలక నిర్ణయం తీసుకుంది. ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా ప్రకటించారు. సోమారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తప్పు చేస్తే ఏ ప్రభుత్వాన్ని అయినా నిలదీసే హక్కు ప్రజలకు, ప్రతిపక్షాలకు ఉంటుందన్నారు. భారత ఎన్నికల కమిషన్ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మగా మారిందని విమర్శించారు. కుల రాజకీయాలు, మత రాజకీయాలకు కేరాఫ్‌గా బిజెపి నిలిచిందని మండిపడ్డారు. ఓట్ల చోరీతో బిజెపి అధికారంలోకి రావడం చాలా అన్యాయమని.. ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి లేదన్నారు. ఈ ఏడాది డిసెంబర్‌లో సిపిఐ పార్టీ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించ నున్నట్టు తెలిపారు.

# ఎసిబి వలలో వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్

## రూ.25 వేలు లంచం తీసుకుంటూ దొరికిపోయిన వైనం

**చుంచుపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త:** ఫెర్టిలైజర్ షాపు యజమాని నుంచి లంచం తీసుకుంటూ వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఏసీబీ అదికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఏసీబీ డీఎస్పీ రమేష్ వెల్లడించారు. మండలంలోని విద్యానగర్ కాలనీలో ఉన్న వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నరసింహారావు ఇటీవల తనిఖీల్లో భాగం గా యూరియా అమ్మకాలకు సంబంధించి పాల్వంచ మండలంలోని ఉల్వ నూరులో ఉన్న ఫెర్టిలైజర్ షాపు సిబ్బం దిని మీ వద్ద ఎలాంటి లైసెన్సులు లేవని బెదిరించి రూ.50 వేలు ఇవ్వాలని డిమాం డ్ చేశారు. దీంతో వారు ఏసీబీని ఆశ్రయించారు. ఏసీబీ అధికారుల సూచనల మేరకు సంబంధిత వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌కు ఫోన్ చేసి తాము అంత ఇచ్చుకోలేమని చెప్పడంతో రూ.30 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఏసీబీ అధికారుల సూచనల మేరకు తాము రూ.25 వేలు ఇస్తామని చెప్పడంతో సదరు అధికారి ఒప్పుకున్నారు. దీంతో రూ.25 వేలు నగదును సదరు అదికారికి ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడులు చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.


ఎసిబికి పట్టుబడిన వ్యవసాయ అధికారి నరసింహారావు

# ఎస్సారెస్పీలోకి వారం రోజుల్లో 128.394 టిఎంసిల వరదనీరు

## 61.449 టిఎంసిలు బయటకు విడుదల చేసిన అధికారులు

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** ఉత్తర తెలంగాణ వరప్రదాయిని శ్రీరామసాగర్ జలాశయంపై ఎగువన మహారాష్ట్ర జైక్వాడ్ నుంచి బాబ్లీ వరకు అనేక ప్రాజెక్టులు నిర్మించి బేసిన్ బయటి ప్రాంతాలకు నీటిని తరలిస్తుండటంతో ప్రతియేడు ఎస్సారెస్పీకి నీరు వచ్చి చేరుతుందా లేదా అనే అనిశ్చితి నెల కొంటుంది. బాబ్లీ ప్రాజెక్టు గేట్లు సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ప్రతి యేడు జూలై 1న ఎత్తి అక్టోబర్ 29న దించి వేయాల్సి ఉంటుంది. అంతేకాదు మార్చి 1న బాబ్లీ గేట్లు ఎత్తి 0.6టిఎంసి నీటిని ఎస్సారెస్పీకి వదలాల్సి ఉంటుంది. ఈ సంత్సరం బాబ్లీ గేట్లు ఆనవాయితీగా ఎత్తినా కూడా ఆగస్టు రెండో వారం పెద్దగా నీరు వచ్చి చేరలేదు. మూడోవారం మహారాష్ట్రలో కురిసిన భారీ వర్షాల కారణంగా వరద ఎస్సారెస్పీలోకి పోటెత్తింది. వారం రోజుల్లోనే 128.394 టిఎంసిల నీటిని ఎస్సారెస్పీ ఒడిసిపట్టింది. అందులో 61.449 టిఎంసిల నీరు ఇందిరమ్మ ఫ్లడ్‌ఫ్లో, మిషన్‌భగీరథ, నిజామాబాద్, నిర్మల్ టిఎస్‌ఐడి పథకాలద్వారా, గుప్త లిఫ్ట్ ఇరిగేషన్, అనిసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్, లక్ష్మీ కెనాల్, కాకతీయ మెయిన్ కెనాల్, జల విద్యుత్ ఉత్పత్తి వంటి అవసరాలు తీర్చుకోవడానికి వినియోగించడంతో పాటు స్పిల్‌వే ద్వారా దిగువకు విడుదల చేసిన 34 టిఎంసిల నీరు శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వచ్చిచేరింది. శ్రీరామ సాగర్‌కు ప్రస్తుతం సోమవారం రాత్రి8గంటల వరకు ఎగువ నుంచి 30వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చిచేరుతోంది. అదే స్థాయిలో నీటిని బయటకు వదిలిపెడుతున్నారు. నీటిమట్టం 1090.90 ఫీట్ల ఎత్తులో 80టిఎంసిలనీరు ఇప్పు డు అందులో ఉంది. ఊష్ణోగ్రత పెరిగి పోవడంతో రోజుకు 666 క్యూసెక్కుల నీరు ఆవిరిగా వృధా అవుతోన్నది. జూరాల జలాశయానికి కూడా 3.88 లక్షల క్యూసెక్కుల వరదనీరు ఎగువన కర్ణాటక నుంచి ఆదివారం రాత్రి వరకు వచ్చిచేరింది.

# చంద్రబాబు, వైఎస్ హయాంలో హైదరాబాద్ అభివృద్ధి కుంటుపడలేదు

## ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** చంద్రబాబు, వైఎస్ ఉన్నప్పుడు కూడా హైదరాబాద్ అభివృద్ధి కుంటుపడలేదని, అదే హైదరాబాద్ అబివృద్ధిని అణగదొక్కో మీ కుటుంబం వాడుకొని ఆర్థికంగా ఎదిగిందని ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం గాంధీభవన్ ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌ను కెసిఆర్ కని పెట్టినట్లు కెటిఆర్ మాట్లాడుతున్నారని అన్నారు. కెటిఆర్‌కి తెలియక మాట్లాడుతున్నారా అర్థం కావడం లేదని అభిప్రా యపడ్డారు. కెసిఆర్ హయంలో నాలుగు ఫ్లై ఓవర్లు, దుర్గం చెరువు సెల్ఫ్ పాయింట్ తప్ప ఏం కాలేదని ఆయన చెప్పారు.బరాబర్ ఎన్నికలు పెడతాం 42 శాతం అంతేకాదు బిసి రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించారు. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ఎన్నికలు వెళ్ళే దమ్ము ఉందా అని అంటున్నారు. పదేళ్లలో 60 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారితే, అప్పుడు మీ దమ్ముకు దుమ్ము పట్టిందా? అని నిలదీశారు. హైదరాబాద్‌లో ఎక్కువ ఎమ్మెల్యేలు గెలిచినా పార్లమెంట్‌లో సున్న వచ్చింది. కంటోన్మెంట్‌లో మూడో స్థానం వచ్చింది. ప్రెస్‌మీట్ మూడు పూటలు పెట్టకపోతే మిమ్మల్ని ప్రజలు మర్చిపోతారనుకుంటున్నారు. హరీశ్‌రావు వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న ప్పుడు డెంగ్యూ మరణాల సంఖ్య ఎంత ఉంది. కేవలం రేవంత్‌రెడ్డి హయంలో మాత్రమే డెంగ్యూ వస్తుందన్నట్లు చెబుతున్నారని అన్నారు. బిసిపై బిజెపి, బిఆర్ఎస్ లకు చిత్తశుద్ధి ఉంటే 42శాతం పార్టీ పరంగా ఇస్తామని ప్రకటిం చండి. రేవంత్ రెడ్డికి బిజెపి ఎంపిలు కాపాడితే తెలంగాణ నంబర్ వన్ అయ్యేదని అన్నారు. మెట్రో ఫెజ్ 2 వచ్చేది. పది మంది ఎమ్మెల్యేలు ఏ పార్టీ లో ఉన్నారో చెప్పుకోవడం అనేది వాళ్ళ ఇండిజ్యుల్ కెపాసిటీ అని తెలిపారు. చంద్రబాబుకు ఇచ్చే ఇంపార్టెన్స్ బిజెపి ఎంపీలకు కేంద్రం ఇవ్వడం లేదు. తెలంగాణకు రావాల్సిన వాటాను గుజరాత్, ఎపికి కేంద్రం పంపుతుందని ఆవేదన చెందారు.



సోమవారం గాంధీభవన్ మాట్లాడుతున్న ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

### ఎంఎంటిఎస్‌తో భువనగిరి ప్రజల కష్టాలు తీరుతాయి

ఘట్కేసర్ నుండి యాదాద్రి భువనగిరి ఎంఎంటిఎస్ రైలు భూసేకరణ కోసం యాదాద్రి కలెక్టర్, మేడ్చల్ కలెక్టర్‌లు కృషిచేస్తున్నారని భువగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

ఎంపి చామల సికిందరాబాద్‌లోని రైల్ నిలయంలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవను కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీటిని త్వరితగతిన పనులు పూర్తి చేసి యాదాద్రికీ వచ్చే భక్తులకు, అప్ అండ్ డౌన్ కార్మికుల కష్టాలు తీరుతాయని ఆయన చెప్పారు.

# 'స్థానిక' ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధం చేయాలి

## సత్యాగ్రహ దీక్షలో ఎంపి ఆర్.కృష్ణయ్య

## మద్దతు తెలిపిన ఎంపి ఈటల రాజేందర్, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీమంత్రి శ్రీనివాసగౌడ్ తదితరులు


సత్యాగ్రహ దీక్షలో మాట్లాడుతున్న ఎంపి ఈటల రాజేందర్

**హైదరాబాద్(ధర్నాచౌక్), ఆగస్టు 25, ప్రభాతవార్త:** స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు చట్టబద్ధం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా ఆర్.కృష్ణయ్య చేపట్టిన సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈదీక్షకు మల్కా జిగిరి పార్లమెంట్ సభ్యు డు ఈటల రాజేందర్, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్, బీసీ కమీషన్ మాజీ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్, గువ్వల బాలరాజు, ఐఏఎస్ చిరంజీవులు తదితరులు హాజరై మద్దతు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బీసీలకు జనాభా ప్రకారం సమాన వాటా కావాలని డిమాండ్ చేశారు. 76 సంవత్స రాలుగా ముఖ్య మంత్రి, మంత్రి పదవులు కూడా మీరే తీసుకుంటున్నారని, మాకు కనీసం సర్పంచులు, కౌన్సిలర్లు కూడా వద్దా అని ప్రశ్నించారు. 42 శాతం రిజర్వేషన్లు అని హామీ ఇచ్చి, ఇప్పుడు పార్టీ పరంగా ఇస్తామని ప్రకటిస్తున్నారని, పార్టీల పరంగా మాకు భిక్షం వద్దని, 42శాతం రిజర్వేషన్ మా హక్కు, మా హక్కు మాకు కావాలని స్పష్టం చేశారు. ఈటెల రాజేందర్ మాట్లాడుతూ 42శాతం రిజర్వేషన్ల కోసం ఆర్.కృష్ణయ్య చేస్తున్న సత్యాగ్రహదీక్షకు సంపూర్ణంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాకమాటలు బందుపెట్టి, తక్షణమే 42శాతం రిజర్వేషన్లు అమలుచేసి, స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. ఎన్నికలలో ఓడిపోతామని భయంతో బీసీ సమస్య అడ్డుపెట్టుకుని అది తేలేవరకు ఎన్నికలు జరపమని మోసం చేసే ప్రయత్నం చేస్తే తెలంగాణ బీసీ సమాజం మిమ్మల్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఒక బీసీ ప్రధానమంత్రి, 27మంది ఓబీసీలను మంత్రులుగా చేయగలిగిన పార్టీ భారతీయజనతాపార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. ఉపరాష్ట్రపతి పదవిని కూడా ఓబీసీకి ఇచ్చి, సన్మానించుకున్న చరిత్ర మనకు తెలుసన్నారు. దీక్షా కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, నీల వెంకటేష్, లాల్‌కృష్ణ, వేముల రామకృష్ణ, బర్క కృష్ణ, రాజేందర్, బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్, దూదిమెట్ల బాలరాజ్, రాజారామ్‌యాదవ్, బి.ఎస్.రాములు తదితరులు పాల్గొన్నారు.

# అనాజ్‌పూర్ రైతులకు పట్టాదార్ పాసుపుస్తకాలు ఇవ్వాలి

## జాన్‌వెస్లీతోపాటు, రైతు నేతల అరెస్టును ఖండిస్తున్నాం: సిపిఎం రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా అనాజ్‌పూర్ రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు వెంటనే ఇవ్వాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అనాజ్‌పూర్ భూపోరాటం నేపథ్యంలో సోమవారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్య దర్శివర్గ సభ్యులు ఇ. నర్సింహా, రైతుసంఘం జిల్లా నాయకులు భాస్కర్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారని పార్టీ రాష్ట్ర కమిటీ మండిపడింది. సిపిఎం పార్టీ నాయకులతోపాటు సంబంధిత రైతులను పోలీసులు అక్రమంగా అరెస్టుచేసి పహడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని తీవ్రంగా ఖండి స్తున్నామని పార్టీ రాష్ట్ర ఆఫీస్ ఇన్‌ఛార్జ్ జె బాబురావు ఒక ప్రకటనలో తెలిపారు. అరెస్టు చేసిన అయిన వారిని తక్షణమే విడుదల చేసి, బాధిత రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చి, ప్రభుత్వ పథకాలన్నీ వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్‌మెట్ మండలం అనాజ్‌పూర్ రెవెన్యూ సర్వే నంబర్లు 274, 275, 276, 277, 278, 281లో 125 ఎకరాల సీలింగ్ భూమిని 125 మంది పేదలకు 1991 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం అసైన్డ్ చేసి, సర్టిఫికేట్లు, పట్టాదారు పాసుపుస్తకాలను జారీ చేసిందన్నారు. అట్టి భూములను నాటి నుండి నేటి వరకు రైతులు సాగు చేసుకుంటున్నారని.. కానీ ధరణి పోర్టల్ ఆన్‌లైన్‌లో రైతుల పేర్లు నమోదు చేయలేదన్నారు. ఇప్పటికీ ధరణి పాసుపుస్తకం ఇవ్వ లేదని.. దీంతో రైతు భరోసా, రైతుబీమా, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, బ్యాంకు లోన్లు రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చి న్యాయం చేయాలని బాధిత రైతులు గత ఎనిమిదేళ్ళుగా అనేకసార్లు జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దారును కలిసినా ఫలితం లేదన్నారు. ఈ నేపథ్యంలో సీపీఐ(ఎం) అబ్దుల్లాపూర్‌మెట్టు మండల కమిటీ బాధిత రైతులకు అండగా నిలబడిందని.. సోమవారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీతో పాటు, బాధిత రైతులు భూమి దగ్గరకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకుని వారిని అక్రమంగా అరెస్టులు చేశారని మండిపడ్డారు.

తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని బాధిత రైతులకు న్యాయం చేయాలని, అక్రమంగా అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# పోలీసు పహారా మధ్య ముగిసిన స్వాతి అంత్యక్రియలు

## మూసీలో లభ్యంకాని మృతురాలి శరీర భాగాలు

## మొండెంతోనే అంత్యక్రియలు పూర్తిచేసిన కుటుంబీకులు

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** భర్త చేతిలో అత్యంత దారుణంగా హత్యకు గురైన గర్భిణీ స్వాతి అంత్యక్రియలు సోమవారం వికారాబాద్ జిల్లా కామారెడ్డి గూడలో ముగిసాయి. తొలుత స్వాతి ముఖం, చేతులు, కాళ్ల వెతికి పూర్తి శరీరం అప్పగిస్తేనే అంత్యక్రియలు నిర్వహిస్తామని స్వాతి తల్లిదండ్రులు ఆందో ళనకు దిగారు. కానీ, భారీవర్షాల నేపథ్యంలో మూసీ ఉధృతంగా ప్రవహించ డంతో ఎంత గాలించినా శరీరభాగాలు లభ్యం కాకపోవడంతో పోలీసులు, గ్రామస్థులు వారిని అంత్యక్రియలు చేసేలా ఒప్పించారు. నిందితుడికి చట్ట ప్రకారం కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. గాంధీ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించాక స్వాతి మొండేన్ని కామారెడ్డిగూడకు తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. నిందితుడు మహేందర్‌రెడ్డి తీరుపై గ్రామస్థులు ఆగ్రహంతో మండిపడ్డారు. నిందితుడి ఇంటిముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలోకి మహేందర్ కుటుంబసభ్యులను రానివ్వమని తేల్చిచెప్పారు. పోలీసులు భారీగా మోహరించి, అంత్యక్రియలు పూర్తి చేయించారు. నిందితుడు మహేందర్‌రెడ్డి పెద్దసైకో అని, స్వాతితో తరచూ గొడవపడేవాడని స్వాతి సోదరి శ్వేత తెలిపింది. తన అక్కను అతికిరాతకంగా చంపిన వాడికి బతికే అర్హత లేదని, వెంటనే చంపేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. వాడు ఒకవేళ జైలు నుంచి విడుదలైతే తమ కుటుంబాన్ని కూడా అంతం చేస్తాడంటూ రోదించింది.

లేకపోతే మహేందర్‌రెడ్డిని తమకు అప్పగించాలని, మా అక్కను ఎలాగైతే చంపాడో వాడిని అలాగే చంపుతామని ఆవేదన వ్యక్తం చేసింది. స్వాతి హత్యకు కొద్దిరోజుల ముందు మహేందర్‌రెడ్డి తాను ఉండే హాస్టల్ దగ్గరికి వచ్చి కలిశాడని, ఈ విషయం స్వాతికి చెప్పొద్దని అన్నాడని చెప్పింది. అలాగే తాము గొడవ పడుతున్న విషయం గురించి అమ్మనాన్నలకు చెప్పొద్దని స్వాతి కూడా తనతో చెప్పినట్లు తెలిపింది. నిందితుడికి వెంటనే ఉరిశిక్ష విధించాలని పోలీసులను ప్రాధేయపడింది.

తన భార్య స్వాతిని హత్య చేసిన అనంతరం మృతదేహాన్ని మాయం చేసే ప్రయత్నంలో ఆమె శరీర భాగాలను ముక్కలు ముక్కలుగా రంపంతో కోసి ప్రతాపసింగారం వద్ద గల మూసీలో విసిరేశాడు నిందితుడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. జీహెచ్ఎంసీ, ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో సహాయంతో శరీర భాగాలను వెతికించారు. ఆదివారం పది కిలోమీటర్ల మేర గాలించిన అవి లభ్యం కాలేదు. ఈ క్రమంలో తిరిగి మళ్లీ సోమవారం మరోసారి డీఆర్ఎఫ్ బృందాలు బోట్ల సహాయంతో గాలించిన ఫలితం లేకుండా పోయిందని పోలీసులు పేర్కొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయం నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ఆర్‌టిసి బస్సు

## ఆర్‌టిసి ఎండి సజ్జనార్

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయమైన శంషాబాద్ విమానాశ్రయం నుంచి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశైలానికి ఆర్‌టిసి నేరుగా బస్సును నడపనుంది. ఈ సౌకర్యాన్ని భక్తులు ఉపయోగించుకోవాలని ఆర్‌టిసి ఎండి విసి సజ్జనార్ 'ఎక్స్' వేదికగా సూచించారు. శ్రీశైలం వెళ్లాలనుకునే భక్తుల సౌకర్యార్థం విమానాశ్రయానికి సమీపంలో ఉన్న ఆర్‌జిఐఎ క్రాస్ రోడ్స్ వద్ద కొత్తగా బోర్డింగ్ పాయింట్‌ను టిజిఎస్ ఆర్‌టిసి ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ఎయిర్‌పోర్ట్ నుంచి పుష్పక్ బస్సుల్లో సమీపంలో ఉన్న ఆర్‌జిఐఎ బోర్డింగ్ పాయింట్‌కి భక్తులు ప్రయాణించి.. అక్కడి నుంచి ఆర్‌టిసి బస్సుల్లో శ్రీశైలానికి వెళ్లొచ్చని తెలిపారు. ఈ బోర్డింగ్ పాయిం ట్ నుంచి ప్రతి 20 నిమిషాలకి ఒక బస్సు శ్రీశైలానికి అందుబాటులో ఉంటుందన్నారు. ఎయిర్‌పోర్ట్ నుంచి శ్రీశైలం వెళ్లే భక్తులు టిజిఎస్ఆర్‌టిసి బస్.ఇన్ వెబ్‌సైట్‌లోనూ ముందస్తు రిజర్వేషన్ చేసుకోవచ్చు.. రిజర్వేషన్ సమయంలో వారు ఆర్‌జిఐఎ క్రాస్‌రోడ్ బోర్డింగ్ పాయింట్‌ని ఎంచుకోవాలన్నారు. శ్రీశైలం వెళ్లే భక్తులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని టిజిఎస్ ఆర్‌టిసి కోరుతోందని సజ్జనార్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

# అడ్‌హాక్ కమిటీ యూరియా సరఫరాలో కేంద్ర వైఫల్యం

## కేటాయింపుల కోసం ఎంతకైనా పోరాడతాం

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బహిరంగ లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రాష్ట్రానికి యూరియా సరఫరా చేయడంలో కేంద్రం ఘోరంగా వైఫల్యం చెందిందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. ఇప్పటికే పాత నిల్వలతో కలుపుకొని 7.32 లక్షల టన్నుల యూరియాను రైతులకు అందించడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు సోమవారం రైతులకు బహిరంగ లేఖ విడుదల చేశారు. కేంద్ర అసమర్థతను రాష్ట్ర ప్రభుత్వంపై నెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇతర దేశాల నుంచి దిగుమతి కావల్సిన యూరియా నిలిచిపోవడం, దేశీయంగా డిమాండ్ కు తగ్గ ఉత్పత్తి లేక అన్ని రాష్ట్రాల్లోనూ యూరియా కొరత ఉందన్నారు. తెలంగాణకు కేంద్రం ఈ ఖరీఫ్ సీజన్‌లో 9.80 లక్షల టన్నుల యూరియా కేటాయింపు చేయగా, ఇందులో ఇప్పటి వరకు 5.72 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేసిందని చెప్పారు. ఇంకా 2.58 లక్షల టన్నుల యూరియా సరఫరా చేయలేదని, దీంతో డిమాండ్‌కు తగ్గట్టు నిల్వలులేక రాష్ట్రంలో ఇబ్బందులు తలెత్తాయని వివరించారు. దిగుమతి యూరియాలో ఇబ్బందులు తలెత్తుతాయని ముందే గ్రహించిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి స్వదేశీ యూరియానే కేటాయించాలని ఎన్నోసార్లు కోరినా పట్టించుకోలేదని తప్పుపట్టారు. యూరియా కొరతపై సొసైటీల వద్ద చెప్పులు క్యూ లైన్ లో పెట్టించడం, బర్త్ డే వేడుకలు పేరుతో బస్తా గిఫ్ట్ ఇచ్చినట్లు స్కిట్ లు చేయడం, మహిళలను క్యూ లో నిలబెట్టి కొరత ఉందని అసత్యాలు ప్రచారం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేసే దిగజారుడు రాజకీయానికి పాల్పడుతున్నారని పేర్కొన్నారు. కేంద్రం తరపున రాష్ట్ర రైతాంగానికి యూరియా సరఫరాలో జరిగిన ఆలస్యానికి చింతిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులకు కారణం ఎవరో రైతులు తెలుసుకోవాలని లేఖలో విజ్ఞప్తి చేశారు.



ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న మాజీమంత్రి హరీశ్‌రావు

# ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలి

## మాజీమంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్(ధర్నాచౌక్), ఆగస్టు 25, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆశావర్కర్లకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో బీఆర్‌టియూ అనుబంధ సంఘమైన తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల (ఆశా) సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిధిగా హాజరై హరీష్‌రావ్ మాట్లాడుతూ ఆనాడు ఎన్నికల సమయంలో మమ్మల్ని గెలిపించండి ఫిక్స్డ్ వేతనం 18వేలు ఇస్తామని ఆశా వర్కర్లకు కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ మాటలు నమ్మి, ఆశావర్కర్లు ఓట్లు వేసి గెలిపించారు కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీని అమలుచేయలేదని ఆరోపించారు. ఆశావర్కర్లు కేవలం రేవంత్‌రెడ్డి ఏమాట ఇచ్చారో ఆ మాటను నెరవేర్చండి అని అడుగుతున్నారు తప్ప గొంతెమ్మ కోర్కెలు కోరటం లేదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆశావర్కర్లకు ఇచ్చిన మాటలు నెరవేరుస్తారా లేక ఉద్యమించమంటారా అని ప్రశ్నించారు. సంఘం గౌరవాధ్యక్షులు, బీఆర్‌టియూ రాష్ట్ర అధ్యక్షులు జి.రాంబాబుయాదవ్ మాట్లాడుతూ ఆశాల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. ధర్నా కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, టీఆర్‌టియూ ఉపాధ్యక్షులు బి.శివశంకర్, సంఘం అధ్యక్షురాలు ఆర్.సంతోష, ప్రధాన కార్యదర్శి బి.మంజుల తదితరులతోపాటు వివిధ జిల్లాల నుంచి తరలి వచ్చిన ఆశాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పత్తి రైతులకు మద్దతు ధర

## అందుబాటులోకి కాటన్ కార్పొరేషన్ ప్రత్యేక యాప్

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** పత్తి రైతులకు మద్దతు ధర అందుకునేందుకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్తగా ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. 'కపాస్ కిసాన్' పేరుతో రైతుల నిమిత్తం ఈ కొత్త యాప్‌ను రూపొందించింది. కాటన్ కార్పొరేషన్ అధికారవర్గాలు వెల్లడించిన వివరాలు ప్రకారం పత్తి వేసిన రైతులు వారు పేర్లను సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు ఈ యాప్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ విధంగా ఈ యాప్‌లో నమోదు చేసుకున్న రైతులు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు కేంద్రాల్లో పత్తి పంటను అమ్ముకునే అవకాశం కల్పించింది. ఈ మేరకు ఈ యాప్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీ అయ్యాయి. ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత ఈ యాప్‌లో ఆధార్ కార్డు, మీ భూమి రికార్డులు, పత్తి పంటకు సంబంధించిన వివరాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. తద్వారా దేశవ్యాప్తంగా పత్తి రైతులు ఎందరున్నారు, వారికి వేసిన పత్తి పంట విస్తీర్ణం ఎంత అనే వివరాలు అన్నీ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వద్ద రికార్డ్ అవుతాయి. ఈ ఏడాది పత్తికి కనీస మద్దతు ధర రూ.8,110గా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కపాస్ కిసాన్ యాప్‌లో రిజిస్టర్ అయిన రైతులు పత్తిని అమ్మే సమయంలో స్లాట్ బుక్ చేసుకోవాలి. అప్పుడు ఏ రోజు పత్తిని సీసీఐ కేంద్రానికి తీసుకెళ్లాలో యాప్ వివరాలు పంపుతుంది. ఈ పద్దతి వల్ల పత్తిని అమ్ముకునేందుకు రైతులకు నిరీక్షణ సమస్యలు ఉండవని, ప్రధానంగా వారికి మద్దతు ధరలు దక్కుతాయని కాటన్ కార్పొరేషన్ అధికారులు వెల్లడించారు.

26-8pg 9.qxd:26-8pg 9.qxd 1/1/02 6:00 AM Page 1



## పరిమళంతో జ్ఞాపకం..



అమ్మకిస్తే జాగ్రత్తగా దాస్తుందని, పిల్లలు వస్తువులను మనకిస్తారు. తీరా తిరిగి వాళ్లడినప్పుడే చిక్కంతా. జాగ్రత్తగా దాచిపెట్టామని మాత్రమే గుర్తుంటుంది. అయితే.. ఎంతకూ జ్ఞాపకం రాదు. పని ఒత్తిడి, ఆందోళన, కుంగుబాటు వంటివి ఎదురైనప్పు జ్ఞాపకశక్తి దూరమవుతుంది. అలాగే మెనోపాజ్ సమయంలోనూ ఇది తగ్గుతుంటుంది. దీన్ని తిరిగి తీసుకురావడంలో పరిమళద్రవ్యాలు సహాయపడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. మెదడులో మరుగున పడే జ్ఞాపకాలను తిరిగి పరిమళద్రవ్యాల వాసనలతో బయటకి తేవొచ్చని పిట్స్ బర్గ్‌స్కూల్ ఆఫ్ మెడిసిన్ పరిశోధన బృందం తాజాగా ఓ అధ్యయనంలో తేల్చింది. జ్ఞాపకం తెచ్చుకోవడం కోసం తీవ్రంగా ఆలోచించేటప్పుడు మెదడు వెంటనే స్పందించాల్సి ఉంటుంది. అయితే తీవ్ర ఒత్తిడివల్ల మెదడులోని అక్కడి భాగం నియంత్రణకు గురవుతుంది. ఈ సమస్య ఉన్న కొందరికి కాఫీ గింజలు, లవంగ మొగ్గలు, నారింజ ఎసెన్షియల్ ఆయిల్ వంటివాటితో చేసిన కొన్నిరకాల పరిమళనద్రవ్యాల వాసనలను చూపించారు. దాంతో దూరమైన వారి జ్ఞాపకాలు క్రమేపీ తిరిగి రావడం మొదలయ్యాయి. అలాగే పలు రకాల సమస్యలవల్ల కుంగుబాటుకు గురయ్యేవారి. విషయంలో కూడా కౌన్సె లింగ్‌కన్నా పరిమళద్రవ్యాల ప్రభావం ఎక్కువగా ఉన్నట్లు తేల్చారు.

**ఎందుకంటే..** చిన్న చిన్న విషయాలను కూడా ఒత్తిడి మర్చిపోయేలా చేస్తోంది. అందుకే ఉదయం ఇంటిపని మొదలుపెట్టేటప్పుడు లేదా రాత్రి నిద్రపోయే ముందు గదిని సహజసిద్ధమైన పరిమళాలతో నింపితే చాలు. జ్ఞాపకశక్తిని కాపాడుకోవచ్చు. మరిగించిన ముప్పావుకప్పు నీటిలో నాలుగు టేబుల్‌స్పూన్ల తులసి ఆకులు వేసి రెండు నిమిషాలు మరగనిచ్చి చల్లార్చాలి. దీన్ని వడకట్టి స్ప్రే సీసాలో నింపాలి. ఇందులో ముప్పావు కప్పు డిస్టిల్డ్ వాటర్, అయిదు చుక్కల నిమ్మ ఎసెన్షియల్ ఆయిల్ వేసిబాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ఇల్లంతా స్ప్రే చేస్తే చాలు. అలాగే చిన్న గిన్నె లేదా మట్టికుండలో గుప్పెడు నారింజపండు ముక్కలు ఏడెనిమిది లవంగాలు, చిన్నచిన్నగా కట్ చేసిన అయిదారు దాల్చినచెక్క ముక్కలను వేయాలి. ఇవి మునిగేలా నీటిని పోసి బాగామరిగిస్తే చాలు. ఇల్లంతా సువాసనతో నిండుతుంది. కుండీలో విరిసిన గులాబీలు నాలుగింటిని వాజ్‌లో ఉంచి భోజనబల్ల లేదా టీపాయిపై సర్దాలి. గులాబీల పరిమళం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తూనే ఉల్లాసంగానూ ఉంచుతుంది. ▫

## అమ్మాయిలకు ఆత్మరక్షణలో శిక్షణ

**మార్షల్ ఆర్ట్స్ పోటీలే కాదు, ప్రాక్టీస్ కష్టమే. నిత్యం ఒంటినిండా గాయాలే. వీటిలో ఒక్క క్రీడ ఆడటమే కష్టం. అలాంటిది తక్కడపల్లి ప్రతిభ మాత్రం విభిన్న క్రీడల్లో రాణిస్తోంది. తాజాగా ఆరు స్వర్ణాలు ఉన్నాయి. ఈ పాతకాల వెనకున్న శ్రమ గురించి తెలుసుకుందాం..**

కిక్ బాక్సింగ్, థాయ్ బాక్సింగ్, తైక్వాండో, వుషూ, చెస్ బాక్సింగ్, మిక్స్‌డ్ మార్షల్, సిలంబం, గ్రాప్లింగ్... ఇలా ఎనిమిది రకాల మార్షల్ ఆర్ట్స్‌లో నాకు ప్రావీణ్యం ఉంది. ఈ మధ్య కోల్‌కతాలో నిర్వహించిన ఇండియన్ ఓపెన్ ఇంటర్నేషనల్ చెస్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్, ఏషియన్ చెస్ బాక్సింగ్ పోటీల్లో వివిధ విభాగాల్లో 6 బంగారు పతకాలు సాధించారు. త్వరలోనే సెర్బియాలో జరిగే ప్రపంచ స్థాయి పోటీల్లోనూ పాల్గొంటా.

**శక్తియుక్తులకు పరీక్ష..** ఆరున్నరేళ్ల వివిధ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో పాల్గొన్నాక, చెస్ బాక్సింగ్‌వైపు వచ్చా. రింగులోనే మూడు నిమిషాలు వెంటనే చెస్ ఆడి... ఆ వెంటనే గ్లవ్స్ తొడిగి అదే ప్రత్యర్థితో బాక్సింగ్ ఆడాలి.



చెస్ . బాక్సింగ్... మార్చి మార్చి కనీసం అయిదు రౌండ్లు ఆడాలి. ఎందులో ఓడినా మొత్తంగా ఓడిపోయినట్లే. ఒకే రౌండ్‌లో రెండు సార్లు, మొత్తంగా మూడుసార్లు పావుల్ని తప్పుగా కదిపిన ప్రత్యర్థి గెలిచినట్లే శారీరక, మానసిక దృఢత్వాలను పరీక్షించే కఠినమైన క్రీడ ఇది. అమ్మ చిన్నప్పుడు చెస్ నేర్పింది. పోటీల కోసం మాత్రం హైదరాబాద్‌లో కోచ్ కంది రవి దగ్గర కొన్నాళ్ళు శిక్షణ తీసుకున్నా. హైదరాబాద్ జేఎన్‌టియూ నుంచి ఎంబీఏ పూర్తి చేశా. కొన్నాళ్ల బిజినెస్ అనలిస్ట్‌గానూ పనిచేశా. నాకున్న నైపుణ్యాలతో దేశానికి పతకాలు తేవడమే కాదు, మరో రకంగానూ సమాజానికి సాయపడాలని... అమ్మాయిలకు ఆత్మరక్షణలో శిక్షణ ఇచ్చేవారు. దుండగులపైకి ఈబలంగా, వేగంగా పంచ్, కిక్‌లు ఇవ్వడం సహా తమను రక్షించుకోవడానికి పలురకాల శిక్షణని నేర్పుతున్నా. ఇప్పటివరకూ ఆరు వేలమందికి శిక్షణ ఇచ్చా. కామారెడ్డి ఏర్పాటు అన్ని కేజీబీవీల్లో ఉచితంగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాను.. తెలంగాణ పోలీస్ అకాడమీతోపాటు, ఐఐటీ మద్రాస్‌లోనూ శిక్షణ ఇచ్చా. మాది కామారెడ్డి జిల్లా పిట్లం. అమ్మ శ్యామల, నాన్న నర్సింగరావు ఓ పాఠశాల నడిపేవారు. చిన్నప్పట్నుంచీ పుస్తకాలతోనే దోస్తీ. పెద్దయ్యాక ఆటల్లోకి వచ్చా. మైక్‌టైసన్ వీడియోలు బాగా చూసేదాన్ని. మేరీకోమ్ ప్రపంచ ఛాంపియన్ షిప్ సాధించి జాతీయ జెండాను పట్టుకోవడం పేపర్‌లో చూశాక బాక్సర్ అవ్వాలనుకున్నా. ఇంట్లో చెబితే ఇది అమ్మాయిల ఆట కాదన్నారు. నాకేమో 'జీవితంలో ఆ మాత్రం కిక్కు లేకుంటే ఎలా' అనిపించేది. డిగ్రీ హైదరాబాద్‌లో చదువుకుంటానని ఇంట్లో ఒప్పించా. చదువుకుంటూనే మార్షల్ ఆర్ట్స్ శిక్షణ తీసుకునేదాన్ని. పార్ట్‌టైం ఉద్యోగాలు చేస్తూ.. ఫీజులు చెల్లించేదాన్ని. మార్కులు తగ్గితే అనుమానం రావొచ్చని. ఎన్ని ఇబ్బందులు




ప్రతిభ

చదువున్నా మానేదాన్ని కాదు. నాలుగేళ్లు అలా కష్టపడ్డా. ఓసారి శిక్షణలో కాలికి తీవ్ర గాయమైంది. రెండేళ్లు విశ్రాంతి తీసుకోమన్నారు వైద్యులు. దాంతో ఇంటికి వెళ్లా. అప్పుడు తెలిసి వద్దని వారించినా, ఏడాదికే తిరిగి ప్రాక్టీసు మొదలు పెట్టా. విభిన్న యుద్ధ విద్యలు నేర్చుకోగలిగా. హార్స్ రైడింగ్ వచ్చు. షూటింగ్ ఫెన్సింగ్‌లలో శిక్షణ తీసుకుంటున్నా. ఇప్పటివరకు అంతర్జాతీయ పోటీల్లో 18 బంగారు పతకాలు సాధించా. ఎప్పటికప్పుడు ఏదోక గాయమవుతుంది. ఇవీన్న వదిలి పెళ్లి చేసుకోమంటారు. ఇంట్లో. కానీ ఇంకా సాధించాల్సింది ఉందనిపిస్తుంది. ఊళ్లో గ్రౌండ్‌లేదని కోచ్ లేరని ఆటల్లోకి రావడానికి సందేహిస్తారు. కానీ సంకల్పబలం ఉంటే అవి సమస్యలే కాదు. ▫

## మీకు మైగ్రేయిన్ ఉందా!



**చిన్నా పెద్దా తేడా లేకుండా మనలో చాలామందిని వేధించే సమస్య మైగ్రెయిన్. అయితే దాంతోపాటు రాత్రుళ్లు చెమటలు పట్టే ఇబ్బందితోనూ బాధపడుతున్నారా? అయితే** జాగ్రత్తగా ఉండాలంటున్నారు నిపుణులు.

మైగ్రెయిన్, రాత్రుళ్లు విపరీతమైన చెమటలు పట్టడం.. ఈ రెండు సమస్యలు దీర్ఘకాలంగా ఉన్న మహిళల్లో గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందట. అంతేకాదు అమ్మాయిల్లో మైగ్రెయిన్ ఉంటే వారిలో మెనోపాజ్ లక్షణాలు త్వరగా కనిపిస్తాయని తాజా పరిశోధనల్లో తేలింది. అయితే అందరిలోనూ ఒకేలా జరగకపోయినా, మనవంతు జాగ్రత్తలు తీసుకోవాలి. కాబట్టి పోషకాహారం తీసుకుంటూ మంచి నిద్ర, వ్యాయామం ఉండేలా చూసుకోవాలి. నిరంతరం బిపి, బ్లడ్ షుగర్, అధిక బరువు, కొలెస్ట్రాల్ స్థాయులను పరీక్షించుకోవాలి. ఇలా చేయటం వల్ల వాటి బారి నుంచి తప్పించుకునే అవకాశం పరిశోధకులు చెబుతున్నారు. ▫

## వంటకు ఏ నూనె మేలు..

**ఆరోగ్యంగా ఉండాలని మార్కెట్‌లోకి వచ్చిన అన్ని రకాల నూనెలను వాడేస్తుంటారు. కాని ఏది మేలు చేస్తుంది అనేది తెలియదు. మరి ఏది మంచిదో తెలుసుకుందామా..**

- **వేరు శెనగ..** దీంట్లో విటమిన్ ఇ, మోనో శాచురేటెడ్, ఒమేగా 6 యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. కంటిచూపునూ రక్త సరఫరాను మెరుగుపరుస్తుంది.



- **నువ్వుల నూనె..** ఇతర వాటితో పోలిస్తే ఇది ఆహారం సులువుగా జీర్ణం కావడానికి సాయపడుతుంది. ఇందులో ఫ్యాటీయాసిడ్లు ఎక్కువ. దీనిలోని యాటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు కీళ్ల, వంటి నొప్పులను తగ్గిస్తాయి.
- **సన్ ఫ్లవర్ నూనె ..** దీనిలో శాచురేటెడ్ ఫ్యాటీయాసిడ్లు తక్కువ. మోనోశాచ్చురేటెడ్, పాలీ అన్ శాచురేటెడ్ కొవ్వులు చాలా ఎక్కువ. కాబట్టి ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. దీంట్లో ఉండే యాసిడ్లు రక్తంలో కొవ్వు తగ్గేందుకు తోడ్పడతాయి.
- **ఆవ నూనె..** ఆరోగ్యకరమైన కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. దీంట్లో ఒమేగా 3 ఫ్యాటీయాసిడ్లు ఉంటాయి. కాలేయం చుట్టూ కొవ్వు ఏర్పడకుండా చేస్తుంది. ఇది చర్మాన్ని కాంతిమంతంగా మారుస్తుంది. ▫

## జుట్టు మెరవాలంటే..

**కేశాలు ఆరోగ్యంగా ఎదగాలంటే ఆహారం ద్వారా అందించే పోషకాలతో పాటు హెయిర్ మాస్కుల ద్వారా కూడా బయట నుంచి పోషణ అందించాలి. ఇవి అలాంటివే..**



### స్ట్రాబెర్రీలతో...

**కావాల్సినవి :** స్ట్రాబెర్రీలు- (జుట్టు పొడవుని బట్టి సరిపడినన్ని) , కొబ్బరినూనె - ఒక చెంచా, తేనె-ఒక చెంచా .

**తయారీ :...** పైన చెప్పిన పదార్థాలన్నీ ఒక బౌల్‌లో తీసుకుని బాగా మిక్స్ చేయాలి. తర్వాత జుట్టుకి అప్లై చేసి కాసేపు అరనివ్వాలి. గోరువెచ్చగా ఉన్న నీళ్లతో శుభ్రం చేసుకుంటే సరి. నిగనిగలాడే కురులే కాదు. చక్కటి సువాసన కూడా వస్తుంది.


### పెరుగుతో..



**కావాల్సినవి :** తేనె-అరకప్పు, పెరుగు-అరకప్పు, బాదం నూనె- ఒక చెంచా.

**తయారీ :** ఇవన్నీ ఒక బౌల్‌లో తీసుకుని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు రాసి ఇరవై నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత తక్కువ గాఢత ఉన్న షాంపూతో తలస్నానం చేయాలి.

### మందారతో...



కప్పుకి సరిపడా మందార పూల రేకుల్ని తీసుకొని రాత్రంతా నానబెట్టాలి. ఉదయాన్నే ఆ మిశ్రమాన్ని మెత్తగా చేసి దానికి ఆలివ్‌నూనెని జత చేసి మాడుకి రాయాలి. గంట తర్వాత శుభ్రంగా నీటితో కడిగేయాలి. ఇలా చేస్తే కేశాలు మెత్తబడటమే కాక మెరుపును కూడా సంతరించుకుంటాయి. ఇవే కాకుండా ఇతరత్రా వివిధ రకాల హెయిర్‌మాస్కులు ప్రయత్నించవచ్చు. అయితే మనకి ఏది నప్పుతుంది. అనేది సొంతంగా నిర్ణయించేసుకోకుండా సౌందర్య నిపుణుల సలహాలు తీసుకోవడం ఉత్తమం. ▫

## ఒత్తిడి, ఆందోళన తగ్గాలంటే..




**బిర్యానీ, మసాలా కూరల్లో లవంగం, దాల్చినచెక్క, యాలకులతో పాటు స్టార్‌మొగ్గ ఇది వంటకాలకు పరిమళాన్ని ఇవ్వడమే కాదు ఆరోగ్యపరంగానూ మేలు చేస్తుంది.**

- స్టార్ మొగ్గలో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఎక్కువగా ఉన్నాయి.. జలుబు, దగ్గు, జ్వరాల నుంచి ఉపశమనం కలిగి స్తుంది. డయేరియాను తగ్గిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిని క్రమబద్ధం చేస్తుంది.
- బరువు తగ్గేందుకు తోడ్పడుతుంది.
- అలసటను పోగొట్టి ఉత్సాహాన్ని అందిస్తుంది.
- ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తుంది.
- మూత్రనాళాలు, చెవికి సంబంధించిన ఇన్ఫెక్షన్లు రాకుండా నివారిస్తుంది.
- ఇది యాంటీ బయాటిగా పనిచేస్తుంది.
- ఇన్సోమ్నియాతో బాధపడుతున్నవారికి ఇది దివ్య మందులు. ఒక స్టార్మొగ్గను నానబెట్టి, దాన్ని తీసేసి ఆ నీళ్ల తాగటం వల్ల హాయిగా నిద్రపోతుంది.
- జీర్ణప్రక్రియ సాఫీగా పనిచేస్తుంది. అరుగుదల సమస్య ఉత్పన్నం కాదు.
- సూప్, టీ, ఫ్రైడ్స్, కూర, సలాడ్, స్వీట్లు, బేకరీ వంటకాల్లో దీన్ని ఉపయోగిస్తారు.
- స్టారెమొగ్గలు కొనేటప్పుడు నాణ్యమైన రకాన్ని మాత్రమే ఎంచుకోవాలి. అలాగే మోతాదులో తీసుకోవాలి. మేలైన రకం కాకున్నా, ఎక్కువ మోతాదులో వాడినా గుర్తుంచుకోవాలి. గర్భిణీలు, శిశువుకు పాలిస్తున్న మహిళలు వీటికి దూరంగా ఉండాలి. ▫

## ఇలా చేసి చూడండి !

తెల్లవారింది మొదలు, నిద్రపోయే వరకూ ఎన్ని పనుల్లో కొన్ని చిట్కాలతో జీవితాన్ని సులభతరం చేసుకోవచ్చిలా! నిమ్మ, బత్తాయి నుంచి ఎక్కువ రసం తీయాలనుకుంటున్నారా... అయితే వాటిని ముందు వేడినీళ్లలో వేసి తీయండి. చల్లారాక పిండితే మెత్తగా ఉండటమే కాదు, ఎక్కువ రసం కూడా వస్తుంది. 5-10 నిమిషాలు తీరిక ఉంది... చేయడానికి పెద్ద పని లేదా విముక్తి అనుకుంటున్నారా? అయితే దాన్ని చెక్‌ఇట్ టైం పెట్టుకోండి. సాధారణంగా ఉపయోగించే పరికరాలను పరీక్షించండి. దానివల్ల జరిగే పెద్ద ఇబ్బందిని ముందే గుర్తించినట్లవుతుంది. ప్లాస్టిక్ టబ్బు లీక్ అయినా, అంచులు విరిగినా చెత్తలో పడేస్తున్నారా? వాటిని ఎన్ని రకాలుగా పునర్వినియోగించవచ్చో తెలుసా? మట్టి నింపి గార్డెన్‌గా మార్చొచ్చు. శాండ్‌బాక్స్ మార్చి... చిన్నారులను ఫోన్‌కు దూరంగా ఉంచొచ్చు.



పిల్లలు బొమ్మలతో ఆడుకున్నాక వాటిని ఈ టబ్లో పెట్టమంటే సర్దే పని తగ్గు తుంది. బట్టలు ఉతక డం, ఆరబెట్టడం, మడత బెట్టడం... వీటి నుంచి అనిపిస్తుంది. కొన్నిసార్లు! మొదటి దాని సంగతేమోగానీ, మడత పని కొంతవరకూ తగ్గించుకోవచ్చు. ఎలాగంటే... కొన్ని చీరలూ, డ్రెస్సుల్ని హ్యాంగ్‌కు తగిలించండి. పైజామాలూ, పిల్లల బట్టల్ని బాస్కెట్లలో వేయండి. నిర్విరామంగా పనిచేసినప్పుడు ఒత్తిడిగా ఉన్నా... వెంటనే ఇంటి నుంచి బయటకు, బాల్కనీలోకి లేదంటే కిటికీ తెరిచి.. దీర్ఘమైన శ్వాస తీసుకోండి. మెదడుకు అధిక మోతాదులో ఆక్సిజన్ అందితే, ఒత్తిడి నుంచి ఉపశమన అని పరిశోధనలు చెబుతున్నాయి. ▫

## తెలుసుకుందాం..



శిశువులు పుట్టగానే తల్లి వాసనను పసిగట్టేస్తారట. ఈ సామర్థ్యమే వాళ్లకు తల్లితో అనుబంధం పెరిగేలా చేస్తుందట. అంతేకాదు, అమ్మపాలకీ, మిగతా తల్లుల పాలకీ తేడానూ గుర్తించగలరట. అమ్మ గర్భంలో ఉమ్మనీటికి ఉండే ప్రత్యేక వాసనలకు ఎక్స్‌పోజ్ అవటం కూడా దీనికి ఓ కారణమట.

ఆధ్యాత్మికం

## శ్రీశాంకరీ దేవి

శ్రీశాంకరీ దేవి ఆలయం దక్షిణ తీర ప్రాంతంలోని అరుదైన పుణ్య క్షేత్రాలలో ఒకటి. ఇది తమిళనాడు లోని కన్యాకుమారి సమీపంలో, త్రివేణి సంగమ తీరాన అలరారుతోంది. హిందూ సాంప్రదాయంలోని 51 శక్తిపీఠాలలో దీనికి ప్రత్యేక స్థానం ఉంది. పురాణాల ప్రకారం, దక్ష యజ్ఞాంతరం శివుడు సతీదేవి దేహభాగాలను భూలోక మంతా పరిభ్ర మింప జేశాడు. ఆ సందర్భంలో సతీదేవి నాసిక ఈ ప్రాంతంలో పడినట్లు చెబుతారు. అందువల్ల ఇక్కడ శ్రీశాంకరీ దేవిని శక్తి స్వరూపిణిగా ఆరాధిస్తారు.=ఈ దేవాలయం ప్రత్యేకతలో ముఖ్యమైనది, సముద్రపు అలల గర్జన మధ్యనూ ఇక్కడి వాతావరణం ఎల్లప్పుడూ ప్రశాంతంగా, భక్తిరసభరితంగా ఉండటమే. గర్భగృహంలోని దేవి శిలామూర్తి కరుణ, శక్తి, మహిమల సమ్మేళనంగా భక్తులను ఆశీర్వదిస్తుంది. ఆలయ గోపురం సుందరమైన శిల్పాలతో అలంకరించబడి, దక్షిణ భారత దేవాలయాల వైభవాన్ని ప్రతిబింబిస్తుంది. శ్రీశాంకరీ దేవి మహా శక్తి, అఖండ కరుణా స్వరూపిణి. భక్తుల శారీరక, మానసిక కష్టాలను తొలగించి, ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుందని నమ్మకం. ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలు, భయాలు, దుస్థితుల నుండి విముక్తి కలిగించడమే కాక, ఆత్మస్థైర్యం, ధైర్యం, శాంతిని ప్రసాదిస్తుంది. విద్యార్థులకు విజ్ఞానం, విజయం లభించేందుకు, దంపతులకు సంతాన సౌభాగ్యం కలగటానికి, యాత్రికులకు రక్షణ లభించేందుకు ఈ దేవి ఆశీర్వదిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. భక్తులు ఇక్కడ సముద్ర స్నానం చేసి పాప విమోచనం పొందుతారనే నమ్మకం ఉంది. శరన్నవరాత్రి, మాఘ పౌర్ణమి వంటి వేళల్లో దేశం నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు ఇక్కడకు తరలివస్తారు. ఆలయ వాస్తు శైలిలోని ప్రతీ భాగం శిల్పకళా నైపుణ్యానికి నిదర్శనం. గోపురాలపై చెక్కిన దేవతా విగ్రహాలు అద్భుతంగా ఉంటాయి. శ్రీశాంకరీ దేవి ఆలయం ఆధ్యాత్మిక శక్తి, పౌరాణిక ప్రాముఖ్యత, ప్రకృతి సౌందర్యాల సమ్మేళనం. సముద్రతీరాన గర్వంగా నిలిచిన ఈ శక్తిపీఠం భక్తులకు విశ్వాసం, భద్రత, ఆత్మశాంతి ప్రసాదిస్తుంది. ఇది కేవలం ఒక ఆలయం మాత్రమే కాదు, భక్తుల హృదయాల్లో శాశ్వతంగా నిలిచే ఆధ్యాత్మిక

- సి.హెచ్.ప్రతాప్

## యుక్త వయసు నుంచీ..

**కొంత మంది పిల్లలు కాలేజీ నుంచి వచ్చిన వేంటనేకనీసం ముఖం కడగరు. ఈ అలవాటు మానుకోమని చెప్పినా వినదు. కానీ యుక్త వయసులో చర్మసంరక్షణపై శ్రద్ధ వహిస్తేనే.. భవిష్యత్తులో అందంగా, ఆరోగ్యంగా ఉండొచ్చు. ఇందుకోసం వారికెలా అవగాహన కల్పించాలంటే..**



- ఎదుగుతోన్న పిల్లల్లో హార్మోన్ల హెచ్చు తగ్గులు సహజం. ఈ మార్పునకు చదువుల ఒత్తిడి తోడైతే చర్మం ప్రభావితమవుతుంది. దీంతో మొటిమలు, బ్లాక్, వైట్ హెడ్స్ వంటివి మొదలవుతాయి. ప్రాథమిక దశలోనే వీటిని నిరోధించకపోతే అది శాశ్వత సమస్యగా మారొచ్చు. ఈ ఇబ్బందిని దాటేయాలంటే.. ఒత్తిడి తగ్గించుకోవడం, పరిశుభ్రత పాటించడం, ఆరోగ్యకరమైన ఆహారపుటవాట్లు చేసుకోవడం తప్పనిసరని వారికి వివరించండి. క్రమంగా దాన్ని పాటిస్తారు.
- స్కూల్, కాలేజీ నుంచి వచ్చిన వెంటనే స్నానం చేయమనాలి. లేదంటే ఉదయం నుంచీ ముఖంపై పేరుకున్న మురికీ, చెమట వల్ల చర్మం ఎలా ప్రభావితమవుతుందో చెప్పాలి. యుక్తవయసుకొచ్చేసరికి వారిది ఎలాంటి చర్మతత్త్వమో అర్థమవుతుంది. దానికి అనుగుణంగా సబ్బు లేదా ఫేస్‌వాష్‌ను ఎంపిక చేసిస్తే సరి. చర్మం ఆరోగ్యకరంగా ఉంటుంది.
- ఈ రోజుల్లో రసాయనాల్లేని, గాఢత తక్కువ క్లెన్సర్స్ లభ్యమవుతున్నాయినప్పుడు. ఉదయాన్నే ముఖం మైల్డ్ క్లెన్సర్‌తో శుభ్రపరుచుకోమనండి. ఇవి చర్మరంధ్రాల్లో మురికిని దూరం చేస్తుంది. ముఖం కడిగాక తడిగా ఉన్నప్పుడే మాయిశ్చరైజర్, ఆరాక సన్‌స్క్రీన్ రాయించాలి. ఎండ, దుమ్ము ప్రభావం పడకుండా ఇవి చర్మాన్ని సంరక్షిస్తాయి. రాత్రి నిద్రకు ముందు ముఖం కడిగి మాయిశ్చరైజర్ రాసే అలవాటు చేయాలి.
- టీనేజీ వయసులో అమ్మాయిలకు మేకప్‌పై మోజు ఉంటుంది. మితిమీరి ప్రయత్నిస్తే వాటిల్లో రసాయనాలు.. చర్మానికి హాని కలిగిస్తాయన్న విషయం వివరించండి. సేంద్రియ ఉత్పత్తులు ఎంపిక, సహజ పదార్థాల వినియోగం.. తెలిసేలా చేయండి. వారు దాన్ని కొనసాగిస్తారు.
- వారానికి రెండు లేదా మూడుసార్లు తలస్నానం చేస్తే చుండ్రు రాదని చెప్పాలి. రోజులో కనీసం రెండు లీటర్ల నీటిని తాగడం, పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవడం అలవాటు చేస్తే చాలు. వారి ఆరోగ్యంతోపాటు యుక్తవయసులో ఎదురయ్యే చర్మ సమస్యలకూ.. చెక్ పెట్టొచ్చు. ▫

# 'వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్న ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ మహాలక్ష్మయ్య



**ప్రతిష్టాత్మక** ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్న ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్, ఆరోగ్య డైట్ ఫౌండర్ పూడి మహాలక్ష్మయ్య (లక్ష్మణ్ )
ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్నారు ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్, ఆరోగ్య డైట్ ఫౌండర్ పూడి డి మహాలక్ష్మయ్య (లక్ష్మణ్). కరోనా టైమ్ లో ఈ వైరస్ వ్యాప్తి, జాగ్రత్తలపై అవగాహన కల్పించేలా పాటలు రాసి కంపోజ్ చేసి మంచి గుర్తింపు పొందారు. మహాలక్ష్మయ్య. తాజాగా ఆయన ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్నారు. ఈ సంస్థ భారత ప్రతినిధి బింగి నరేందర్ గౌడ్ ప్రెస్ మీట్ ద్వారా ఈ విషయాన్ని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఆరోగ్య డైట్ ఫౌండర్ మహాలక్ష్మయ్య, డాక్టర్ వెంకటకృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగాఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా ప్రతినిధి బింగి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ 170 దేశాల్లో ఏటా జనవరిలో ఈ పుస్తకాన్ని ప్రచురిస్తుంటుంది.
2010లో స్థాపించిన ఈ సంస్థ ద్వారా మన దేశంలో ఎంతోమంది ప్రముఖులకు అవార్డ్స్ అందించాం. మాకు ఇండియాలో 64 బ్రాంచెస్ ఉన్నాయి. రజినీకాంత్, అమితాబ్ బచ్చన్, ఎస్పీ బాలు, దాసరి నారాయణరావు...ఇలా ఎంతోమంది ప్రముఖులకు మా సంస్థ అవార్డ్స్ ఇచ్చాం. ఇప్పుడీ ఘనత మన తెలుగు వారు ఆరోగ్య డైట్ ఫౌండర్‌పుడి మహాలక్ష్మయ్యకి దక్కడం సంతోషంగా ఉంది. ఆయన దాదాపు 90 వేల 600మందికి ఆరోగ్య డైట్ ద్వారా షుగర్, పీసీఓడీ వంటి వివిధ రకాల అనారోగ్యాల నుంచి ఉపశమనం కలిగించారు. దీన్ని ఒక సేవగా కూడా ఆయన చేశారు. డబ్బులు లేని వారికీ చికిత్స అందించారు. ఇవన్నీ చూశాక ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు కల్పించాం అన్నారు.
ఆరోగ్యడైట్ ఫౌండర్ పూడి మహాలక్ష్మయ్య (లక్షణ్) మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కడం గర్వంగా ఉంది. దీన్ని ఒక గౌరవంగా, బాధ్యతగా భావిస్తున్నా. ఈ ఘనతతో ప్రపంచానికి మా ఆరోగ్య డైట్ గురించి, నా గురించి తెలిసే అవకాశం ఏర్పడింది. మా ఆరోగ్య డైట్ ద్వారా లక్షలాది మందిని ఆరోగ్యవంతులను చేశాం. మనం పుట్టాక ఏదో ఒక మంచి పనిచేయాలంటారు. ఆరోగ్య డైట్ ద్వారా ఇక్కడ ఉన్న సాయికిరణ్‌కు పూర్తిగా సోరియాసిస్ తగ్గించాం. అలాగే వంశీ 197 నుంచి 100 కేజీలకు బరువు తగ్గారు. కర్ణాటకకు చెందిన రంజిత్ 158 నుంచి 116 కేజీలకు వచ్చారు. ఆయనకు లివర్ ప్రాబ్లమ్ కూడా తగ్గిపోయింది.వీళ్లే మా ఆరోగ్య డైట్ ను ప్రపంచానికి చాటుతున్నారు. కొత్తపద్ధతుల్లో మేము తయారు చేసే ఆహారపదార్థాలతో రుచినీ ఆస్వాదిస్తూ ఆరోగ్యాన్ని పెంచుకోవచ్చు. ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నాకు చోటు దక్కేలా సహాకారం అందించిన డా. వెంకటకృష్ణా రెడ్డికి, నరేందర్ గౌడ్‌కి థ్యాంక్స్ చెబుతున్నా అన్నారు.

# 'ఓజి ' ఫైర్ స్టార్మ్‌కు అన్నీ లాక్.. మరో నెలరోజుల్లో..



**పవర్ స్టార్** పవన్ కళ్యాణ్ నుంచి రాబోతున్న నెక్స్ట్ బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మూవీ ఓజి కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా చూస్తున్నారు. ఈ సినిమాను దర్శకుడు సుజిత్ తెరకెక్కిస్తుండటంతో ఈ మూవీపై అంచనాలు భారీగా క్రియేట్ అయ్యాయి. ఈ సినిమాలో పవన్ అల్ట్రా స్టైలిష్ లుక్‌లో కనిపిస్తుండటంతో ఈ సినిమాను ఎప్పుడెప్పుడు చూద్దామా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు.
ఇక ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ ఈ సినిమాపై అదిరిపోయే అంచనాలు క్రియేట్ చేశాయి. ఇక ఈ సినిమాను సెప్టెంబర్ 25న రిలీజ్ చేస్తున్నట్లు చిత్ర యూనిట్ ఇప్పటికే ప్రకటించింది. అయితే,ఈ సినిమా రిలీజ్ కావడానికి ఇంకా నెల రోజులు మాత్రమే ఉంది. ఈ క్రమంలో ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ వర్క్ పూర్తయ్యిందని.. ఇక ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉందని మేకర్స్ తెలిపారు.
మరో నెల రోజుల్లో ఓజి ఫైర్ స్టోర్మ్ వచ్చేస్తుందని.. ఈ తుఫాను బాక్సాఫీస్ రికార్డులను తుడిచి పెట్టడం ఖాయమని మేకర్స్ తెలిపారు. ఈ సినిమాలోని సెకండ్ సింగిల్ సాంగ్‌ను ఆగస్టు 27న ఉదయం 10.18 గంటలకు రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఈ సినిమాలో అందాల భామ ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తోండగా ఇమ్రాన్ హాష్మి విలన్ పాత్రలో నటిస్తున్నాడు. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్ భారీ బడ్జెట్‌తో ప్రొడ్యూస్ చేస్తున్నారు.

# 'ఘాటి' గ్రేట్ థియేట్రికల్ డ్రామా

**'ఘాటి'** ఫుల్ ఆన్ కమర్షియల్ యాక్షన్ డ్రామా. అనుష్క పెర్ఫార్మెన్స్ చాలా ఇంటెన్స్‌గా ఉంటుంది. ఆడియన్స్‌కి గ్రేట్ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది: నిర్మాత రాజీవ్ రెడ్డి క్వీన్ అనుష్క శెట్టి మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా ఘాటి. విక్రమ్ ప్రభు మేల్ లీడ్‌గా నటించిన ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. గీజు క్రియేషన్స్ సమర్పణలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాజీవ్‌రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మించారు. ఇప్పటికే అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్ తో సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. సెప్టెంబర్ 5న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో నిర్మాత రాజీవ్ రెడ్డి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.


రాజీవ్ రెడ్డి

**ఘాటీ జర్నీ ఎలా స్టార్ట్ అయింది ?**

ఒక ఫిమేల్ సూపర్ స్టార్ తో కమర్షియల్ యాక్షన్ మూవీ చేయాలనేది మెయిన్ ఐడియా. కర్తవ్యం తర్వాత ఆ స్కేల్లో మళ్ళీ సినిమా రాలేదు. ఇప్పుడున్న స్టార్స్‌లో అనుష్కకి అలాంటి స్టార్డం ఉంది. క్రిష్ అనుష్కతో ఒక ప్రాజెక్ట్ చేయాలనుకున్నప్పుడు ఘాటి స్టార్ట్ అయింది.

**ఈ సినిమాకి ఇన్స్పిరేషన్ ఉందా?**

లేదండి. ఇది కంప్లీట్‌గా ఫిక్షనల్ స్టోరీ.

**విక్రమ్ ప్రభు ఛాయిస్ ఎవరిది?**

క్రిష్‌దే. తమిళ్‌లో కూడా రిలీజ్ చేస్తున్నాం కాబట్టి అక్కడ కూడా ప్లస్ అవుతుంది.

**అనుష్క క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

టీజర్ ట్రైలర్ లో ఎంత ఇంటెన్సిటీ చూసారో సినిమాలో కూడా అంతే ఇంటెన్స్‌గా ఉంటుంది. ఇది ఫుల్ యాక్షన్ సినిమా. క్రిష్ మార్క్ డ్రామా ఉంటుంది. అనుష్క పెర్ఫార్మన్స్ నెక్స్ట్ లెవెల్‌లో ఉంటుంది.

**పార్ట్ 2 వుందా?** ప్రస్తుతానికి ఆ ఆలోచన లేదు.

**సినిమా ఫైనల్ అవుట్ చూసాక మీకు ఎలా అనిపించింది?**

మేం చాలా హ్యాపీగా ఉన్నాము. అది స్క్రీన్ మీదకి అద్భుతంగా వచ్చింది.

**సాగర్ మ్యూజిక్ గురించి?**

ఘాటి బ్యాగ్రౌండ్ స్కోరు చాలా అద్భుతంగా వచ్చింది. క్రిష్‌ఎడిటింగ్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌లో ఎక్కడ కాంప్రమైజ్ అవ్వరు. ఘాటి కూడా అద్భుతమైన స్కేల్లో ఉంటుంది.

**కొత్తగా చేస్తున్న వెబ్ కంటెంట్ గురించి?**

అరేబియన్ కడలి సీజన్ 2 స్క్రిప్ట్ వర్క్స్ జరుగుతున్నాయి. అలాగే అమెజాన్ కి ఒక ఒరిజినల్ ఫిలిచేయబోతున్నాం. ఇంకొన్ని స్క్రిప్స్ రెడీగా ఉన్నాయి.


శ్రీవాణి నగరం

# 'బ్యాడ్‌గర్ల్స్ నుంచి పాట విడుదల



**'బ్యాడ్ గాళ్స్'** చిత్రం నుంచి 'ఇలా చూసుకుంటానే'పాటను విడుదల చేసిన రానా దగ్గుబాటి
నీలి నీలి ఆకాశం క్రియేషన్స్, ప్రశ్విత ఎంటర్‌టైన్‌మెంట్, ఎన్‌వీఎల్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై అంచల్ గౌడ, పాయల్ చెంగప్ప, రోషిణి, యష్ణ, రోహన్ సూర్య, మొయిన్ ముఖ్య తారాగణంతో 30 రోజుల్లో ప్రేమించడం ఎలా సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న డైరెక్టర్ మున్నా ధులిపూడి దర్శకత్వంలో వస్తున్న మరో ఎంటర్టైనర్ చిత్రం బ్యాడ్ గాళ్స్‌కానీ చాలా మంచోళ్లు అనేది ట్యాగ్ లైన్. శశిధర్ నల్ల, ఇమ్మడి సోమ నర్సయ్య, రామిశెట్టి రాంబాబు, రావుల రమేష్ ఈ చిత్రానికి నిర్మాతలు.
అయితే ఈరోజు 'బ్యాడ్ గాళ్స్' చిత్రం నుంచి 'ఇలా చూసుకుంటానే' మెలోడీ పాటను రానా దగ్గుబాటి తన సోషల్ మీడియా హ్యాండిల్ ద్వారా విడుదల చేశారు. పాట విని అద్భుతంగా ఉంది అని కొనియాడారు.అనూప్ రూబెన్స్ సంగీతంలో విడుదల అయినా 'ఇలా చూసుకుంటానే' పాటను ఆస్కార్ విన్నర్ లిరిసిస్ట్ చంద్రబోస్ సాహిత్యం అందించగా సిద్ శ్రీరామ్ పాడారు.
ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సభ్యులు మాట్లాడుతూ "ఈరోజు మా 'బ్యాడ్ గాళ్స్' చిత్రంలో మొదటి పాట 'ఇలా చూసుకుంటానే'ను రానా దగ్గుబాటి విడుదల చేయడం చాలా సంతోషంగా ఉంది. ఇది అద్భుతమైన మెలోడీ పాట.
'నీలి నీలి ఆకాశం' పాట సీక్వెల్‌గా అంతకన్నా గొప్పగా ఉంటుంది. ఈ పాట అంతా జమ్మూ కాశ్మీర్, మలేషియా ప్రకృతి అందాలలో చిత్రీకరించాము. అనూప్ రూబెన్స్ అద్భుతమైన భాణీ అందిస్తే సిద్ శ్రీరామ్ తన గాత్రంతో ప్రాణం పోశారు.
'బ్యాడ్ గాళ్స్' పూర్తిగా వినోద భరిత చిత్రం. యూత్, ఫ్యామిలీ ఆడియన్స్‌ని ఆకట్టుకుంటుంది. ప్రస్తుతానికి మా చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. అని కార్యక్రమాలు పూర్తి చేసుకుని త్వరలో చిత్రాన్ని విడుదల చేస్తాం అని తెలిపారు.
తారాగణం: అంచల్ గౌడ, పాయల్ చెంగప్ప, రోషిణి, యష్ణ, రోహన్ సూర్య, మొయిన్
సాంకేతిక బృందం: దర్శకుడు: మున్నా ధులిపూడి
బ్యానర్స్: ప్రశ్విత ఎంటర్‌టైన్‌మెంట్, నీలి నీలి ఆకాశం క్రియేషన్స్, ఎన్‌వీఎల్ క్రియేషన్స్నిర్మాతలు: శశిధర్ నల్ల, ఇమ్మడి సోమ నర్సయ్య, రామిశెట్టి రాంబాబు, రావుల రమేష్
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కె ఎమ్ కుమార్, సంగీతం: అనూప్ రూబెన్స్,లిరిక్స్: ఆస్కార్ చంద్ర బోస్, సాహిత్యం: చంద్రబోస్
సినిమాటోగ్రాఫర్: ఆర్లి గణేష్,ఎడిటర్: బొంతల నాగేశ్వరరెడ్డి .

# శ్రీ లక్ష్మీ మూవీస్ 'మదరాసి' పవర్ ఫుల్ ట్రైలర్ రిలీజ్



**శివకార్తికేయన్,** ఎ.ఆర్. మురుగదాస్, అనిరుధ్ రవిచందర్, శ్రీ లక్ష్మీ మూవీస్ అమరన్ బ్లాక్ బస్టర్ విజయం తర్వాత శివకార్తికేయన్ హైఆక్టేన్ యాక్షన్ ఎంటర్టైనర్ 'మదరాసి'తో రాబోతున్నారు. ఎ.ఆర్. మురుగదాస్ దర్శకత్వంలో శ్రీలక్ష్మీ మూవీస్ నిర్మించిన ఈ ప్రతిష్టాత్మక వెంచర్ ఇప్పటికే టైటిల్ టీజర్ రెండు చార్ట్‌బస్టర్ సింగిల్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఇప్పుడు మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. నీలాగే ఇతరులను ప్రేమించు. అందరూ నీ కుటుంబమే అనుకో. అదే అన్ని రిలీజియన్స్ అందరూ దేవుళ్ళు చెప్పేది అనే హీరోయిన్ డైలాగ్ తో ట్రైలర్ ప్రారంభమౌతుంది. అక్కడి నుంచి కథ వేగంగా మలుపు తిరుగుతుంది. సిటీ వైపు ఆరు ట్రక్కుల్లో అక్రమంగా తయారు చేసిన గన్స్ బయలుదేరుతాయి. వీటిని అడ్డుకోవడానికి పోలీసులు రంగంలో దిగుతారు. అన్నింటికీ సెంట్రల్ పాయింట్‌గా వుండే శివకార్తికేయన్ పాత్ర అరుదైన మానసిక స్థితి కలిగిన వ్యక్తిగా పరిచయం కావడం, తన స్థితి ప్రమాదకరమైన పరిస్థితులకు దారితీయడం క్యురియాసిటీని మరింత పెంచుతుంది.
తన గర్ల్‌ఫ్రెండ్‌ని రక్షించడానికి జీవితాన్నే మార్చేసే నిర్ణయం తీసుకుంటాడు. ఏఆర్ మురుగదాస్ మాస్, ఎమోషన్ కలిపిన ఒక యూనిక్ కథని ప్రజెంట్ చేశారు. సుదీప్ ఎలమోన్ కెమెరా వర్క్ గ్రాండ్ విజువల్స్ అందించింది. అనిరుధ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ థ్రిల్ పెంచేస్తుంది. శ్రీలక్ష్మీ మూవీస్ ప్రొడక్షన్ వాల్యూస్ రిచ్‌గా, థియేట్రికల్ ఫీల్ ఇస్తున్నాయి. శివకార్తికేయన్ ఫెరోషియస్, ఇంటెన్స్‌గా కనిపించారు. లేయర్స్ ఉన్న క్యారెక్టర్‌ని అద్భుతంగా చేశాడు. హీరోయిన్ రుక్మిణి వసంత్ కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా, పెర్ఫార్మెన్స్‌కి మంచి స్కోప్ ఉన్న పాత్రలో కనిపించింది.
విలన్‌గా విద్యుత్ జమ్వాల్ తన మెనేసింగ్ ప్రెజెన్స్‌తో కాంఫ్లిక్ట్‌ని ఎడ్జీగా మార్చాడు.పవర్‌ఫుల్, గ్రిప్పింగ్ ట్రైలర్‌తో మదరాసి పై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఈ చిత్రం సెప్టెంబర్ 5న థియేటర్లలోకి రానుంది.
తారాగణం : శివకార్తికేయన్, రుక్మిణి వసంత్, విద్యుత్ జమ్వాల్, బిజు మీనన్, షబీర్ కల్లరక్కల్, విక్రాంత్.
సాంకేతిక సిబ్బంది: డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: సుదీప్ ఎలామన్ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్:సుందర్‌రాజ్నిర్మాత: శ్రీలక్ష్మీ మూవీస్, రచన, దర్శకత్వం:ఎ.ఆర్. మురుగదాస్,

# బన్నీ ,అట్లీ బ్రదర్ సెంటిమెంట్ ఫిలిమ్

**ఐకాన్ స్టార్** అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. కాగా ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. అయితే ఈ చిత్రంలోని యాక్షన్ సీన్స్ బన్నీ కెరీర్‌లో హైలైట్‌గా నిలుస్తాయని టాక్. ఇప్పుడు మరో రూమర్ వినిపిస్తోంది. సినిమాలో బన్నీ పాత్రలో చాలా వేరియేషన్స్ ఉంటాయని..
ముఖ్యంగా సెకండ్ హాఫ్ లో బన్నీ పాత్రకు సంబంధించి వచ్చే ఫ్లాష్ బ్యాక్ లోని యాక్షన్ సీన్స్ అద్భుతంగా ఉంటాయట. ఈ సీన్స్‌లో బ్రదర్ సెంట్ మెంట్ కూడా చాలా ఎమోషనల్ గా ఉంటాయని తెలుస్తోంది. ఈ వార్త నిజమైతే, బన్నీ అభిమానులకు ఈ సినిమా ఎప్పటికీ స్పెషల్‌గా నిలిచిపోతుంది.
ఇక బన్నీ కోసం అట్లీ ఓ పవర్ ఫుల్ స్క్రిప్ట్ ను పూర్తి చేశాడని తెలుస్తోంది.
మాఫియా బ్యాక్ డ్రాప్‌లో ఓ డాన్ చుట్టూ ఈ కథా నేపథ్యం సాగుతుందట. అన్నట్టు సన్ పిక్చర్స్ వారు ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు.
త్వరలోనే ఈ సినిమా షూట్ ను స్టార్ట్ చేసే ప్లాన్ లో ఉన్నారు మేకర్స్. అలాగే, ఈ సినిమా కోసం అట్లీ ప్రత్యేకంగా గెస్ట్ రోల్స్ ను డిజైన్ చేస్తున్నాడట. మరి ఆ గెస్ట్ రోల్స్ కోసం అట్లీ ఎవర్ని అప్రోచ్ అవుతాడో చూడాలి.
అన్నట్టు బన్నీ పాత్రలో మూడు కోణాలు ఉంటాయని, పైగా బన్నీ నెగిటివ్ షేడ్స్‌లో కనిపిస్తాడని.. ఇలా చాలా రకాల వార్తలు వినిపించాయి.



# డిఫరెంట్ కంటెంట్‌తో అందరిని ఆకట్టుకుంటుంది

**స్టార్ డైరెక్టర్**

మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద విజయ్ పాల్ రెడ్డి అడిదల నిర్మించిన చిత్రం త్రిబాణధారి బార్బరిక్. మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించిన ఈ మూవీలో సత్య రాజ్, ఉదయభాను, వశిష్ట ఎన్ సింహా, సత్యం రాజేష్, క్రాంతి కిరణ్, సాంచీ రాయ్ వంటి వారు ప్రముఖ పాత్రలను పోషించారు. ఈ సినిమా ఆగస్ట్ 29న ఆడియెన్స్ ముందుకు రానుంది. ఈ క్రమంలో రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్‌లు ఇప్పటికే ట్రెండింగ్‌లో ఉన్నాయి. ఈ మేరకు నిర్మాత విజయ్ పాల్ రెడ్డి అడిదల చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ఆయన చెప్పిన సంగతులివే.


నిర్మాత విజయ్‌పాల్ రెడ్డి

**'త్రిబాణధారి బార్బరిక్' ప్రయాణం ఎలా మొదలైంది?..**

నేను నా వ్యాపారాలతో బిజీగా ఉండేవాడిని. ఓసారి ఈ కథను విన్నాను. మోహన్ చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. ఈ మూవీని తీయాలని ఫిక్స్ అయ్యాను.

**బార్బరిక్ కథ ఎలా ఉంటుంది?**

ఇది కొత్త రకమైన కథ. చాలా థ్రిల్లింగ్‌గా ఉంటుంది. మలయాళంలో తీసినట్టుగా చాలా సహజంగా తీశాం.

**ప్రీమియర్లకు ఎలాంటి స్పందన వచ్చింది?..**

ఈ కథను మైథలాజికల్ జానర్‌ను యాడ్ చేసి చెప్పడమే కొత్తగా ఉంటుంది. వరంగల్, విజయవాడలో ప్రీమియర్లు వేశాం. అక్కడ అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సినిమాను చూసిన వారిలో చాలా మంది కన్నీళ్లు పెట్టుకున్నారు. మూవీ అద్భుతంగా ఉందని అందరూ పొగిడారు. మాకు అదే చాలా సంతృప్తినిచ్చింది.

**బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేయడానికి కారణం ఏంటి?..**

మా ప్రొడక్షన్‌లో కంటిన్యూగా చిత్రాలు చేయాలనే ఉద్దేశంతోనే ఇండస్ట్రీకి వచ్చాను. 'త్రిబాణధారి బార్బరిక్' పాటుగా బ్యూటీ మూవీని ప్రారంభించాం. కంటెంట్‌ను నమ్మాను కాబట్టే ఈ రెండు చిత్రాలను ఎంతో నమ్మకంతో నిర్మించాను. ఈ రెండు సినిమాల్లో ఏ ఒక్క చోట కూడా బోర్ కొట్టదు. అది నా ఛాలెంజ్.

**ఈ చిత్రంలో ఆర్టిస్టుల గురించి చెప్పండి?**

సత్యరాజ్ మొదటి సిట్టింగ్‌లోనే మా కథను ఓకే చేశారు. ఇంత వరకు ఆయన పోషించనటువంటి పాత్రను ఆయన చేశారు. ఇందులోని ప్రతీ పాత్రకు ఎంతో ఇంపార్టెన్స్ ఉంటుంది. ఉదయభాను కి మంచి రోల్ వచ్చింది. ఈ మూవీ తరువాత ఆమెకు ఈ సెకండ్ ఇన్నింగ్స్‌లో మరింత అద్భుతమైన పాత్రలు వస్తాయి. సత్యం రాజేష్, వశిష్ట, సాంచీ రాయ్ ఇలా అందరి పాత్రలు ఆకట్టుకుంటాయి.

**ఈ మూవీని చూసిన తరువాత మారుతి స్పందన ఏంటి?..**

మా మూవీని చూసిన తరువాత మారుతి చాలా సంతృప్తి చెందారు. చిత్ర విజయం పట్ల ఆయన ఎంతో నమ్మకంగా ఉన్నారు. మారుమూల ప్రాంతాలకు సినిమా రీచ్ అవ్వాలనే ఉద్దేశంతో వరంగల్, విజయవాడ వంటి ప్రాంతాల్లో ప్రీమియర్లు వేశాం. ప్రస్తుతానికి ఈ మూవీని తెలుగులోనే రిలీజ్ చేస్తున్నాం.

**.రికౌమూవీని ఎందుకు వాయిదా వేశారు?**

మైత్రి వాళ్లు నైజాంలో మా చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. వార్ 2, కూలీ ఆడుతున్నాయి కదా? భారీ సంఖ్యలో థియేటర్లు మనకు కావాలి కాబట్టి ఇప్పుడు వద్దులే అని ఆగస్ట్ 22 కాకుండ ఆగస్ట్ 29కి రిలీజ్ చేద్దామని వాళ్లు సలహాలు ఇచ్చారు. ఇక ఇప్పుడు మాకు కావాల్సినన్ని థియేటర్లు లభించాయి. దీంతో భారీ ఎత్తున మా చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నాం.

26-08pg10.qxd:26-08pg10.qxd 1/1/02 6:05 AM Page 1



### మహిళల ఆర్చరీ వరల్డ్ టోర్నీ..
# ప్రపంచ ఛాంపియన్‌గా శార్వరి



**న్యూఢిల్లీ:** వరల్డ్ యూత్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్-2025లో భారత్‌కు చెందిన శార్వరి షెండే ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. కెనడాలోని విన్నిపెగ్‌లో సోమవారం జరిగిన అండర్ 18 మహిళల వ్యక్తిగత రికర్వ్ విభాగంగా శార్వరి బంగారు పతకాన్ని గెలుచుకుంది. దక్షిణ కొరియాకు చెందిన కిమ్ యెవాన్‌తో తీవ్రంగా పోరాడిన శార్వరి ఫైనల్లో 6-5 తేడాతో గట్టి పోటీని ఎదుర్కొని ఛాంపియన్‌షిప్ సాధించింది. 16 ఏళ్ల శార్వరి మొదటి మూడు సెట్లలో రెండింటిని గెలుచుకుని, మరొక సెట్‌ను సమం చేసి ఫైనల్‌లో 41-తో ఆధిక్యంలోకి వెళ్లింది. అయితే, కిమ్ తరువాతి రెండింటినీ గెలిచి స్కోర్‌లను సమం చేయడానికి మరియు షూట్‌ఆఫ్ చేయడానికి పోరాడింది. దక్షి ణ కొరియా ఆర్చర్ షూట్‌ఆఫ్‌లో తడబడి తొమ్మిది పరుగులు చేసింది. అయితే శార్వరి మ్యాచ్‌ను ముగించాల్సి న ఒత్తిడితో అద్భుత ప్రదర్శన చేసి 10 పరుగులు చేసి ఉత్కంఠభరితమైన ఫైనల్‌ను గెలుచుకుంది. దీంతో ప్రస్తుతం జరుగుతున్న 2025 ప్రపంచ యూత్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం గెలుచుకున్న రెండవ భారతీయ మహిళగా శార్వరి గుర్తింపు పొందింది. అంతకు ముందు రోజు తనపర్తి చికిత అండర్ 21 విభాగంలో మహిళల కాంపౌండ్ వ్యక్తిగత స్వర్ణాన్ని గెలుచుకుంది.

### బుచ్చిబాబు క్రికెట్ టోర్నీలో..
# హైదరాబాద్ రెండో విజయం



**జార్ఖండ్ 2 వికెట్ల తేడాతో చిత్తు**

న్యూఢిల్లీ: ఆలిండియా బుచ్చిబాబు ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ హైదరాబాద్ జట్టు వరుసగా రెండో విజయం సాధించింది. జార్ఖండ్‌తో జరిగిన మూడు రోజుల మ్యాచ్‌లో భాగంగా సోమవారం హైదరాబాద్ 2 వికెట్ల తేడాతో గెలిచింది. జార్ఖండ్ నిర్దేశించిన 84 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన హైదరాబాద్ 22.3 ఓవర్లలో 8 వికెట్లు కోలోనఊపయి 89 పరుగులు చేసింది. స్కోరు 83 వద్ద అనికేత్ సిక్స్ కొట్టి హైదరాబాద్ విజయాన్ని ఖరారు చేశాడు. జార్ఖండ్ తొలి ఇన్నింగ్స్‌లో 89.3 ఓవర్లలో 283 పరుగులకు ఆలౌట్ అయింది. హైదరాబాద్ బౌలర్లు తనయ్ త్యాగరాజన్ (4/75), రోహిత్ రాయుడు (4/69) రాణించారు. అనంతరం హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 82.4 ఓవర్లలో 330 పరుగులకు ఆలౌటై 47 పరుగుల ఆధిక్యాన్ని సంపాదించింది. నితీశ్ (106, 9 ఫోర్లు, 3 సిక్స్‌లు) సెంచరీ చేయగా, రాహుల్ రాధేశ్ (70, 6 ఫోర్లు, 1 సిక్స్), వరుణ్ (65, 3 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీలు సాధించారు. 47 పరుగులతో వెనుకబడి రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగిన జార్ఖండ్ 25.3 ఓవర్లలో 130 పరుగులకు కుప్పకూలింది. హైదరాబాద్ బౌలర్లు తనయ్ త్యాగరాజన్ (4/74), అనికేత్ (3/25) ఆకట్టుకున్నారు. 84 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన హైదరాబాద్ ఒక దశలో 61 పరుగులకే 8 వికెట్లు కోల్పోయి ఓటమి దిశగా సాగింది. అయితే రోహిత్ రాయుడు (31 బంతుల్లో 18 నాటౌట్, 1 సిక్స్), అనికేత్ (13 బంతుల్లో 12 నాటౌట్, 1 సిక్స్) 9 వికెట్‌కు 28 పరుగులు జోడించి హైదరాబాద్ జట్టును విజయతీరానికి చేర్చారు.

### కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో..
# ప్రీతి, ధర్మ జ్యోతి, మీరాకి స్వర్ణాలు







**న్యూఢిల్లీ:** కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ ప్రారంభ రోజున భారత్ ఖాతాలో మూడు బంగారు పతకాలు జమఅయ్యాయి. భారత వెయిట్ లిఫ్టర్లు మంచి ప్రదర్శన కనబరిచి సత్తా చాటారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరుగుతున్న 30వ కామన్వెల్త్ వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ తొలి రోజు సోమవారం భారత్ వెయిట్ లిఫ్టర్లు స్వర్ణ పతకాలను సాధించారు. మహిళల 44-48 కిలోల విభాగంలో ప్రీతిస్మిత భోయ్ స్నాచ్‌లో 63 కిలోలు మరియు క్లీన్ అండ్ జెర్క్‌లో 87 కిలోలు ఎత్తి మొత్తం 150 కిలోలతో ముగించింది. మాజీ ప్రపంచ ఛాంపియన్ మీరాబాయి చాను స్నాచ్‌లో 84 కిలోలు మరియు క్లీన్ అండ్ జెర్క్‌లో 109 కిలోలు ఎత్తి మొత్తం 193 కిలోలు ఎత్తి అగ్రస్థానంలో నిలిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లలో మీరాబాయి చానుకి ఇది ఐదవ పతకం. ఆమె గతంలో 2013, 2017, 2019 ఎడిషన్లలో బంగారు పతకాలు, 2015లో రజతం గెలుచుకుంది. అలాగే పురుషుల 56-60 కిలోల విభాగంలో ధర్మజ్యోతి దేవఘూరియా స్నాచ్‌లో 97 కిలోలు మరియు క్లీన్ అండ్ జెర్క్‌లో 127 మొత్తం 224 కిలోలతో ముగించి భారత్‌కు రోజులో రెండవ స్వర్ణ పతకాన్ని అందించాడు. ఒలింపిక్ పతక విజేత వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను సోమవారం జరిగిన కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల 48 కిలోల విభాగంలో బంగారు పతకం సాధించి, తిరిగి పోటీలకు శ్రీకారం చుట్టింది.









### సౌతాఫ్రికా టి20 లీగ్‌కు
# భారత్ ప్లేయర్ల క్యూ

## వేలానికి 13 మంది రెడీ

**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికా లీగ్ ఆడేందుకు భారత ఆటగాళ్లు ఆసక్తి చూపుతూ క్యూ కడుతున్నారు. సౌతాఫ్రికా టీ20 లీగ్ నాలుగో ఎడిషన్‌కు ముందు నిర్వహించనున్న వేలానికి మొత్తం 13 మంది భారత ఆటగాళ్లు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్, ముంబై ఇండియన్స్ లెగ్ స్పిన్నర్ పీయూష్ చావ్లా సైతం ఉన్నాడు. అంతేకాకుండా సిద్దార్థ్ కౌల్, అంకిత్ రాజ్‌పుత్‌లు సైతం వేలంలో తమ పేర్లను నమోదు చేసుకున్నారు.

ఢిల్లీకి చెందిన అనురీత్ సింగ్ కతూరియా, పంజాబ్‌కు చెందిన సరుల్ కన్వర్, గుజరాత్‌కు చెందిన మహేశ్ అహిర్, రాజస్థాన్‌కు చెందిన నిఖిల్ జగా, యూపీకి చెందిన ఇమ్రాన్ ఖాన్, అతుల్ యాదవ్, తమిళనాడుకు చెందిన కేఎస్ నవీన్, రాష్ట్రాల పేర్లు పొందుపరచని అన్సారీ మరూఫ్, మొహమ్మద్ ఫైద్, వెంకటేశ్ గాలిపెల్లి లు సౌతాఫ్రికా టీ20 లీగ్ 2025 వేలంలో తమ పేర్లను నమోదు చేసుకున్నారు. వీరంతా తమ బేస్ ప్రైజ్‌ను రూ.10లక్షలుగా నిర్ణయించుకున్నారు. చావ్లా తన బేస్ ప్రైస్‌ను రూ.50లక్షలుగా నమోదు చేసుకున్నాడు. సెప్టెంబర్ 9న సౌతాఫ్రికా టీ2025 వేలం జోహన్నెస్‌బర్గ్‌లో జరగనుంది. మొత్తం 784 మంది ఆటగాళ్లు వేలంలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. పాకిస్థాన్ నుంచి 40 మంది, ఇంగ్లాండ్ నుంచి 150 మంది ఆటగాళ్లు వేలంలో నమోదు చేసుకున్నారు. ఆరు ఫ్రాంచైజీల వద్ద 7.4 మిలియన్ల యూఎస్ డాలర్ల (భారత్ కరెన్సీ ప్రకారం 646 కోట్ల 73 లక్షల రూపాయలు) పర్స్ ఉంది.

వేలంలో ఫ్రాంఛైజీలు అన్ని కలిపి 84 మంది ఆటగాళ్లను మాత్రమే తీసుకునే అవకాశం ఉంది. అయితే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) నిబంధనల ప్రకారం దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆటగాళ్లు ఎవ్వరూ కూడా విదేశీ లీగుల్లో ఆడకూడదు. అంతేకాకుండా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పడంతో పాటు, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)తోనూ అనుబంధం పూర్తిగా తెంచుకోవాలి. అంటే ఒక్కసారి ఎవరైనా భారత ప్లేయర్ విదేశీ లీగ్ ఆడితే అతడు భారత జట్టుతో పాటు ఐపీఎల్ ఆడే అర్హతను కోల్పోతాడని బీసీసీఐ స్పష్టంగా పేర్కొంది. దీంతో వీరంతా భారత్ తరపున క్రికెట్ ఆడే అవకాశాన్ని కోల్పోనున్నారు.

### అంతర్ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్..
# మురళి, రవీనా, రోహిత్ స్వర్ణం







**న్యూఢిల్లీ:** అంతర్‌రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో శ్రీశంకర్ మురళి, రోహిత్ యాదవ్, రవినా గయాక్వాడ్‌లు స్వర్ణ పతకాలు సాధించారు. జాతీయ అంతర్ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌ల చివరి రోజున ఒలింపియన్ లాంగ్ జంపర్ మురళీ శ్రీశంకర్ 8.06 మీటర్ల దూరం దూకి స్వర్ణం సాధించాడు. ఈ ప్రయత్నంతో, శ్రీశంకర్ ఇప్పుడు రోడ్ టు వరల్డ్ ఛాంపియన్‌షిప్ స్టాండింగ్స్‌లో టాప్ 36లోకి ప్రవేశించాడు, గ్లోబల్ ఈవెంట్‌కు అర్హత స్థానాన్ని సంపాదించడానికి దగ్గరగా ఉన్నాడు. ఇక పురుషుల జావెలిన్ త్రో ఫైనల్స్‌లో అత్యంత ఉత్కంఠభరితమైన పోటీలో రోహిత్ యాదవ్ 83.65 మీటర్ల వ్యక్తిగత ప్రయత్నంతో ఉత్తమ ప్రదర్శన చేయడంతో స్వర్ణం సాధించాడు. తన చివరి ప్రయత్నంలో 83.20 మీటర్లు నమోదు చేసిన సచిన్ యాదవ్‌ను ఓడించాడు. పరుగులో మహారాష్ట్రకు చెందిన రవినా గయాక్వాడ్ మహిళల 10,000 మీటర్ల పరుగును 35:09.57 సెకన్లలో గెలుచుకోవడం ద్వారా తొలి స్వర్ణం సాధించింది. ఉత్తరాఖండ్‌కు చెందిన అంకిత మహిళల 3000 మీటర్ల పరుగును 9:44.83 సెకన్లతో దూసుకెళ్లగా, హర్యానాకు చెందిన బాల్కిషన్ పురుషుల టైటిల్‌ను కైవసం చేసుకుంది. రిలేలు నాటకీయత మరియు వేగంతో సాయంత్రం ముగిసింది. మహిళల 4+400 మీటర్లలో, కర్ణాటక, పంజాబ్, తమిళనాడులను ఓడించి ముగింపును అందించింది.

**వాణిజ్యం**



# టెక్ ఎఐకి భారత్ అద్భుత మార్కెట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు25:** టెక్నాలజీ, కృత్రిమ మేధ (ఏఐ)కు భారత్ అద్భుతమైన మార్కెట్ అని మైక్రోసాఫ్ట్ ఇండియా భావిస్తోంది. ప్రపం చవ్యాప్తంగా వచ్చే ఏడాది లేదా ఏడాదిన్నరలో నూటికి 82 కంపెనీలు తమ ఉద్యోగులకు ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చేందుకు సిద్ధమవుతుంటే, భారత్‌లో మాత్రం 93 శాతం కంపెనీలు ఇందుకు సిద్దంగా ఉన్నట్లు సంస్థ ప్రెసిడెంట్ పునీత్ చందోక్ చెప్పారు. ఈ గిరాకీని తట్టుకునేందుకు పెద్దసంఖ్యలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, అప్లికేషన్స్ ఇంజనీర్లు అవసరమవుతారన్నారు. ప్రస్తుతం మైక్రోసాఫ్ట్ కోడింగ్‌లో 30 శాతం ఏఐ ద్వారానే రాస్తున్నట్టు తెలిపారు. భారత్‌లో తమ వ్యాపారాన్ని మరింత విస్తరించేందుకు కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐలో 300 కోట్ల డాలర్లు పెట్టుబడి పెడుతున్నట్టు తెలిపారు. ఏఐతో ఉద్యోగాలు పోతాయన్న భయాలను చందోక్ తోసిపుచ్చారు. కొన్ని ఉద్యోగాలు పోయినా, ఏఐ ఆర్కెస్ట్రేటర్, ఏఐ ఏజెంట్ మేనేజర్, ఏజెంట్ బాస్, ప్రాంప్ట్ ఇంజనీర్ వంటి అనేక కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తాయన్నారు. అయితే ఇందుకు అవసరమైన పూర్తి స్థాయి ఏఐ నైపుణ్యాలను యువత అలవర్చుకోక తప్పదన్నారు. ట్రంప్ టారిఫల ప్రభావంపై అడిగిన ప్రశ్నకు మాత్రం చందోక్ నేరుగా సమాధానం ఇవ్వలేదు. అయితే ఆర్థిక సంబంధాలు ప్రపంచ పురోగతికి దోహదం చేస్తాయన్నారు. ఐదేళ్లలో భారత్‌లో కోటి మందికి ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వాలనే లక్ష్యానికి మైక్రోసాఫ్ట్ ఇండియా కట్టుబడి ఉన్నట్టు తెలిపారు.

# గేమింగ్ పేరుతో భారీ నష్టం

## యేడాదిలో రూ.20 వేల కోట్లు నష్టపోయిన 45 కోట్ల ఇండియన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు25:** దేశంలో ఆన్‌లైన్ గేమింగ్ విపరీతంగా పెరిగిపోయింది. ఇదే సమయంలో గేమింగ్ గురించి షాకింగ్ నివేదిక వెలుగులోకి వచ్చింది. దాదాపు 45 కోట్ల మంది భారతీయులు ఏటా రూ.20 లక్షల కోట్లు రియల్ మనీ గేమ్స్ ద్వారా పోగొట్టుకుంటున్నారని ప్రభుత్వం అంచనా వేసింది. గేమ్ ఆడితే టైమ్ పాస్ అవుతుందని చాలా మంది యువత రియల్ మనీ గేమ్స్ ఆడారు. కానీ ఇది కేవలం ఆట మాత్రమే కాదని, వాస్తవంగా ఇదొక ఫైనాన్షియల్ ట్రాప్ అని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇటీవల గవర్నమెంట్ అంచనాల ప్రకారం, దేశంలో దాదాపు 45 కోట్ల మంది భారతీయులు రియల్ మనీ గేమింగ్ ద్వారా ఏడాదికి రూ.20 వేల కోట్లు నష్టపోయారు. ఈ భారీ నష్టాలు వాటి వెనక ఉన్న విషాద సంఘటనలు చూసిన ప్రభుత్వం చర్యలు తీసుకుంది. 2025లో ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ బిల్ చట్టంగా మారింది. ఈ చట్టం హానికరమైన రియల్‌మనీ గేమ్స్‌ను నిషేధిస్తూ, ఇ-స్పోర్ట్స్, విద్య పరమైన గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లను ప్రోత్సహిస్తోంది. లక్ష్యం ఏంటంటే, కుటుంబాలను ఆర్థిక సంక్షోభం, బానిసత్వం నుంచి కాపాడడం, అదే సమయంలో గేమింగ్ రంగంలో ఉద్యోగాలు, పెట్టుబడులు, గ్లోబల్ ఇ-స్పోర్ట్స్ మ్యాప్‌లో భారత్‌ను నిలబెట్టడం.కాగా, ఈ గేమింగ్ నష్టాల వెనక యువత అప్పుల్లో కూరుకుపోవడం, కుటుంబాలు నాశనం కావడం, కొన్ని చోట్ల ఆత్మహత్యలు కూడా జరిగాయి. కర్ణాటకలో గత మూడేళ్లలో 18 మంది ఆన్‌లైన్ మనీ గేమ్స్ వల్ల ఆత్మహత్య చేసుకున్నారు. మైసూరులో ఒక కుటుంబం రూ.80 లక్షలు పోగొట్టుకుని ముగ్గురూ ఆత్మహత్య చేసుకున్నారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ముంబై, హైదరాబాద్‌లలోనూ ఇలాంటి ఘటనలు నమోదయ్యాయి. ఈ సమస్య ఎంత విస్తృతంగా ఉందో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు.



అయితే, గేమింగ్ రంగంలో అంతా చెడు కాదు. ఇ-స్పోర్ట్స్ ఒక అద్భుతమైన అవకాశంగా మారుతోంది. ఇప్పటికే ఈ రంగం 1.5 లక్షల డైరెక్ట్ ఉద్యోగాలను సృష్టించింది. 2030 నాటికి ఈ సంఖ్య రెట్టింపు అవుతుందని అంచనా. ప్రతి డైరెక్ట్ ఉద్యోగానికి, లాజిస్టిక్స్, కంటెంట్, ఎనలిటిక్స్‌లో మరో రెండు మూడు ఉద్యోగాలు వస్తున్నాయి. ఆసక్తికరమైన విషయం ఏంటంటే, దాదాపు 40 గేమర్స్ టైర్2, టైర్3 నగరాల నుంచి వస్తున్నారు. అంటే, గేమింగ్ అవకాశాలు మెట్రోలకు మాత్రమే పరిమితం కాకుండా, చిన్న పట్టణాలకూ విస్తరిస్తున్నాయి. ఈ కొత్త చట్టం గ్యాంబ్లింగ్ రకం మనీ గేమ్స్‌ను, నిజమైన స్కిల్-బేస్డ్ ఇ-స్పోర్ట్స్‌ను స్పష్టంగా వేరు చేస్తుంది. ఈ చట్టం రూపొందించడానికి ప్రభుత్వం మంత్రిత్వ శాఖలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు, బ్యాంకులు, తల్లిదండ్రులు, గేమింగ్ ఇండస్ట్రీతో సుదీర్ఘ సంప్రదింపులు జరిపింది. ఈ చట్టం హానికరమైన గేమ్స్‌ను నియంత్రిస్తూ, నిజమైన గేమింగ్ ఔత్సాహికులకు మద్దతు ఇస్తుంది.



### ఫార్మా ఎగుమతుల్లో
# 5శాతం వృద్ధి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు25:** అనిశ్చిత పరిస్థితుల్లోనూ భారత ఫార్మా ఎగుమతులు పెరుగుతున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో భారత్ నుంచి 757 కోట్ల డాలర్ల (సుమారు రూ.65,860 కోట్లు) విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతయ్యాయి. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 5.21 శాతం ఎక్కువగా నమోదైంది. ఫార్ములేషన్లు, బయోలాజిక్స్ విభాగాలు ఎగుమతులు పెరిగేందుకు బాగా దోహదం చేశాయి. కాగా ఇదే కాలంలో విదేశాల నుంచి మన దేశానికి దిగుమతయ్యే ఫార్మా ఉత్పత్తులు 4.21 శాతం పెరిగి 78.6 కోట్ల డాలర్లకు చేరినట్టు ఫార్మెగ్జిల్ ఛైర్మన్ నమిత్ జోషి చెప్పారు. జూన్ త్రైమాసికంలో భారత్‌కు దిగుమతైన ఫార్మా ఉత్పత్తుల్లో 46 శాతం బల్క్ డ్రగ్స్, ఇంటర్మీడియరీలు ఉన్నాయి. అమెరికా మార్కెట్లో ధరల ఒత్తిడి, టారిఫ్ సమస్యలు ఉన్నా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మిగతా త్రైమాసికాల్లోనూ ఎగుమతుల వృద్ధి రేటు కొనసాగుతుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. గత ఆర్థిక సంవత్సరం (2024-25) లో భారత్ నుంచి 3,047 కోట్ల డాలర్ల (సుమారు రూ.2.65 లక్షల కోట్లు) విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతయ్యాయి. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 9.39 శాతం ఎక్కువగా నమోదైంది.

# లాభాలతో ముగిసిన సూచీలు

## సెన్సెక్స్ 300 పాయింట్లు జంప్




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు25:** అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు, ఐటీ షేర్లపై మదుపర్లు ఆసక్తి కారణంగా దేశీయ సూచీలు లాభాలను ఆర్జించాయి. అయితే బ్యాంకింగ్ రంగం మాత్రం స్వల్ప నష్టాలను నమోదు చేసింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత ఉంటుందని అంచనాలు వెలువడడం సూచీలకు సానుకూలంగా మారింది. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ ఈ వారాన్ని లాభాలతో ప్రారంభించాయి గత శుక్రవారం ముగింపు (81, 306)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం 200 పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఒక దశలో దాదాపు 500 పాయింట్లు ఎగబాకి 81, 799 వద్ద ఇంట్రాడే గరిష్టాన్ని తాకింది. అయితే చివర్లో మదుపర్లు లాభాల స్వీకరణకు దిగారు. దీంతో చివరకు సెన్సెక్స్ 329 పాయింట్ల లాభంతో 81, 635 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 97 పాయింట్ల లాభంతో 24, 9673 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో వొడాఫోన్ ఐడియా, జుబిలెంట్ ఫుడ్, పీజీ ఎలక్ట్రోప్లాస్ట్, జైడుస్ లైఫ్, ఇన్ఫోసిస్ షేర్లు లాభాలను ఆర్జించాయి. ఏంజెల్ వన్, ఎల్ అండ్ టీ ఫైనాన్స్, సీడీఎస్ఎల్, ఫోర్టిస్ హెల్త్, మ్యాన్‌కైండ్ ఫార్మా షేర్లు నష్టాల బాటలో నడిచాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 71 పాయింట్లు అర్జించింది. బ్యాంక్ నిఫ్టీ 10 పాయింట్లు కోల్పోయింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ రూ.87.58గా ఉంది.

# 19 నుంచి విజయవాడలో నారెడ్కో ప్రాపర్టీ ఫెస్టివల్

## 60కి పైగా హౌసింగ్ ఫైనాన్స్, రియల్ ఎస్టేట్ సంస్థలు పాల్గొంటున్న మెగాషో

**విజయవాడ, ఆగస్టు 25,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నారెడ్కో సెంట్రల్ జోన్ 11వ అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్‌ను విజయవాడసి ఏ కన్వెన్షన్‌లో సెప్టెంబర్ 19 నుండి 21 వరకు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. సోమవారం నగరంలోని మాలక్ష్మి ఛాంబర్స్‌లో నిర్వహించిన మీడియాకు సమావేశంలో వివరాలను ప్రకటించారు. మూడు రోజులపాటు జరిగే ఈ ప్రాపర్టీ ఎక్స్‌పో గృహ కొనుగోలుదారులు, స్థిరాస్తి వ్యాపార రంగానికి చెందిన వారికి సంయుక్త వేదికగా నిలవనుంది. ఈ ఫెస్టివల్‌లో 60కుపైగా ఎగ్జిబిటర్స్ పాల్గొనబోతున్నారు. వీరిలో విశ్వసనీయ రియల్ ఎస్టేట్ డెవలపర్లు, హౌసింగ్ ఫైనాన్స్ సంస్థలు, ఇంటీరియర్స్, బిల్డింగ్ మెటీరియల్ బ్రాండ్లు, ఆర్కిటెక్ట్‌లు, కన్సల్టెంట్లు, బ్యాంకులు ఇతర అనుబంధ సేవల విభాగాలు ఉంటాయి. ఈ ఎక్స్‌పో ద్వారా విజయవాడ, ప్రజా రాజధాని అమరావతి పరిసర ప్రాంత ప్రజలు తమ బడ్జెట్‌కు అనుగుణంగా అన్ని రకాల ఆమోదం పొందిన రెసిడెన్షియల్ ప్రాజెక్టులను సరిచూసుకుని ఎంచుకునే అవకాశం ఉంది. బ్యాంకులు, హౌసింగ్ ఫైనాన్స్ భాగస్వాములతో నేరుగా చర్చించి తక్షణ సలహాలు పొందవచ్చు. ఇంటీరియర్ సొల్యూషన్స్, హోమ్ ఇంప్రూవ్‌మెంట్ ఆప్షన్లు కూడా అందుబాటులో ఉండనుండగా, నగర వాసులు తమ సొంత ఇంటి కలను సాకారం చేసుకోవచ్చు. ఈ సందర్భంగా నారెడ్కో సెంట్రల్ జోన్ అధ్యక్షుడు సందీప్ మండవ మాట్లాడుతూ నారెడ్కో 11వ అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్ ద్వారా పారదర్శకత, ప్రాక్టికల్ ఫైనాన్స్ సపోర్ట్ ఆలంబనగా గృహ కొనుగోలుదారులను క్రమబద్ధమైన మార్గదర్శకత్వం అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. విశ్వసనీయ డెవలపర్లు, స్పష్టమైన ప్రాజెక్ట్ ఆప్షన్లు, తక్షణ ఫైనాన్షియల్ సహాయం అన్నింటినీ ఒకే గొడుగు కిందకి తీసుకురావటం ప్రాపర్టీ షో ప్రత్యేకత అన్నారు. విజయవాడఅమరావతి రియల్ ఎస్టేట్ రంగం తదుపరి వృద్ధి దశలోకి అడుగిడుతోందని, ప్రజలు ధైర్యంగా, తగిన సమాచారం ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడానికి ఇది సరైన సమయం అని సందీప్ మండవ పేర్కొన్నారు. రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ పరుచూరి మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, పాలసీ స్పష్టత, మౌలిక వసతుల అభివృద్ధి తద్వారా ప్రాజెక్టుల సమయానుకూల నిర్మాణంతో కొనుగోలుదారుల నమ్మకానికి అనుకూల వాతావరణం ఏర్పడిందన్నారు. టైటిల్ స్పాన్సర్ ఎస్ఎల్‌వి డెవలపర్స్ ఛైర్మన్ పెన్మత్స శ్రీనివాస రాజు మాట్లాడుతూ హోమ్ బయ్యర్స్‌కు నేరుగా సేవలందించే ఈ ఈవెంట్‌లో భాగస్వామ్యం కావటం గర్వంగా ఉందని, మా ప్రీమియమ్ కమ్యూనిటీలను ఈ ఫెస్టివల్‌లో ప్రదర్శించి, ప్రత్యేక మార్గదర్శకతను అందిస్తామని తెలిపారు. నారెడ్కో సెంట్రల్ జోన్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ హరి ప్రసాద్ వేదిక వద్ద ఉండే వినియోగదారులకు అందుబాటులో ఉండే సౌకర్యాలను వివరించారు. ఇందులో ప్రాజెక్ట్ జోన్లు, బ్యాంకులు, ఫైనాన్షియర్ డెస్క్‌లు, ఇంటీరియర్స్ ఎగ్జిబిషన్, కొనుగోలు దారుల సలహా కౌంటర్లు, రిజిస్ట్రేషన్ వంటి సదుపాయాలు ఉంటాయన్నారు. ప్రాపర్టీ షోకు ఉచిత ప్రవేశం కల్పించామని, కన్వెన్షన్ వద్ద తక్షణ రిజిస్ట్రేషన్ సదుపాయం అందుబాటులో ఉందని నిర్వాహకులు ప్రకటించారు. కార్యక్రమంలో నారెడ్కో రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.